# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

మంగళవారము , సెప్టెంబర్ 30, 2003

11వ శా. స. XI స. వాల్యూం -- II నంబరు -- 4

శక సంవత్సరము – 1925, ఆశ్వీజము – 8

**TUESDAY, THE 30th SEPTEMBER , 2003**
**11 L.A. XI S. VOL-- II No. - 4**
**8 - Asvin , 1925 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పదకొండవ సమావేశము : ఎనిమిదవ రోజు )
## మంగళవారము, సెప్టెంబరు 30, 2003
## సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )

----------

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు (అనుబంధము –1)
4. ప్రకటన

నక్షత్రపు గురుగల మరియు నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు సభా సమక్షములో పెట్టుట గురించి

5. ప్రభుత్వ బిల్లులు ప్రవేశపెట్టుట

   1. 2003, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (సవరణ) బిల్లు
   2. 2003, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వివాదాలు (సవరణ) బిల్లు
   3. 2003, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్స్ (సవరణ) బిల్లు

6. ముఖ్యమంత్రి గారి స్టేట్‌మెంట్

   రాష్ట్రంలో కరువు పరిస్థితిపై

7. లఘుచర్చ

   కృష్ణా జలాలపై చర్చ (కొనసాగింపు)

8. వివరణ

   వరంగల్ జిల్లాలో బయో ఉత్పత్తులు , యాంటీ బయాటిక్స్‌ను అక్రమంగా తయారు చేయుట గురించి

9. లఘుచర్చ

   కృష్ణా జలాలపై చర్చ (కొనసాగింపు)

10. అధికార తీర్మానము

   కరువు పరిస్థితులపై కేంద్రం నుండి ఆర్థిక సహాయము కోరుట గురించి (ఆమోదించబడినది)

----------

## సభా కార్యక్రమము

**(సంవత్సరానికి 7 లక్షల ఇండ్ల చొప్పున బలహీన వర్గాల వారికి కట్టించే పథకంపై ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చకపోయినందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభలో ప్లకార్డ్స్ పట్టుకొని నినాదాలు చేయసాగారు.)**

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకశిర): అధ్యక్షా, పేద, బీద వారికి సంవత్సరానికి 7 లక్షల ఇండ్లు కట్టించి ఇస్తామని ఇచ్చిని హామీని ప్రభుత్వం నెరవేర్చలేదు. గవర్నరుగారి అడ్రస్‌లో, బడ్జెట్‌లో ఏమి చెప్పారో ఒకసారి చెప్పండి. నాలుగు సంవత్సరాలలో 7

లక్షల ఇండ్లు కూడా పూర్తికాలేదు. జస్టిస్ పున్నయ్య కమీషన్ ఇచ్చిన రికమెండేషన్స్‌లో ఏ ఒక్కటి కూడా అమలుపరచకపోతే ఎలాగండి?

SPEAKER : Let me first read out the Adjournment Motions. Today I have received two adjournment motions.

The first Adjournment Motion was given notice of by Dr. Y.S. Rajasekhara Reddy and others with regard to " Breach of promise made by TDP Government in allotment of 7 lakh houses per year to the weaker sections in the State and partisan attitude in the allotment of houses and also neglecting the local bodies in implementation of the Scheme."

The second Adjournment Motion was given notice of by Sri Nomula Narasimhaiah and others with regard to indiscriminate lathi charge of police on the Kulavivaksha Porata Samithi (KVPS) Volunteers who were agitating on the non functioning of the S.C. and S.T. Commissioner appointed on the recommendations of the Justice Punnaiah Commission."

Both the Adjournment Motions were Disallowed.

(కుల వివక్ష పోరాటసమితి వాలంటీర్స్‌పై పోలీసులు లాఠీ ఛార్జీ చేసినందుకు నిరసనగా సి.పి.ఐ.(యం) పార్టీకి చెందిన శాసనసభ్యులు సభలో " దళితులపై పోలీసుల పాశవిక హింసాకాండ " అని వ్రాసిన ప్లకార్డ్స్ పట్టుకొని నినాదాలు చేయసాగారు.)

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రికల్): అధ్యక్షా, దళితులను అణగద్రొక్కారు, ఈ ప్రభుత్వానికి పుట్టగతులు వున్నాయా? దళితుల కోసం కంటితుడుపుగా ఒక కమీషన్ వేశారు. జస్టిస్ పున్నయ్యగారు ఎంతో శ్రమతో రిపోర్టును తయారుచేసి, వారి సంక్షేమానికై ఇచ్చినటువంటి రికమెండేషన్స్‌ను ప్రభుత్వం అమలులోకి రాకుండా చేసింది. ఇది దళితుల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం. లాఠీలతో అణచివేస్తున్నారు, ఇంతకన్నా ఘోరం ఏమి వున్నది. జస్టిస్ పున్నయ్యగారు ఇచ్చిన రిపోర్టులో ప్రభుత్వం ఏ ఒక్క దానిని అమలుచేశారో చెప్పండి. కంటితుడుపుగా కమీషన్లు వేయడం, రిపోర్టు ఇవ్వడం తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమిటి? మేము అరిచి మాట్లాడుతూ శక్తిని పోగుట్టుకున్నా ఈ ప్రభుత్వం ఎందుకు రావడం లేదు?

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): దళితులపై దాడి, ఇంతకన్నా దారుణం ఏమిటి అధ్యక్షా? వారిని పశువులను బాదినట్లు బూట్లతో, లాఠీలతో కొట్టారు.

ఉ. 8.40

శ్రీ నోముల నరసింహయ్య : దయచేసి రెండు నిమిషాలు టైం ఇవ్వండి.

MADAM SPEAKER: Please co-operate with the chair.

శ్రీ నోముల నరసింహయ్య: బలహీన వర్గాలకు, ఎస్.సి, ఎస్.టిలకు అసలు రక్షణ లేదు, హోం మినిస్టరు గారు ఆలోచించాలి కదా.

MADAM SPEAKER: Please co-operate with the chair.

శ్రీ నోముల నరసింహయ్య: మీరు రెండు నిమిషాలు టైం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: నేను డిసలవ్ చేసినప్పుడు సబ్జెక్ట్‌లోకి ఎట్లా వెళ్తారు?

శ్రీ నోముల నరసింహయ్య: మంత్రి గారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

MADAM SPEAKER: I will not allow anybody.

శ్రీ నోముల నరసింహయ్య: రెండు నిమిషాలు టైం ఇవ్వండి.

MADAM SPEAKER: I will not allow anybody.

శ్రీ నోముల నరసింహయ్య: దళితులకు సంబంధించినదమ్మా.

MADAM SPEAKER: Please co-operate with the chair.

శ్రీ నోముల నరసింహయ్య: రెండు కోట్ల మంది దళితులకు సంబంధించిన సమస్య. లాఠీలతో అణగగొడుతున్నారు.

శ్రీ సున్నం రాజయ్య: చాలా దారుణంగా ఉంది అధ్యక్షా.

శ్రీ నోముల నరసింహయ్య: ఇది అన్యాయం అమ్మా. దళితులకు సంబంధించిన బాధలమ్మా. దయచేసి ఈ పరిస్థితులను గమనించండి.

(రూలింగ్ పార్టీ మహిళా శాసనసభ్యులు లేచి నిల్చున్నారు)

శ్రీ నోముల నరసింహయ్య: క్వశ్చన్ అవర్, దళితుల బాధలకంటే ఎక్కువ కాదు. దళితుల ఓట్లు కావాలి, వారి సమస్యలు వద్దా?

ASADUDDIN OWAISI(Charminar): Madam, after Question Hour let him give the Statement.

శ్రీ నోముల నరసింహయ్య : స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

ASADUDDIN OWAISI: Madam, after Question Hour let the Home Minister give the Statement.

శ్రీ నోముల నరసింహయ్య: రెండు నిమిషాలు టైం ఇవ్వండి. హౌజ్ ద్వారా కూడా మెసేజ్ వెళ్తుంది. ఇంత కంటే పెద్ద క్వశ్చన్ అవర్ లేదమ్మా. దళితుల సమస్య ఇది. దళితుల ఆత్మగౌరవానికి సంబంధించిన సమస్య. ఇంతకంటే క్వశ్చన్ అవర్‌కి ప్రాధాన్యత లేదు.

(సి.పి.ఐ (యం) సభ్యులైన శ్రీ నోముల నరసింహ్యా, సున్నం రాజయ్య పోడియం వద్దకు వచ్చారు)

(అంతరాయం)

రెండు కోట్ల మంది దళితులకు సంబంధించిన అంశం ఇది. కర్నూల్‌లో ఏమి జరిగింది, దళితులను చూడమని చెబుతున్నాము అంతే కాని వేరొకటి కాదు. అందరూ కూడా సపోర్ట్ చేయవలసిన అవసరం ఉంది. దీనిని సపోర్ట్ చేయాలమ్మా.

MADAM SPEAKER: దయచేసి కూర్చోండి, let us go to Question Hour.

శ్రీ నోముల నరసింహయ్య: దీనికి సంబంధించి చర్చ కావాలి, ఈ విషయంలో హోం మినిస్టర్ గారు ఏదో కొంత మేలు చేస్తారంటే లాఠీలతో అన్ని రకాలుగా సమాధానం చెప్పారు. ఇంతకంటే తప్పుడు ధోరణి ఏదైనా ఉందా?

MADAM SPEAKER: Please resume your seats.

శ్రీ నోముల నరసింహయ్య: మేము అక్కడ కూర్చునే పరిస్థితి లేదు, ఇంతకంటే దురాఘతమైన సమస్య లేదు.

సున్నం రాజయ్య : హోం మినిస్టర్ గారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండమ్మా.

MADAM SPEAKER: Please resume your seats.

శ్రీ నోముల నరసింహయ్య: మీరు ఏమైనా చెప్పండి మేము అక్కడ కూర్చోము. ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

శ్రీ డి. నాగేందర్: మేడమ్ సబ్‌మిషన్. నిన్న కూడా ఇలాగే జరిగింది, వారు తరువాత స్టేట్‌మెంట్ ఇచ్చారు. తరువాత రియాక్ట్ అయ్యారు. గంట తరువాత రియాక్ట్ అయ్యారు. నలుగురు మంత్రులు మాట్లాడారు.

మేడమ్ స్పీకర్: కూర్చోండి.

శ్రీ నోముల నరసింహయ్య: ఎక్కడ కూర్చుంటామమ్మా. దళితుల ఆత్మగౌరవానికి సంబంధించిన సమస్య ఇది, మీరేమైనా చెప్పండి, మీరు ఏమి చేస్తారో చెయ్యండి స్టేట్‌మెంట్ మాత్రం ఇవ్వవలసిందే.

మేడమ్ స్పీకర్: కూర్చోండి

శ్రీ నోముల నరసింహయ్య: వాళ్లను ఒక మాట చెప్పమనండి, కూర్చుంటాము. దళితుల ఆత్మగౌరవానికి సంబంధించిన సమస్య ఇది.

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా, ప్రతిరోజు కూడా మొదటి వన్ అవర్‌లో ఈ కార్యక్రమం చేస్తూ ఉంటే, రాఘవరెడ్డి గారు చెప్పిన దానికి క్త్వెట్ ఆపోజిట్‌గా నోముల నరసింహయ్య గారు చెప్పారు. ప్రతిరోజు అరగంట సేపు వేస్ట్ అవుతుంది, ప్రతిరోజు అరగంట సేపు గోల క్రింద వెళ్తుంది తప్ప దీని వల్ల మనకు కలిసొచ్చేది ఏమి లేదు. తరువాత మినిస్టర్ గారు ఇన్‌ఫార్మ్ చేస్తారు కాదా.

శ్రీ నోముల నరసింహయ్య: ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి, మేము ఇదే పని చేస్తామని ఒక మాట చెప్పమనండి.

MADAM SPEAKER: Please, resume your seats.

శ్రీ నోముల నరసింహయ్య: క్రింద కూర్చుంటామమ్మా!

మేడమ్ స్పీకర్: మీ సీట్ అక్కడ ఉంది కదా, ఇక్కడ ఎలా కూర్చుంటారు, మీ సీట్ అది. గౌరవప్రదమైన సీట్ అది.

శ్రీ నోముల నరసింహయ్య: మీరు హామి ఇస్తే కూర్చుంటాను.

మేడమ్ స్పీకర్: నేను ఎలా ఇస్తాను?

శ్రీ నోముల నరసింహయ్య: దళితులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు అమ్మా.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఈ హౌజ్ అయ్యే లోపల అక్కడ ఏమి జరిగిందో మంత్రి గారు ఇన్‌ఫార్మ్ చేస్తారు.

ఉ. 8.50

SRI Y. RAMAKRISHNUDU: It is a different issue and it is not a latest issue. In the last session also we have discussed about the houses to be allotted to various categories. Since it is not a new issue, we need not answer it. If they come in different form, we will definitely answer it.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి (పులివెందుల): ఇది కరంట్ ఇష్యూ కాకుండా ఎట్లా పోయింది? ప్రతి సంవత్సరం 7 లక్షల ఇళ్లు కట్టిస్తామన్నారు. గవర్నమెంట్ వాగ్దానం. ఆ వాగ్దాన భంగం జరుగుతోంది కనుక కరంట్ ఇష్యూనే. ఇంప్లిమెంటేషన్ కార్యక్రమంలో లోకల్ బాడీస్‌ను టోటల్‌గా నెగ్లెక్ట్ చేస్తున్నారు. పారదర్శకత లోపించింది. ప్రభుత్వ పక్షపాత ధోరణి ఖచ్చితంగా ఉంది. మాకు వేరే ఫార్మ్‌లో రావడానికి అభ్యంతరం లేదు. టైం ఎక్కడుంది? కనీసం స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. లోకల్ బాడీస్‌కు రాజ్యాంగపరంగా ఇవ్వవలసిన అధికారాలు ఇవ్వాలి. సంవత్సరానికి 7 లక్షల చొప్పున ఇళ్లు ఇవ్వాలి. రాజ్యాంగపరంగా చేసే కార్యక్రమాలు చెయ్యండి.

మేడమ్ స్పీకర్: మంత్రిగారూ, స్టేట్‌మెంట్ ఇస్తారా?

SRI Y. RAMAKRISHNUDU ; It is not a recent issue. The construction of houses is a continuous activity. It is continuing for years together. In the last session also, we have discussed it and we have answered it very well.ఇప్పుడు టైం లేకపోతే డిసెంబర్‌లో రెయిజ్ చెయ్యండి. ఆన్సర్ చేస్తాము.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: పోయిన సెషన్‌లో ఈ ఇష్యూ వచ్చింది, we have answered it very well అని వారికి వారే సర్టిఫికేట్ ఇచ్చుకున్నారు. ఇందులో పారదర్శకత లోపించింది. తెలుగు దేశం పార్టీ పచ్చ చొక్కాల వారికీ, ఒక ఇల్లు ఉన్న వారికి రెండు ఇళ్లు ఇస్తున్నది. అన్యాయం జరుగుతోంది. స్థానిక సంస్థలకు రాజ్యాంగబద్ధంగా రావలసినవి రాకుండా చేస్తున్నారు. కనీసం స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. అంత కంటే ఎక్కువ అడగము.

మేడమ్ స్పీకర్‌: మిగతాదంతా వదిలేసే ఇదే చర్చ పెట్టుకుందామా చెప్పండి? కూర్చోండి రాజశేఖర రెడ్డిగారూ. మంత్రిగారూ స్టేట్‌మెంట్ ఇస్తారా?

శ్రీ వై. రామకృష్ణుడు: సభలో డిబేట్‌కి ఎలవ్ చెయ్యకుండా, వేరే క్వశ్చన్స్ రాకుండా ఆన్సర్ చేసే సాంప్రదాయం మాకు లేదు. సబ్జెక్ట్‌లోకి పోయే సాంప్రదాయం నాకు లేదు. నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇప్పుడు సమయం లేకపోతే డిసెంబర్‌లో రెయిజ్ చెయ్యమనండి. ఆన్సర్ చెబుతాము. ప్రతి సెషన్‌లోనూ వస్తోంది. ఇది కంటిన్యుయెస్ యాక్టివిటీ. ప్రతి సెషన్‌లోను సమాధానం చెబుతున్నాము. ఈ సెషన్‌లో నోటీస్ ఇచ్చి ఉంటే, చెప్పేవారము.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

( షేం, షేం అనే కేకలు)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## కళాశాల విద్యార్థులకు హై సెక్యూరిటీ అడ్మిషన్ కార్డులు

ప్రశ్న నెం. 51 (7989)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి(బుచ్చయ్యచౌదరి) – గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) ఇంటర్మీడియెట్ విద్యా మండలి (బి ఐ ఇ) ఇంటర్ విద్యార్థులకు హై సెక్యూరిటీ అడ్మిషన్ కార్డులను జారీ చేస్తుందా?
ఆ) పరీక్షలకు హాజరయ్యేందుకు విద్యార్థుల కోసం ఇంటర్మీడియెట్ విద్యా మండలి జారీ చేసే అధీకృత కార్డులు తప్పని సరి అనే విషయం వాస్తవమేనా?
ఇ) అయితే, ఇదే విధానాన్ని కాలేజియేట్ అథారిటీచే కళాశాల విద్యార్థులకు కూడా ప్రవేశ పెట్టడం జరుగుతుందా?

**విద్యాశాఖ మంత్రి ( శ్రీ ఎస్. ఎం డి. ఫరూక్):**

అ) అవునండీ
అ) అవునండీ, వీటికి అదనంగా విద్యార్థులు ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే ముందు హాల్ టికెట్లను కూడా తీసుకోవాలి.
ఇ) లేదండీ

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, ఇంటర్మీడియెట్ అడ్మిషన్స్‌కు సంబంధించి అనేక కళాశాలల వారు అడ్మిషన్స్‌ను చాలా ఎక్కువగా తీసుకోవడం, నిర్ణయించిన స్ట్రెంగ్త్ కంటే క్లాస్ రూమ్స్‌లో ఎక్కువ మందిని కుక్కుతున్నారు అనే భావనతో రెగ్యులేట్ చెయ్యాలని అడ్మిషన్ కార్డ్స్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారా? అనేక అవకతవకలు జరుగుతున్నాయి. ఉన్నత ప్రమాణాలు కాపాడడం కోసం ఈ కళాశాలలలో స్ట్రెంగ్త్‌ను నిర్దేశించిన లక్ష్యం మేరకు ఉండేలా చెయ్యడానికి ఈ కార్యక్రమం తీసుకున్నారా?

డిగ్రీ కాలేజీలలో కూడా అడ్మిషన్ కార్డ్స్ ఇచ్చి, నిర్దేశించిన ప్రకారం స్ట్రెంగ్త్ మెయిన్‌టెయిన్ చేసి ప్రమాణాలు కాపాడడానికి ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారు?

శ్రీ ఎన్. ఎండి. ఫరూక్ః జూనియర్ కాలేజీలలో ఇంటర్మీడియెట్ బోర్డ్ ఆదేశాల మేర కంటే ఎక్కువ మందిని తీసుకోవడం వల్ల అడ్మిషన్ కార్డ్స్ సిస్టమ్ ప్రవేశ పెట్టాము. బుచ్చయ్య చౌదరి గారు చెప్పారు. డిగ్రీ కాలేజీలలో కూడా ఈ విధానం ప్రవేశపెడతారా అని అడిగారు. పి.జి కాలేజీలు, డిగ్రీ కాలేజీలు యూనివర్సిటీ పరిధిలో ఉన్నాయి. దాని గురించి ఇంత వరకూ నిర్ణయం లేదు. అక్కడ ఎఫెక్టివ్‌గానే ఉంది. ఇంటర్మీడియెట్‌లోనే నిర్దేశించిన దాని కంటే ఎక్కువ అడ్మిషన్స్ తీసుకోవడం వల్ల ఇబ్బందులున్నాయి కనుక అడ్మిషన్ కార్డ్స్ ప్రవేశపెట్టాము.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరిః అడ్మిషన్స్ చేస్తున్నారు. వాటిని కంప్యూటరైజ్ చేసి స్టేట్ వైడ్ డేటాను మెయిన్‌టెయిన్ చేస్తారా? చాలా మంది విద్యార్థులు అటెండెన్స్ సరిగ్గా లేకపోయినా చివరిలో పరీక్షలకు కూర్చుంటున్నారు. పూర్తి టైం క్లాసులకు వచ్చే చర్యలు తీసుకుంటారా? కార్డ్స్‌లో ఆ మేరకు ఏమయినా ప్రవేశపెడతారా?

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (నల్లమడ)ః ఇంటర్మీడియెట్ అడ్మిషన్స్, అడిషినల్ సెక్షన్స్, అఫ్లియేషన్స్ అన్నీ విద్యా సంవత్సరం పూర్తయిన తరువాత ఇవ్వడం వల్ల సమస్యలు వస్తున్నాయి. ఇవన్నీ మే, జూన్ మాసాలలో ఇచ్చే ఆలోచన చేస్తారా? జూనియర్ కాలేజీలలో ఎక్సెస్ క్యాండిడేట్స్ ఉంటే గవర్నమెంట్ కాలేజీలకు తరలించే ఆలోచన ఉంది. దాని వల్ల విద్యార్థులకు సమస్య ఉంటుంది. ఈ విషయంలో బోర్డ్ ఏం నిర్ణయం తీసుకుంటుంది? వొకేషనల్ కోర్సులలో ప్యారా మెడికల్ కోర్సులకు సంబంధించి గుర్తించడం లేదు. ల్యాబ్ టెక్నీషియన్స్‌కు ఉద్యోగావకాశాలు లేకుండా పోతున్నాయి. దీని మీద చర్యలు తీసుకుంటారా?

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి(వెంకటగిరి)ః ఇంటర్మీడియెట్ కాలేజీలలో హై సెక్యూరిటీ కార్డ్స్ జారీ చెయ్యడం గురించి ఈ ప్రశ్న ఉత్పన్నం అయింది. హైటెక్ ప్రభుత్వం హై సౌండింగ్ పదాలు వాడుతున్నదనేది అందరికీ తెలిసిన విషయమే. నా క్వశ్చన్ ఏమంటే ఈ హై సెక్యూరిటీ అంటే ఏమిటి? పరీక్షలు వ్రాయడంలో ఈ కార్డ్స్ ఎంత వరకూ ఉపయోగిస్తారు? సెక్యూరిటీ అంటే రక్షణ. ఈ సెక్యూరిటీ ఎందుకు? ఈ క్రొత్త విధానం గురించి మంత్రిగారు వివరిస్తారా?

శ్రీ ఎన్. ఎండి. ఫరూక్ః గౌరవ సభ్యులు రఘునాథ రెడ్డిగారు, బుచ్చయ్య చౌదరి గారు, రాజ్యలక్ష్మి గారు మాట్లాడారు. ఇంటర్మీడియెట్ క్లాసులలో ప్రభుత్వం నిర్దేశించిన దాని కంటే ఎక్కువ మంది విద్యార్థులను చేర్చుకోవడం వల్ల ఇబ్బంది కలుగుతోంది కనుక, హై సెక్యూరిటీ కార్డులు పెట్టి, క్లాసుకు 50 మంది కంటే అధికంగా విద్యార్థులు ఉండరాదని పెట్టాము. హాల్ టికెట్స్ మళ్లీ పరీక్షల ముందు ప్రతి వారికీ ఇస్తాము. రఘునాథ రెడ్డిగారు అన్నారు. ఇంటర్మీడియెట్‌లో వొకేషనల్ కోర్సులలో ప్యారా మెడికల్ వారి గురించి అడిగారు. వారు చెప్పింది కొంత వరకూ వాస్తవమే. మెడికల్ డిపార్ట్‌మెంట్‌కు కూడా సంబంధం ఉంది కనుక వారితో మాట్లాడిన తరువాత చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎక్సెస్ స్టూడెంట్స్ ఉంటే గవర్నమెంట్ కాలేజీలలో చేరిస్తే ఇబ్బంది అన్నారు. అటువంటిదేమీ లేదు. గవర్నమెంట్ కాలేజీలలో పేదలు ఉంటారు కనుక వారికి అడ్మిషన్స్ ఇవ్వక తప్పదు. అటెండెన్స్ గురించి బుచ్చయ్య చౌదరి గారు అడిగారు. దానిపై ముఖ్యమంత్రిగారు డిపార్ట్‌మెంట్‌లో అప్రైజల్ పెట్టారు, ఇండికేషన్స్ పెట్టారు. ప్రతి రోజూ కాలేజీలో ఎంత మంది ఉన్నారనే లెక్కలు తీసుకుంటున్నాము. ట్రాన్స్‌పరెంట్‌గా చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

ఉ.9.00

## సింగూరు ప్రాజెక్టు క్రింద అననుకూల కట్టడాలకు నష్టపరిహారం చెల్లింపు

ప్రశ్న నెం. 52(8618)

Sarvasri K. Chandrasekhara Rao(Siddipet), R.Papa Rao(Sirisilla) and R.Ravindranath Reddy (Alampur)- Will the minister for irrigation be pleased to state:

a) Whether it is a fact that Gazette Notifications have been issued on 24.02.1999 and 27.05.2001 for acquisition of structures which have become unsuitable to reside in Singoor Village due to the construction of Singoor Project;
b) If so, whetehr the process of acquisition has been completed and compensation paid ; and
c) If not, the reasons therefor?

**MINISTER FOR REVENUE (SRI P. ASHOK GAJAPATHI RAJU):**

a) Yes Madam
b & c) The process of acquisition is in progress. Compensation will be paid shortly

## శేరిలింగంపల్లి మండలంలోని రాయదుర్గ జాగీరులోగల ప్రభుత్వ భూమి దురాక్రమణ

ప్రశ్న నెం .53 (8038)

Dr. M.V. Mysoora Reddy(Kamalapuram), Sri J.C. Diwakar Reddy(Tadipathri), Sri Kanna Lakshmi Narayana(Pedakurapadu) and Sri T. Jeevan Reddy(Jagityala) - Will the Minister for Revenue be pleased to state:

a) Whether it has been brought to to the notice of the Government that 526.7 acres of Government land, worth Crores of rupees, in Survey No.83 of Rayadurg Jagir, Serilingampally Mandal in Ranga Reddy Dist. has been encroached; and
b) If so, the action taken by the Government against those land grabbers?

**MINISTER FOR REVENUE (SRI P. ASHOK GAJAPATHI RAJU):**

a) No, Madam
b) Does not arise.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః మంత్రిగారు మాట్లాడుతూ నో, డజ్ నాట్ ఎరైజ్ అన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు దర్యాప్తు జరిపి, 83 సర్వే నెంబరులో 520 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినదని, రెవెన్యూ రికార్డ్స్ ట్యాంపరింగ్‌కు గురయినట్లు, సర్వే సెటిల్‌మెంట్ రికార్డ్స్ ప్రకారం ప్రభుత్వానికి చెందినదని, ఫసలీ 1321, సర్కార్ భూమిగా ఉన్నట్లు తేలిన మాట వాస్తవమా?

శ్రీ పి. అశోక్ గజపతి రాజుః ఆ రిపోర్ట్ ప్రకారంగానే సర్వే నెం. 83లో 525 ఎకరాల 31 కుంటలు ఉన్నట్లు రిపోర్ట్ వచ్చింది. దానిలో ఒక డిస్‌ప్యూట్ హైకోర్టులో ఉంది. 424 ఎకరాల 5 కుంటలు ప్రభుత్వ పొసెషన్‌లో ఉంది. 101 ఎకరాలు 26 కుంటలు ప్రైవేట్ పొసెషన్‌లో ఉంది. అయితే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగానే ఆ ప్రైవేట్ ఓనర్స్ అర్బన్ ల్యాండ్ సీలింగ్‌కి డిక్లరేషన్స్ స్పెషల్ ఆఫీసర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్ ముందు ఫైల్ చెయ్యాలి. అది ఇంకా జరగలేదు. అయితే ప్రస్తుతం భూమి ఖాళీగా ఉంది. టైటిల్ గురించి కోర్టులో కేసు నడుస్తోందని తెలియచేస్తున్నాను.

# నూజివీడు నియోజకవర్గంలో రెవిన్యూ-అటవీ శాఖల మధ్య భూమి సరిహద్దు వివాదం

ప్రశ్న నెం. 54 (7618)

Sri K. Hanumantha Rao(Nuzuvid) - Will the Minister for Revenue be pleased to state:

a) Whether it is a fact that there is boundary dispute between Revenue Land and Forest Land in Nuzvid Constituency; and
b) If so, the steps taken by the Government, in this regard?

**MINISTER FOR REVENUE (SRI P. ASHOK GAJAPATHI RAJU):**

a) Yes, Madam.
b) It has been decided to take up Theodolite Survey operation to settle the dispute.

శ్రీ కె. హనుమంత రావు: అధ్యక్షా, జమీందారీ పరిపాలన రోజులలో ఈ ల్యాండ్ డిస్‌ప్యూట్స్ చాలా ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా ఆ నాడు జమీందారీ చట్టాన్ని పురస్కరించుకుని, జమీందార్లు హ్యాండోవర్ చేసిన భూమిని ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ తీసుకోవాలి. కానీ అశ్రద్ధగా రెవెన్యూ డిపార్ట్‌మెంట్ కన్‌కరెన్స్ ఇచ్చి, గ్రామం ప్రక్కన వరకూ ఆక్రమించుకుని, ప్లాంట్స్ చేశారు. అదే కాకుండా సిద్దాంతి నగర్, నర్సపేట రెవెన్యూ విలేజ్‌లో ఈ మధ్యన జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు విజ్ఞప్తులు ఇచ్చారు. అక్కడ ఫారెస్ట్ ల్యాండ్‌కు పట్టాలిచ్చారు. ప్లాంట్స్ సర్వే అని ఆరేడు సంవత్సరాల నుంచీ కాలయాపన చేస్తున్నారు. అటు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కానీ ఇటు రెవెన్యూ డిపార్ట్‌మెంట్ కానీ శ్రద్ధ తీసుకోవడం లేదు. ఈ విధంగా ఈ నియోజక వర్గంలో రమణక్కపేట, ఈదర, చొప్పిడిమెట్ట, అంగనాపేట, కాసుపేట, నర్సపేట అన్ని గ్రామాలలోను డిస్‌ప్యూట్ ఉంది. రెవెన్యూ లెక్కలు లేక, వారినీ, డి.ఎఫ్.ఓను అనేక సార్లు అడిగినా వస్తామని అనడం తప్ప ఫీల్డ్ వర్క్ చెయ్యడం లేదు. దాని వల్ల అక్కడ అశాంతి ఏర్పడింది. నర్సపేట ప్రాంతంలో అన్ని పార్టీల వారు ఫారెస్ట్ ఎంత వరకూ ఉంది, ఎంత మందికి పట్టాలిచ్చారు అనేది అడిగారు. ఎవరయినా బాధ్యత వహించండి. అనేక సార్లు లిఖితపూర్వకంగా ఇచ్చాము. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌ను, కలెక్టరు, జాయింట్ కలెక్టర్‌కు ఇచ్చాము. కానీ వారు సహకరించడం లేదు. ప్రత్యామ్నాయ మార్గం చూడాలి. పని వత్తిడి ఉన్నా జె.సిని వారం, పది రోజులు ఈ ఇష్యూ మీద ఉంచకపోతే సమస్య తీరదు. ఇంకా మునుముందు లా అండ్ ఆర్డర్ సమస్య వచ్చే అవకాశముంది. చొప్పిడి మెట్ట గ్రామంలో కొండ పోరంబోకు ఉంది. పట్టాలిచ్చారు. రెవెన్యూ ఫారెస్ట్ అన్నారు. రెవెన్యూ లెక్కలలో కొండపోరంబోకు అని వ్రాస్తే, ఫారెస్ట్ అని వ్రాస్తే, ఫారెస్ట్ క్రింద డిక్లేర్ చేస్తారు. కనుక ఒరిజినల్ రికార్డ్స్ వెరిఫై చేసి, ఆ జమీందారు కానీ మొఖాసాదారు కానీ ఎన్ని ఎకరాలు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగించారు అని సర్వే చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది. జాయింట్ కలెక్టరు, కలెక్టరు దీని విషయంలో పరిష్కారం చెయ్యాలని కోరుతున్నాను. తిరువూరు, మైలవరం అప్‌ల్యాండ్ ఏరియాలలో మొత్తం ఉంది. పరిష్కారం చెయ్యాలి. పర్సనల్ ఇంట్రస్ట్ తీసుకోవాలని చెబుతున్నాను.

శ్రీ కె. విశ్వనాథం(ఉంగుటూరు): పశ్చిమ గోదావరి జిల్లా ఉంగుటూరు నియోజక వర్గంలో కూడా జి. కొత్తపల్లి గ్రామంలో 1800 ఎకరాల భూమి రెవెన్యూ, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌ల మధ్య డిస్‌ప్యూట్‌లో ఉంది. 10 సంవత్సరాల నుంచీ రెవెన్యూ, ఫారెస్ట్ వారికి చెబుతున్నాము. మా మంత్రిగారి ద్వారా చెప్పాము. 2001లో ముఖ్యమంత్రిగారు మా నియోజక వర్గానికి వస్తే వారు హామీ ఇచ్చారు. రెవెన్యూ, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్స్ వారు జాయింట్ ఇన్స్‌పెక్షన్ చేసి, ప్రత్యేకంగా ఆ డిస్‌ప్యూట్‌ని తేల్చకపోవడం వల్ల, అక్కడ అశాంతి కలుగుతోంది. ఫారెస్ట్ వారు వారి మీద దౌర్జన్యం చేయడంతో చాలా గ్రామాలలో అశాంతి ఉంది. తప్పకుండా పరిష్కరించాలి. తమరి ద్వారా రెవెన్యూ మంత్రిగారిని కోరుతున్నాను. జాయింట్ ఇన్స్‌పెక్షన్ చేసి వెంటనే పరిష్కారం చెయ్యాలి.

ఉ.9.10

శ్రీ డి. శ్రీధర్ ( మంథని): మేడమ్ స్పీకర్, నా మంథని నియోజకవర్గంలోని మూడు మండలాలను కలిపే ఒక రింగ్ రోడ్డును 1993వ సంవత్సరంలో శాంక్షన్ చేసినప్పటికీ, రెవెన్యూ, ఫారెస్టు డిపార్టుమెంట్ల మధ్య ఉన్న డిస్‌ప్యూట్ వల్ల ఈ రోజు వరకు ఆ రోడ్డు నిర్మాణం జరగలేదు.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పింది, రెవెన్యూ మరియు ఫారెస్టు డిపార్టుమెంట్లకు మధ్య ఉన్న కొన్ని డిస్‌ప్యూట్స్ వల్ల మధ్యలో ప్రజలు నలిగిపోతున్నారని. కాబట్టి జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేయించవలసిందిగా సలహా ఇచ్చారు. అవి రెవిన్యూ భూములా, ఫారెస్టు భూములా అని తేల్చడానికి మేము ప్రయత్నిస్తాం . ఇది ఏ ఒక్కరి ఇంటరెస్టో కాదు, అందరి ఇంటరెస్టు. అందుకోసమని, ఈ సమస్యను తేల్చడానికి మేము కృషి చేస్తామని తమరి ద్వారా గౌ.సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

## తెలుగు గ్రామీణ మాగాణి సమారాధన పథకము క్రింద గిరిజనులకు పట్టాల జారీ

ప్రశ్న నెం.55(7630-ఎ)

సర్వశ్రీ జి. నగేష్ (బోథ్), రమేష్ రాథోడ్(ఖానాపూర్), శ్రీమతి పాల్వాయి రాజ్యలక్ష్మి (సిర్‌పూర్)- గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) 1987 సంవత్సరంలో ఆదిలాబాద్ జిల్లా గిరిజన ప్రాంతంలోని అటవీ భూమిని సర్వే జరిపి, టిజిఎంఎస్ (తెలుగు గ్రామీణ మాగాణి సమారాధన పథకం ) క్రింది గిరిజనులకు పట్టాలను జారీ చేసిన విషయం వాస్తవమేనా?
ఆ ) అయితే, ప్రయోజనం పొందిన గిరిజనుల సంఖ్య ఎంత?
ఇ) సర్వే జరిపిన భూమి ఏదైనా పంపిణీ చేయకుండా మిగిలి ఉందా?

**అడవులు, పర్యావరణ శాఖ మంత్రి తరఫున రోడ్లు భవనాల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ):**

అ) కనిపించని అటవీ సరిహద్దులను నిర్ధారించేందుకు 1987 సంవత్సరంలో ఆదిలాబాద్ జిల్లాలోని అటవీ భూమిని సర్వే చేయడం జరిగింది. అటవీ భూమికి సంబంధించి ఎట్టి పట్టాలను జారీ చేయలేదు.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జి. నగేష్ : అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లాలో ముఖ్యంగా ఇంద్రవెల్లి, నార్నూరు, ఉట్నూరు ప్రాంతాల్లో 1980 సంవత్సరం కంటె పూర్వం నుండి గిరిజనులు కాసు చేసుకుంటున్న భూములకు 1986-87 సంవత్సరంలో తెలుగు గ్రామీణ మాగాణి సమారాధన పథకం కింద , జాయింట్ సర్వే చేయించి పట్టాలివ్వడం జరిగింది. రెవెన్యూ, ఫారెస్టు డిపార్టుమెంట్‌లతో సర్వే పూర్తి

చేసిన తరువాత దాదాపుగా 3600 ఎకరాలకు పట్టాలు కూడ ఇవ్వడం జరిగింది. కాని 1987 సంవత్సరంలోనే సర్వే పూర్తి అయినప్పటికీ, ఇంకా మిగిలిన 1500 ఎకరాలకు పట్టాలు ఈ రోజు వరకు గిరిజనులకు ఇవ్వలేదు. అదే విధంగా ఇంద్రవెల్లి మండలంలోని పోచంపలి, వాయ్‌పేట, కొండాపూర్ గ్రామాల్లోని సర్వే నంబర్లు 29,31,32లు, అదే మాదిరిగా అదే ఇంద్రవెల్లి మండలంలోని జిన్నారం ప్రాంతంలోని సర్వే నంబరు 3,4 లో కూడ సర్వే చేసి, 200 ఎకరాలకు పట్టాలివ్వడం జరిగింది. అయితే ఇంకా దాదాపు 75 ఎకరాలకు ఆ ప్రాంతంలోని గిరిజనులకు పట్టాలు ఇవ్వవలసి ఉంది.

శ్రీ రమేష్ రాథోడ్ : అధ్యక్షా, 1980 కన్నా ముందు ఖానాపూర్ నియోజకవర్గంలో దాదాపు 28 వేల ఎకరాల్లో గిరిజనులు కల్టివేట్ చేసుకొంటున్నారు. ఆదిలాబాద్ జిల్లా మొత్తం 80 వేల ఎకరాల్లో 1980 కన్నా ముందు నుండి గిరిజనులు కల్టివేట్ చేసుకొంటూ ఉండగా, వారికి 1987లో పట్టాలిచ్చారు. ఆ తరువాత ముఖ్యమంత్రిగారు వచ్చినపుడు, సిర్‌పూర్ నియోజకవర్గంలోని ఆసర్‌పల్లి, కెరిమెరి మండలాల్లో గిరిజనులు కోరుకుంటే త్వరలోనే పట్టాలిస్తామని చెప్పడం జరిగింది. కాబట్టి మారుమూల ప్రాంతాల్లోని గిరిజనులను దృష్టిలో పెట్టుకొని, కల్టివేట్ చేసుకుంటున్న గిరిజన రైతాంగం అందరికీ పట్టాలు ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

శ్రీమతి పి. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లాలో కొంత మంది గిరిజనులు 1980 పూర్వం నుండి భూములను సాగుచేసుకొంటూ ఉన్నారు. తెలుగు గ్రామీణ మాగాణి సమారాధన పథకం కింద ఈ భూములకు కొంత మంది గిరిజనులకు పట్టాలు ఇవ్వడం జరిగింది. అయితే మంత్రిగారు పట్టాలు జారీ చేయలేదని తెలియచేస్తున్నారు. మరి ఆ ప్రాంతంలో కొంతమందికి పట్టాలివ్వడం జరిగింది. ఇంకా కొంత మంది గిరిజనులు దానిపైనే ఆధారపడి జీవిస్తున్నారు మా నియోజకవర్గంలో . కాబట్టి ఆ గిరిజనుల అభివృద్ధిని కూడ దృష్టిలో పెట్టుకొని, వారు సాగుచేసుకొంటున్న భూములకు పట్టాలివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్): అధ్యక్షా, చాల సంవత్సరాలనుండి అటవీ భూములను సాగుచేసుకొంటున్న హరిజన, గిరిజనులకు డి.ఫారమ్ పట్టా సర్టిఫికేట్లు ఇచ్చే ప్రతిపాదన ఏదైనా ఉందా? లేకపోతే, వారి యొక్క ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే విధంగా హార్టికల్చర్‌ను డెవలప్ చేసి, వారికి సహకరించే పథకం ఏదైనా మీ దగ్గర ఉందా అని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, 1980 కంటె పూర్వం నుండి సాగుచేసుకొంటున్న గిరిజన రైతులకు పట్టాలు ఇవ్వలేదు. అనేక వేల కుటుంబాలున్నాయి. ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి 29 షెడ్యూల్డు మండలాల్లో ప్రధానంగా వేలాది మంది గిరిజనులకు పట్టాలు ఇస్తున్నారా లేదా తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లాలో 1986-87వ సంవత్సరంలో అటవీ భూములకు వెలుపల ఉన్న బంజరు భూములను సర్వే చేసి, 1,33, 425 ఎకరాలను సుమారు 33,626 మందికి పట్టాలివ్వడం జరిగింది. ఆ భూములను ఐటిడిఏ సంస్థ ద్వారా గిరిజనులు అభివృద్ధి చెందడానికి అవకాశం కల్పిస్తూ వారికి ఇవ్వడం జరిగింది. ఇక ఎట్టి అటవీ భూములను ఇచ్చే ఆలోచన కాని, ప్రశ్నే కాని ఉత్పన్నం కాదు.

శ్రీ రమేష్ రాథోడ్ : 1980కు ముందు నుండి కల్టివేట్ చేసుకొంటున్న వారిలో కొంత మందికి పట్టాలు ఇచ్చారు. ఇంకా కొంత మంది మిగిలిపోయారు. అందరికీ సమాన అర్హత కల్పించాలి కదా !

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : ఆ రోజున సర్వేలో తేలింది 1,33,000 ఎకరాలు . దానిని మొత్తం పంచడం జరిగింది. ఇంకా ఏదైనా ఉంటే, రెవెన్యూ మినిస్టర్‌కు తెలియచేస్తే తప్పకుండా ప్రభుత్వ భూములుంటే, గిరిజనులకు పంచడం జరుగుతుంది.

## రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థచే ఎ.సి. బస్సుల నిర్వహణ

ప్రశ్న నెం. 56 (8229)

సర్వశ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, శ్రీ పి. కిష్టారెడ్డి(నారాయణ్‌ఖేడ్), కె.ఆర్.సురేష్ రెడ్డి(బాలకొండ), శ్రీమతి జి. కుతూహలమ్మ(వేపంజేరి), శ్రీ కె.సూర్యప్రతాపరెడ్డి (ధర్మవరం)– గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ)ఎపిఎస్ఆర్‌టిసి కొనుగోలు చేసిన లేటెస్ట్ మోడల్ ఎసి బస్సులను నడిపే స్థితిలో లేనందున ఆ బస్సులను డ్రైవర్లతోపాటు ప్రయివేట్ ఆపరేటర్లకు అప్పగిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, వాటిని నడిపే స్థితిలో లేమని తెలిసి కూడా ఎపిఎస్ఆర్‌టిసి బస్సులను ఎందుకు కొనుగోలు చేసింది?
ఇ) ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**రవాణా శాఖ మంత్రి (శ్రీ ఎం .దామోదర్‌రెడ్డి ):**

అ) లేదండీ
ఆ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. కిష్టారెడ్డి : మేడమ్, ప్రశ్న ఉత్ప న్నం కాదని మంత్రిగారు చెపుతున్నారు. ఎపిఎస్ఆర్‌టిసి సంస్థ ఏ.సి. బస్సులను కొనుగోలు చేసి, వాటిని నిర్వహించలేక, చేతకాని తనంతో వాటిని డిపోల్లోనే ఉంచడం జరిగింది. మరి దీని మీద మంత్రిగారికి అవగాహన ఉందో లేదో నాకు తెలియదు. ఆర్‌టిసి వారు మంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చారో లేదో . మా మెదక్ జిల్లాలో కూడ లగ్జరీ బస్సులను కొని, వాటిని నిర్వహించలేక, డ్రైవర్లతో సహా ప్రయివేట్ వాళ్లకు అప్పజెప్పేందుకు చర్యలు తీసుకొంటున్నారు. అది వాస్తవమా, కాదా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : మేడమ్ మంత్రిగారు, ఇంత పేలవమైన సమాధానం ఇస్తారని నేను అనుకోలేదు. ఆర్‌టిసి వారు 10 వోల్వా బస్సులను కొన్నారు. వాటిని మీరు ఏ విధంగా నిర్వహిస్తున్నారు? టిక్కెట్లు అమ్మడం మా చేత కాదని చెప్పి, ప్రయివేట్ వాళ్ల చేత టిక్కెట్లు అమ్మించే కార్యక్రమం పెట్టుకున్నారు. 80 శాతం మీకు, ఆ మీద వచ్చిన ఆదాయం, కలెక్షన్స్ అంతా ప్రయివేట్ వాళ్లకే ఇచ్చే విధంగా మీరు ఏర్పాటు చేసుకున్న మాట వాస్తవమా, కాదా? మార్కెటింగ్‌లో ఈ ప్రభుత్వం చాల ఎక్స్‌పర్ట్ . ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వ సంస్థలన్నింటిని అప్పళంగా అమ్మగల్గిన సామర్థ్యం కల్గిన వారు ప్రభుత్వంలో ఉండగా, చివరకు టిక్కెట్లును కూడ మీరు అమ్మలేరా? ఏ.... మీరు అంత చేతకాని వారుగా ఉన్నారా? సంస్థను మీరు అంతగా నీరుగార్చవలసిన అవసరం ఏముంది? 10 వోల్వా బస్సులను మీరు కొన్న మాట వాస్తవమా, కాదా? ప్రక్కన కర్ణాటక రాష్ట్రం బ్రహ్మాండంగా పనిచేస్తున్నది. అక్కడ 1999 లో 36 కోట్ల రూ.లు నష్టంతో ఉంటే, ఈ రోజున 80 కోట్ల రూ.ల లాభంతో ఉంది. ఇక్కడ 1994లో కాంగ్రెస్

ప్రభుత్వం 84 కోట్ల రూ.ల లాభంతో ఉన్న ఆర్‌టిసి సంస్థను మీకు అప్పజెప్పితే, ఈ రోజున వందల కోట్ల రూపాయల నష్టాలతో సంస్థను నడిపిస్తున్నారు. ఏమిటి మీ ఉద్దేశ్యం ? ఆర్‌టిసి సంస్థను మీరేమి చేయబోతున్నారు?

డా.ఎస్. అరుణ(గుంటూరు-2) : అధ్యక్షా, ఆర్‌టిసి గరుడ బస్సులు తీసుకొని వచ్చిన తరువాత ప్రజలకు చాల సౌకర్యంగా ఉందండీ. హైదరాబాద్‌కు రావాలంటే చాల ఈజీగా రీచ్ అవుతున్నాము. కాని ఈ బస్సులన్నీ విజయవాడలో స్టార్ట్ అయి హైదరాబాద్‌కు వస్తున్నాయి. దాని వల్ల మా గుంటూరు వాళ్లకు చాల అసౌకర్యంగా ఉంది. కాబట్టి ఒక గంట ముందుగా గుంటూరులో ఆ బస్సులు స్టార్ట్ అయ్యేటట్లు మంత్రిగారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ప్రేమ్ సింగ్ రాథోడ్ (మహరాజ్‌గంజ్): అధ్యక్షా, ప్రస్తుతం హైదరాబాద్ నుండి తిరుపతికి ఒక్క ఎ.సి. బస్సు కూడ లేదు. దయచేసి ఈ పుణ్యక్షేత్రం అయిన తిరుపతికి ఒక ఎ.సి. బస్సు ఇప్పించండి.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, ఆర్‌టిసి నిర్వహణ వల్ల సంస్థకు నష్టం వస్తున్న మాట వాస్తవమా కాదా? ఆ పది వోల్వా బస్సులు ఏయే రూట్లోల్లో తిరుగుతున్నాయో వివరాలు ఇవ్వండి. వాటి వల్ల రోజు వారీగా ఎంత ఆదాయం వస్తున్నదో చెప్పమనండి. చివరగా ఒక్క మాట . మీరు ఖరీదు చేస్తున్న స్పేర్ పార్ట్స్‌కు, ప్రయివేట్ బస్సు ఆపరేటర్స్ ఖరీదు చేస్తున్న స్పేర్ పార్ట్స్ వాల్యూ మీ ద దాదాపు 30 నుండి 40 శాతం డిఫెరెన్స్ ఉండటం వల్ల ఆర్‌టిసి నష్టాల్లోకి పోతున్న మాట వాస్తవమేనా?

డా.జి. కుతూహలమ్మ : అధ్యక్షా, మేము అడిగిన మూడు ప్రశ్నలకు లేదండీ, ఉత్పన్నం కాదు అని అన్నారు. కొత్తగా అడిగే ప్రశ్నలకు అయినా సరైన సమాధానం చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అధ్యక్షా, ఇప్పటివరకు లేకపోయినా, ఇక మీదట అయినా ఎ.సి. బస్సులను కొని, దూర ప్రాంతాలకు నడిపి, ప్రయాణ సమయాన్ని తగ్గించే యోచన ప్రభుత్వం దగ్గర ఉందా? ఆదాయాన్ని పెంచేందుకు ఇది మంచి యోచన. దీనిని ఆలోచించవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం. దామోదర్ రెడ్డి (కమలాపూర్): అధ్యక్షా, గౌరవ సభ్యురాలు కుతూహలమ్మగారు తెలియచేసినట్లుగా దూర ప్రాంతాలకు ఎక్కువ కమ్‌ఫర్టబుల్‌గా ఉండాలనే ఉద్దేశ్యంతో 10 వోల్వా బస్సులను ఖరీదు చేసిన మాట వాస్తవమే. గత కొద్ది మాసాలుగా అవి హైదరాబాద్ టు బెంగళూరు, హైదరాబాద్ టు ముంబాయి, విజయవాడ టు హైదరాబాద్, తిరుపతి టు బెంగళూరు, నెల్లూరు టు బెంగళూరు, ఈ అయిదు రూట్లో రెండేసి బస్సుల చొప్పున బాగా నడుస్తున్నాయి. రఘువీరారెడ్డిగారు చెప్పినట్లుగా వోల్వా ఎ.సి. బస్సులు హై స్టాండర్డ్స్‌లో ఉన్నాయి. బెంగళూరు, ముంబాయిల్లో ఆర్‌టిసికి తగినంతగా నెట్‌వర్క్ లేకపోవడం వల్ల ప్రయివేట్ ఏజెన్సీలకు టికెంట్ బుకింగ్ పనులు అప్పజెప్పడం జరిగింది. బస్సులను మాత్రం ప్రయివేట్ వాళ్లకు ఇవ్వడం లేదు. కర్ణాటకలో కూడ వోల్వా బస్సులను పర్చేజ్ చేశారు. అయితే అక్కడ కూడ టికెట్ బుకింగ్‌ను ప్రయివేట్ ఏజెన్సీల ద్వారానే నిర్వహిస్తున్నారు. అదే విధంగా రాజస్థాన్ స్టేట్‌లోని ఆర్‌టిసి వారు కూడ వోల్వా బస్సులను ఖరీదు చేసి, హైర్‌కు ఇవ్వడం జరిగింది. వాటిని జైపూర్ టు ఢిల్లీ నడుపుతున్నారు. కిష్టారెడ్డిగారు మాట్లాడుతూ, ఆర్‌టిసి బస్సులను ఐడిల్‌గా ఉంచారు, వాటిపై నాకు అవగాహన ఉందో లేదో అని అన్నారు. నాకు పూర్తి అవగాహన ఉంది. వారికే అవగాహన లేక అటువంటి ప్రశ్న వేశారు. ఆర్‌టిసి సంస్థకు 19947 బస్సులున్నాయి. అవన్నీ రెగ్యులర్‌గా, కంటిన్యూస్‌గా నడుస్తున్నాయి.
ఉ.9.20

## పారిశ్రామిక ఏకగవాక్ష క్లియరెన్సు చట్టం అమలు

ప్రశ్న నెం. 57(7620-ఇ)

సర్వశ్రీ కాగిత వెంకట్రావు(మల్లేశ్వరం), డి. శివరామ్(కందుకూరు), దేవినేని ఉమామహేశ్వరరావు(నందిగామ), శ్రీమతి గోగినేని ఉమ(తెనాలి), శ్రీ బి. సత్యానందరావు(కొత్తపేట) – గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంలో పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి వీలు కల్పించేందుకు రాష్ట్రంలో పారిశ్రామిక ఏక గవాక్ష ఆమోద చట్టం (2000)లోని 17వ చట్టం అమలులోకి వచ్చిన మాట వాస్తవమేనా?
(ఆ) రాష్ట్రంలో కల్పించబోయే ఉపాధితోపాటు పెట్టుబడి వివరాలేమిటి?

**భారీ పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ కె. విద్యాధరరావు ):**

(అ)అవునండీ . 2002 ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ఏక గవాక్ష ఆమోదాల చట్టం, 22–6–2002 తేదీ నుండి అమల్లోకి వచ్చింది.
(ఆ) 34492 మందికి ప్రతిపాదిత ఉపాధి అవకాశాలతోపాటు, రూ. 8065.28 కోట్ల పెట్టుబడితో 181 భారీ, మధ్యతరహా పరిశ్రమల నుండి 15–9–2003 తేది నాటికి రాష్ట్ర స్థాయి నోడల్ సంస్థకు ప్రతిపాదనలు అందాయి. వీటిలో 15452 మంది వ్యక్తులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ రూ. 5930.56 కోట్ల పెట్టుబడితో 142 పారిశ్రామిక యూనిట్లకు పూర్తిగా అనుమతులు ఇవ్వడం జరిగింది.

చిన్నతరహా పరిశ్రమలకు సంబంధించి, 32028 మంది ప్రతిపాదిత ఉపాధి అవకాశాలతో రూ. 526.37 కోట్ల పెట్టుబడితో 2806 యూనిట్ల నుండి జిల్లా స్థాయి నోడల్ సంస్థలకు ప్రతిపాదనలు అందాయి. వీటిలో, 23,467 మంది వ్యక్తులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, రూ. 385.68 కోట్ల పెట్టుబడితో 2056 పారిశ్రామిక యూనిట్లకు పూర్తిగా అనుమతులు ఇవ్వడం జరిగింది. రాష్ట్ర పెట్టుబడుల అభివృద్ధి సంఘం (ఎస్ఐపిసి), రాష్ట్ర పెట్టుబడుల అభివృద్ధి మండలి (ఎస్ఐపిబి ) చట్టం అమలును రెగ్యులర్‌గా పర్యవేక్షిస్తున్నాయి.

డా.దివి శివరాం : మేడమ్ స్పీకర్, ఇది చాల సంతోషం . లైసెన్స్ రాజ్ నుండి, కంట్రోల్ రాజ్ నుండి తప్పించి, ఒక పారదర్శకమైన చట్టాన్ని తీసుకొని రావడం చాల సంతోషం . సింగిల్ విండో సిస్టమ్‌ను తీసుకొని రావడం చాల మంచిది. అయితే ఇప్పుడు మంత్రిగారు 142 యూనిట్లను క్లియర్ చేయడం అయిందన్నారు. వాటిని క్లియర్ చేసిన తరువాత ఎంత కాలం లోపల ఆ యూనిట్స్ ఓపెన్ చేయాలి? ఫలానా టైమ్ లోపల ఓపెన్ చేయాలని క్లియర్‌కట్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగిందా? ఎందుకంటే క్లియరెన్స్ ఇచ్చి, స్టార్ట్ కాని యూనిట్స్ చాల ఉన్నాయి. 34,492 మందికి ఎంప్లాయిమెంట్ వచ్చే అవకాశం ఉందన్నారు. అయితే క్లియరెన్స్ పొందిన యూనిట్లు అన్నీ స్టార్ట్ అయితేనే అంత మందికి ఉద్యోగాలు వస్తాయి. కాబట్టి ఒక నిర్దిష్ట టైమ్ లోపల యూనిట్లు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. రెండవది, క్లియరెన్స్ ఇవ్వడమే కాకుండా, సరైన టైమ్‌లో రాయితీలు ఇచ్చే అవకాశం కూడ కల్పించాలి. మరొక విషయం ఏమిటంటే, ఎపిఐఐసి ద్వారా కొన్ని ఏరియాలను సెలక్టు చేసి, వాటి మీద చాల డబ్బు ఖర్చు పెట్టి డెవలప్ చేశారు. ఉదాహరణకు మా ఊరి ప్రక్కన కొండెపి నియోజకవర్గంలోని శింగరాయకొండ దగ్గర లక్షలాది రూపాయలతో కొంత ఏరియాను డెవలప్ చేశారు. కాని దానిని ఇంతవరకు సరిగా యుటిలైజ్ చేసుకోవడం లేదు. అయిదారు సంవత్సరాల నుండి అలాగే ఉండిపోయింది. నేను ఈ మధ్యనే తానా సభలకు వెళ్లాను . మరి మంత్రిగారు వెళ్లారో లేదో నాకు తెలియదు. అక్కడ ఉన్న ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు చెప్పింది ఏమిటంటే, రూల్స్ అయితే మీరు తెచ్చారు కాని, మాకు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ప్రొవైడ్ చేయడం లేదు, సింగిల్ విండో పెట్టి క్లియరెన్స్ ఇవ్వడమే కాకుండా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కూడ ఎక్కువగా ఇవ్వవలసిన అవసరం ఉందని, తద్వారా రాష్ట్రంలో ఇండస్ట్రలైజేషన్ ఎక్కువ అవుతుందని

చెప్పారు. ఆ విషయాన్ని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. కాబట్టి ఆ పద్ధతిలో చర్యలు చేపట్టవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.జి. ఉమ : మేడమ్ స్పీకర్, ఈ సింగిల్ విండో క్లియరెన్స్ సిస్టమ్‌ను తీసుకొని వచ్చినందు వల్ల ఈ రోజున మహారాష్ట్ర తరువాత దేశంలో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానాన్ని సాధించిదంటే అది మనందరికీ గర్వ కారణం . అయితే ఈ రోజు మన రాష్ట్రంలో ఉన్నటువంటి కొన్ని పాలసీల విషయంలో ముఖ్యంగా అడ్వాన్స్డ్ బ్యాంకింగ్ ఫెసిలిటీస్‌ను వారికి మనం క్రియేట్ చేయవలసిన అవసరం ఉంది. అట్లాగే టెలికమ్యూనికేషన్స్ ఫెసిలిటీస్ విషయంలో కూడ కొన్ని పాలసీల్లో ఫ్లెక్సిబిలిటీ తీసుకొని వస్తే, ఇంకా ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంది. కాబట్టి ఈ అంశాల్లో ప్రభుత్వం చేస్తున్నటువంటి ఆలోచన ఏమిటో తెలియచేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ (ఇందుర్తి): అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని ఒక మాట అడగదలచుకున్నాను. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ అనే ఒక సంస్థ ఉంది. దానిని మూసివేస్తామని గతంలో చెప్పడం జరిగింది. ఆ సంస్థను మూసివేయబోతున్నారా? ఆ సంస్థ యొక్క ఎకనామిక్ కండిషన్ ఏమిటి? ఈ సంస్థ ద్వారా స్థాపించబడిన ఇండస్ట్రీస్‌ల్లో ఎన్ని సిక్ అయ్యాయి? ఎన్ని పనిచేస్తున్నాయి? అదే విధంగా కొత్తగా వచ్చే ఎంటర్‌ప్రీన్యుర్స్‌ను ఎంకరేజ్ చేస్తామన్నారు. ఎట్లా చేయబోతున్నారు? సింగిల్ విండో సిస్టమ్ తెచ్చామంటున్నారు. ఇప్పటికి ఎన్ని సింగిల్ విండో సిస్టమ్స్ ఉన్నాయి. ఇప్పుడు తెచ్చే సింగిల్ విండో సిస్టమ్ వల్ల కలిగే అడ్వాంటేజ్ ఏమిటి?

శ్రీ కె.సత్యనారాయణ (సంగారెడ్డి): మేడమ్ స్పీకర్, ఆసియాలోనే పటాన్‌చెరు పారిశ్రామిక వాడ చాల పెద్దది. అయితే ఈనాడు అక్కడ 80 శాతం ఇండస్ట్రీస్ బంద్ అయిపోయాయి. చాల దారుణమైన పరిస్థితి. అక్కడ ఈనాడు ప్రభుత్వ సంస్థలన్నీ ప్రయివేట్‌పరం అయిపోయాయి. మెషినరీ అంతా స్క్రాప్‌గా అమ్మేసుకుంటున్నారు. ఆల్విన్ వాచ్ మరియు ఎ.పి. స్కూటర్స్ అనే రెండు ప్రధానమైన ఇండస్ట్రీస్ ఉండేవి. కాని వాటిని ప్రయివేట్ పరం చేయడం వల్ల కోట్లాది రూపాయల విలువ చేసే మెషినరీ అంతా ఐడిల్‌గా ఉంది. కాబట్టి అవి తిరిగి పనిచేసే విధంగా ఏదైనా కార్యచరణ పథకాన్ని తీసుకొని వస్తారా? వాటిని స్టార్ట్ చేయించినట్లయితే వేలాది మందికి లాభం కల్గుతుంది. అట్లాగే మా కాస మైసారం ఇండస్ట్రియల్ ఏరియాలో టెక్స్‌టైల్ పార్క్‌ను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. దాని పొజిషన్ ఏమిటి?

శ్రీ డి. ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. సింగిల్ విండో సిస్టమ్ వల్ల పారిశ్రామిక వేత్తలకు బాగానే ఉంది. కాని అసలు ఇదంతా పెట్టిన తరువాత, ఆ పెట్టిన ఇండస్ట్రీస్ సరిగా పనిచేయడానికి, జిల్లా యంత్రాంగం కాని, సిబ్బంది కాని వారిలో మార్పు వచ్చే విధంగా ఓరియంటేషన్ వచ్చే విధంగా జిల్లా స్థాయిలో కాని, రాష్ట్ర స్థాయిలో కాని ఓరియంటేషన్ ప్రోగ్రామ్స్ కండక్ట్ చేసే ఆలోచన చేస్తారా? అదే విధంగా ఎంత ఉత్సాహంతో ఇండస్ట్రీస్‌ను పెట్టారో, అంతే ఉత్సాహంతో ఇండస్ట్రీస్‌ను ముందుకు తీసుకొని బ వెళ్లడానికి ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారో తెలుపవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.9.30

డా. ఎన్. సుధాకరరావు (చెన్నూరు): అధ్యక్షా, వరంగల్లు జిల్లా , చెన్నూరు నియోజకవర్గం తొర్రూరులో ఆటోనగర్ గురించి మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను. దయచేసి దానిని కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు : అధ్యక్షా, శివరాం గారు అడిగేరు, ఇన్ని క్లియొరెన్సులిచ్చారని, 181 యూనిట్సులో 142కి ఇచ్చారు, ఇందులో గ్రౌండింగ్ కి టైం లిమిట్ గురించి అడిగేరు. ఇందులో 41 ఇండస్ట్రీస్ గ్రౌండ్ అయ్యాయి. అందులో 14 ప్రొడక్షనులోకి వచ్చాయి. 27 ప్రారంభం కావడానికి రెడీగా ఉన్నాయి. టైం లిమిట్ గురించి కూడా చెప్పాను. 2002 నుంచి తేది 30-9-2003 వరకూ ఇచ్చిన మొత్తం క్లియరెన్సు, చట్టం వచ్చినప్పటి నుంచి వచ్చినవి చెప్పాను. టైం లిమిట్ ఫిక్స్ చేయలేం. అనుమతి ఇవ్వడమే తప్ప, ప్రభుత్వ కర్తవ్యం గాని బాధ్యత గాని టైం లిమిట్‌లో ప్రారంభించాలని గాని, టైం బౌండు ఇవ్వలేము. ఒకసారి దేనికైనా సైటు ఇచ్చాక, దేని కొరకు ఆ సైటు ఇవ్వబడిందో దానికి వినియోగించకపోతే, ఆ సైటును వెనక్కి తీసుకునే అవకాశం ఉంది. వారన్నట్టు ఈనాడు రాష్ట్రంలో చాలా చోట్ల సైట్సు ఎలకేట్ చేశాము. టోటల్ యుటిలిటీ రాకపోవడం వాస్తవమే. జనరల్‌గా మన ఆంధ్ర రాష్ట్రమే కాదు, ఇండస్ట్రీస్ విషయంలో భారతదేశంలోనే కాదు, ప్రపంచంలోనే స్లంప్ ఉంది. ఖాయిలా పడిన ఇండస్ట్రీస్ గురించి సత్యనారాయణ గారు చెప్పారు. నేను ఎప్పుడూ చెబుతున్నాను. Nearly 30% of the industries in Andhra Pradesh are under sick while 28% of them are under lock-out. వీటిని రివైవ్ చేయడానికి మేజర్ ఇండస్ట్రీస్ అయితే బిఐఎఫ్ఆర్ ద్వారా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌ను ప్రత్యేకమైన జీఓ 359 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రివైవ్ చేయడానికి బోర్డు నొకదానిని క్రియేట్ చేశాము. ఎవరైతే బోర్డుకి అప్లయి చేసుకున్నారో వారికి రివైవ్ చేసుకోడానికి అవకాశం ఇచ్చి, కొన్ని ఇండస్ట్రీస్‌ను రివైవ్ చేయడం జరుగుతోంది.

వెంకటేశ్వర్లు గారు ఎపిఐడిసి సంస్థ ఏం చేస్తోందని అడిగేరు. పెట్టుబడులు పెట్టిన సిక్ యూనిట్సును, ఇండస్ట్రీస్ ప్రమోట్ చేయడం కోసం ఐడిసిని పెట్టాము. ఎపిఐడిసి గతంలో ఇచ్చిన ఇంట్రెస్టులను తగ్గించడం కోసం కొత్త ప్రతిపాదనలు ఈరోజు తేవడం జరిగింది. అవి అమలులోకి వచ్చాయి. ప్రస్తుతం ఇచ్చే లెండింగ్సుకు ఇంట్రెస్టు రేట్సు తగ్గించడం జరిగింది. గతంలో ఐడిసి నుంచి బారో చేసిన వాటి ఇంట్రెస్టు కలెక్టు చేయడం జరుగుతోంది. వాటి ఇంట్రెస్టు రేట్సు తగ్గించాము. కాని ఎపిఐడిసి ఎన్ని ఇచ్చింది, ఎన్ని సిక్ ఉన్నాయి అనేది సెపరేట్ క్వశ్చన్. Madam Speaker, as the question is on Single Window System, I cannot given information for all the points being raised by the Hon'ble Members and I request them to put a separate question for which I will have no objection to reply to them.

ఓరియెంటేషన్ ప్రోగ్రాం గురించి ఉమ గారు అడిగేరు. మేము టెక్నాలజీ గురించి, అప్‌గ్రేడేషను గురించి, మెకానిజం గురించి అడ్మినిస్ట్రేషన్ గురించి కూడా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ట్రైనింగ్ కోసం ఈనాడు 3-4 కేంద్రాలలో రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి 10 శాతం కేటాయించి, సిక్ యూనిట్స్ రివైవ్ కోసం అన్ని చర్యలూ తీసుకుంటాము.

చెన్నూరు నియోజకవర్గం, వరంగల్ జిల్లా తొర్రూరులో ఆటోనగర్ గురించి సుధాకర్ గారు చెప్పారు. దానికి వాళ్లు డబ్బు కట్టవలసిన అవసరం ఉంది. ల్యాండ్ ఎక్విజిషన్‌కు డబ్బు కట్టాలి. అది పెండింగ్‌లో ఉంది. తప్పకుండా అనుమతి ఇచ్చి, దానిని పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను.

## ఎస్.సి. కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం

ప్రశ్న నెం. 58(7625-ఎస్)

సర్వశ్రీ కె. సత్యనారాయణ, కె. లక్ష్మణ్ (ముషీరాబాద్), ఎం.ఎ. వేము(నగరం), కె. శ్రీనివాసరావు(విజయవాడ), ఎం. మారెప్ప (ఆలూర్)- గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలో 1994 సంవత్సరంలో మంజూరైన ఎస్.సి. కమ్యూనిటీ హాళ్లు ఇంతవరకూ పూర్తి కాని మాట నిజమేనా?

ఆ) అయితే, మంజూరైన, పూర్తయిన, నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాళ్ల సంఖ్య ఎంత?

ఇ) జాప్యానికి గల కారాణాలు ఏమిటి? వాటిని ఎప్పటికి నిర్మించడం జరుగుతుంది?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ జె.ఆర్. పుష్పరాజ్) :**

అ) లేదండీ.

| | | |
|---|---|---|
| ఆ) 1994లో మంజూరైన కమ్యూనిటీ హాళ్ల సంఖ్య | : | 192 |
| పూర్తయిన కమ్యూనిటీ హాళ్ల సంఖ్య | : | 100 |
| నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాళ్ల సంఖ్య | : | 64 |
| స్థలాలు లభ్యంగా లేనందు వల్ల, ఆ తర్వాత నిలిపివేసిన కమ్యూనిటీ హాళ్ల సంఖ్య | : | 28 |

ఇ) స్థలాలను ఆలస్యంగా ఖరారు చేయడం వల్ల 64 కమ్యూనిటి హాళ్ల నిర్మాణంలో జాప్యం జరిగింది. వాటిని 2004, మార్చి కల్లా పూర్తి చేయడమవుతుంది.

శ్రీ కె. సత్యనారాయణ : మేడమ్ స్పీకర్, మంత్రి గారు ఇది తక్కువ అని చెబుతున్నారు. ఆయన రిపోర్టు ఆయనకు ఉందేమో గాని, మేము ఏ ఊరు వెళ్లినప్పటికీ కమ్యూనిటీ హాల్సు ఎప్పుడో ప్రారంభించి పెండింగువి దర్శనం ఇస్తున్నాయి. సరైన రిపోర్టు తీసుకుని, వాటిని పూర్తి చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. అట్లాగే ఈ మధ్య కొత్తగూడ వంటి చోట్ల కమ్యూనిటీ హాల్సు ఇస్తామని అంటున్నారు. పాతవాటిని కంప్లీట్ చేస్తూ కొత్త వాటిని కూడా ఎప్పటిలోగా కంప్లీట్ చేస్తారో చెప్పండి. ఇప్పటికి ఎన్ని ఇచ్చారు? ఎక్కడెక్కడ ఇచ్చారో స్పష్టంగా చెప్పాలి. పెండింగు ఉన్న చోట్ల సంఖ్య కాకుండా, రిపోర్టు తెప్పించుకుని అన్నీ ఎప్పటిలోగా కంప్లీట్ చేస్తారో చెప్పాలి.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ : మేడమ్ స్పీకర్, నేను రిపోర్టు తెప్పించుకోవడం జరిగింది. సంగారెడ్డి నియోజకవర్గానికి సంబంధించి 3 ప్రదేశాలలో 3 కమ్యూనిటీ హాల్సు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. ఫసల్‌వాది, రంగారెడ్డి జిల్లా ; ఘనపురం, పటాన్‌చెరువు మండలం ; ఎత్తనూరు, సంగారెడ్డి మండలం ఈ మూడు చోట్ల ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. స్థలాలు ఖరారు కాకపోవడం వల్ల లేట్ గా స్టార్టు అయ్యాయి. ఈ మూడింటినీ పూర్తి చేయడం జరుగుతోంది.

ఇంకో ప్రశ్న అడిగారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 300 కమ్యూనిటీ హాల్సు నిర్మాణం కోసం శాంక్షన్సు ఇవ్వడం జరిగింది. ఒక్కొక్క కమ్యూనిటీ హాల్‌కి రూ.4 లక్షల చొప్పున రూ.12 కోట్ల వ్యయంతో నిర్మాణం పూర్తి చేయడం జరుగుతోంది. మెదక్‌కి సంబంధించి, 12 కమ్యూనిటీ హాల్సు శాంక్షను చేశాము. గౌ. సభ్యులు సత్యనారాయణ గారి నియోజకవర్గంలో పటాన్‌చెరువు మండల హెడ్‌క్వార్టర్సులో ఒకటి శాంక్షను చేయడం జరిగింది.

## చేనేత కార్మికులకు పక్కా గృహాలు, వర్కు షెడ్డులు

ప్రశ్న నెం.59(8027)

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు – గౌరవనీయులైన చేనేత, జౌళి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలోని ఆర్థికంగా వెనుకబడిన చేనేత కార్మికులకు పక్కా గృహాలు, వర్కు షెడ్లను సమకూర్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలను తయారు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చేనేత కార్మికులకు 40 (నలభై) వేల గృహాలను సమకూర్చాలని రికార్డు స్థాయి లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, ఆ ప్రణాళికలను రాష్ట్రంలో ఎప్పటిలోగా అమలు చేయడమవుతుంది?

**చేనేత, జౌళి శాఖ మంత్రి ( శ్రీ పి. భూమన్న) :**

అ) అవునండీ.

ఆ) అవునండీ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.80.00 కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వ నేత పనివారలకు ప్రత్యేక బలహీనవర్గాల వారి గృహ నిర్మాణ కార్యక్రమం కింద చేనేత పని వారలకు 20,000 గృహాలను ప్రభుత్వం మంజూరు చేసింది. వీటికి అదనంగా, కేంద్ర పథకం కింద 20,000 గృహాల మంజూరు కోసం ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపడ మవుతున్నది.

ఇ) జిల్లా వారీ కేటాయింపులను చేయడం జరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2003-04లో రాష్ట్ర ప్రభుత్వ పథకం కింద గృహాల నిర్మాణాన్ని ప్రారంభించాలని ప్రతిపాదించడమయింది. 28-2-2004 తేదీ నాటికి పూర్తి చేయాలని గడువు నిర్ణయించడమయింది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : వెనకబడిన చేనేత కార్మికులకు దగ్గర దగ్గర 40 వేల ఇళ్లను మంజూరు చేసే విధంగా ప్రతిపాదనలు తయారు చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ, జిల్లాల వారీగా ఈ కేటాయింపులు ఏ విధంగా ఇస్తున్నారో, ఒక్కొక్క ఇంటి తో బాటు వర్కుషెడ్ ను కూడా నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉందా? యూనిట్ కాస్టు ఎంత అవుతుంది? దీనిలో గవర్నమెంటు సబ్సిడీ ఎంత? బెనిఫిషరీ కంట్రిబ్యూషన్ ఎంత కట్టాలి? లోన్ కాంపొనెంట్ ఎంత?

శ్రీ పి భూమన్న : అధ్యక్షా, డిజేబుల్డ్ ఫరెవర్ స్కీము క్రింద టోటల్ యూనిట్ కాస్ట్ రు 40 వేలు, గవర్నమెంట్ సబ్సిడీ రు 5, 500 లు, లోన్ కాంపొనెంట్ రు 31,500, బెనిఫిషరీ కంట్రిబ్యూషన్ రు 3000 . జిల్లావారీగా వచ్చి శ్రీకాకుళం 500 పాప్యులేషన్ బట్టి ఆ ప్రకారంగా డిస్ట్రిబ్యూట్ చేశాము . విజయనగరం 500, విశాఖపట్టణం 700, తూర్పు గోదావరి 1000, పశ్చిమ గోదావరి 750, కృష్ణాకు 1,200 ఇవ్వడం జరిగింది . లిస్ట్ కావాలంటే గౌరవసభ్యులకు పంపడం జరుగుతుంది .

## కర్నూలులో సంగమేశ్వర దేవాలయం అభివృద్ధి

ప్రశ్న నెం .60( 7626-సి)

శ్రీ ఎం మారెప్ప – గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) కర్నూలులోని జగన్నాథగట్టు కొండపై ఉన్న సంగమేశ్వర దేవాలయం అభివృద్ధికి రు 4 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసిన మాట నిజమేనా ?

ఆ) ఆ విషయంలో అవకతవకలు జరిగిన మా కూడా నిజమేనా ?

ఇ) అయితే, దానిపై తీసుకున్న చర్యలేవి ?

**దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి (శ్రీ దండు శివరామ రాజు):**

ఇ) లేదండీ .
ఆ) లేదండీ .
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

శ్రీ ఎం శిఖామణి (కోడుమూరు)ః అధ్యక్షా, తమద్వారా మనవిచేసేది, జగన్నాథ గుట్టపై సంగమేశ్వర దేవాలయం కట్టారు . నిజమేనా ? అయితే దీనికోసం రు 4 కోట్లు శాంక్షన్ చేశారా ? ఆ మొత్తం దుర్వినియోగం అయిన మాట వాస్తవమా ? మంత్రిగారు దయచేసి చెప్పాలి .

శ్రీ దండు శివ రామరాజు ః మేడమ్, సంగమేశ్వర దేవాలయం పూర్తయి, ప్రతిష్ఠ కూడా జరిగింది . దీని ఖర్చు రు 31 లక్షల 88 వేలు . వారు రు 4 కోట్లు ఇచ్చానని అన్నారు . కాదు . రు 4 కోట్ల 54 లక్షలు 32 దేవాలయాలకు ఇచ్చారు . ఇంచుమించు 28 దేవాలయాలకు ప్రతిష్ఠ జరిగింది . 4 దేవాలయాలకు మాత్రం
త్వరలో జరుగుతుంది . మిసప్రాప్రియేషన్ వంటివి జరిగితే రాసి ఇస్తే ఏ ఎంక్వయిరీ కావాలంటే ఆ ఎంక్వయిరీ చేయిద్దాము .

## ఫార్ములా వన్ రేసింగ్ కోర్సు

ప్రశ్న నెం . 34 ( 7738 )

సర్వశ్రీ టి జి వెంకటేష్(కర్నూలు), వై ఎస్ రాజశేఖర రెడ్డి, పి శంకర రావు(షాద్‌నగర్), శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి (చేవెళ్ల)– గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) హైదరాబాదు సమీపంలో కారురేసుల కోసం ఫార్ములా వన్ రేసింగ్ కోర్సును ఏర్పాటుచేయడం జరుగుతుందా ?
ఆ) సదరు రేసింగ్ కోర్సును ప్రభుత్వం లేదా ప్రైవేటు ఏజెన్సీలు ఏర్పాటు చేస్తాయా ?
ఇ) ప్రస్తుతం కారు రేసింగ్ కోర్సులను మన దేశంలోని ఏ యే ప్రదేశాలలో ఏర్పాటుచేయడమయింది ?

**భారీ పరిశ్రమ శాఖ మంత్రి ( శ్రీ కె విద్యాధర రావు )ః**

అ) అవునండీ . ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫార్ములా వన్ మేనేజ్‌మెంట్ తో చర్చలు జరుపుతున్నది .
ఆ) ఫార్ములా వన్ రేసును ప్రభుత్వ మద్దతుతో ప్రైవేటు డెవలపరు ద్వారా అమలుపరచాలని ప్రతిపాదించడమయింది .
ఇ) ఏమీ లేవు .

శ్రీ టి జి వెంకటేష్ ః అధ్యక్షా, నిన్న ఈప్రశ్నకు సంబంధించిన వివరాలు అడగడం జరిగింది . మినిస్టరుగారు వివరాలు ఇచ్చారు . ఇస్తూ ఒక మాట చెప్పారు . హోటల్స్ ఇవన్నీ కంటిన్యుయస్‌గా నడపాలంటే హైదరాబాదు బాగుంటుంది, కర్నూలు బాగుండదు . కర్నూలులో బాగుండే విధంగా ఉండే ప్రాజెక్టులు విశదీకరించాలని మంత్రిగారిని కోరుతున్నాను . హైదరాబాద్‌లో అన్ని కొత్త ప్రాజెక్టులు పెడితే, మిగతా ప్రాంతం అభివృద్ధి ఏమి చేయాలని అనుకున్నారు ? ఎటువంటి ప్రాజెక్టులు పెడతారు ?

శ్రీ డి నాగేందర్ (ఆసిఫ్‌నగర్)ః మేడమ్ స్పీకర్, మంత్రిగారు సమాధానం ఇస్తూ, .......గవర్నమెంట్ ఆఫ్ ఎపి ........ అని చెబుతూ ఫార్ములా మేనేజ్‌మెంట్ అంతా ప్రైవేటు డెవలపర్స్ ద్వారా స్కీము ఇంప్లిమెంట్ చేయడానికి అన్నిరకాలుగా ప్రభుత్వం ముందుకు వస్తుంది అన్నారు . వారిని ఐడెంటిఫై చేశారా అనది ప్రధానమయిన అంశం . దానికి సమాధానం చెప్పవలసి ఉంది . రెండవది మొన్న మనం జరుపుకున్న 32 వ నేషనల్ గేమ్స్ తరువాత మనకున్న బేసిక్ స్పోర్ట్స్ మాత్రమే కండక్ట్ చేశాము . నేషనల్ గేమ్స్ పరంగా స్టేడియాస్ కట్టాము . అవి ఐడిల్‌గా పడివున్నాయి . ........ఇం ... ఇప్పుడు ఫార్ములా వన్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి వారు ఇచ్చిన డిమాండ్స్ ఏమిటి ? ఈ ప్రాజెక్టు ఇంప్లిమెంట్ చేయడానికి 5000 ఫైవ్ స్టార్ రూమ్స్ కావలసిన అవసరం ఉంది . ఆ డిమాండ్‌లో పెట్టారు . దానికి కావలసిన డబ్బు ప్రభుత్వం ఎక్కడ నుండి తెస్తుంది . ఇంకా రెండు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులు కావాలని కోరారు . అందులో పార్టిసిపేట్ చేయడానికి క్వాలీస్, బిఎంసి, బెంజ్ వంటి కంపెనీ కార్లు, వాటి సెన్సిటివ్ పార్ట్‌లకు సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మీ దగ్గర వుందా ? ఏ విధంగా ప్రొవైడ్ చేస్తున్నారు ? దీనికి వేల కోట్లు దాటే పరిస్థితి ఉంది . దీనికి గవర్నమెంట్ పరంగా చేస్తున్న సపోర్ట్ ఏమిటి ? 32 నేషనల్ గేమ్స్ జరిగితే ముఖ్యమంత్రిగారు చెప్పారు . మన రాష్ట్రానికి మెడల్స్, ప్రైజులు వచ్చాయ కానీ ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదు . ఎంప్లాయిమెంట్ ఎంతమందికి వస్తుంది, కామన్‌మ్యాన్‌కు ఎంత బెనిఫిట్ వస్తుంది ? ఇది మిస్ యూజ్ అవుతోంది . ఐ ఎం జి కంపెనీకి, ఫ్లోరిడా వారికి 850 ఎకరాలు ఎలాట్ చేశారు . ఇందులో ఎంతమందికి ఎంప్లాయిమెంట్ ప్రొవైడ్ చేయగలుగుతాము . దీనికి 15 వందల ఎకరాలు ఇస్తున్నాము . ఇందులో ఎంతమందికి ఎంప్లాయిమెంట్ ప్రొవైడ్ చేయగలుగుతాము చెప్పవలసి ఉంది . స్పోర్ట్స్ మెన్‌గానీ, వుమెన్‌గానీ పోయినసారి పార్టిసిపేట్ చేసినవారికి ఎంప్లాయిమెంట్ రాలేదు . ఈ ఫార్ములా వన్ రేసింగ్ వస్తున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎంసి ద్వారా ప్రైవేటు వ్యక్తిని తీసుకుని రావాలని ఈ స్కీము చేస్తున్నారు . ఇది కరక్టు కాకపోతే చెప్పండి . ప్రైవేటు వ్యక్తులు ఐడెంటిఫై చేసినవారిని చెప్పండి . ఒక టిడిపి ఎంపిని ఎంటర్‌టైన్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారనే సమాచారం ఉంది .

ఉ.9.50

SRI ASADUDDIN OWAISI: Subsidies should not be in cash form. The Hon'ble Chief Minister has gone on record and stated that new roads upto Formula One Race will be laid. What is the cash component? For I.T. and I.T. enabled services, lands were given at Rs.50 lakh per acre. For IMG, they have given at Rs.50,000 per acre. Even the Nizam has not distributed jagirs in such a way. Precious lands of Telangana region are being given at throwaway prices. Let the Hon'ble Minister clarify as to the rate they are going to charge. Also about the financial cost to be borne by the Government of Andhra Pradesh. Lastly, one person from India, about ten years ago, had deposited more than $150 million that whenever Formula One Race comes to India, it has to be taken up through him. But you have taken a film star along with your troupe. What was the necessity for that? What is happening over here? Rumours are on that one particular group is going to be identified. I request the Hon'ble Minister to give a detailed answer.

SRI K.VIDYADHER RAO: My Hon'ble friend Owaisi always tells that I am carried away by emotions. But he seems to be more emotional than I am. I am not the only Minister who has gone abroad. I am not the only Minister who has performed maximum number of foreign tours. First of all, he should correct his figures. Regarding gallup poll business, it is clearly stated that today, Andhra Pradesh is considered a destination for industrial investment which was not the case a decade ago. We are an aggrarian State. How much of marketing is required to market Andhra Pradesh, to make it an industrial State, to create that atmosphere, I am sure being a barrister, Owaisi will understand it. Now, coming to my friend Narendra, he seems to be confused between Formula One Race and other sports.

(INTERRUPTIONS)

MADAM SPEAKER: He is not Narendra. He is Nagender.

SRI K.VIDYADHER RAO: Names cannot be a crime. Regarding the investments made on the infrastructure, first of all, let me make it very clear to this august House, that this Project is in the initial stages of negotiations. The Project has not been finalised. I can quote, after we have approached for this race, how the Chief Ministers of other States are competing for this. With your permission, I will just read out one statement.

Sri Sushil Kumar Shinde, Chief Minister of Maharashtra too pitches for Formula One Race. It is the one race which the State Government wants to fight to the finish. Sri Sushil Kumar Shinde dashed out a letter to Bernie Ecclestone, the CEO of Formula One Holdings Inc, in a bid to get Formula One Racing to the State. The Government is working on a blue print which talks about a joint venture with leading auto giants to support the event which can rake in crores in tax revenue. I repeat "which can rake in crores in tax revenue, provide over 60,000 jobs and occupy 8,000 hotel rooms in the season. Even the Karnataka State Government have pitched in. I will just read that also. A news item appeared on September 15, 2003. The buzz is that Hyderabad is in pole position. But B.S.Patil, Chief Secretary of Karnataka says that a team from here will be meeting Bernie Ecclestone in October. So, the winning lap is still far away. This is the competition that the other States wanted to go abroad. Kindly wean to attract Formula One Race to come to their State. On the other hand, here we have a case where the Chief Minister was invited by the very organiser of Formula One Race to come to see for himself as to what Formula One Race can generate. How Formula One Race is established? About the employment it can create. It can create direct employment as per their own understanding to 20,000 people and indirect employment to 50,000 people. It could be even to one lakh people. Formula One is a project with multiple spin off benefits for the State. For the track alone, we are made to understand that Rs.600 crores is going to be invested and to create additional side benefits, the basic infrastructure like hotels, like golf courts and other requirements, it is going to be an investment of roughly about more than Rs.1000 crores . Now I would like to answer to the query raised by Nagender as to who is going to invest on hotels. We have categorically stated that the Government is only a facilitator, and a provider. We are not going to invest anything. It is the private sector that is going to invest on creating infrastructure like hotels and other activities. But the State Government has definitely gone on record and stated that we are going to attract and we are going to request the Formula One Race to be held in India, that too in Hyderabad. It will increase the socio economic status of the State. Mr.Nagender knows very well. He was also a party when the Congress Legislature Party had criticised when I.T. was brought and infrastructure was created in Hyderabad. I know the tone and tenor Mr.P.Janardhan Reddy used and Nagender was a party to it. Now, I am sure he is the first person who is happy that I.T. has come to Hyderabad. The cost of lands has gone up, the economic status of Hyderabad, the economic status of Ranga Reddy district, the job opportunities that have been created in Andhra Pradesh have outbeaten all the other parts. Now we have one Hon'ble Member who says, why the Formula One Race should be held only in Hyderabad? Why not in Kurnool and why not in other parts of the State? They should realise the spin of these investments and these new projects which are going to be created. I would like to remind Mr.T.G.Venkatesh about the infrastructure that is required. For example, an International Airport is required. Number of other basic amenities and facilities are required. As rightly said by Mr.Nagender, to bring in the required material for Formula One Race, we require an International Airport which can have a path, a parking space for a number of Jumbo Jets because we are told that the material that is going on to be moved is a full fledged Formula One track with all the facilities and requirements. Material in 250 Jumbo Jets have to be shifted and it is being shifted in most of the tracks. Today, we have 17 tracks in the world. The 17th one was in China where there is going to be a race in the year 2005 in Shanghai. And the 18th one will be, if it comes to India, it is going to be Hyderabad.

(APPLAUSE FROM THE TREASURY BENCHES)

Let me announce in this august House that when the Chief Minister and the other delegates were invited, the meeting was supposed to be held for ten minutes. The Hon'ble Chief Minister had an interaction with Mr. Bernie Ecclestone for forty minutes one to one meeting and after the meeting, we were told that the meeting was positive and Bernie Ecclestone has agreed to come for the Afro Asian Games on the inaugural day and make his announcement about the Formula One Race to be held in India. In the meanwhile, I would like to read out an item that appeared in the Star Sports. "Interview

given by Bernie Ecclestone to Harsha Bhogle". Ecclestone is interested in Formula One Race to be held in Hyderabad. Mr.Bernie Ecclestone in his interview to the Week Magazine on July 13, 2003, made a statement that we will be having the Formula One Race in India. For sure, when and where it will be held, I cannot say. Hyderabad is the front runner and we have been in touch with the authorities. I repeat, Hyderabad is the front runner and we have been in touch with the authorities. While responding to a query, Hyderabad as a city for Formula One Race in India, in a Television interview to Harsha Bhogle, Ecclestone has said this. Ecclestone has mentioned that Hyderabad is the one city at the moment, we are having more of conversation with.

ఉ 10 . 00

He also stated that Michael Tog, for the last four years is trying to get the things done in India. He is doing a good job and hopefully, he will bring about Formula One Race to India. What I want to inform to this august House is that bringing Formula One Race to the State is not a crime. It will only improve the living standards, the economic growth and create facilities. But let me inform you that it is still in the negotiations stage. Once the Convenor announces, the other activities will follow.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, the questions which I have asked are not answered. For example, if Formula One decides to have a race over here, what is the extent of land that is required to be given to them for holding this race? What would be the financial burden on the exchequer? If you have gone and seen the Formula One, you should know that it will not be held at a particular place every year. The venue changes. Once you go in for such a huge investment, what will happen next year? Do you mean to say that Formula One Race is going to be held in Hyderabad every year? At what cost, you are going to give the lands? You cannot give the lands in Telangana region at a throwaway price.

(INTERRUPTIONS FROM THE TREASURY BENCHES)

Hold the Formula One Race in Visakhapatnam or Vijayawada. We do not want to have it in Hyderabad. Why not in Guntur? Why not in Kurnool? Our lands are being given away at throwaway prices.

(INTERRUPTIONS)

శ్రీ డి నాగేందర్ ః మేడమ్, గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ, Government is only facilitating to provide infrastructure అని చెప్పడం జరిగింది . నేను గవర్నమెంట్‌తో మనవిచేస్తున్నాను. ఇంత పెద్ద ప్రాజెక్టు విషయంలో డిస్కస్ చేసినపుడు తెలంగాణాకు సంబంధించి ఇస్యూ ఉన్నపుడు దానిని రాద్ధాంతం చేయడం మంచిది కాదు . మంత్రిగారు చెప్పారు . ఐ టి ప్రాజెక్టులు వచ్చినందుకు, it is welcomed by one and all. But unfortunately, what is the fate of it today. When compared to Karnataka and Maharashtra, what is our position today? కర్ణాటక, మహారాష్ట్ర వారితో కంపేర్ చేసుకుంటే, ఐ టి వచ్చినందువలన మనకు ఏమి ప్రయోజనం కలిగింది ? ఐటి గురించి ఎంతో గొప్పగా చెబుతున్నారు . ఇది ముఖ్యమైన సబ్జక్టు . గవర్నమెంట్ ఒకవైపు ఫెసిలిటేట్ చేస్తున్నామని చెబుతున్నారు . మన కంట్రిబ్యూషన్ ఏమిటి ? మన ఎక్స్చెకర్ మీద ఎంత భారం పడుతుంది ? ఇది మంచి ఫార్ములా కావచ్చు . కంప్లీట్ అయిన తరువాత ట్రాక్ పరిస్థితి ఏమిటి ? ఇప్పుడు మనం చూశాము . అందుకే దీనికి సంబంధం లేకపోయినా, నేషనల్ గేమ్స్ రిఫర్ చేశాను . ఎందుకు చేశానంటే, నేషనల్ గేమ్స్ తరువాత ఆ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా ఐడిల్‌గా పడి వుంది . తరువాత ఇన్ని కోట్ల విలువైన 15, 16 వందల ఎకరాలు ల్యాండ్ ఇస్తున్నప్పుడు తరువాత దాని పరిస్థితి ఏమిటి ? చెప్పాల్సిన అవసరం ఉందా లేదా ? ఇంత పెద్ద ఫార్ములా వన్, ముఖ్యమంత్రిగారి దగ్గర వున్న ఫార్ములాలు ఈ దేశంలో ఎవరి దగ్గర లేవు . ఫార్ములా వన్ అవసరం ఏమిటో నాకు అర్థం కావడంలేదు .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, విషయం చెప్పాను, డౌట్ ఉండే అడగండి .

శ్రీ డి నాగేందర్ ః అధ్యక్షా, స్పోర్ట్సుకు సంబంధించింది . నేను సబ్జక్టు డీవియేట్ కాలేదు .

మేడమ్ స్పీకర్ ః క్వశ్చన్ అడిగితే అడగండి . మీరు స్పీచ్ ఇస్తే ఎట్లా ?

శ్రీ డి నాగేందర్ ః అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ .స్పీచ్ ఇచ్చే అవకాశం మాకు ఎప్పుడు కలగాలి ? దీనివలన అన్ని రకాలుగా బెనిఫిట్ రావచ్చు . దీనికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేయడానికి మంత్రిగారు ఫెసిలిటేట్ చేస్తున్నామని అన్నారు . ప్రైవేటు వ్యక్తులతో ప్రొవైడ్ చేస్తారా ? గవర్నమెంట్ ఎక్స్చెకర్‌కు బర్డెన్ పడుతుంది అంటున్నారు . మీరు ఏ రకమైన సదుపాయాలు చేస్తున్నారు . స్పెసిఫిక్‌గా అది చెప్పకుండా పుణ్యానికి టై కట్టుకుని ముఖ్యమంత్రిగారితో ఇటలీ అంతా తిరిగి వచ్చారు . ప్రైవేటు వ్యక్తులను కో ఆర్డినేట్ చేసి వారిద్వారా డెవలప్ చేయాలని చెబుతున్నారు . దయచేసి వారి పేర్లు ఐడెంటిఫై చేసినట్లయితే తెలియజేయాలని కోరుతున్నాను .

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, ప్రాజెక్టు గురించి ఎందుకు అపోజ్ చేస్తున్నారో నాకు అర్థం కావడంలేదు . గత ఏడున్నర, ఎనిమిది సంవత్సరాలుగా హైదరాబాద్ సిటీకి ఏ విధంగా ఇంటర్నేషనల్ రికగ్నేషన్ వచ్చిందో ప్రతి ఒక్కరు మనస్సాక్షిగా ఆలోచించాలి . మీ కాన్షస్‌తో ఆలోచించాలి . ఒవైసీగారు దీనికి విరుద్ధంగా వారు వేరే అభిప్రాయంతో వున్నారని అర్థం అవుతున్నది . గత 8 సంవత్సరాలలో హైదరాబాద్‌ను అనేక విధాలుగా అభివృద్ధి చేశాము . ఐ ఎస్‌బి వస్తే ఈ హౌస్‌లో అపోజ్ చేశారు . ఐ ఎస్‌బి వచ్చిన తరువాత వార్టెన్, కెర్లాగ్ వంటి ప్రపంచ ప్రసిద్ధ యూనివర్సిటీల కొలాబరేషన్ పెట్టుకుని ఫార్ట్యూన్ వంటి 500 కంపెనీలు వాళ్లు డబ్బులు పెట్టుకుని నడుపుతున్నారు . ఈ రోజు హైదరాబాద్‌కు ఇంటర్నేషనల్ స్టేటస్ ఐ ఎస్‌టి ద్వారా వచ్చింది . ఐ ఐ ఐ టి వచ్చి ఐ టి బ్రహ్మాండంగా వచ్చింది . హై టెక్ పెడితే ఇదే హౌస్‌లో అపోజ్ చేశారు . అక్కడ 12 సంవత్సరాల ముందు ఎకరం 30 వేలు ఉంటే ఈ రోజు కోట్ల విలువచేసే ల్యాండ్‌గా తయారయింది . ఇంకా ఫేజ్ వన్, టు కూడా వచ్చి అనేక రకాలుగా డెవలప్ అయింది . కామన్ మ్యాన్‌ను అడిగితే చెబుతాడు . రాజకీయ నాయకులలలో ఎంత స్వార్థం ఉందో కామన్‌మ్యాన్ చెప్పాల్సిన అవసరం ఉంది . కాబట్టి హైదరాబాద్ సరౌండింగ్స్‌లో డిబేట్ జరగాలి . రంగారెడి జిల్లా బ్రహ్మాండంగా డెవలప్ కావడం వలన భూమి విలువ పెరిగి, ఎంప్లాయిమెంట్ జనరేషన్ వచ్చింది . ఎకరం రు 40 వేలు చేసే ల్యాండు ఈనాడు కోట్ల విలువకు వచ్చిందంటే దానికి కారణం తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న చొరవ మాత్రమే నని తెలియజేస్తున్నాను . అదేవిధంగా ఆరోజు ఐ టి గురించి అడిగితే మీరంతా అవసరం లేదని చెప్పారు . కొన్ని లక్షల మందికి ఉపాధి కలిగే అవకాశం ఈ రోజు హైదరాబాద్‌లో ఉంది . హోంమంత్రిగారి నియోజకవర్గంలో జి-8 ను ఎస్టాబ్లిష్ చేస్తే, అక్కడ మూడు నాలుగు వేల మంది బ్రహ్మాండంగా పనిచేస్తున్నారు . అక్కడకు వెళితే వారిలో ఉండే సంతృప్తి చూస్తే బాగా పనిచేసుకో గలుగుతున్నాము మాకు ఉద్యోగాలు వచ్చాయి అని ఆనందంగా ఉండే పరిస్థితి వచ్చింది . హై ఫేర్ ట్రేడ్ సెంటర్ తయారు చేశాము . ఇండియాలో ఎక్కడా లేని ట్రేడ్ ఫెర్ సెంటర్‌ను హైదంబాద్‌లో పెట్టి డెవలప్ చేశాము . దుబాయి, ఎం ఆర్ ప్రాపర్టీ బ్రహ్మాండంగా హోటల్ కడుతున్నారు . కన్వెన్షన్ సెంటర్ కడుతున్నారు . భారతప్రభుత్వం వారు ఇటీవల ప్లాన్ చేసి దేశం మొత్తం మీద మూడు కన్వెన్షన్ సెంటర్లు పెట్టాలని అంటే మనం రెండు మూడు సంవత్సరాల క్రితమే ప్లాన్ చేసి ఈనాడు భారతప్రభుత్వం ఇచ్చే సహకారంతో 7 వేల నుండి 10 వేల మంది వరకు కూర్చునే ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ హైదరాబాదులో డెవలప్ చేస్తున్నాము . ఆ సెంటరు వస్తే ప్రపంచం మొత్తం కన్వెన్షన్ హైదరాబాదులో పెట్టుకునే పరిస్థితి వస్తుంది .

ఉ.10.10

ప్రక్కనే ట్రేడ్ ఫేర్ సెంటర్ ఉంది. ఢిల్లీలో ఉన్న ఫతేమయిదాన్‌ని మించిన సెంటర్‌గా ఇది ఉంది. దీన్ని లేటెస్ట్‌గా పెట్టాము. ఇది అభివృద్ధి అవాలని ఎగ్జిబిషన్‌ని పెట్టాము. దీని ప్రక్కనే కన్వెన్షన్ సెంటర్‌ని పెట్టడం జరిగింది. బయోటెక్నాలజీ పార్క్‌ని పెట్టాము. దీంట్లో నాలెడ్జ్ పార్క్ పెట్టాము. అక్కడ బ్రహ్మాండమైన అభివృద్ధి జరుగుతోంది. ఈ రోజు చూస్తే, హైదరాబాద్, దాని చుట్టు ప్రక్కల్లోని ప్రాంతాలే కాకుండా, రంగారెడ్డి జిల్లా కూడా అభివృద్ధి చెందుతోంది. ఒక ప్రక్క హైటెక్ సిటీ, ఐ.ఎస్.బి., ట్రేడ్ ఫేర్ సెంటర్ అక్కడే కన్వెన్షన్ సెంటర్, బయోటెక్నాలజీ పార్క్, దాని ప్రక్కనే ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులు రాబోతున్నాయి. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నిమిత్తం ఈ దేశంలోనే మొట్టమొదటి సారిగా, 5వేల ఎకరాల్లో గ్రీన్ ఫీల్డ్‌ని ఏర్పాటు చేస్తున్నాము. ఈ విధంగా హైదరాబాద్‌ని అభివృద్ధి చేస్తున్నాము. గతంలో ఈ ప్రాంతంలో ల్యాండ్ వాల్యూ తక్కువగా ఉంది. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు వస్తున్న దృష్ట్యా, ల్యాండ్ వాల్యూ లక్షల్లో పెరిగింది. ఈ విషయం ఓవైసీ గార్కి బాగా తెలుసు. ఓల్డ్ సిటీ అవతల ప్రాం తం ఎంతో డెవలప్ ఔతోంది. హైదరాబాద్ చుట్టు ప్రక్కల కొన్ని టౌన్‌షిప్స్ వస్తున్నాయి. రహజ వారు ఒక టౌన్‌షిప్స్‌ని డెవలప్ చేస్తున్నారు. దీని వల్ల ఒక లక్ష మందికి ఉపాధి లభిస్తుంది. సింగపూర్ టౌన్ షిప్ రాక ముందు ఆ ప్రాంతానికి ఎవరూ వెళ్ల లేని పరిస్థితి ఉండేది. ఇప్పుడు బ్రహ్మాండమైన టౌన్‌షిప్ డెవలప్ ఔతోంది. మలేషియా నుండి మరో కంపెనీ వారు వచ్చి మరో టౌన్‌షిప్‌ని డెవలప్ చేస్తున్నారు. ప్రభుత్వం ఇన్‌వెస్ట్ చేయడం వల్ల డెవలప్‌మెంట్ రాదు. ఇక్కడ రెండు విషయాలు తెలుసుకోవాలి. కంపెనీలు ఎన్ని ఎక్కువ వస్తే అంత అభివృద్ధి వస్తుంది. ఒక కంపెనీని చూసి మరో కంపెనీవారు ఏర్పాటు చేసుకొంటారు. ఈ రోజు మలేషియా, సింగపూర్, సౌత్ కొరియా, చైనా దేశాలు అభివృద్ధి చెందాయంటే ఫారెన్ డైరెక్ట్ ఇన్‌వెస్ట్‌మెంట్ కారణమని తెలియజేస్తున్నాను. ఆయా దేశాలు డబ్బులు పెడితే డెవలప్ అయినవి కావు. ఈ విషయమై ఆలోచించాలని కోరుతున్నాను. హైదరాబాద్ చుట్టు ప్రక్కల 110 కి.మీ.లో ఆరు లైన్ల రోడ్లు వేయాలి. ఈ డబ్బు ఎక్కడ నుండి వస్తుందని, రాష్ట్రం మొత్తం మీద వినియోగించాల్సిన డబ్బుని కేవలం హైదరాబాద్‌లోనే పెడుతున్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారు. ఎప్పుడైతే డెవలప్ చేస్తున్నామో అప్పుడు ల్యాండ్ వాల్యు పెరుగుతుంది. డెవలప్‌మెంట్ ఛార్జీలు కలక్ట్ చేసుకోవచ్చు. ఈ రోడ్డు వస్తే ఇంకా డబ్బు వస్తుంది. ఈ 110 కి.మీలు సిక్స్ లైన్ రోడ్డు వేయాలని అనుకొంటున్నాము. అవసరమైతే 8లైన్ రోడ్డు ఒకటి, హైదరాబాద్ చుట్టూ వేసి డెవలప్ చేయాలని కూడా అనుకొంటున్నాము. ఈ రోడ్డు వస్తే బ్రహ్మాండమైన కంపెనీలు వస్తాయి. అక్కడ ల్యాండ్ డెవలప్ ఔతుంది. ఎం.ఎం.టి.ఎస్. పెట్టాము. ఆ తరువాత మెట్రో డెవలప్ చేయాలని అనుకొంటున్నాము. గుండ్ల పోచంపల్లిలో బ్రహ్మాండమైన 'అపరల్ పార్క్‌ని' పెట్టాము. అది చూసిన తరువాత మరో అపరల్ పార్క్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ప్రక్కన పెడుతున్నాము. దీని ప్రక్కనే హార్డ్‌వేర్ పార్క్ పెడుతున్నాము. ఇవన్నీ ఒకదాని ప్రక్కన మరొకటి వస్తే హోటల్స్ వస్తాయి. వ్యాపారం అభివృద్ధి ఔతుంది. ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్, ఆసుపత్రులు వస్తాయి. టూరిజం గా కూడా అభివృద్ధి చెందుతుంది. 8 సంవత్సరాల క్రితం హైదరాబాద్‌లో ఉన్న రేట్లను నేటి రేట్లను ఓవైసి గారు ఏ ప్రాంతానికి వెళ్లైనా తెలుసుకొంటే అర్థమౌతుంది. ఈ రేట్లు పెరగడానికి కారణం అభివృద్ధి అని తెలియజేస్తున్నాను. కాన్‌స్టెంట్‌గా రియల్ ఎస్టేట్ రంగం ఇండియాలో పెరుగుతున్న ప్రాంతం, కేవలం హైదరాబాద్ అని తెలియజేస్తున్నాను. ఈ అభివృద్ధి కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాదు. ఈ రోజుచూస్తే, హైదరాబాద్ చుట్టూ ఉన్న రంగారెడ్డి జిల్లా నల్గొండజిల్లా, మెదక్, మహబూబ్‌నగర్ ఈ నాలుగైదు జిల్లాలు డెవలప్ అయ్యే పరిస్థితి ఉంది. ఈ యాంగిల్‌లో ఫార్ములా 1కి వెళ్లాము. మీరు అనుకొన్నట్లు ప్రపంచంలో 17 సిటీల్లో ఈ ఫార్ముల్యా వన్ ఉంది. మన హైదరాబాద్18వ సిటి గా ఔతుందని తెలియజేస్తున్నాను. ఇటీవల మనం నేషనల్ గేమ్స్‌ని కండక్ట్ చేశాము. నేషనల్ గేమ్స్ పెట్టిన తరువాత, మంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని పెట్టాము. దాన్ని చూసిన కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో కాకుండా 'ఆఫ్రోఏసియన్' గేమ్స్‌ని హైదరాబాద్‌లో నిర్వహించడానికి నిర్ణయించింది. ఈనాడు కేంద్ర ప్రభుత్వం రు.103 కోట్లను వీటి నిమిత్తం ఇచ్చింది. 'ఆఫ్రోఏసియన్' గేమ్స్‌ని ఇక్కడ నిర్వహిస్తున్నాము. I.M.G.,one of the oldest companies in the world, ఫ్లోరిడాలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేశారు. ఓలంపిక్ ప్లేయర్స్‌ని తయారు చేస్తున్నారు. అటువంటి వారు వచ్చి నేడు హైదరాబాద్‌లో 600 నుండి 700 కోట్ల రూపాయలు గేమ్స్ కోసం, స్పోర్ట్స్ కోసం హైదరాబాద్‌లో ఇన్‌వెస్ట్‌చేసే పరిస్థితి వస్తుంది. వారు ముందుకు వచ్చి ఇంటర్నేషనల్ ఈవెంట్స్ అన్ని హైదరాబాద్‌లో కండక్ట్ చేస్తున్నారు. 24వ తేదీన ఆఫ్రో ఏసియన్ గేమ్స్ జరుగనున్నాయి. అన్ని స్టేడియంలను వారే మెయింటేన్ చేస్తూ, లోకల్‌గా ఉన్న మన ప్లేయర్స్‌ని

తయారు చేస్తూ, ఆంధ్ర ప్రదేశ్‌లోనే కాదు, మొత్తం ఏసియాలో ఉన్న ప్లేయర్స్ హైదరాబాద్‌కి వచ్చే పరిస్థితి ఈ ఐ.ఎం.జి. ద్వారా వస్తోందని తెలియజేస్తున్నాను. చైనా, షాంగైల్లో ఈ ట్రాక్ ఉంది. దాన్ని ఇటీవలే డెవలప్ చేశారు. 2004-05 సంవత్సరాల్లో ఈ ట్రాక్ రెడీ ఔతుంది. వారు ఫస్ట్ రేస్ అక్కడ కండక్ట్ చేస్తున్నారు. బెహరాన్‌లో ఇదే మాదిరిగా ట్రాక్ తయారు చేశారు. 2004లో ఆ ప్రాంతంలో వారు ఓపెన్ చేస్తున్నారు. ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీకి సంబంధించిన విషయాలు ఇదే సభలో పెట్టినప్పుడు, ఆనాడు కోదండ రెడ్డి గారు ఇదే సభలో ఉండి, ప్రతి రోజు గొడవ చేసే వారు. హైదరాబాద్ సిటీలోని స్థలాలను ఆయా సంస్థలకు ఎందుకు ఇవ్వాలని చెప్పారు. సైట్ ఇస్తే తప్ప వారు రారు, కాబట్టి ఇవ్వాల్సి వస్తుందని ఆ రోజే చెప్పాను. మీకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గురించి తెలియకపోతే మీ పిల్లల్ని, మనవళ్లని అడిగి తెలుసుకోండని ఆయనకు చెప్పాను. కోదండ రెడ్డి గారి కుమారుడు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చదివి అమెరికా వెళ్లి బ్రహ్మాండంగా సెటిల్ అయ్యాడు.

SRI ASADUDDIN OWAISI: He is not here. Why are you mentioning his name? Why do you blame him?

SRI N.CHANADRABABU NIADU: You ask him. I am not blaming him. I am coming to reality. It is not a blame. If you think it is a blame, I cannot help it. అంత అక్కసు ఓవైసి గార్కి వద్దు. నేను కోదండరెడ్డి గారి గురించి తప్పుగా అనలేదు. మీరు అక్కసు పెట్టుకొంటున్నారు. అది తగ్గించుకొంటే మంచిది. ప్రతి విషయానికి ఇమీడియట్‌గా రియాక్ట్ అవుతున్నారు. అది మీ ఆరోగ్యానికి మంచిది కాదు. దయచేసి కంట్రోల్ చేసుకోండి. ప్రతిదానికి రియాక్ట్ కారాదు. మీరు లండన్‌లో చదువుకు వచ్చారు.

ఈ ఫార్ము్యలా 1కి, ప్రపంచంలో క్రికెట్ తరువాత అత్యంత క్రేజ్ ఉంది. అత్యంత ప్రేక్షకాదరణ ఉంది. ఈ ఫార్ము్యలా 1 ఏ విధంగా ఆపరేట్ చేస్తారో మీకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. 'బెర్ని' అన్న అతను ఈ ఫార్ము్యలా 1ని కండక్ట్ చేస్తారు. మొదటగా ఏ దేశంలో రావాలన్న దాన్ని అతను డిసైడ్ చేస్తాడు. అతను ఒప్పుకొన్న తరువాత మూవ్‌మెంట్ స్టార్ట్ అవుతుంది. అప్పుడే గ్రౌండు, ట్రాక్ డెవలప్ చేయాలి. దీనిని వేరే వారు డెవలప్ చేస్తారు. దీనికి అతనితో సంబంధం లేదు. కొన్ని దేశంలో ప్రభుత్వాలు డెవలప్ చేశాయి. కొన్ని దేశాల్లో ప్రయివేటు వ్యక్తులు ఫెసిలిటేట్ చేశారు. మలేషియా, బెహరాన్‌లలో ప్రభుత్వం డెవలప్ చేసి ఇచ్చి, రన్ చేశారు. మలేషియా చాలా చిన్న దేశం. మలేషియా జనాభా 2కోట్ల20లక్షలు. రాజశేఖరరెడ్డి గారు మలేషియా వెళ్లి చూసి వచ్చారు. ఆయనకు ఆ దేశం గురించి అయిడియా ఉంటుంది. నేషనల్ ఎయిర్‌పోర్టు ప్రక్కనే ఈ కారు రేస్ ట్రాక్ ఉంది. ఎయిర్ పోర్టు అథారిటీ దీన్ని మెయింటేన్ చేస్తుంది. బెహరాన్‌లో అక్కడి రూలర్స్ రన్ చేస్తున్నారు. చైనాలో గవర్నమెంట్ కండక్ట్ చేసింది. మనం కూడా ఆలోచిస్తున్నాము. ఇది అయిన తరువాత ఆ స్టెప్ వస్తుంది. ట్రాక్ తయారు చేసుకొన్న తరువాత వారు రన్ చేస్తారు. ఇదైన తరువాత స్పాన్సరర్స్ ఉన్నారు. మల్టీ నేషనల్ కంపెనీలు స్పాన్సరర్ షిప్‌ని తీసుకొని ఒక్కొక్క డ్రైవర్‌ని వారు ప్రొజెక్ట్ చేస్తూ వారి వారి వెహికిల్స్ పెట్టి వారు కండక్ట్ చేస్తారు. మూడు ఎజన్సీలు ఇన్‌వాల్వు ఔతున్నాయి. అడ్వర్టయిజ్‌మెంట్ రెవెన్యూ అంతా ఈ బెర్నికి వెళుతుంది. కొంత అడ్వర్టయిజ్‌మెంట్ రెవెన్యూ మల్టీ నేషనల్స్ ఎవరైతే ఉన్నారో వారికి వెళుతుంది. స్పాన్సరర్స్‌కి వెళుతుంది. గేట్ ఫీ ఆదాయం కొంత ట్రాక్‌రన్ చేసే వారికి వస్తుంది. దీని వల్ల లాభం ఏమిటని కొంత మంది అంటున్నారు.

ఉ.10.20

ఈ రోజు మీరు ఆలోచిస్తే ఇంతకు ముందు విద్యాధర రావు గారు చెప్పారు. మేము చూశాం . అమేజింగ్ ఎక్స్‌పీరియన్స్. 250 జెంబోలు వస్తున్నాయి. 747 ఏర్ క్రాఫ్టులు, మెటీరియల్ తీసుకు వస్తున్నారు. పెద్ద పెద్ద వ్యాన్లలో అన్నీ ఇన్సు్యలేటర్ వంటివి అక్కడ పెట్టి రిమోట్ కంట్రోల్‌తో ఆ వెహికిల్స్‌లోనే ఉండి అన్నీ వారు మానిటర్ చేస్తూ ఉంటారు. వారు వెళ్లే స్పీడ్ చూస్తే మనకు ఆశ్చర్యం వేస్తుంది. ఒక్కోసారి , డీజిల్ గాని పెట్రోలు గాని వేసుకోవాలి అనుకుంటేనో, లేక ఏదయినా రిపేర్

చేసుకోవాలన్నా , టైర్ మార్చుకోవాలన్నా, ఒక పిట్ బయటకు వచ్చి ఒక 8 సెకండ్స్‌లో ఆ పని పూర్తి చేసుకుని తిరిగి మెయిన్ ట్రాక్‌లోకి పోయే పరిస్థితి ఉంది . ఆ విధంగా స్పెషలైజ్ చేశారు. చాలా ఎఫెక్టివ్‌గా చేస్తున్నారు.

దీనిని బట్టి చూస్తే మల్టీ నేషనల్స్ అన్నీ పబ్లిసిటీ ప్రమోట్ చేసుకోవడానికి ఇన్వాల్వ్ అవుతున్నాయి. ఆటోమొబైల్ ఇండస్ట్రీ ఇన్వాల్వ్ అవుతున్నది. ఇంకో ప్రక్కన చాలా మంది యూత్ ఇన్వాల్వ్ అవుతున్నారు. దీని పైన మనకు వచ్చే లాభాలు చూసినట్లయితే , మనం దీనికి రూ. 600 కోట్ల ను ఖర్చు పెట్టాలని ఎస్టిమేట్ చేయడం జరిగింది. ట్రాక్‌కు మాత్రమే రూ. 600 కోట్లు ఖర్చు అవుతుంది. ఇది వచ్చిన తర్వాత 2,500 మంది టెక్నీషియన్స్, ఇంజినీర్స్ ~~ఈ~~ ఈవెంట్ చూస్తున్నారు. దీని వల్ల హాస్పిటల్స్, హోటల్స్ వస్తాయి. టూరిజం ప్రమోట్ అవుతుంది. ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్‌లో గల్ఫ్ కోర్ట్ వస్తుంది. రిటైల్ స్టోర్స్‌లు వస్తున్నాయి. అదే విధంగా అమ్యూజ్‌మెంట్ పార్క్స్, స్పెషల్ హాస్పిటల్స్, గ్లోబల్ బ్యాంక్స్, ఆఫీసులు వస్తున్నాయి. వేరియస్ టైప్ ఆఫ్ యాక్టివిటీస్ వచ్చే అవకాశం ఉంది. హైదరాబాద్ లో దీని కోసం 13 వందల ఎకరాల భూమిని ఇవ్వాల్సి ఉంటుందని అనుకుంటున్నాము. దీనిని ఇంకా డిస్కస్ చేయవలసి ఉంది. ఫార్ములా – 1 ట్రాక్ వస్తే వాళ్లు ఆలోచించింది – ఇక్కడ మోటర్ సైకిల్ రేస్ పెట్టవచ్చని, 500 రూమ్ షెల్టర్స్ అక్కడ పెట్టాలని, 280 ఎకరాలలో గోల్ఫ్ కోర్టు పెట్టాలని, అలాగే అక్కడ డెవెలప్‌మెంట్ ఆఫ్ విలేజ్ ఒక దానిని తయారు చేయాలని, దీనిని తయారు చేయడానికి మల్టీ నేషనల్ కంపెనీలను ఎట్రాక్ట్ చేయాలని, అమ్యూజ్‌మెంట్ పార్క్‌లు, ఇంటర్నేషనల్ రిటైర్ ఛెయిన్స్ ఇవన్నీ ఆలోచిస్తున్నారు. అందుకు గాను 1300 ఎకరాల భూమి దగ్గర దగ్గరగా కావాలని అంటున్నారు. ఇంకా నెగోషియేషన్‌లో ఉంది. ఫస్ట్ ఆఫ్ ఆల్ బెర్నీ యాక్సెప్ట్ చేయాలి. ఇండియాలో మనం ఇది వస్తుందని అంటే, కర్ణాటక నుంచి '' మాకు అడ్వాంటేజెస్ చాలా ఉన్నాయి, కర్ణాటక లీడింగ్ కాబట్టి మాకు కావాలి'' అని వాళ్లు లెటర్ రాశారు. మహారాష్ట్ర వారు '' మాకు బ్రహ్మాండమైన ఇంటర్నేషనల్ ఏర్ పోర్ట్ ఉంది, బాంబే ఫైనాన్షియల్ క్యాపిటల్, పూనే నుంచి బాంబేకు బ్రహ్మాండమైన రోడ్స్ ఉన్నాయి, కాబట్టి మాకు ఇవ్వాలి '' అని వాళ్లు అడుగుతున్నారు. ముందుగా ఇండియాలో దీనిని పెట్టడానికి వారు ఒప్పుకోవాలి. కానీ వాళ్లు పెట్టే పరిస్థితికి వచ్చారు. అది ఇండియాకు రావాలి. తర్వాత ఈ యాంగిల్‌లో నాకు ఇన్ఫర్మేషన్ వస్తే నేను ఆయనతో మాట్లాడాను. తర్వాత అతను ఇండియాకు రావడానికి ఒప్పుకున్నారు. ఫస్ట్ ఆఫ్ ఆల్, ఇంత తొందరలో ఫార్ములా –1 ఇండియాకు వస్తుందని ఎవరూ ఊహించ లేదు.

ఒకసారి ఇది హైదరాబాద్‌కు వస్తే హైదరాబాద్ ప్రపంచం మొత్తం చేత గుర్తించబడుతుంది. ఇప్పటికే ఆంధ్ర ప్రదేశ్ అన్నా, హైదరాబాద్ అన్నా ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకుంటున్నారు. ఇది వస్తే ఇంటర్నేషనల్ లెవెల్‌లో హైదరాబాద్‌కు గుర్తింపు వస్తుంది. దానికి గాను ఎంత అవుతుంది అన్నది మనం వర్కౌట్ చేసుకోవలసిన అవసరం ఉంది. దీని వల్ల ఒక సంవత్సరం సేల్స్ టాక్స్ గానీ, ఎకనామికల్‌గా యాక్టివిటీ గాని పెరిగి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే పరిస్థితి ఉంది.

ఈ రోజు ప్రభుత్వానికి ఆదాయం ఒక్క ఇండస్ట్రీస్ వల్లనే కాదు, సర్వీసెస్, టూరిజం వంటి అనేక విధాలుగా వచ్చే పరిస్థితి వస్తుందన్న విధంగా మేము ఆలోచిస్తున్నాము. అందువల్ల దీనిని గురించి డిస్కస్ చేస్తున్నాము. వారు ఈ ఫార్ములా – 1 అనౌన్స్ చేసిన తర్వాత , ఎవరు ఈ ట్రాక్ డెవలప్ చేస్తారో వాళ్లతో మాట్లాడి, ఎంత సబ్సిడీ ఇవ్వాలన్న విషయాలలో కూడా డిస్కస్ చేయాలి. తర్వాత ఫైనల్‌గా ట్రాక్ వస్తుంది. తర్వాత ఈవెంట్ ఎప్పుడు పెడతారు? ఎన్ని ఏళ్లు పెడతారు? గ్యారంటీ ఇస్తారా అన్న విషయాలన్నింటిని వర్కౌట్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా డీటెయిల్స్ అన్నీ వర్కౌట్ చేస్తూ ఉంటే ఈ రోజు దీనిని ఇక్కడ కాంట్రవర్సీ చేయడం కరెక్ట్ కాదు.

ఇటీవలి కాలంలో నేను ఇటలీ వెళ్లి వచ్చాను. ఏ విధంగా అడ్వర్టయిజ్‌మెంట్స్ వచ్చాయంటే మొత్తం ఇండియాలోని అన్ని పేపర్స్‌లో, నేషనల్, లోకల్, రీజినల్ పేపర్స్ అన్నిటిలో అడ్వర్టయిజ్‌మెంట్స్ వచ్చాయి. అందరూ దీనిని కవర్ చేశారు. అంటే దీనికి ఉండే ప్రాముఖ్యత అది. దయచేసి ప్రతి ఒక్కరూ దీనిని రాజకీయం చేయవలసిన పని లేదు. మీరు ఏమైనా ఆలోచిస్తే,

మీకు ఏవయినా ఆలోచనలు వుంటే మాకు చెప్పండి. సూచనలు చేయండి. మేము తీసుకుంటాము. ఇంకా మంచి ఈవెంట్స్ ఏవయినా సరే ప్రపంచంలో ఉంటే అవి కూడా చెప్పండి. మీరు కూడా కృషి చేయండి. వాటిని తీసుకురండి. వాటిని కూడా పెడదాము. మనం అందరి ఎయిమ్ హైదరాబాద్‌ను అభివృద్ధి పరచాలన్నదే. ఆంధ్ర ప్రదేశ్‌ను అభివృద్ధి చేయాలి. ఇలాంటివి ఏవయినా వస్తే తప్ప మనం పేదరికాన్ని నిర్మూలించ లేము. యూత్‌కు ఉపాధి కల్పించలేము. హైదరాబాద్‌ను ఒక ఇంటర్నేషనల్ సిటీగా డెవలెప్ చేయలేము. హైదరాబాదును చైనా మరియు యూరోప్ లకు సమానమైన ఒక ఇంటర్నేషనల్ సిటీగా , ట్రాన్స్‌పరెన్సీలో టాప్‌గా తయారు చేయాలన్నదే నా ఉద్దేశ్యం ఆ విధంగా మేము ముందుకు పోతున్నాం . దయచేసి హౌస్‌లోని మీరు, ప్రజలు అందరూ కూడా దీనికి సహకరించి , ఇలాంటివి వచ్చే విధంగా కృషి చేయాలని , సహకరించాలని మరొకసారి చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, సుదీర్ఘమైన ముఖ్యమంత్రి గారి ప్రసంగం విన్నాము.

( ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం )

కొంచెం మేము మాట్లాడేది కూడా వింటే బాగుంటుంది. ముఖ్యమంత్రి గారు చెప్పింది మేము విన్నాము. అలాగే మేము చెప్పేది మీరు దయచేసి వినండి. మర్యాదలు తెలుసుకుంటే మంచిది. మీకు ఇంపైన వాస్తవాలు వారు చెప్పారు. నిజాలు నిష్టూరంగా ఉన్నా అవి కూడా వినడం మీరు అలవాటు చేసుకోండి. ముఖ్యమంత్రి గారు చాలా చాలా చెప్పారు. ఏ ఏ మేరకు ఎంతెంత రెలెవెంట్ , అసలు ఔనా కాదా అన్న విషయాలను కూడా మీరు నిష్ఠూరమైనా కూడా కొంచెం వినడం నేర్చుకోండి.

ముఖ్యమంత్రి గారు ప్రయారిటీస్, ప్రాధాన్యాలు మాట్లాడితే మీకు కారు రేసులు కావాలి, డిస్కోథెక్‌లు కావాలి, కార్లు తిరగాలి. మద్యం బాగా అమ్మాలి.

( అంతరాయం )

ఇది జూదం. మొత్తం మీద ఇవన్నీ కూడా జూద ప్రక్రియలే. ఎక్కడెక్కడయితే అవకాశం ఉందో అదంతా కూడా పెట్టాలి .

అధ్యక్షా, ఖాట్మండ్‌లో కాసినోలు షోలు ఉన్నాయి. ఎమ్యూజ్‌మెంట్ పార్కులు ఉన్నాయి. కాలిఫోర్నియాలో ఉన్నాయి. వాటిని కూడా తీసుకు రండి. మేమేమీ కాదనడం లేదు. మీరు మీకు ఉన్న ప్రయారిటీని బట్టి ఎంతవరకు ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ చేయగలుగుతారో అంతవరకూ చేయండి. మీరు ఇంప్లిమెంట్ చేస్తే మేము కాదనడం లేదు. ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ బిజినెస్ గురించి మాట్లాడారు. దానికి సంబంధించిన భూములు ఇస్తామని అంటే ఆరోజు ' కాంగ్రెసు శాసన సభా పక్షం విపరీతంగా గింజుకున్నారు, తన్నుకున్నారు ' అని రకరకాలుగా మాట్లాడారు. ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ వస్తే ఎంత పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుతుందో చూడండి అన్నారు. ఇతర దేశాలకు చెందిన యూనివర్శిటీలు టైయప్ అయ్యాయి . ఒక మంచి స్కూలు ఇక్కడ చేయగలమని అన్నారు. చాలా సంతోషం . మేము దానిని కాదనలేదు. ఆ రోజు అయినా, ఈ రోజు అయినా శాసన సభా పక్షాన, ఈ రోజు శాసన సభా పక్షాన మేము అడుగుతున్నది ప్రభుత్వం 100 ఎకరాల భూమి ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌కు ఇచ్చింది కదా? అదే ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కావాలని కర్ణాటక, మహారాష్ట్ర కోరాయి. అటువంటి కాంపిటేషన్‌లో ఆ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు దానిని ఇక్కడికి సాధించుకు వచ్చారు. చాలా గొప్ప కార్యక్రమం చేశారు. ఈ రోజు ఓల్డ్ ట్రాక్ ఆఫ్ ఇంటర్నేషనల్ స్కూల్

ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ హైదరాబాదులో చాలా మంచి కార్యక్రమాన్ని వారు చేశారు. ఒక రాష్ట్ర ముఖ్య మంత్రిగా మీ అందరికీ గర్వకారణమని రాష్ట్ర ప్రజలందరూ అనుకుంటున్నారు. కాని మేమల్లా బాధపడుతున్నది మీరు 100 ఎకరాల భూమిని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ కు ఇచ్చినపుడు మిగిలిన రాష్ట్రాలకు సంబంధించిన ముఖ్యమంత్రులు కర్ణాటక గానీ, మహారాష్ట్ర గానీ అక్కడ ఆ స్కూల్లో బలహీన వర్గాలకు సంబంధించిన, దళిత, వెనుకబడిన వర్గాల, తరగతులకు సంబంధించిన వారికి కనీసం 30 శాతం, 50 శాతం రిజర్వేషన్స్ తప్పనిసరిగా అమలుపరచాలి. మేము ఉచితంగా భూమి ఇవ్వడానికి సిద్ధం అని అన్నపుడు, ఈ ఆలోచన ఎందుకు చేయలేకపోయారని, ఆ రోజు ఈ రోజు కూడా మేము అడుగుతున్నాము. ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ కు ఎక్కడెక్కడి నుంచో విద్యార్థులు వచ్చి విద్య నేర్చుకుంటూ ఉంటే ఈ రాష్ట్రానికి సంబంధించిన విద్యార్థులకు కోటా పెట్టవసిన అవసరం లేదా? ఈ రాష్ట్రానికి సంబంధించిన బలహీన వర్గాల, దళితులకు, మైనారిటీలకు కోటా ఉండవలసిన అవసరం ఉందని ఆ రోజు ఈ రోజు మేము అడుగుతున్నాము అధ్యక్షా. మాకు ఉన్న సాంఘిక ఆబ్లిగేషన్స్‌ను బట్టి, వీకర్ సెక్షన్స్ ఆబ్లిగేషన్‌ను బట్టి ఆ రోజు ఈ రోజు మేము అడుగుతున్నాం తప్ప మరొకటి కాదు. కాబట్టి ఆ విధంగా ఈ విషయం గురించి ఆలోచించవలసిందిగా కోరుతున్నాము. ఉ.**10.30**

అధ్యక్షా, మాదాపూర్‌లో ల్యాండ్ ధర విపరీతంగా పెరిగిపోయింది. హైద్రాబాద్ చుట్టుప్రక్కల ల్యాండ్ ధర విపరీతంగా పెరిగిపోయింది. దానికి ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రోయాక్టివ్ మెజర్సే కారణం అంటున్నారు, నిజమే, మేము ఒప్పుకుంటున్నాము. హైద్రాబాదులో మాదాపూర్ పరిసర ప్రాంతాలకు సంబంధించిన భూముల విలువలు విపరీతంగా పెరిగిపోయాయి. అక్కడ భూముల ఆసాములకు,భూముల కొన్న వాళ్లకు, తక్కువ రేట్లకు భూములు కొన్న వాళ్లకు విపరీతంగా లాభాలు వస్తున్నాయి. 10 రూపాయలకు భూములు కొంటే అది ఇవాళ 100 రూపాయలు కాదు వెయ్యి రూపాయలు అవుతున్నాయి. మీకు, మీ కుటుంబానికి సంబంధించిన వాళ్లకు, హెరిటేజిఫుడ్స్‌కు సంబంధించినవి, మురళీమోహన్, జయబేరి ఎస్టేట్, హోం మంత్రికి సంబంధించిన భూములు కాని విపరీతంగా ధరలు పెరిగి పోతున్నాయి. మీకు ఇంతకుముందున్న ఆస్థులు పదుల కోట్ల రూపాయల్లో వుంటే ఇవాళ వందలకోట్ల రూపాయలు కాదు వేల కోట్ల రూపాయలు అవుతున్నాయి. నిజమే బ్రహ్మాండంగా హైద్రాబాదులో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేస్తున్నారు. హైద్రాబాదులో ఉన్న స్లమ్స్‌ను డెవలప్ చేయడం లేదు. హైద్రాబాదులోని మురికి వాడల్లో ఇప్పటికి కూడా కనీసం మంచినీటి వసతి, కరెంటు వసతి లేక మంచినీటి కొళాయిల్లో డ్రైన్సు పూర్తిగా కలసిపోతున్నాయి. దీనివలన విపరీతమైన అంటురోగాలతో బాధపడుతున్నారు. వాళ్ల ప్రయోజనాలను ఏ కొంచెము పట్టించుకోని ఘనకీర్తి ఈ ప్రభుత్వానిదే. హైద్రాబాదులో ఎయిర్ పోర్టు నుంచి హైటక్‌సిటీకి, ఐదు నక్షత్రాల హోటళ్లకు, సెక్రటేరియట్‌కు, నాలుగు మంచి రోడ్లు ఉన్నాయి, మేము కాదనడంలేదు. నాలుగు మంచి పార్కులు నిర్మించారు, నాలుగు ఫ్లైఓవర్సు నిర్మించారు మేము కాదనడం లేదు. హైద్రాబాదు చుట్టు మీకు సంబంధించిన భూమి విలువలు పెరగాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి కార్యక్రమాలను చేస్తున్నారు, మేము కాదనడం లేదు. హైద్రాబాదు చుట్టు మీ ఆస్థుల విలువ విపరీతంగా పెంచుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. చాలా గొప్పగా ఇందులో సఫలీకృతులయ్యారు. ఇవాళ గ్రామల్లో 20 వేల రూపాయలు విలువచేసే మెట్ట పొలాలు గడిచిన 3,4 సంవత్సరాలుగా వరస కరువు వచ్చి రెండు వేల రూపాయలు కాదు కదా? కూటికి, నీళ్లకు అమ్ముకుందామని సంబంధించిన రైతాంగం ప్రయత్నం చేస్తావుంటే ఊరికే ఇచ్చినా తీసుకొనే దానికి సిద్ధంగా లేరు, ముఖ్యమంత్రిగారు!. మీ కళ్లకు ఇవి కనబడుతున్నాయా? ప్రాజక్టుల క్రింద భూములు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద, క్రిష్ణా డెల్టా క్రింద, కె.సి.కెనాల్ క్రింద, తుంగభద్ర ఆయకట్టు, పోచంపాడు ఆయకట్టు, లలో ఉన్న భూములు గడచిన 3,4 సంవత్సరాలుగా కరువు రావడంచేత 2,3 లక్షల రూపాయలు విలువ చేసే భూములు ఇవాళ 10,20,30 వేల రూపాయలకు అమ్ముకోడానికి రైతాంగం సిద్ధపడుతూవుంటే కొనడానికి ఏ ఒక్కరు ముందుకు రాని పరిస్థితి మీకు కనపడుతుందా? మీకు సంబంధించిన ప్రాధాన్యతలు వేరు, ఆలోచనలు వేరు.

మేడమ్ స్పీకర్: 1.30 వరకు ఇదే సరిపోతుంది ఇంకా కృష్ణా వాటర్ పైన డిస్కషన్ లేదు, కరువుపైన డిస్కషన్ లేదు. దేని పైన డిస్కషన్ లేదు.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి:అధ్యక్షా, హైద్రాబాదులో నేషనల్ గేమ్స్ నిర్వహించామని అన్నారు. రేపు ఆఫ్రో ఏషియన్ గేమ్స్ నిర్వహించబోతున్నారు. హైద్రాబాదులో నేషనల్ గేమ్స్ పూర్తి అయినప్పుడు ప్రధాన మంత్రిగారు, ముఖ్యమంత్రిగారి ముందు ఏమి మాట్లాడారో ఒక్క క్షణం గుర్తు తెచ్చుకోమనండి. సాక్షాత్ ప్రధాన మంత్రిగారు ఖేల్‌ఖతం పైసా హజం అని మిమ్ములను ప్రధాన మంత్రి అన్నారు. ఆటలు అయిపోయినాయి, డబ్బు మింగివేశారు, డబ్బు జీర్ణం అయిపోయిందని ప్రధాన మంత్రిగారు అన్నారు. నేషనల్ గేమ్స్‌కు సంబంధించి అరువు క్రీడాకారులను ఇక్కడకు తీసుకొని వచ్చారు. ఈ రాష్ట్రానికి సంబంధించి అరువు క్రీడాకారులు వారు అయ్యారు. ఇక్కడ విపరీతమైన మెడల్సు వచ్చాయని అన్నారు. వచ్చిన మెడళ్లు మన రాష్ట్రానికి సంబంధించిన ఒర్జినల్ క్రీడాకారులు ఎంతమంది, అరువు క్రీడాకారులు ఎంతమందో చెబుతారా? ఆ అరువు క్రీడాకారులకు మా ప్రైజ్ మనీ ఇప్పటికి ఇవ్వలేదని దేశం అంతా చెబుతూవుంటే మీ పరువు పెరుగుతుందా, తరుగుతుందా? ఒక్క క్షణం ఆలోచించండి. ఆఫ్రో ఏషియన్ గేమ్స్ పేరుతో మళ్లీ కోట్ల రూపాయలు తీసుకొస్తారు, మళ్లీ దేశాన్ని , రాష్ట్రాన్ని దోచుకొనే కార్యక్రమాలకు ఏ మాత్రం తేడా వుండదు.

శ్రీ కె. విద్యాధరరావు: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్, నిన్న తమరు టైము లేకపోయినా కృష్ణా వాటర్‌పైన సుదీర్ఘంగా చర్చించాలంటే పోస్టుపోను చేసి ఈ రోజు ఎజండాలో వేశారు. తీరా ఇవాళ ఫార్ములా వన్ తీసుకొనివచ్చి మాట్లాడుతున్నారు. రాష్ట్ర అభివృద్ధి గురించి, ఫార్ములావన్ ఇంప్లిమెంటు గురించి అనుమానం వుందా? అంటే అసలు ఇంప్లిమెంటేషన్ స్టేజికే రాలేదు. అది ఎనౌన్సుమెంటు అయ్యాక చెప్పినా...there is some meaning. వారు మాట్లాడే విషయాలు ఏమిటి? ఇవాళ కృష్ణా వాటర్ డిస్కషన్ వున్నది. మళ్లీ కృష్ణా వాటర్ డిస్కషన్ రాకుండా ఇది కాంగ్రేస్ పార్టీయొక్క ద్వంద్వ వైఖరీ బయటపడుతుంది. వాళ్ల విబేధాలు బయట పడుతుందని కృష్ణా వాటర్ డిస్కషన్ రాకుండా చేయడం కోసం గౌరవ ప్రతిపక్షనాయకులు ఆ విధంగా సభను దారి మళ్లించి సంబంధం లేని విషయాలు చర్చిస్తున్నారు.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, పాపం, విద్యాధరరావుగారికి మేము మాట్లాడినప్పుడే ఆవేశాలు వస్తాయి. ఇంతకుముందు ముఖ్యమంత్రిగారు 30 నిముషాలు సుదీర్ఘంగా ఉపన్యాసం చేసినపుడు మీకు ఆ ఆలోచన రాదండీ. సబ్జెక్టు డైవర్టు చేస్తున్నారని మీ ముఖ్యమంత్రిగారికి చెప్పకూడదండీ. కార్ రేస్‌ల గురించి మాట్లాడండి అని ముఖ్యమంత్రిగారికి చెప్పలేకపోయారా? అటువంటి ఆలోచన మీకు, ముఖ్యమంత్రిగారు మాట్లాడేప్పుడు రాలేదా? మేము మాట్లాడేటప్పుడే ఎందుకు వస్తుంది విద్యాధరరావుగారు. నేను ఒక విషయాన్ని మనవిచేయాలి. ఫార్ములా వన్ కార్ రేస్ మాట్లాడుతున్నాము అంటున్నారు. ఈ ఫార్ములా వన్ కార్ రేస్ ప్రభుత్వంయొక్క మద్దతుతో జరుగుతుందని స్పెసిఫిక్‌గా జవాబు చెప్పారు. What sort of support are you giving ? మీరు ఏమి సపోర్టు ఇస్తున్నారు? క్యాష్ సపోర్టు ఏమైనా ఇస్తున్నారా? లేకపోతే భూమి ఏమైనా ఇస్తున్నారా? భూమి ఇస్తుంటే ఏ రేటుకు ఇస్తున్నారు? భూమి ఏమైనా ఉచితంగా ఇస్తున్నారా? లేకపోతే తక్కువ రేటుకి ఇస్తున్నారా?

(అంతరాయం)

నాకు తెలిసి ప్రపంచంలో ఫార్ములా వన్ కార్‌రేస్ ట్రాక్‌లు 17 ఉన్నాయి, 18వదిగా వుండబోతుంది. ఈ 18వ ట్రాక్‌కు సంబంధించి వారు ఇక్కడకు వస్తే ఇందులో 20 వేల మంది డైరక్టు ఎంప్లాయమెంటు వస్తుందని అంటున్నారు,50 వేల మందికి ఇన్‌డైరక్టు ఎంప్లాయిమెంటు వస్తుందని అంటున్నారు.
ఉ.10.40

సంతోషం అధ్యక్షా. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క ఎంప్లాయ్‌మెంట్ జనరేట్ చేయటానికి ఇంత ప్రోయాక్టివ్ మెజర్ తీసుకున్నప్పటికీ మాకు అభ్యంతరం లేదు. ఈ రాష్ట్రానికి సంబంధించి ప్రభుత్వానికి ఉన్న ప్రయారిటీలు చాలా క్లియర్‌గా ఉన్నాయి. వీరు కేవలం సర్వీసెస్‌లోనో, టూరిజంలోనో, కార్ రేసులద్వారానో, బార్లు పెట్టటంవలనో, గుర్రపు పందాలలోనో, మద్యం అమ్మకాలద్వారానో ఉద్యోగాలు వస్తాయని అనుకుంటున్నారు. అత్యంత ప్రధానమైన వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను పూర్తిగా నెగ్లక్ట్ చేస్తున్నారు. కారు రేసులవలన సంవత్సరానికి 70,000 మందికి ఉద్యోగాలు వస్తాయని అంటున్నారు. 20,000 డైరెక్ట్ ఎంప్లాయ్‌మెంట్, 50,000 ఇన్‌డైరెక్ట్ ఎంప్లాయ్‌మెంట్ వస్తుందని అంటున్నారు. అవి వస్తే మేము సంతోషపడతాము. పరిశ్రమలు మూతపడడంద్వారానో, పరిశ్రమలు లాకౌట్‌ద్వారానో గడచిన రెండు సంవత్సరాల్లో భారతదేశంలో 10 లక్షలమందికి ఉన్న ఉద్యోగాలు ఊడిపోయాయి. అందులో 7,10,000 మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు ఉద్యోగాలు ఊడిపోయాయని పార్లమెంట్‌లో ఆగస్ట్ నెల 8వ తేదీన కేంద్రప్రభుత్వం జవాబిస్తే దానికి మీరేమి జవాబు చెప్పారు? కారు రేసులద్వారా క్రొత్త ఉద్యోగాలు వస్తాయని చెబుతున్నారు. ఇక్కడ ఉన్న ఉద్యోగాలే ఊడిపోయాయి.

(అంతరాయం)

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి: మేడమ్ పాయింట్ ఆఫ్ ఆర్డర్. Point of order under Rule 50. I quoted the Rule. Please give me an opportunity.

డా. పి. శంకరరావు: మా నాయకునికి మైక్ ఇవ్వండి మేడమ్.

శ్రీ డి. నాగేందర్: లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మైక్ ఎట్లా కట్ చేస్తారు మేడమ్?

(అంతరాయం)

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి: అధ్యక్షా, Under Rule-50, which deals with Prohibition of Discussion in Question Hour, which says " No discussion shall be permitted during the time for Iquestions under Rule 38 in respect of any question or of any answer given to a question.

Any member when called by the Speaker may put a supplementary question for the purpose of further elucidating any matter of fact regarding which an answer has been given. నేను స్పెసిఫిక్‌గా రెయిజ్ చేశాను. నిన్న ఇదే క్వశ్చన్ వచ్చినప్పుడు డీటెయిల్డ్ వివరాలు కావాలని కోరినందున ఈరోజుకు పోస్ట్‌పోన్ చేయటం జరిగింది. క్వశ్చన్ అవర్ ప్రారంభంలోనే అరగంట పోయింది.

ఈ రోజు చర్చకు తీసుకున్నాము. బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకులే బాధ్యతారహితంగా డిబేట్‌ను ఎక్కడికో తీసుకువెళుతున్నారు. క్వశ్చన్ ఏమిటి? ఫార్ములా-1 రేసు రావాలా, వద్దా, మంచిచెడులను చర్చించటానికి సమావేశమయ్యాము. వారు ఎక్కడకో వెళుతున్నారు. అలా మాట్లాడటానికి మనకు చాలా ఫోరంలు ఉన్నాయి, చాలా సబ్జక్ట్‌లు కూడా ఉన్నాయి. అవాకులు, చెవాకులు మాట్లాడుకోవచ్చు. తమిళనాడు, మహారాష్ట్ర , కర్ణాటక రాష్ట్రాలు ఈ ఫార్ములా-1 రేసు కోసం పోటీపడుతుంటే, బహుశా వారి ఏజెంట్‌గా రాజశేఖరరెడ్డిగారు పనిచేస్తున్నారేమో మాకు అర్థంకావటంలేదు. వారికి ఈ రాష్ట్ర

ప్రయోజనాలకంటే ఆ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని వారు అనుకుంటే మాకు అభ్యంతరం లేదు. వారు ఎందుకు ఆరోపణలు చేస్తున్నారో మాకు అర్థంకావటంలేదు. అధ్యక్షా, ఈ విషయంలో మీరు రూలింగ్ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: మిమ్మల్ని వారు, వారిని మీరు విమర్శించుకుంటూ ఆర్గ్యూ చేసుకుంటూ పోతామంటే నాకేమీ అభ్యంతరం లేదు. కృష్ణావాటర్‌పైన డిస్కషన్ ఉంది. రీజనల్ కండిషన్స్ , డ్రౌట్‌పైన ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వాలి. He wants to give a statement. అలాగే అగ్రికల్చర్ మినిష్టర్‌గారు కూడా ఒక స్టేట్‌మెంట్ ఇవ్వవలసి ఉంది. అలాగే హోంమినిష్టర్‌గారు కూడా నరసింహయ్యగారు లేవనెత్తిన అంశంపై మరొక స్టేట్‌మెంట్ ఇవ్వాలి. అవన్నీ ప్రక్కనపెట్టి ఇలాగే కూర్చుందామంటే నాకేమి అభ్యంతరం లేదు. ఎంతవరకు జరిగితే అంతవరకు జరగనీయండి. 1.30 గంటలకు క్లోజ్ చేద్దాం.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఇంత నిర్దయగా ................ (అంతరాయం)

శ్రీ ఇ. దయాకరరావు(వరదన్నపేట): అధ్యక్షా, ............ (అంతరాయం)

మేడమ్ స్పీకర్: మీకు కూడా అవకాశం ఇస్తాను, కూర్చోండి.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఇంత నిర్దయగా 1.30 గంటలకు హౌస్‌ను ఎడ్జర్న్ చేస్తామనటం భావ్యం కాదు. కృష్ణావాటర్‌పైన చర్చ పూర్తి కావాలి. దానితోపాటు కరువుకు సంబంధించిన చర్చ కూడా పూర్తికావాలి. ఎంత సేపైనా ............... (ఈ సందర్భంగా మైక్ కట్ అయినది)

(అంతరాయం)

శ్రీ పి. వేణుగోపాలరెడ్డి(రాయదుర్గ్): మేడమ్, విద్యాధరరావుగారు మాట్లాడినదానికి సమాధానం ఇవ్వకపోతే ఎట్లా? వారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ మాట్లాడవచ్చు. దానికి అపోజిషన్ లీడర్ రిప్లై ఇవ్వకూడదంటే ఎట్లా?

డా. పి. శంకరరావు: ఇదెక్కడి న్యాయం అధ్యక్షా? మాట్లాడుతుంటే మైక్ కట్‌చేస్తే ఎట్లా? ఏమిటండీ ఇది?

(అంతరాయం)

(ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ సభ్యులు "మా గొంతులు నొక్కకండి"అని "ప్రతిపక్షాల గొంతులు నొక్కవద్దు" అని నినాదాలు చేశారు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, I want to appeal to all Flour Leaders. మీరు గొడవే చేస్తామంటే మీ ఇష్టం నేనేమీ మాట్లాడను. నేను అప్పీలు చేస్తున్నాను. నేను సబ్జెక్ట్ మాట్లాడటంలేదు. ఈ హౌస్‌లో ఉన్న ఫ్లోర్‌లీడర్స్, ఎమ్.ఎల్.ఎ.లకు అప్పీలు చేస్తున్నాను. ఈ రోజు చివరి రోజు. కృష్ణా వాటర్‌పైన డిస్కషన్ ఉన్నది. కరువుపైన మాట్లాడే ఇంట్రెస్ట్ మీకు లేకపోయినా నేను స్టేట్‌మెంట్ ఇస్తానని ముందుకువచ్చాను. కరువుపైన ఇంట్రెస్ట్ లేదు. రాష్ట్రంలో ఒక ప్రక్క కరువు ఉంది.

మీ వైఖరేమిటో చెప్పమంటే దానినుండి తప్పించుకోవటం కోసం హౌస్‌ను స్టాల్ చేస్తున్నారు. ఇది మంచిది కాదు. వారికి ఫార్ములా-1 పైన ఇంట్రస్ట్ ఉంటే అదే మాట్లాడమనండి. లేదంటే రాజశేఖరరెడ్డిగారు ఇప్పుడు ఏదైతే మాట్లాడుతున్నారో అదే బయట ప్రజలకు కూడా చెప్పమనండి, నేను కూడా చెబుతాను. ఎవరేమిటో ప్రజలే అర్థంచేసుకుంటారు. ఈ హౌస్ సమయం వృథా చేయవద్దని మిగిలిన ప్రతిపక్ష నాయకులను నేను కోరుతున్నాను. వారం రోజులనుండి మనం చూస్తున్నాము. రాజశేఖరరెడ్డిగారు ఈ హౌస్‌లో విమర్శలు, ఆరోపణలు, తిట్టటం తప్ప వేరే పని చేయటంలేదు. చెప్పిందే చెబుతున్నారు. మైక్ దొరికితే ఒక గంట మాట్లాడారు. ఇది మంచిది కాదు. మీరు ఆలోచించండి. అందరూ ఆలోచించి ఈ హౌస్‌ను రన్ చేసుకోవాలి. రాష్ట్ర ప్రజలందరూ వాచ్ చేస్తున్నారు. ఏడు రోజులుగా రెండు సబ్జక్ట్స్‌పైనే డిస్కస్‌చేసి ప్రజాసమస్యలను విస్మరించాము. ఇది మంచిది కాదు. ప్రతిపక్ష నాయకులకు ఇది ఏవిధంగానూ తగదని నేను తమరిద్వారా మనవిచేస్తున్నాను.

ఉ. 10.50

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, సంఖ్యాబలముందని ప్రతిపక్షం యొక్క గొంతు నొక్కే ప్రయత్నం చేయడం ఏ కొంచెం కూడా సబబు కాదు. మా వైఖరి గురించి ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. ముఖ్యమంత్రి గారు మా గురించి మాట్లాడే ముందు మీ వైఖరిని ఒకసారి మీరే ప్రశ్నించుకోండి. ఈరోజు మీ వారి వైఖరి చూడండి. ఇది మీ అప్రూవల్‌తో జరుగుతోందా ముఖ్యమంత్రి గారూ? మీకు సంబంధించిన సభ్యుల వైఖరి మీ అప్రూవల్‌తో జరుగుతోందా? దయచేసి చెప్పండి.

**( అధికార పక్షం నుండి అంతరాయం)**

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా నేను ఒకటే అడుగుతున్నాను. మీరు ప్రతిపక్ష పార్టీ నాయకుల వైఖరి పట్ల ప్రేక్షకుల మాదిరిగా చూస్తున్నారు. ఈ రోజు ఎవరి వైఖరి ఏవిధంగా వుందన్నది అందరూ వాచ్ చేస్తున్నారు. ఈ శాసన సభ ఏ ఒక్కరి ప్రాపర్టీ కాదు. ఈ సభలో వున్న ప్రతి ఒకరి ప్రాపర్టీ. ఈ విధంగా ఇతర సభ్యుల అవకాశాలను వినియోగించుకోకుండా చేయడం హక్కుల ఉల్లంఘన అవుతుంది. కాబట్టి ఎవరి అవకాశాలను, హక్కులను వారిని ఉపయోగించుకోనివ్వండి. మనం ఏవిధంగా టైమ్ స్పెండ్ చేస్తున్నామో మీరు ఒకసారి అనలైజ్ చేస్తే ఎవరెవరు ఎన్ని గంటలు ఏ రకంగా మాట్లాడుతున్నారో రికార్డులు చూస్తే తెలుస్తుంది. ఒకే ఇష్యూ మీద చెప్పిందే చెప్పుకుంటూ మాట్లాడ్డం, గంటల తరబడి చెప్పడం అంత మంచి పద్ధతి కాదు. ఒకవిషయంపై మీ పాయింట్ ఆఫ్ వ్యూ చెబితే దాని మీద రిప్లై చెప్తాము. డెమోక్రసీలో అనేక మార్గాలున్నాయి. ఈ హౌస్‌ను ఇలా స్టాల్ చేయడం చూస్తుంటే గతంలో ప్రతిపక్ష నాయకులుగా వున్న జనార్ధన రెడ్డి గారే మేలనే పరిస్థితిలో రాజశేఖర రెడ్డి గారు ప్రవర్తిస్తున్నారు.

**( కాంగ్రెస్ పక్షం నుండి అంతరాయం)**

డా. కె.హరిబాబు(విశాఖపట్నం)ః అధ్యక్షా, నేను చేసే సూచన ఏమిటంటే రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో, ప్రతిష్ఠాకరమైన అంతర్జాతీయ ప్రాజెక్టులు మన రాష్ట్రానికి వచ్చే విషయంలో దయచేసి అన్ని రాజకీయ పార్టీలు ఒక అవగాహనకు రావలసిన అవసరం వుంది. ఈ రోజు భారత దేశంలో ఈ అంతర్జాతీయ పరిశ్రమల ఏర్పాటు విషయంలో వివిధ రాష్ట్రాల మధ్య పోటీ నెలకొని వుంది. నిన్ననే గౌరవ భారీ పరిశ్రమల శాఖ మంత్రి గారు ఓక్స్ వాగన్ టీమ్‌ను విశాఖపట్నం తీసుకువెళ్లి మన రాష్ట్రంలో వున్న పరిస్థితులను గురించి వారికి వివరించడం జరిగింది. ఆ సందర్భంలో ఇతం రాష్ట్రాల వారు ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ల సమస్య వుంది ఆ రాష్ట్రానికి వెళ్లి అక్కడ ఎందుకు మీ ఇండస్ట్రీని పెడతారని వారికి చెప్పడం జరిగింది. ఈ విధంగా ఏదైనా ఒకఅంతర్జాతీయ సంస్థ ఏ రాష్ట్రంలో నైనా తమ పరిశ్రమలు పెట్టడానికి ముందుకొచ్చిన సందర్భంలో అలాంటి వారికి ఫలానా రాష్ట్రంలో ఫలానా సమస్య వుంది. అక్కడ ఎందుకు పెడుతున్నారని అక్కడ ఆ పరిశ్రమను పెట్టకుండా అడ్డుపడుతున్న అనారోగ్యకరమైన పరిస్థితులు వివిధ రాష్ట్రాల మధ్య వుండడం చాలా ఇబ్బందికరంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతిష్టాత్మకమైనఒక అంతర్జాతీయ ప్రాజెక్టు మన రాష్ట్రంలో నెలకొల్పడానికి ముందుకు వస్తే మనందరం

సంతోషించవలసిన అవసరముంది. ఇలాంటి ప్రాజక్టులు మన రాష్ట్రానికి రాబోతుంటే అన్ని రాజకీయ పార్టీలు తమ విభేదాలను విడనాడి సహకరించవలసిన అవసరముంది. ఒకవేళ అలాంటి ప్రాజెక్టులపై ఏవైనా అనుమానాలుంటే వాటి నివృత్తి కోసం బహిరంగ చర్చలకు దిగకుండా వుండడం కోసం ముఖ్యమంత్రి గారు ఆల్ పార్టీ మీటింగునో లేకపోతే ఫ్లోర్ లీడర్ల మీటింగునో కాండక్ట్ చేసినట్లయితే అలాంటి పరిశ్రమలు మన రాష్ట్రంలో స్థాపించడానికి ముందుకొచ్చే అవకాశముంటుంది. అలా కాకుండా ఇలాంటి బహిరంగ చర్చల ద్వారా ప్రతిపక్ష పార్టీలు మన రాష్ట్రంలో అలాంటి అంతర్జాతీయ ప్రాజెక్టులు రావడానికి వ్యతిరేకం అన్న సిగ్నల్స్ బయటికి పంపిస్తే అది రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బందికరంగా పరిణమించే ప్రమాదముంటుంది. కాబట్టి ఈ చర్చను ఇంతటితో ముగించి సభ ముందున్న ఇతర అంశాలైన క్రిష్ణా జలాలకు సంబంధించిన అంశమో, లేకపోతే కరువుకు సంబంధించిన అంశమో చర్చకు చేపడితే బాగుంటుందని నేను భావిస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, to certain extent, I agree with what the Hon'ble Chief Minister has said that important issues have to be discussed viz., distribution of Krishna waters and prevalent drought situation in the state. But I would like to point out Chief Minister that the Speaker was kind enough to give him time as the Leader of the House to make a detailed statement. We welcome it. In fact, we have covered many points on it. Regarding Formula One Race, I want to ask the Hon'ble Chief Minister that God has given enough to the families like you and me. Our children can go and watch Formula One Race and they can appreciate it. But what about the poor man? He is only able to buy Vicks Formula-44. He cannot buy Formula One Race ticket. Let us think about that. You have really appreciated that it was amazing experience to see that within 8-9 seconds how a car comes inside a big lane, how tyres are changed or how petrol is filled. That is fine and good enough. But through you I want to ask Hon'ble Chief Minister as to what about the common man. A poor man living in telangana has been exploited for his poorness. It is also a fact that modus operandi of these people is that there are four real estate developers, who buy a land when immediately Chief Minister announces Knowledge Park, Apparel Park etc. Why don't you set up them in East Godavari, West Godavari, Vijayawada or Visakhapatnam? We welcome it. Please go and do it.

**(Interruptions from treasury benches)**

The Hon'ble Chief Minister has talked about an ex-MLA Mr.Kodanda Reddy. Is it magnanimous? As a Chief Minister many people come to you for help. You should become statesman and not a politician. How can you talk about a person, who is not present in the House? I request that Hon'ble Leader of the Opposition should be given time. The Speaker has given time and let him complete his speech.

**(Interruptions)**

( Addressing the Hon'ble Chief Minister ) How much time he can speak? What about us?
ఉ. 11.00

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, బుచ్చయ్య చౌదరి గారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేసి చెప్పారు. నేను తమరి ద్వారా మనవి చేసేది, క్వశ్చన్ అవర్‌లో ఉన్నాము. క్వశ్చన్ అవర్‌కి సంబంధించి సింగిల్ సప్లిమెంటరీస్‌లో మరీ ఉన్నాము. ప్రశ్నకు సంబంధించిన ప్రధానమైన అంశంలో మీ డిస్క్రిషన్ మేరకు ఒకరిద్దరికి అవకాశం ఇచ్చారు. సభానాయకుడు ఏకంగా మొదలు పెట్టి, హైదరాబాద్ భూముల వరకూ చెప్పడం బాధాకరంగా ఉంది. ఈ ప్రభుత్వంలో వారేం చెయ్యలేదని అనడం లేదు. చేసిన దానిలో హైటెక్ సిటీ, నెక్లెస్ రోడ్డు చుట్టూ వేసిన రోడ్లు అవీ సుందరంగా ఉన్నాయి. హైదరాబాద్‌కి ఏమీ చెయ్యలేదని అనడం లేదు. నూరులో ఒక శాతం ఆలోచిస్తే, 99 శాతం ప్రజలు అడుగు భాగంలో ఉన్నారు. అడుగు భాగంలో గల గ్రామసీమలను గురించి ఎరుకు ఆలోచించడం లేదు? డ్రౌట్ ఉంది, కృష్ణా జలాల గురించి ఉంది. చర్చిద్దాము. నెక్లెస్ రోడ్డు రావడం, ధరలు పెరగడం వల్ల ఏమిటి లాభం? ఒకటే అర్థం అవుతోంది. మేము అభివృద్ధి చేశాం, అభివృద్ధి చేశాం అనడమే. అంగీ, లాగు లేకుండా టోపీ పెట్టుకుని అదే అభివృద్ధి అనుకున్నట్లు ఉంది. అంగీ, లాగు లేకుండా టోపీ పెట్టుకుంటే కాదు. డ్రౌట్ తీసుకోండి, కృష్ణా జలాలు పూర్తి కానివ్వండి. ముఖ్యమంత్రి గారు చెప్పారు. దానికి ప్రతిపక్ష నాయకులు లేచి వారు కొంత టైం తీసుకున్నారు. ఇది అందరి

ప్రాపర్టీ. కాదనడం లేదు. మిగతా విషయాలు మాట్లాడడానికి చూడండి. వ్యక్తులకు భూముల రేట్లు పెరిగితే, మీరు చేసింది ఎట్లా అవుతుంది? మీరు చేసింది హైటెక్ సిటీ. ధన్యవాదాలు. వ్యక్తులకు రేట్లు పెరిగితే మీకేం ప్రయోజనం? అదేమయినా ప్రజల ప్రయోజనాలకా? అది వ్యక్తుల ప్రయోజనం. అంటే అది ఎంత మంది వ్యక్తులకు వచ్చింది? ఓల్డ్ సిటీకి వెళ్లి చూద్దాము. మిగతా హైదరాబాద్ ప్రాంతాన్ని చూద్దాము. అక్కడి పరిస్థితి ఏ రకంగా ఉందో చూద్దాము. లిమిటెడ్ ప్రాంతాలను చూసుకుంటూ, ఫార్ములా 1 రేసెస్‌కు సంబంధించి పోయారు. పత్రికల ద్వారా తెలిసింది, కార్ రేసెస్ మనకు రాకుండా పోయాయని. నిజం కాదా? నిజమో, కాదో వివరణ ఇవ్వాలి. వారు ఇంత టైం తీసుకుని మాట్లాడడం దురదృష్టకరం. ఇప్పటికయినా ఈ రోజు చర్చని ఆపి, కృష్ణా జలాలు, కరవు, విద్యుత్ విషయాలు తీసుకుని చర్చించాలి. శ్కాముల మీద నాలుగు రోజులు చేశారు. కృష్ణా జలాల మీద మూడు రోజులు చేశారు. పైగా మా ప్రతిపక్షానిదే తప్పు అంటారు. ఇది తప్పు. మీ పరంగా ప్రేరణ లేదు అనడం సరి కాదు. ప్రజలు అందరినీ వాచ్ చేస్తున్నారు. మమ్మల్నో, మిమ్మల్నో కాదు. ఈ విషయంలో చర్చ ప్రక్కకు పెట్టి మిగతా ఎజెండాను తీసుకోవాలని కోరుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, అందరూ వాచ్ చేస్తున్నారు. ఎవరు ప్రొవొకేటివ్ స్పీచెస్ చేశారు, ఎవరు ఇర్రెలెవెంట్ టాపిక్స్ మాట్లాడారు అనేదిచూస్తున్నారు. గవర్నర్ ఎడ్రస్ మీద చెప్పినట్లు ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పారు. అప్పుడు సమయం వేస్ట్ కాలేదంటారు. ఆయన మాట్లాడిన దానిపై డౌట్స్, క్లారిఫికేషన్స్ అడిగితే మాత్రం సమయం వృధా అవుతోందంటారు. ఇది అన్యాయం. అందరికీ ఒకే చట్టం ఉండాలి. ప్రభుత్వంలో ఉన్నామని ఇష్టం వచ్చినట్లు మాట్లాడతాము అంటే అది తప్పవుతుంది.

(ఇంటరప్షన్స్)

కృష్ణా జలాల విషయం చాలా ప్రధానమైన సమస్య. దీని చర్చ పూర్తి కావాలి. తప్పకుండా ఈ రోజు కావాలి. తరువాత కరవుకు సంబంధించి చర్చ ఉంది. ఈ రోజు రాత్రి 12 గంటలయినా, తెల్లారయినా కానీ, లైవ్ టి.వి కవరేజ్ లేకపోయినా, పత్రికలలో వచ్చినా, రాకపోయినా, ఫరవాలేదు. చాలా ప్రధానమైన సమస్యలు. కృష్ణా జలాల గురించి పూర్తి కావాలి. కరవు చర్చ తీసుకోవాలి. అది కూడా పూర్తి చెయ్యాలి. ఈ రోజు కాకపోయినా, రేపయినా ఉదయం 6 గంటలకు అయినా మాకు అభ్యంతరం లేదు. తప్పకుండా రెండు అంశాలు పూర్తి కావాలి. ఎంత సేపయినా కూర్చుందాము. భోజనం ఉన్నా సరే. లేకపోయినా మరీ సంతోష పడతాము. దీనికి సంబంధించి, స్టార్ రేసెస్‌కి సంబంధించి 270 జింబోలు వస్తాయంటున్నారు. వారెవరు? రు. 600 కోట్లు ట్రాక్‌కి ఖర్చు చేస్తామంటున్నారు. ఎవరిది ఆ డబ్బు? అట్లాగే గవర్నమెంట్ వారికి 1500 ఎకరాల భూమి ఇస్తుందట. ఏ ఖరీదుకు ఇస్తారు? ఉచితంగానా, లేకపోతే సబ్సిడీకి ఏమయినా ఇస్తున్నారా? ఈ ల్యాండే కాకుండా వారికి ఏమయినా సబ్సిడీలు ఇస్తున్నారా? 1500 ఎకరాలు ఎక్వైర్ చేస్తామన్నారు. పేదల నుంచి ఎకరానికి రు. 1 లక్షో, 2 లక్షలో ఇచ్చి తీసుకుంటారు. ఆ 1500 ఎకరాల భూమి చుట్టు ప్రక్కల సి.ఎం గారి దగ్గర వారు కొంటారు. దానికి ఎకరానికి కోటి రూపాయల వరకూ వస్తుంది. ఆ రకంగా మాస్టర్ ప్లాన్ మాదిరిగా జరుగుతోంది. బీద వారిని దోపిడీ చేసి, వారికి సంబంధించిన వారు విపరీతమైన ధనవంతులు కావడానికి ఫార్ములా- 1 పనికొస్తుంది.రేసులు పనికొస్తాయి. అది అన్యాయం,గ్గాంభౌర్ఘు ఛిజ్బ్ఘు. వారికి ఏమేమి ఇప్పిస్తున్నారు? ఏ రేటుకి ఇస్తున్నారు? వారు వ్యాపారస్థులు. వారు మన దయా దాక్షిణ్యాల కోసం రావడం లేదు. ఇక్కడకు వ్యాపారాలకు వస్తున్నారు. ఆదాయం ఉండి వస్తున్నారు. ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్స్ గురించి మాట్లాడుతారు. కార్ రేసెస్ వల్ల ఫారిన్ డైరెక్ట్ ఇన్‌వెస్ట్‌మెంట్ బాగా వస్తుందట. ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. మొత్తం భారత దేశంలో మన జనాభా ప్రకారం మనకు 8 శాతం రావాలి కదా? రు. 51 వేల ఎఫ్.డి.ఐ వస్తే, అందులో రు. 1600 కోట్లు భారత దేశానికి వస్తే, మనకు 4 శాతం ఎఫ్.డి.ఐ కూడా రాలేదు. మన జనాభా ప్రకారం 8 శాతం రావాలి కదా? ఆ రకంగా పెర్‌ఫామెన్స్ లేదు. ఎంత సేపూ స్వంత ప్రయోజనాలకు, స్వంత భూములకు, వారికి సంబంధించిన వారి భూములకు రేట్లు పెరిగే ఆలోచనలు చేస్తున్నారు. హైదరాబాద్ చుట్టు ప్రక్కల బీదలను తెచ్చి, తాము షావుకార్లు అయ్యే ఆలోచన చేస్తున్నారు. పారదర్శకత ఉండాలి. ప్రతి పనిలోను బీద వారిది తెచ్చి, మీకు కావలసిన వారిని

ధనవంతులను చేస్తున్నారు. ప్రతి రోజు స్కామ్‌లతో, బిగ్‌బాస్ ఎవరు అంటే చెప్పరు. ఎంప్లాయిమెంట్ ఎంత అన్యాయంగా తగ్గుతోంది. సి.ఎం గారే అన్నారు. కుప్పంలోనే, ముఖ్యమంత్రి గారి అసెంబ్లీ సెగ్మెంట్‌లోనే 12 వేల మంది వలస పోతున్నారు. కాందిశీకులవుతున్నారని, ఉద్యోగాలు లేక వలస పోతున్నారని వారే ఒప్పుకున్నారు. ఇంత కంటే దిక్కుమాలిన విషయం మరొకటి ఉందా? ప్రాధాన్యతలు ఎట్లా ఉండాలి? వ్యవసాయం, పరిశ్రమల రంగాలను గురించి ఆలోచించండి. సర్వీసెస్ దానికంత అవే వస్తాయి. మరొక సారి ఆలోచించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ః అధ్యక్షా, ఒవైసీ గారు మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా డెవలప్‌మెంట్ ఎందుకు? ఏ వెస్ట్ గోదావరి జిల్లాలోనో, మరెక్కడో పెట్టమని అంటారు. హైదరాబాద్‌లో ఓల్డ్ సిటీలో చదువుకోడానికి పిల్లలకు బళ్లు లేవు అని వారే మాట్లాడతారు. వారేమో ఇంగ్లండ్‌లో చదువుకుంటారు. హైదరాబాద్‌లో స్కూల్‌కు వెళ్లరు. ఓల్డ్ సిటీలో త్రాగడానికి నీరు లేదంటున్నారు. వారి ఇళ్లలో స్విమ్మింగ్ పూల్స్ ఉంటాయి. అవసరం ఏమిటి? ఇక్కడ ఉండి చదువుకోమని అనవచ్చు కదా? వారు వెడతారు. ఇక్కడ త్రాగడానికి నీరు లేదంటారు. హైదరాబాద్ సిటీ డెవలప్‌మెంట్‌ను ఎందుకు ఆపాలని అనుకుంటారు? అల్లకల్లోలాలు సృష్టించి, డెవలప్‌మెంట్‌ను ఆపి, వారేమో బాధ్యతలు పెట్టుకోకుండా చూస్తారు. ఈ రాష్ట్రంలో అభివృద్ధి నిరోధకం చేసే పనిని సహించము. అభివృద్ధి జరగాలి. వారేవో కారణాలు చెప్పి, అల్లకల్లోలాలు సృష్టించి డెవలప్‌మెంట్ జరగకుండా ఆపుతున్నారా? ఈ రాష్ట్రంలో అభివృద్ధి నిరోధకానికి చేసే ఏ పనినీ సహించము. అభివృద్ధి జరగాలి. డెవలప్‌మెంట్ జరగకుండా చేసి, ఆరోపణలు చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ రకంగా జరగడానికి వీలు లేదు.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

SRI ASADUDDIN OWAISI; Madam Speaker, Hon'ble Minister for Law has mentioned my name

MADAM SPEAKER: you have mentioned his name

SRI ASADUDDIN OWAISI: I have not mentioned his name. He has stated that I have gone to London and studied O.K. fine. Whereis jyour leader's son studying? Do you mean to say that Mahatma Gandhi or Pandit Jawaharlal Nehru is wrong, who have studied in London< I take pride for being a telangana. Our forefathers left us thousands of acres. No where in the country a city is surrounded by so many government owned lands. But you are giving away those lands at throwaway price. Why don't you ask your government to set up this Formula One Race in Mahbubnagar or Vijayawada?

ఉ.11.10

I request this Government to save our valuable lands. Just at a throw away price, do not sale these lands to the multi-national companies. Naxalite problem is there. You please acquire the land and distribute to them. All the important lands in Telangana area are being sold away.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, హరిబాబుగారు చెప్పింది ఆలోచించవలసిన అవసరం ఉంది. ఏప్రాజెక్ట్ వచ్చినా, దానిని కాంట్రవర్సీ చేయడం మన రాష్ట్రంలోని దురదృష్టం . ఫోక్స్ వేగన్‌కోసం అయితే ఎంతో ప్రయత్నం చేశాము. వేరే రాష్ట్ర ప్రభుత్వాలు పేర్లు చెప్పకూడదు కాని దీని గురించి దుష్ప్రచారం చేయడం, వాళ్లకి రావాలని ప్రయత్నం చేయడం, మనం ఇచ్చే ఇన్సెంటివ్స్‌కన్నా ఎక్కువ ఇన్సెంటివ్స్ ఇస్తామని అనడం జరుగుతుంది. కాంపిటీషన్ మంచిదే కాని అన్‌హెల్దీ కాంపిటీషన్ మంచిది కాదు. ఆ విధంగా ఒక ప్రాజెక్ట్ తేవాలని ప్రయత్నం చేయడం . అది మా స్వంతానికి కాదు, ఇంకొక దానికి కాదు.పేదరికం పోతే మన మాట వింటారని కొంతమందికి ఆలోచన ఉంది. పేద వాళ్లు మారితే, మన మాట వినరని వారనుకుంటున్నారు. రాజకీయ

నాయకులందరూ ఒకటి గుర్తు పెట్టుకోవాలి. మన పరిధిలో ఎంతఅభివృద్ధి చేశాము. ఏ విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి? ఏ ఏ నియోజక వర్గాలలో ఎలా ఉందో కూడా ఆలోచించాలి. మనం ఎన్ని సంవత్సరాలు అధికారంలో ఉంటామని కాదు. మనం అధికారంలో ఉన్నప్పుడు ఏవిధమైన అభివృద్ధి చేశామో అనేది చాలా ముఖ్యం . పేదరికం పోవాలంటే ఒకే యాక్టివిటీ కాదు. అనేక రకాలైన అభివృద్ధి కార్యక్రమాలు జరగవలసిన అవసరం ఉంది. ఒక ప్రక్క ఇండస్ట్రీస్ రాలేదని తిడుతూనే, ఇండస్ట్రీస్ ఎందుకు తెచ్చారనే పరిస్థితి ఉంది. కాజినోస్‌కి హార్స్‌రేస్‌కి , ఫార్ములా –1 కి తేడా తెలియకపోతే ఎవరమూ ఏమి చేయలేము. ఆ విధంగా మాట్లాడడం చాలా బాధాకరం . అభివృద్ధి కార్యక్రమాలలో ఫ్యామిలీ ప్లానింగ్ గురించి, పావర్టీ ఎరాడికేషన్ , లిట్రసీ రేటు గురించి ఎన్నో చేశాము.ఒక కామెంట్ చేశారు. ఒకప్పుడు ఎనిమిది వేల ఇంజనీరింగ్ సీట్లు మాత్రమే ఉంటే ఇప్పుడు 65 వేల ఇంజనీరింగ్ సీట్లు పెంచాము. పేద వాళ్లకు రెండు వేల సీట్లు మాత్రమే ఉంటే ఇప్పుడు 12,500 సీట్లు ఎస్‌సి, ఎస్‌టిలకు కేటాయించి పూర్తిగా గవర్నమెంట్ డబ్బులతో చదివిస్తున్నాము. మా మినిస్టర్ ఇప్పుడే చెప్పారు. వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఇంజనీరింగ్ కాని, మెడికల్ కాని చదివించారు. ఆవిధంగా వీకర్ సెక్షన్స్ వాళ్లు వేరే దేశాలకు వెళ్లి పనిచేసే పరిస్థితికి రావడం నేను గర్వపడుతున్నాను. డబ్బు ఉన్న వారేకాక అందరూ పోతున్నారు. ప్రతి ఒక్కరూ ఒక ప్రాజెక్టు రాకముందు ఆ ప్రాజెక్ట్ రాకుండా చేయడం కోసం ఆ విధంగా అడ్డం పడుతున్నారు. దీనివల్ల మహారాష్ట్రకు కాని, కర్నాటకకు కాని లాభం చేయాలని అనుకుంటున్నారేమో నాకు తెలియదు. ఆ విధంగా అన్ని ప్రాజెక్టులకు అడ్డం పడుతున్నారు. వారు ఇండైరెక్ట్‌గా వారికి సహాయం చేస్తున్నారేమో నాకు తెలియదు. ఈ రాష్ట్రం మీద ఏ మాత్రం అభిమానం ఉన్నా దీనిని కాంట్రవర్సీ చేయవద్దని అంటున్నాను. హరిబాబుగారు చెప్పినట్లుగా ఆల్ పార్టీస్‌ను మీటింగ్‌కు పిలుస్తాను. చెప్పమంటే చెబుతాను. అప్పుడు కూడా మీరు ఒప్పుకుంటారని నాకు నమ్మకం లేదు. మీరు డిటర్మైన్డ్‌గా ఉన్నారు. ఈ రాష్ట్రంలో అభివృద్ధి జరిగితే రాబోయే రోజులలో మీకు ఓట్లు పడవని మీ ఆలోచన. ఏ అభివృద్ధి జరగకుండా ఇలాగే ఉండాలని వారి ఆలోచన. హైదరాబాదులో స్లమ్స్ గురించి మాట్లాడుతారు. హైదరాబాదు గురించి ఒవైసీగారు కాని, ఎమ్ఐఎమ్ కాని, కాంగ్రెసు కాని చెప్పాలి. ఎనిమిది సంవత్సరాలలో హైదరాబాదు సిటీ ఎలా ఉంది? ఇప్పుడెలా ఉంది? ఆత్మసాక్షిగా, మనస్సాక్షిగా చెప్పాలని కోరుతున్నాను. డెవలప్‌మెంట్ జరిగింది.

(అంతరాయం)

SRI ASADUDDIN OWAISI: There is no water to drink.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః It is a cars race game for which we want to support because a lot of tourism will be developed. There is a lot of competition among various states for this big project. అంటే కర్నాటక గవర్నమెంట్, మహారాష్ట్ర.గవర్నమెంట్ వాళ్లు కూడా ప్రయత్నం చేస్తున్నారు. ఈ హౌస్‌లో గట్టిగా అపోజ్ చేస్తే వచ్చే వాళ్లు కూడా అనుమానపడి , ఆ ప్రాజెక్ట్ మహారాష్ట్రకు కాని, కర్నాటకకు పోవాలని ఏకైక ధ్యేయంగా కనపడుతుంది. ఇన్సెంటివ్ ఇస్తామంటున్నారు. ల్యాండ్ ఇస్తామంటున్నారు. కర్నాటక, మహారాష్ట్ర వాళ్లు కూడా దీని కంటే ఎక్కువ ఇస్తామంటున్నారు. చెన్నై గవర్నమెంట్ ఇస్తున్నారు. కలకత్తా, వెస్ట్‌బెంగాల్‌లో గవర్నమెంట్ దీనికంటే ఎక్కువ బెనిఫిట్సు ఇస్తామన్నా అక్కడికి వెళ్లే పరిస్థితి లేదు. దీనిని కాంట్రవర్సి చేయడం మంచిది కాదు. హైదరాబాదులో ల్యాండ్ వాల్యూ పెరగడమే కాకుండా, మారుమూల ప్రాంతాలలో, స్లమ్ ఏరియాలలో పెద్దయెత్తున డెవలప్ అవుతుంది. అదర్ స్టేట్స్‌లో, వేరే దేశాలలో ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నారో అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. చైనాలో షాంగైలో రేస్‌కోర్స్ పెట్టారు. ఫార్ములా –1 పెట్టారు. అక్కడ వాళ్లు కూడా దీనిని ప్రమోట్ చేస్తున్నారని అనుకుంటామా? 17 స్టేట్స్‌లో ఉంటే అక్కడ కాదని ఆలోచిస్తారా? మీరు సహకరించకపోతే పోయారు. కాని అభివృద్ధిని అడ్డుకోవద్దని దయచేసి నేను ప్రార్థిస్తున్నాను. అందరం కలిసి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దాము. అందరూ సహకరించండి. అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకుంటే ప్రజలు అడ్డుపడతారు. దయచేసి మెడికల్ కాలేజెస్ ఇస్తామంటే ఆ రోజు

అపోజ్ చేశారు. ఇంజనీరింగ్ కాలేజీలు అపోజ్ చేశారు. ఒక కార్యక్రమం కాదు అన్నీ అపోజ్ చేస్తున్నారు. అపోజిషన్ ఎక్కడ కూడా అపోజిషన్ స్టేక్ చేయవద్దు. పోయిన ఎలక్షన్లలో ఊరు ఊరికి వెళ్లి చెప్పారు. ముఖ్యమంత్రిగారు కంప్యూటర్ ఇస్తామంటున్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజి గురించి కాన్సంట్రేట్ చేశారు. మీకు కంప్యూటర్ కావాలా? ఫుడ్ కావాలా? అని అడిగారు. ఓటర్లు చాలా తెలివైన వారు. మాకు తిండిపెడుతున్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కూడా కావాలి. అని ప్రజలు కోరుకున్నారు. కాబట్టి మరల ప్రజలు మాకు ఓట్లు వేశారు. మీకు ఒక అలవాటు ఉంది. మీ ప్రాంతాలను అభివృద్ధి చేయకుండా ఉండడమే కాక రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తే చూసి ఓర్వలేని పరిస్థితి ఉంది. ఈ డిస్కషన్ను ఇక్కడ ఆపుదాము. మనందరం ఒక మాట మీద ముందుకు పోవాలి. ఇవన్నీ డిస్కస్ చేసి పదిహేను రాష్ట్రాలలో ఇదే పని చేస్తున్నారు. వారు ఇవే పనులు చేస్తున్నా, ఇక్కడ అడ్డు పడడం మంచిది కాదు. మహారాష్ట్రలో వారికి ప్రాధాన్యత లేదా? కర్నాటకలో విపరీతంగా ఆత్మహత్యలు జరుగుతున్నాయి. అయినా ఇది కావాలని కోరుతున్నారు. మీరు అర్థం చేసుకోవలసింది. నేను ఇజ్రాయెల్ వెళ్లాను. అక్కడ డ్రిప్ ఇరిగేషన్ స్టడీ చేశాము. అది కూడా పెద్దయెత్తున పెడుతున్నాము. వ్యవసాయాన్ని, వ్యవసాయాధార పరిశ్రమలను సర్వీసులను అన్ని ప్రాంతాలలో డెవలప్ చేయవలసిన అవసరం ఉంది. దీనికి ఇప్పుడే సమయం అయింది. ప్రజలకు మీ విషయాలు చెప్పండి. మీరు కావాలంటె ప్రజలకు మీ విషయాలు చెప్పండి. ముఖ్యమైన సబ్జక్ట్స్ ఉన్నాయి.
ఉ.11.20

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా ప్రొటెస్ట్ చెప్పాలి.

మేడం స్పీకర్ : చెప్పండి, ప్రొటెస్ట్ చెప్పండి. మీ లీడర్‌గారు ప్రొటెస్ట్ చెబుతారంటండీ. రాజశేఖరరెడ్డి గారు తొందరగా చెప్పండి, మనకు ఇంకా చాలా ఇస్యూలు వున్నాయి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, మీరే గమనించండి. కృష్ణా నీళ్ల ఇవ్వడానికి చర్చలకు రమ్మనమని కర్నాటక ముఖ్యమంత్రి మన ముఖ్యమంత్రి గారిని ఆహ్వానిస్తే బెంగుళూరుకు పోకుండా కారురేసులు, రేసు ట్రాక్‌లు ఇక్కడకు తీసుకురావడానికే ప్రాధాన్యం యిచ్చి 6 రోజుల క్రితం ఇటలీకి పోయారు. మా బాధ అంతా ఏ ఒక్క ప్రాజెక్టు అయినా ప్రజల మేలు కోసం కావాలి తప్ప బిగ్‌బాస్‌కు కాదు మేలు రావలసింది, ప్రజలకు మేలు రావాలి. సామాన్య ప్రజలకు మేలురాని ప్రాజెక్టుల గురించి ఈ ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చి ఆలోచన చేస్తున్నందులకు నిరసన తెలియజేస్తున్నాము. అదే విధంగా హైదరాబాద్ సిటీ విపరీతంగా అభివృద్ధి చేశామని అంటున్నారు. హైదరాబాద్ సిటీలో అభివృద్ధి అంటే సిటీలో మురికివాడలలో వుంటున్న ప్రజల యొక్క జీవన స్థితిగతులు అభివృద్ధి చెందాలి తప్ప ఎయిర్‌పోర్టు నుండి వచ్చే నాలుగు రోడ్లో, నాలుగు పార్కులో, నాలుగు ఫ్లైఓవర్లో కాదు. ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పరిశ్రమలు మూతపడుతుంటే, వాటిని తెరిపించే ప్రయత్నంనకు ప్రాధాన్యం ఇవ్వలేదు. రైతులు, చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, వారు ఆత్మహత్యలు చేసుకోకుండా ఆపడానికి ఏ విధమైన ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేయడం లేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో, మీ స్వంత నియోజకవర్గమైన కుప్పంలో ఇప్పటికీ సెప్టెంబరు, అక్టోబరు మాసాలలో వలసలు జరుగుతున్నా, వాటిని ఆపటానికి ఎటువంటి ప్రయత్నం చేయడం లేదు. మీ ప్రాధాన్యతలు కేవలం రేసులు, మద్యం అమ్మకాలు, డిస్కో థెక్‌లు, బార్లు మొదలైన వాటికి ఇచ్చి వాటిని మీరు వదలి పెట్టడం లేదు. వీటన్నింటికి కాంగ్రెస్ శాసనసభా పక్షం తరపున నిరసన తెలియజేస్తూ కూర్చుంటున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, 1983వ సంవత్సరం నుంచి నేను ఈ సభలో వున్నాను. మీరు కూడా వున్నారు. కొంత మంది బిగినింగ్‌లో వున్నారు, మరలా ఇప్పుడు వచ్చారు. 1983వ సంవత్సరం నుంచి అనేక మంది అపోజిషన్ లీడర్లను చూశాను. వారి తరపున చూశాను, మా తరపున కూడా చూశాను. అధ్యక్షా, ప్రొటెస్ట్‌కే చెబుతున్నాను. I know my limitations. I don't deviate from the point. హౌస్ ముందు వున్నటువంటి క్వొశ్చన్ మీద ప్రొటెస్ట్ చేస్తారు. ఈనాడు హౌస్ ముందు వున్నటువంటి

క్వొశ్చన్ ఏమిటి? ఫార్ములా-1 అధ్యక్షా. ఆయన చెప్పిన ప్రొటెస్ట్‌లో ఫార్ములా-1 గురించి ఎక్కడా చెప్పలేదు. మిగతా ఇష్యూలన్నీ చెప్పారు. ఈ లీడర్ గారు ఏమి చదువుకున్నారు. అంటే ఆయనకు రూల్స్ తెలియవు, ట్రెడిషన్స్ తెలియవు, ప్రొసీడింగ్స్ తెలియవు. ప్రొటెస్ట్ ఏ విధంగా చేయాలో, దేని మీద చేయాలో కూడా తెలియదు. ఒకవేళ సబ్జెక్ట్‌లో కావాలంటే చాలా చెప్పి వున్నారు, దానికి నేను ఏమీ అభ్యంతరం పెట్టను. ప్రొటెస్ట్ చేసేటప్పుడు ఏ క్వొశ్చన్ అయితే హౌస్ ముందు వుందో ఆ క్వొశ్చన్ మీద చేయాలి. ఫార్ములా-1 వద్దని చేస్తున్నారా అంటే అది మీరు చేయలేరు. ఎందుకంటే అదిచేస్తే ప్రజలు రాళ్లు పట్టుకుంటారు. అందువల్ల అటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రొటెస్ట్ చేసేటటువంటి సందర్భం నేను ఇప్పటివరకు ఏ అపోజిషన్ లీడర్‌ను కూడా చూడలేదు. ఇటువంటి అపోజిషన్ లీడర్లు వున్నటువంటి హౌస్‌లో మనం కూర్చోవడమే మన ఖర్మని కూర్చుంటున్నాను.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

(అనుబంధము -1)

MADAM SPEKER: The Short Notice questions are deemed to have been answered.

MADAM SPEAKER: Now tea break for 10 minutes.

(The House then adjourned at 11.25 a.m. for tea break for 10 minutes.)

(After Tea break the House reassembled at 11.45 A.M of the Clock of the House and the Hon'ble Deputy Speaker was in the Chair.)

## ప్రకటన

## నక్షత్రపు గుర్తుగల మరియు నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు సభా సమక్షములో పెట్టుట గురించి

re: Placing of questions on the Table of the House.

MR. DEPUTY SPEAKER: I am to announce to the House that as per the proviso to Rule 41 of the Rules of Procedure & Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly answers to

123 Starred Questions and 28 Unstarred Questions not included in the lists t ill 30.09.2003 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

I am also to announce to the House that in respect of the Starred, Unstarred and Short Notice Questions and Notices under Rules 74 and 304 which were admitted and communicated to the Departments but not included in the agenda the Ministers concerned are requested to furnish replies direct to the Members.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2003, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (సవరణ) బిల్లు

SRI B.V. MOHAN REDDY: Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2003."

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2003."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

### 2. 2003, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వివాదాలు (సవరణ) బిల్లు

SRI P. BABU MOHAN: Sir, I beg to move:

"That leave be granted to introduce the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2003."

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2003."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

### 3. 2003, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్స్ (సవరణ) బిల్లు

SRI P. BABU MOHAN: Sir, I beg to move:

"That leave be granted to introduce the Trade Unions (Andhra Pradesh Amendment) Bill, 2003."

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Trade Unions (Andhra Pradesh Amendment) Bill, 2003."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

ఉ.11.50

## ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్
## రాష్ట్రంలో కరువు పరిస్థితులపై

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో నెలకొని వున్న కరువు పరిస్థితులపైన స్టేట్‌మెంట్ యిస్తున్నాను. అదేమాదిరిగా గత రెండు, మూడు సంవత్సరాలుగా వరుసగా కరువు రావడం వల్ల కూడా మనం చాలా యిబ్బందులపాలయ్యాము. గత సంవత్సరం కూడా కరువు వచ్చింది. మనకు నార్మల్ రెయిన్ ఫాల్ 848.7 మిల్లీమీటర్లు కాగా 573.8 యంయం వర్షపాతం మాత్రమే పడింది. టోటల్‌గా 32 శాతం వరకు డీవియేషన్ వచ్చింది. గత 40 సంవత్సరాల కాలాన్ని పరిశీలించినట్లయితే ఎంత తక్కువ వర్షపాతం ఎప్పుడూ పడలేదు. 1960 నుండి 2003 వరకు కంపేర్ చేసినప్పటికీ ఇంత తక్కువ వర్షపాతం ఎప్పుడూ పడలేదని తెలియజేసుకుంటున్నాను. అదే మాదిరిగా మన పంటల ఉత్పాదకత కూడా గత ముప్పది సంవత్సరాలతో పోల్చినప్పుడు ఈ సంవత్సరం తక్కువగా వుంది. మనం దెబ్బతిన్నాము. నాగార్జునసాగర్‌లో కూడా నీరు లేనందున ఖరీఫ్ మరియు రబీ పంటలకు నీరు సరిగా యివ్వలేకపోయినాము. తుంగభద్ర, శ్రీశైలం, నిజాంసాగర్, సింగూర్, కండలేరు ప్రాజెక్టులలో కూడా నీరు లేక పోయిన సంవత్సరం దెబ్బతిన్నాము. కృష్ణా డెల్టాలో రెండవ పంటకు నీరు యివ్వలేదు. రాష్ట్రంలోని 1127 మండలాలకుగాను1087 మండలాలను కరువు మండలాలుగా డిక్లేర్ చేయడం జరిగింది. నేను లాస్ట్ యియర్ స్టేట్‌మెంట్ కాకుండా డిటెయిల్డ్‌గా యిస్తున్నాను. అదేమాదిరిగా వుమెన్ అండ్ ఛిల్డ్రెన్ 90 లక్షలమంది, బిలో పావర్టీ లైన్ వున్నవారు సేవ్ అయినారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను రు. 2373.44 కోట్లు గ్రాంట్ యివ్వవలసిందిగాను, సెంట్రల్ అసిస్టెన్స్ యివ్వవలసిందిగాను , 20 లక్షల మెట్రిక్ టన్స్ బియ్యం సహాయంగా యివ్వవలసిందిగాను కోరాము. రు. 699.46 కోట్లు మనం కరువు కోసం డబ్బు ఖర్చు చేశాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రు. 123.98 కోట్లు నేషనల్ కెలామిటీ కంటిన్‌జెన్సీ ఫండ్ క్రింద సహాయం చేసింది. 10 లక్షల 20 వేల మెట్రిక్ టన్నుల బియ్యం సహాయం చేశారు. బిఫోర్ లాస్ట్ యియర్ 31 లక్షల మెట్రిక్ టన్స్ బియ్యం యిచ్చారు. ఈ రెండు సంవత్సరాల్లో 41 లక్షల 20 వేల మెట్రిక్ టన్స్ బియ్యం మనకు రావడం జరిగింది. ఆవిధంగా బియ్యం తెచ్చి ఖర్చు పెట్టి, ఆరకంగా కొంతవరకు ముందుకుపోగలిగాము. మనం తీసుకున్న కరువు పనుల వల్ల కానీయండి, బియ్యం వల్ల కానీయండి రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలోని వారు కరువును తట్టుకోగలుగుతున్నారు. అదేమాదిరిగా గత సంవత్సరం ఖరీఫ్ అండ్ రబీలో 103.46 లక్షల హెక్టార్లలో మనం పంటలు వేసుకున్నాము. మామూలుగా పంటలు వేసుకోవలసిన భూవిస్తీర్ణం 116.46 లక్షల హెక్టార్లు . అంటే 11 శాతం తక్కువగా పంట వేయడం జరిగింది. 12 లక్షల 99 వేల హెక్టార్లలో పంట వేసుకోలేకపోయినాము. మొత్తం లాస్ చూసినట్లయితే రు. 5226.72 కోట్లు వ్యవసాయ రంగంలో వుంది. అంతేకాకుండా 2 కోట్ల 2 లక్షల పశువులు కూడా కరువువల్ల బాధపడ్డాయి. 41 లక్షల 27 వేల మెట్రిక్ టన్స్ ఫాడర్ కావలసి వుండగా , దాన్నికొంతవరకు అరేంజ్ చేసుకోగలిగాము. ఆవిధంగా చూసినట్లయితే 6984 మెట్రిక్ టన్స్ ఫాడర్ సీడ్‌ను 5 లక్షల 70 వేలమంది ఫార్మర్స్‌కు యిచ్చాము. అంతేకాకుండా 11 లక్షల 64 వేల మెట్రిక్ టన్స్ ఫాడర్ రైతులకు సప్లయ్ చేయడం జరిగింది. ఈవిధంగా ఫారెస్ట్ ఏరియాలో 1 లక్షా 50 వేల మెట్రిక్ టన్స్ ఫాడర్ వేసి డిస్ట్రిబ్యూట్ చేశాము. అదేమాదిరిగా గడ్డిని కూడా సమర్థవంతంగా వినియోగించడం కోసం 8992 ఛాప్ కటర్స్ 50 శాతం సబ్సిడీతో , గడ్డి వేస్ట్ కాకుండా చేయాలనే వుద్దేశంతో సప్లయ్ చేశాము. 19,127 నీటి తొట్లు కట్టాము. ఇవి కరువులో పశువుల నీటి అవసరాలు తీర్చడానికి ఉపయోగపడ్డాయని తెలియజేసుకుంటున్నాను. 44 ప్లేసెస్‌లో , కరువు అధికంగా వున్న జిల్లాలలో క్యాటిల్ క్యాంప్స్

కూడా పెట్టాము. 9440 గ్రామాలు డ్రింకింగ్ వాటర్ లేక యిబ్బందిపాలయినాయి. 1704 గ్రామాల్లో త్రాగునీటి కొరకు 1912 ట్యాంకర్స్ కట్టి మంచినీరు ట్రాన్స్‌పోర్ట్ చేశాము. 2392 ప్రైవేట్ బోర్‌వెల్స్ తీసుకొని, వారికి డబ్బు పే చేసి త్రాగునీటి అవసరాల కోసం ఆ బోర్‌వెల్స్‌ను ఉపయోగించాము. 97 మునిసిపాలిటీలలో గత సంవత్సరం సీరియస్‌గా త్రాగునీటి సమస్య వచ్చింది. హైదరాబాదు, విశాఖపట్టణాలలో కూడా ఈసమస్య ఏర్పడింది. రు. 800 కోట్లతో కృష్ణా నుండి నీటిని హైదరాబాదుకు తీసుకువస్తున్నాము. మార్చ్ లోపల ఈ పథకం పూర్తి చేస్తున్నాము. విశాఖపట్నంలో కూడా శాశ్వత మంచినీటి కొరత పరిష్కారం కోసం ప్రాజెక్టు మొదలైంది. జనవరి, ఫిబ్రవరిలో లేదా మేక్సిమం మార్చ్ నెలలో పూర్తి చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేస్తున్నాను. అదేమాదిరిగా రు. 127 కోట్ల డబ్బు ఉపాధి కోసం శాంక్షన్ చేసి, ఆ విధంగా ముందుకు పోతున్నాము. అంతేకాకుండా అనేక ప్రాజెక్టుల ద్వారా " నీరు –మీరు" " ఇంటెన్సివ్ వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్" "యస్‌జేఆర్‌వై"నార్మల్, స్పెషల్‌కాంపొనెంట్ ఉపయోగించుకొని, పంచాయతీలకు అధికారం యిచ్చి కాంట్రాక్టర్ల ప్రమేయం లేకుండా పంచాయతీల ద్వారా పనులు చేస్తూ ఎక్కడికక్కడ ఒక కార్యక్రమం చేపట్టడం వల్ల ప్రజలకు మంచిజరిగిందని తెలియజేసుకుంటున్నాను. 17 లక్షల 20 వేల మెట్రిక్ టన్స్ బియ్యం ఖర్చు చేయడమే కాకుండా 16 లక్షలమందికి , నెలకు పది కిలోల బియ్యం చొప్పున కరువు పింఛను యిచ్చాము. ఆ రకంగా రైస్ డిస్ట్రిబ్యూట్ చేశాము. 4 లక్షల మందికి నెలకు రు. 75 చొప్పున డిసెంబర్ నుండి జూలై వరకు పింఛను ఏర్పాటు చేశామని తెలియజేసుకుంటున్నాను. 20 లక్షలమందికి మనం యిదంతా చేయగలిగాము. దురదృష్టం ఏమంటే వరుసగా మూడు సంవత్సరాలు కరువు వచ్చింది. ఈ సంవత్సరమైనా మంచి వర్షాలు పడతాయని ఆశించాము. కానీ ఈ సంవత్సరం కూడా యిబ్బందులు వచ్చే పరిస్థితి ఏర్పడింది. ఈ సంవత్సరం యాజ్ ఆన్ టుడే 593.2 యంయం వర్షం పడవలసివుండగా యిప్పటివరకు 550.6 యంయం వర్షం మాత్రమే పడింది. అంటే 7 శాతం తక్కువ వర్షపాతం నమోదయింది. కోస్తా ప్రాంతంలో నార్మల్ 581 యంయం వర్షం పడవలసి వుండగా 544.1 యంయం వర్షం మాత్రమే పడింది. అంటే మైనస్ 6 శాతం తక్కువ పడింది. ఇక్కడ కుడా రెండు మండలాలు శ్కాంటీ మండలాలు వచ్చాయి. డెఫిషియంట్ మండలాలు 73 కూడా కలిపితే మొత్తం 75 మండలాలు. కమాండ్ ఏరియాలో వాటర్ సప్లయ్ వున్న మండలాలు 14 పోగా డెఫిషియంట్ అండ్ శ్కాంటీ మండలాలు 61 మిగిలాయి. రాయలసీమ ఏరియాలో తక్కువ వర్షపాతం పడుతుంది. నార్మల్‌గా 372.7 మిల్లీమీటర్ల వర్షం పడవలసి వుండగా 321.6 యంయం వర్షం మాత్రమే పడింది. అంటే మైనస్ 14 శాతం డిఫిషియెన్సీ వుంది. 36 శ్కాంటీ మండలాలు వున్నాయి. 83 డెఫిషియెన్సీ మండలాలు కూడా కలిపితే 119 డెఫిషియెన్సీ అండ్ శ్కాంటీ మండలాలు వున్నాయి. తెలంగాణా ప్రాంతంలో నార్మల్‌గా 691.9 యంయం వర్షం పడవలసి వుండగా 648.1 యంయం వర్షం మాత్రమే పడింది. అంటే మైనస్ 6 శాతం తక్కువ వచ్చింది. 10 శ్కాంటీ మండలాలు, 115 డెఫిషియెన్సీ మండలాలు కలిపితే మొత్తం 125 మండలాలు వున్నాయి. టోటల్‌గా చూసినట్లయితే 48 శ్కాంటీ మండలాలు, 271 డెఫిషియెన్సీ మండలాలు కలిపి మొత్తం 319 మండలాలు అయినాయి. 14 మండలాలు కమాండ్ ఏరియాలో వచ్చాయి. మొత్తం 305 మండలాలు శ్కాంటీ లేదా డెఫిషియెన్సీ మండలాలు వున్నాయని తెలియజేసుకుంటున్నాను. అదేమాదిరిగా జిల్లాలవారీగా చూస్తే శ్రీకాకుళం జిల్లాలో నార్మల్‌గా 666.8 యంయం వర్షపాతం పడవలసి వుండగా, 558.2 యంయం మాత్రమే వర్షం పడింది. నెట్ శ్కాంటీ అండ్ డెఫిషియెన్సీ మండలాలు 10 వున్నాయి. వర్షపాతం మైనస్ 16 శాతం తక్కువ వుంది. విజయనగరం జిల్లాలో వర్షపాతం మైనస్ 17 శాతం తక్కువ వుంది. శ్కాంటీ అండ్ డెఫిషియెన్సీ మండలాలు 11. విఘాఖ పట్నం జిల్లాలో మైనస్ 6 శాతం వర్షపాతం, నెట్ డెఫిషియంట్ అండ్ శ్కాంటీ మండల్స్ 7 వున్నాయి. ఈస్ట్ గోదావరి జిల్లాలో మైనస్ 14 శాతం వర్షపాతం, శ్కాంటీ మండల్ 1, డెఫిషియెన్సీ మండల్స్ 9, నెట్ డిఫిషియెంట్ అండ్ శ్కాంటీ మండల్స్ 3 వున్నాయి. వెస్ట్ గోదావరిలో వర్షపాతం మైనస్ 16, నెట్ డెఫిషియెంట్ అండ్ శ్కాంటీ మండల్స్ 8 వున్నాయి. కృష్ణా జిల్లాలో మైనస్ 9 శాతం వర్షపాతం, 12 శ్కాంటీ అండ్ డిఫిషియెంట్ మండల్స్ వున్నాయి. గుంటూరు జిల్లాలో ప్లస్ 22 వర్షం పడింది. అక్కడ శ్కాంటీ అండ్ డెఫిషియెంట్ మండల్స్ ఏవీ లేవు. ప్రకాశం జిల్లాలో వర్షపాతం ప్లస్ 1 పడింది. శ్కాంటీ అండ్ డెఫిషియెంట్ మండల్స్ 9 వున్నాయి. నెల్లూరు జిల్లాలో ప్లస్ 26 శాతం వర్షపాతం కాగా, 1 శ్కాంటీ అండ్ డెఫిషియెంట్ మండల్ వుంది. అదేమాదిరిగా చిత్తూరు జిల్లాను చూసినట్లయితే ప్లస్ 16 శాతం వర్షపాతం వున్నప్పటికీ శ్కాంటీ అండ్

డెఫిషియెంట్ మండల్స్ 14 వున్నాయి. కడప జిల్లాలో మైనస్ 11 వర్షపాతం కాగా, 18 శ్కాంటీ అండ్ డెఫిషియెన్సీ మండలాలు వున్నాయి. అనంతపురం జిల్లాలో మైనస్ 53 శాతం వర్షపాతం కాగా, నార్మల్‌గా 304.1 యంయం వర్షం పడవలసి వుండగా 143.5 యంయం వర్షం మాత్రమే పడింది. 61 మండలాలు శ్కాంటీ అండ్ డెఫిషియెంట్ మండల్స్ వున్నాయి. కర్నూల్‌లో మైనస్ 17 శాతం వర్షపాతం కాగా 26 శ్కాంటీ అండ్ డెఫిషియెంట్ మండల్స్ వున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో ప్లస్ 1 వర్షపాతం కాగా 15 శ్కాంటీ అండ్ డెఫిషియెంట్ మండల్స్ వున్నాయి. రంగారెడ్డి జిల్లాలో ప్లస్ 10 వర్షపాతం కాగా అక్కడ 5 శ్కాంటీ అండ్ డెఫిషియెంట్ మండల్స్ వున్నాయి. హైదరాబాదులో మైనస్ 5 శాతం వర్షపాతం కాగా శ్కాంటీ అండ్ డెఫిషియెంట్ మండల్స్ ఏవీ లేవు. మెదక్‌లో మైనస్ 6 వర్షపాతం కాగా 13 శ్కాంటీ అండ్ డెఫిషియెంట్ మండల్స్ వున్నాయి. నిజమాబాదు జిల్లాలో మైనస్ 12 శాతం వర్షపాతం కాగా, శ్కాంటీ అండ్ డెఫిషియెంట్ మండల్స్ 10 వున్నాయి. అదిలాబాదు జిల్లాలో మైనస్ 5 శాతం వర్షపాతం కాగా శ్కాంటీ అండ్ డెఫిషియెంట్ మండల్స్ 6 వున్నాయి. కరీంనగర్ జిల్లాలో వర్షపాతం మైనస్ 30 శాతం కాగా 40 శ్కాంటీ అండ్ టడెఫిషియెంట్ మండల్స్ వున్నాయి. వరంగల్ జిల్లాలో వర్షపాతం మైనస్ 11 శాతయ కాగా, శ్కాంటీ అండ్ డెఫిషియెంట్ మండల్స్ 15 వున్నాయి. ఖమ్మం జిల్లాలో వర్షపాతం ప్లస్ 10 శతం కాగా, శ్కాంటీ అండ్ డెఫిషియెంట్ మండల్స్ ఏవీ లేవు. నల్గొండ జిల్లాలో వర్షపాతం మైనస్ 11 శాతం కాగా, శ్కాంటీ అండ్ డెఫిషియెంట్ మండల్స్ 21 వున్నాయి. ఈవిధంగా చూసినట్లయితే మొత్తం మీద మైనస్ 7 శాతం వర్షపాతం వుంది. రాష్ట్రంలో 305 శ్కాంటీ అండ్ డెఫిషియెంట్ మండల్స్ వున్నాయని తెలియజేసుకుంటున్నాను. అదేమాదిరిగా చూసినప్పుడు కరీంనగర్ జిల్లాలో మైనస్ 30 శాతం వర్షపాతం వుంది. అంతకంటే ఎక్కువగా అనంతపురం జిల్లాలో మైనస్ 53 శాతం వర్షపాతం వుంది. నేను పూర్తి డిటెయిల్స్ యిచ్చాను. ఆవిధంగా ఈనాడు 305 మండలాలు డ్రౌట్ కండిషన్‌లో వున్నాయి.

మ.12.00

దీని వల్ల అడిషనల్‌గా ఇంకో పక్క ఆలోచిస్తే ఏదైతే కృష్ణా రివర్ ఉన్నదో, కృష్ణా రివర్ కూడా క్యాచ్‌మెంట్ ఏరియాలో అంతా కూడా వర్షాలు పడకుండా పోవడం జరిగింది. ఆ విధంగా కర్నాటక చూస్తే చాలా తక్కువ వర్షపాతం పడింది. ఇన్‌ఫ్లోస్ రావడం లేదు. ఆ విధంగా ఇన్‌ఫ్లోస్ రాలేదు కాబట్టి శ్రీశైలం, నాగర్జునసాగర్ లో నీళ్లు లేకుండా 37 లక్షల హెక్టార్లలో పంటలు వేయలేకపోయాము. నిన్న కూడా ఇవన్ని మనం డిస్కస్ చేసుకున్నాము. ఈ రోజు కూడా చేసుకుంటున్నాము. మీడియం ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్ చెరువులలో ఎక్కడా నీళ్లు రాలేదు. ఎక్కడైతే చెరువులలో నీళ్లు రాలేదో పంటలు పెట్టలేకపోయారు. ఆ విధంగా రాష్ట్రంలో మనం చూసినప్పుడు ఒక్క గోదావరి డెల్టాలో తప్ప, గోదావరి, వంశధార తప్ప చాలావరకు మైనర్, మీడియం ఇరిగేషన్ అదే మాదిరిగా శ్రీశైలం, నాగార్జునసాగర్, ఇటు కందలేరు, సోమశిల తరువాత నిజాంసాగర్ అన్ని ప్రాజెక్టులకు ఇబ్బందులు వచ్చాయి. ఆ విధంగా మనం చాలావరకు కరవులో ఇబ్బందులు పడుతున్నాము. 3, 4 సంవత్సరాలుగా వర్షాలు పడకుండా పోవడం జరిగింది. ఈ సంవత్సరం పనులు బాగా చేశాము. నీరు–మీరు క్రింద చేశాము. వాటర్ కన్స్‌ర్వేషన్ క్రింద బాగా పనులు చేశాము. కాని, నీళ్లు ఎక్కడా ఫ్లో కావడం లేదు. పెద్ద వర్షం పడితే ఆ విధంగా వాటర్ ఫ్లో ఒక దగ్గర నుండి ఇంకొక దగ్గరకు వస్తే తప్ప కరవు తీరే పరిస్థితి లేదు. ఈ కాలంలో దేశంలో కర్నాటక, ఆంధ్రప్రదేశ్ సాయిల్ ఏదైతే ఉన్నదో అది బాగా డ్రై అయి ఉంది. ఆ విధంగా వర్షం పడినప్పుడు ఎక్కడిక్కడ నీళ్లు ఇంకిపోవడం ఆ విధంగా చెరువులలో కాని పెద్ద పెద్ద మీడియం ఇరిగేషన్ చెరువులలో కాని నీళ్లు రాలేదు. ఆ విధంగా ఈ సంవత్సరం చూస్తే 2003 కరవు చూసినప్పుడు మామూలుగా అయితే 81.41 లక్షల హెక్టార్లలో పంటలు వేయాలి. కాని, 71.56 లక్షల హెక్టార్లలో మాత్రమే వేశాము. అంటే - 22 శాతం 24.9.2003కి ఉంది. ఇందులో వరి కూడా 24.40 లక్షల ఎకరాలలో వేయాలి. అయితే, 17.49 లక్షలు మాత్రమే వేశాము. అంటే 34 శాతం అయింది. 8.91 శాతం మనం పంటలు వేయలేకపోయాము. డ్రై క్రాప్స్ ఏవైతే వర్షాధార పంటలు ఉన్నాయో, 52.50 లక్షల హెక్టార్లు వెయ్యాలి. 51.87 మాత్రమే వేశాము. అంటే, -1 శాతం ఉంది. దీనికి కారణం ఎక్కడైతే నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ఉందో, అక్కడ మెట్ట పైర్లు వర్షాధార పంటలు వేయమని చెప్పాము. ఆ విధంగా చాలా మంది రైతులు వర్షాధార పంటలు వేశారు. మొత్తం ఆహారధాన్యాలు చూస్తే 44.76 లక్షల హెక్టార్లలో వేయాలి. 40 లక్షల హెక్టార్లలో మాత్రమే వేశాము. ఆ విధంగా -11 శాతం ఉంది.

అంటే, 4.76 లక్షల హెక్టార్లలో మనం పంటలు పెట్టలేకపోయాము. టోటల్ క్రాప్ చూస్తే 81.41 లక్షల హెక్టార్లలో 71.56 లక్షల హెక్టార్లు మాత్రమే పంటలు వేశాము అంటే -12 శాతం. వాస్తవంగా 9.85 లక్షల హెక్టార్లలో పంటలు వేయలేకపోయాము. ఇందులో కూడా మొక్కజొన్న కాని రెడ్ గ్రామ్, వేరుశెనగ, సన్‌ఫ్లవర్, కాటన్ డ్యామేజ్ అయ్యే పరిస్థితులు వచ్చాయి. కొన్ని పంటలు వేయలేకపోయాము. వేసిన పంటలలో సరిగా దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. కొంతవరకు డ్రైస్పెల్ వచ్చింది. ఆ డ్రైస్పెల్ వల్ల చాలావరకు దెబ్బతిన్నాము. వేరుశెనగ అయితే 14.93 లక్షల హెక్టార్లలో వేయాలి. వేసింది 12.32 లక్షల హెక్టార్లు. అదే మాదిరిగా దీనిలో కూడా చూస్తే 7.3 లక్షల హెక్టార్లలలో పూర్తిగా దెబ్బతినే పరిస్థితి వచ్చింది. ఆ విధంగా కూడా మనం వేసిన దానిలో మొత్తం పంటలు సరిగ్గా రాకుండా దెబ్బతిన్నాయి. దీనివల్ల ఉత్పాదక శక్తి బాగా పడిపోయే పరిస్థితి వచ్చింది. టోటల్ ప్రొడక్షన్ తగ్గిపోయే పరిస్థితి వస్తున్నది. ఈరోజు మన రాష్ట్రంలో చూస్తే 1864.95 కోట్ల రూపాయలు as on today provisional మనం ఏదైతే అనుకుంటున్నామో అంతా నష్టాలు వచ్చే పరిస్థితి వ్యవసాయంలో ఉంది. పంటలు వేయకుండా పోయినదానికి, వేసిన పంటలు సరిగా ఉత్పత్తి రాకుండా పోయినదానికి ఇదంతా జరిగింది. అదే మాదిరిగా ఈ సంవత్సరం అయితే రైతులను కొంతవరకు ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో 600 కోట్ల రూపాయలతో ఒక ప్యాకేజి ఇచ్చాము. రైతాంగానికి ఎక్కడిక్కడ 50 శాతం సబ్సిడీతో విత్తనాలు ఇచ్చాము. ఎరువులు కాని లోన్స్ కాని ఇవన్నీ కూడా మానిటర్ చేస్తూ వచ్చాము. పోయిన సంవత్సరం ఎవరైతే పంటలు నష్టపోయారో వారికి క్రాప్ ఇన్సూరెన్స్ దగ్గరదగ్గర రు. 250 కోట్లు ఇప్పించాము. అదే మాదిరిగా ఇవన్నీ వచ్చినప్పుడు ఒక పక్క వ్యవసాయం పూర్తిగా దెబ్బతిన్నప్పుడు అదే మాదిరిగా వేరే రంగంలో చూస్తే డ్రింకింగ్ వాటర్ క్రింద 2,72,340 బోర్స్ ఉన్నాయి. 32,909 పి.డబ్ల్యు.ఎస్ స్కీమ్స్ ఉన్నాయి. 375 comprehensive protected schemes ఉన్నాయి. ఇందులో మనం చూస్తే ఈ సీజన్‌లో ఎక్కడా కూడా బోర్లు ఎండిపోకూడదు. అలాంటిది 12,316 సీజనల్ బోర్లు అన్నీ డ్రై అయ్యాయి. అదే మాదిరిగా త్రాగునీటి సమస్య ఉండే గ్రామాలు 10,110 ఉన్నాయి. అంతేకాకుండా, ట్రాన్స్‌పోర్టేషన్‌తో 1172 గ్రామాలకు నీళ్లను ప్రొవైడ్ చేయడం జరిగింది. 313 ట్యాంకులు కూడా ఉపయోగిస్తున్నాము. అదే మాదిరిగా ఈరోజు రాష్ట్రంలో చూస్తే Animal Husbandry అంతా కూడా ఏ విధంగా మనం ముందుకు పోవాలనుకున్నప్పుడు సుమారు 40 కోట్ల రూపాయలు కావాలని ఎస్టిమేషన్ వేశారు. గడ్డి కోసం 22 లక్షల ఎకరాలలో వేయాలని ఆ విధంగా వేస్తే కొంతవరకు ఉపయోగపడుతుందని చెప్పి కొంతవరకు ఎస్టిమేషన్ వేయడం జరిగింది. ఖరీఫ్‌లో అయితే 72 లక్షల మెట్రిక్ టన్నులు కావాలి. 105.18 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుంది అని మనం అనుకుంటే 33.18 ప్లస్ ఉంటుంది. రబీలో 145 లక్షల మెట్రిక్ టన్నులు కావాలి, 52.74 మాత్రమే వస్తున్నది అంటే 92.26 మెట్రిక్ టన్నులు తక్కువ వస్తుంది. ఆ విధంగా ఓవరాల్‌గా 59.08 లక్షల మెట్రిక్ టన్నుల గడ్డి వారు ఉత్పత్తి చేసినా, మనం ఉత్పత్తి చేసి ఇచ్చినా ఇవన్నీ ఆదుకోవలసిన అవసరం ఉంది. సీడ్ ఇచ్చి అనేక విధాలుగా ఆదుకోవాలి. అదే విధంగా వేజ్ ఎంప్లాయ్‌మెంట్‌లో మీరు చూస్తే రు.1.32 కోట్లు మొత్తం వ్యవసాయ కూలీలకు కాని 80 లక్షల మంది స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ అలాగే అదర్ ఫార్మర్స్‌ను కూడా 18 లక్షల మంది ఉన్నారు. వీరినందరినీ ఆదుకోవాలి. వారందరూ కూడా ఈ మండల్స్ ఏవైతే చెప్పానో అక్కడ వర్షాభావం వల్ల ఉపాధి కల్పించవలసిన అవసరం ఉంది. ఇవన్నీ చూసిన తరువాత మొదటి విడతగా సెంట్రల్ గవర్నమెంట్‌ను రిక్వెస్ట్ చేయాలని అనుకుంటున్నాము. ఆ విధంగా మనకు వచ్చిన నష్టాలను తీర్చుకోడానికి కనీసం 981.27 కోట్ల రూపాయలు సెంట్రల్ గవర్నమెంట్‌ని సెంట్రల్ అసిసెన్స్ క్రింద నేషనల్ కెలామిటీ కంటింజెన్సీ ఫండ్ క్రింద ఇవ్వమని సెంట్రల్ గవర్నమెంట్‌ని కోరుతున్నాము. దానిలో వ్యవసాయానికి 146.14 కోట్లు Animal Husbandryకి 42 కోట్లు రూరల్ వాటర్ సప్లై కొరకు 212.60 కోట్లు అర్బన్ వాటర్ సప్లై కొరకు 45.13 కోట్లు, స్పెషల్ న్యూట్రిషన్ క్రింద 21.8 కోట్లు, వేజ్ ఎంప్లాయ్‌మెంట్ కోసం 274.64 కోట్లు, ట్రాన్స్‌కో కోసం 170 కోట్లు, ఫిషరీస్ కోసం 7.13 కోట్లు అదే మాదిరిగా 5 లక్షలు డ్రౌట్ పెన్షన్స్ కోసం 9 నెలలు ఇవ్వడం కోసం 37.5 కోట్లు కావాలని అడిగాము. ఇవన్నీ లెక్క వేసుకొని 981. 27 కోట్లు అడుగుతున్నాము. ఇందులో ప్రొవిజనల్‌గా అడుగుతున్నాము. మళ్లీ వర్షాలు పడితే ఖరీఫ్ వస్తే ఫరవాలేదు కాని రాకపోతే పరిస్థితి ఇంకా జటిలం అవుతుందని తెలియజేసుకుంటున్నాను. ఇవి కాకుండా ఉపాధికల్పన కోసం స్పెషల్ కాంపోనెంట్ క్రింద ఎస్.జె.ఆర్.వైలో 15 లక్షల మెట్రిక్ టన్నులు మొదట విడుదల చేయాలని అడుగుతున్నాము. ఇవన్నీ కూడా కేంద్రాన్ని కోరుతున్నాము. ఈ పని చేసేటప్పుడు ఇప్పటికే 2003-2004లో మనం 90.99 కోట్లు రిలీజ్ చేశాము. కెలామిటీ రిలీఫ్ ఫండ్

క్రింద ఈ డబ్బు మనం ఖర్చుపెట్టుకొని రూరల్ వాటర్ సప్లైకి రు.20 కోట్లు అర్బన్ వాటర్ సప్లైకి రు. 21.47 కోట్లు యానిమల్ హస్బెండ్రీ క్రింద రు. 7.20 కోట్లు, డ్రౌట్ పెన్షన్స్ కోసం రు. 3 కోట్లు, డ్రౌట్ పెన్షన్ రైస్ క్రింద రు. 19.80 కోట్లు రిలీజ్ చేశాము.
ను.12.10

సివిల్ సప్లయ్స్ రు. 14.40 కోట్లు, హెయిల్ స్టార్మ్ రు. 2.62 కోట్లు, గృహ రక్ష రు. 2.50 కోట్లు, మొత్తం కలిపి రు. 90.99 కోట్లు మనం యిప్పటికే రిలీజ్ చేశాము. కరువు చాలా సీరియస్‌గా వుంది కనుక మరొకసారి ఆలోచించుకొని, కొంత డబ్బు ఈరోజు రిలీజ్ చేస్తున్నాము. ఆవిధంగా రిలీజ్ చేసిన డబ్బుచూస్తే రు. 198.60 కోట్లు మొత్తం రిలీజ్ చేసిన డబ్బు వచ్చింది. పెన్షన్స్, డ్రింకింగ్ వాటర్ క్రింద రు. 2 కోట్లు కలిపాము. రూరల్ వాటర్ సప్లయ్ క్రింద రు. 42 కోట్లు చేశాము. ఇన్‌పుట్ సబ్సిడీ రు. 40 కోట్లు, యానిమల్ హజ్బెండ్రీ క్రింద రు. 20 కోట్లు రూరల్ వాటర్ సప్లయ్ క్రింద రు. 42 కోట్లు , అర్బన్ వాటర్ సప్లయ్ క్రింద రు. 10 కోట్లు , వేజ్ ఎంప్లాయ్‌మెంట్ క్రింద రు. 40 కోట్లు, 6 లక్షల మందికి పెన్షన్స్ రు. 75 నెలకు కాకుండా రైస్ యిస్తున్నాము. మళ్లా వర్షాలు పడే వరకు నెలకు 10 కిలోల రైస్ యివ్వడానికి ప్రభుత్వం డెసిషన్ తీసుకుంది. ఆరు లక్షల మందికి కరువు బియ్యం ప్రతి నెల కుటుంబానికి 10 కిలోల చొప్పున యిస్తున్నాము. రు. 200 కోట్ల 60 లక్షలు మొత్తం కలిపితే అవుతుంది. ఆ డబ్బు యిమీడియేట్‌గా రిలీజ్ చేయడం, రిలీఫ్ మెజర్స్ మొదలుపెడుతున్నామని మనవిచేస్తున్నాను. ఇంతకుముందే నేను చెప్పినట్లు గత సంవత్సరం 32 శాతం తక్కువ వర్షం పడింది. 1965 –66 సంవత్సరంలో మైనస్ 22 శాతం, 1971– 72లో మైనస్ 22 శాతం, 78–79లో మైనస్ 20 శాతం, 1999 – 2000 సంవ త్సరంలో మైనస్ 20 శాతం వర్షపాతం నమోదయింది. ఇంతకుమునుపు 1960–61 నుండి తీసుకున్నా గత 43 సంవత్సరాల్లో గతసంవత్సరం పడిన మైనస్ 32 శాతం వర్షపాతం మునుపెన్నడూ నమోదు కాలేదు. ఇంత తక్కువ వర్షం పడడం యిదే ప్రథమం . ఇది చాలా బాధాకరమైన విషయం . గతంలో ఎన్నడూ మనం ఫేస్‌చేయనంత పెద్ద కరువును మనం గత సంవత్సరం ఫేస్ చేశాము. దానికి కంటిన్యుయేషన్‌గా ఈ సంవత్సరం కరువు వచ్చింది. పంటల విస్తీర్ణం గత సంవత్సరం 11.80 శాతం తక్కువ వుంది. గతంలో ఎన్నడూ యింత తక్కువ వేసింది లేదు. అంతకుమునుపు 1996– 97లో 7.96 శాతం, 1972– 73 సంవత్సరంలో 6.97 శాతం 1986– 87 సంవత్సరంలో 7.96 శాతం, 1997–98 సంవత్సరంలో 6.19 శాతం తక్కువ విస్తీర్ణంలో పంటలు వేయడం జరిగింది. పంటలు వేయకుండా భూమిని వేకెంట్ గా పెట్టే పరిస్థితి ఏర్పడింది. అదేమాదిరిగా మరొక పక్క ఫుడ్ గ్రెయిన్స్ ప్రొడక్షన్ మైనస్ 29 శాతం తగ్గింది. 1965– 66 సంవత్సరంలో మైనస్ 16 శాతం, 1986– 87 సంవత్సరంలో మైనస్ 12 శాతం, 1997–98 సంవత్సరంలో మైనస్ 11 శాతం తగ్గింది. గతంలొ ఎన్నడూ లేని విధంగా మైనస్ 29 శాతం మనం యిప్పుడు ఫేస్ చేశాము . జిల్లాల వారీగా మండలాల వివరాలు పెట్టాము. కొన్ని మండలాల్లో మైనస్ 89 వర్షపాతం వుంది. ఉదాహరణకు అనంతపురం జిల్లాలోని బత్తాలపల్లి మండలంలో 289.9 యంయం వర్షం పడవలసి వుండగా 31.4 యంయం మాత్రమే వర్షం పడింది. అంటే మైనస్ 89 శాతం అన్నమాట. అదేవిధరగా కంబదూరు మండలంలో 203.5 యంయం వర్షం పడవలసి వుండగా 35.6 శాతం మాత్రమే పడింది. అంటే 81 శాతం మైనస్ వుంది. ఇవన్నీ మనం చూసినప్పుడు చాలా బాధాకరంగా వుంది. కొన్ని కొన్ని మండలాల్లో చాలా తక్కువ వర్షపాతం పడింది. ఆవిధంగా యిబ్బందుల్లో వున్నాము. కరువు పీడిత ప్రజలను ఆదుకోవడం కోసం రు. 200 కోట్లు యివ్వడం, అంతేకాకుండా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను బియ్యం అడగడం , ఎప్పటికప్పుడు సమీక్ష చేయడం జరుగుతోంది. ఎందుకంటే ఖరీఫ్ పూర్తిగా పోయింది. సీజన్ కూడా అయిపోయింది. మెట్టపంటలు, వర్షాధార పంటలు పూర్తిగా పోయాయి. వర్షాలు బాగా పడితే బావుల క్రింద తప్ప మరొక చోట పంట వేసే పరిస్థితి లేదు. చెరువులు ఖాళీగా వున్నాయి. ఈ కరువు కాలంలో రైతాంగాన్ని, రైతు కూలీలను పనులు కల్పించడం ద్వారా ఆదుకోవడం కోసం నేను ఈ స్టేట్‌మెంట్ యివ్వడం జరిగింది. ఈయొక్క మండలాల్లో గత మూడు, నాలుగు సంవత్సరాలుగా కంటిన్యుయస్‌గా కరువు ఏర్పడి, రైతులు, రైతు కూలీలు కష్టపడుతున్నారు. వారిని ఆదుకోవాలనే వుద్దేశంతో ఈ స్టేట్‌మెంట్ చేశామని చెబుతూ, ఈ సమాచారాన్ని తమ ద్వారా ఈ సభలోని సభ్యులకు అందజేస్తున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: కరువుపై స్టేట్‌మెంట్ యిస్తే కూడా చప్పట్లు కొడతారు ఏమిటండీ? కరువు వస్తే కొంతమంది చిక్కిపోతున్నారు, కొంతమంది బలిసిపోతున్నారు. ఈ స్టేట్‌మెంట్ పైన వెంటనే చర్చ తీసుకుందామా? లేదా కృష్ణా జలాలపై జవాబు అయినాక ఈ డిస్కషన్ తీసుకుందామా?

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: డ్రౌట్, నీటిసమస్య రెండు కలిపి సమాధానం చెబుతాము. మంత్రిగారి స్టేట్‌మెంట్ తరువాత రెండు కలిపి తీసుకుంటే ఈజీగా వుంటుంది. ఇప్పుడు మధ్యాహ్నం 12 .15 గంటలు అయింది. కొందరు సభ్యులు రిజర్వేషన్స్ కూడా చేయించుకున్నారు.

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు )

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: కరువుపై చర్చ, కృష్ణా వాటర్స్ రెండూ కలపడం ఈ స్టేజ్‌లో కరెక్ట్ కాదు. కారణం ఏమంటే కృష్ణా జలాలపై చర్చ గడచిన రెండు రోజులుగా జరుగుతోంది. ముందు అది పూర్తి చేద్దాము. కరువుపై సపరేట్‌గా కూర్చుందాము. రాత్రి పన్నెండు గంటలైనా , రేపు ఉదయం అయినా, లేదా రేపు టేకప్ చేసినా మాకు అభ్యంతరం లేదు. రిజర్వేషన్స్ చేసుకొని పోయే వారిని పోనీయండి. ఇది ప్రధాన సమస్య. అసెంబ్లీలో కూలంకషంగా చర్చ జరగాలి. నేను కోరేది ఏమంటే ముందు కృష్ణా వాటర్స్ పూర్తి చేద్దాము. మధ్యాహ్నం మూడు గంటలకల్లా కృష్ణా వాటర్స్‌పై చర్చ పూర్తి చేసి కరువు చర్చ చేపడదాము. ఒక్కొక్క పార్టీకి ఒక్క సభ్యునికి అవకాశం యివ్వండి. సాయంత్రం ఆరు గంటలకో, రాత్రి ఏడు గంటలకో పూర్తి చేసుకుందాము. ఈ ఆఖరి రోజైనా ప్రభుత్వం ఎక్కువ సేపు కూర్చోకపోతే ఎలా అధ్యక్షా . అర్థరాత్రి దాకా, తెల్లవార్లు కూర్చునే అవసరం వుండదు. ప్రాక్టికల్‌గా ఆలోచించి మధ్యాహ్నం రెండింటికో, మూడింటికో కృష్ణా వాటర్స్ పై చర్చ పూర్తి చేయండి. తరువాత కరువుపై చర్చ తీసుకుందాము. ఒక్కొక్క పార్టీలో ఒక్కొక్కరికి మాట్లాడే అవకాశం యిచ్చి రాత్రి 8 గంటలకల్లా పూర్తి చేసుకుందాము.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: ఇది ముఖ్యమైన సమస్య ఆయినందున , ఎవరూ అడగకపోయినా స్టేట్‌మెంట్ యిచ్చాను. ఒరిజినల్‌గా కరువు గురించి చర్చించాలని అనుకున్నాము. ప్రజల అవస్థలు చూసి నేను వాలంటరీగా స్టేట్‌మెంట్ యిచ్చాను.

శ్రీ యన్ . రఘువీరారెడ్డి: ఎజండాలో కరువు గురించి వుంది.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: వారు కొత్తగా వచ్చారు. నేను కోరేది ఏమంటే ముందు కృష్ణా వాటర్స్‌పై డిస్కషన్ కంప్లీట్ చేయండి. క్లారిఫికేషన్స్ అడగమనండి. తరువాత క్లోజ్ చేద్దాము.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా,

మేడమ్ స్పీకర్: నేను చెప్పిన తరువాత అడగండి. ఆల్‌రెడీ కృష్ణా వాటర్స్‌పై డిస్కషన్ చేసి వున్నాము. మంత్రిగారి రిప్లయ్ తరువాత ......

(ఇంటరప్షన్స్)

అన్నీ మేమే చెబుతాము, మీరు వినండి అంటే ఎలా? కనీసం మీరు చెప్పినట్లు రెండు గంటలకు కృష్ణా వాటర్స్‌పై చర్చ ముగించి కరువు చర్చకు వెళ్లాలి కదా. మంత్రిగారి రిప్లయ్ తరువాత అంతకుముందు మాట్లాడని వారిని క్లారిఫికేషన్స్ కొరకు ఎలౌ చేస్తాను. క్లారిఫికేషన్స్ అడగండి.. తరువాత కరువుపై చర్చించుకోవచ్చు .

మ.12.20

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి (మనుగోడు): నాకు రెండు నిమిషాలు టైమ్ ఇవ్వండి మేడమ్.

మేడమ్ స్పీకర్ : ఏమి చేయమంటారు? రెండు రోజుల నుండి చర్చ జరుగుతున్నది . మిమ్మల్ని ఎట్లా అలౌ చేయాలండీ? ఒక టైమ్, పద్ధతి ఉండదా?

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, కృష్ణా జలాల మీద మొన్న, నిన్న చర్చ జరిగింది. కృష్ణా వాటర్‌కు సంబంధించి అటు ఆంధ్రలోనూ సమస్య ఉంది, ఇటు రాయలసీమ, తెలంగాణాలోనూ ఉంది. మా పార్టీకి సంబంధించి ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన శాసనసభ్యులు మాట్లాడటం జరిగింది. రాయలసీమ ప్రాంతానికి వాళ్లకు కూడ అవకాశం ఇవ్వండి. మాట్లాడిన తరువాత వెంటనే రిప్లయ్ ఇవ్వమని చెప్పండి. క్లారిఫికేషన్స్‌ను వీలైనంత తొందరగానే పూర్తి చేద్దాం . ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, కృష్ణా వాటర్‌కు సంబంధించి రిప్లయ్ ఇచ్చిన తరువాత, ఇక చాలు అనే పద్ధతిలో అన్నారు. అట్లా కాకుండా, కృష్ణా వాటర్‌పైన రిప్లయ్ అయిన తరువాత, మూడు కాని మూడున్నరకు కాని కరవుపైన చర్చ మొదలుపెడదాం . కరవు పైన పార్టీకి ఒకరి చొప్పున అవకాశం ఇవ్వండి. దాని తరువాత కనీసం అయిదారు గంటలు తరువాత రిప్లయ్ ఇవ్వండి. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, కరవు కింద చర్చకు మేము అడగలేదన్నారు. అది డిస్టార్షన్ ఆఫ్ ఫ్యాక్ట్ అవుతుంది. కరవు గురించి మేము చర్చను చేపట్టవలసిందిగా కోరడం జరిగింది. బిఎసిలో కూడ ఆ మేరకు ఒప్పుకోవడం జరిగింది. ఈ రోజు అజెండాలో కూడ ఉంది. కాబట్టి మేము అడగలేదని ముఖ్యమంత్రిగారు అన్న మాటలు తప్పని మనవి చేస్తున్నాను.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, ఇప్పటికే కృష్ణా వాటర్ మీద కొంతవరకు చర్చ జరిగింది. అంచేత కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ తరఫున ఒకరిని మాట్లాడించండి. మా తరఫున కూడ ఒకరు మాట్లాడుతారు. తరువాత రిప్లయ్ ఇస్తారు. రిప్లయ్ అయిన తరువాత డ్రాట్ మీద డిస్కస్ తీసుకొందాం .

మేడమ్ స్పీకర్ : ఎంతసేపు మాట్లాడుతారు .

శ్రీ వై.రామకృష్ణుడు : ఒక్కొక్కరు అయిదేసి నిమిషాలు మాట్లాడుతారు.

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి : అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి. నన్ను మాట్లాడనీయండి. నాకు రెండు రోజులుగా అవకాశం రాలేదు.

మేడమ్ స్పీకర్ : మీ లీడర్‌ను అడగండి. మీ లీడర్ మిమ్మల్ని మాట్లాడించకపోతే నేనేమి చేయాలి?

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి : మేము హౌజ్‌కు వచ్చింది, ఏమి మాట్లాడకుండా వెళ్లిపోవడానికా? ప్రజలు మమ్మల్ని ఎన్నుకున్నది ఎందుకు?

మేడమ్ స్పీకర్ : ఎవరిని అడుగుతారు మీరు? నన్నా అడగవలసింది మీరు .

శ్రీ వై.రామకృష్ణుడు : రాజశేఖర్‌రెడ్డిగారే సజెస్టు చేశారు. విమ్మల్ని మీ లీడరే ఎలిమినేట్ చేశారు. మిమ్మల్ని ఎందుకు ఎలిమినేట్ చేశారో మాకు తెలియదు.

శ్రీ పి. వేణుగోపాల్ రెడ్డి : అధ్యక్షా, .........

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి (ప్రొద్దుటూరు): అధ్యక్షా, మా కె.సి. కెనాల్ గురించి కూడ మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలి.

మేడమ్ స్పీకర్ : మీరు ఎట్లా మాట్లాడతారండీ?

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : చిన్న సజేషన్ మేడమ్. అధ్యక్షా, మీరు వేణుగోపాల్‌రెడ్డికి ఇచ్చిన టైమ్ ఎంతో చెప్పండి. ఆ టైమ్ డిసైడ్ చేయండి.

మేడమ్ స్పీకర్ : ఎట్లాండీ రాజశేఖర్ రెడ్డిగారూ ....

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : మీరు వినకపోతే ఎట్లా మేడమ్. రాయలసీమకు సంబంధించి, కె.సి. కెనాల్ ఒకటి ఉంది. అదే విధంగా తుంగభద్ర ఒకటి ఉంది. కాబట్టి తుంగభద్రకు సంబంధించి ఒకరు, కె.సి. కెనాల్‌కు సంబంధించి ఒకరు మాట్లాడుతారు. మీరు టైమ్ ఎంత ఇస్తారో చెప్పండి, ఆ టైమ్ లోపలనే ఇద్దరూ డివైడ్ చేసుకుంటారు. We do't want to come in the way. మీరు మాకు ఎంత టైమ్ ఇస్తారో, అంతే టైమ్ ఇవ్వండి, ఆ టైమ్ లోపల ఆ ఇద్దరూ ఎంత మాట్లాడుకోవాలో డిసైడ్ చేసుకుంటాం .

మేడమ్ స్పీకర్ : మీరే సజెస్టు చేశారు, మళ్లీ మీరే దాని నుండి డీవియేట్ అవుతారు. ఏమి చేయాలో నాకు అర్థం కావడం లేదు.

శ్రీ వై.రామకృష్ణుడు : రాజశేఖర్‌రెడ్డిగారు ఇట్లా మాట మార్చడం బాగోలేదు అధ్యక్షా. వారి లీడర్ చెప్పిన తరువాత వారి పార్టీ సభ్యులు వినాలి. లీడర్ చెప్పిన తరువాత, మెంబర్స్ చెప్పింది విని మళ్లీ అమెండ్‌మెంట్ తీసుకొని వచ్చారు. అధ్యక్షుల వారు అయిదు నిమిషాలన్నారు. కాబట్టి ఆ అయిదు నిమిషాల్లో రెండున్నర నిమిషాల చొప్పున వారిని షేర్ చేసుకోమనండి.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : ఓ....కే... అట్లాగే ...

శ్రీ పి. గోవర్ధన్‌రెడ్డి : (డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డినుద్దేశించి )నేను అయిదు నిమిషాలైనా మాట్లాడకపోతే ఎట్లా? నేను ప్రొటెస్టు చేస్తాను.

## లఘుచర్చ
## కృష్ణాజలాలపై చర్చ (కొనసాగింపు)

శ్రీ పి. వేణుగోపాల్‌రెడ్డి : అధ్యక్షా, ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు జిల్లాల వారీగా వర్షపాతం గురించి చెప్పారు. యావత్ ఆంధ్రప్రదేశ్‌లోనే మైనస్ 53 శాతం వర్షపాతం అనంతపురం జిల్లాలో నమోదు అయిందని చెప్పారు. అనంతపురం జిల్లాలో ఒక్క హెచ్.ఎల్.సి. తప్ప ఏ రకమైన ఆధారం లేదు. గత 40 సంవత్సరాల్లో పోయిన సంవత్సరం చాల అధ్వాన పరిస్థితి అని అంచనా వేసుకొంటే, దాని కంటే చాల అధ్వానమైన పరిస్థితి ఈ సంవత్సరం కల్గింది. డ్యామ్ కెపాసిటీ 111 టిఎంసిలు అయితే, దాని బ్యాక్ వాటర్ కలుపుకుంటే 175 టిఎంసిలుగా ఉంటుందని ఇంజనీర్లు అయితేనేమి, ప్రభుత్వం అయితేనేమి మొట్ట మొదట అంచనాలు వేశారు. ఆ విధంగా ఎక్స్‌పెక్ట్ చేసి నీళ్లు వదిలితే, అది 125 టిఎంసిలకు పడిపోయింది. ఆ తరువాత 121, ఇప్పుడు 94 టిఎంసిలకు పడిపోయే పరిస్థితి వచ్చింది. ఆ 94 టిఎంసిల్లో కూడ సరాసరి 73 టిఎంసిల వాటర్‌ను మాత్రమే తీసుకొనే పరిస్థితి ఉంది. దాంట్లో భాగంగా 1,70,000 వేల ఎకరాలు హెచ్.ఎల్.సి. కింద ఉంది. అయితే దానికి కాను 14.41 టిఎంసిల నీటిని మాత్రమే వాడుకునే పరిస్థితి ఉంది. 13-8-2003న జరిగిన ఐడిసి మీటింగ్‌లో యునానిమస్‌గా రిజల్యూషన్ పాస్ చేయడం జరిగింది. ఇక్కడ ఉన్న సమస్య ఏమిటంటే, జిల్లాకు ఎక్స్‌ట్రాగా వాటర్ అడగటం లేదు. 105 కి.మీ. మేరకు హెచ్.ఎల్.సి. ఉంది. ఆ 105 కి.మీ. కర్ణాటక బార్డర్ నుండి మనకు రావాలి. కర్ణాటక వారు వారి పరిధిలో 800 క్యూసెక్కుల నీటిని ఉపయోగించుకోవాలి. మనకేమో 2000 క్యూసెక్కులు నీరు వస్తుంది. కాని దాదాపు ఒక సంవత్సరంలో 19 సార్లు కాలువకు గండ్లు పడటం వల్ల నీరు రాని పరిస్థితి ఏర్పడింది. 10 రోజుల నుండి గండ్లు పూడ్చిన తరువాత కర్ణాటక వాళ్లు 800 క్యూసెక్కుల నీటిని వాడుకోవలసి ఉండగా, వారు ఆ 105 కి.మీ.పొడవునా దాదాపు 1800 క్యూసెక్కుల నీటిని వాడుతున్నారు. మనం రెండు వేలు అడిగితే, 1440,1450 క్యూసెక్కులు మాత్రమే నీటిని ఇచ్చే పరిస్థితి ఉంది. వారు ఆ 105 కి.మీ పొడవునా ఇష్టానుసారం వాళ్ల యొక్క డిస్ట్రిబ్యూటరీల్లో రైతులు నీటిని ఎత్తుకోవడం జరుగుతున్నది. అయినా మన ఇంజనీర్లు ఏమి చేయలేకపోతున్నారు. అక్కడ ఉన్న పోలీసులు మొక్కుబడిగా వ్యవహరిస్తున్నారు. పోలీసులు మన ఇంజనీర్లకు ఏ విధమైన సహాయసహకారాలు అందించడం లేదు. ఇంతకు ముందు కడియం శ్రీహరిగారు బెంగళూరుకు వచ్చి, అక్కడ ఉన్న ఇరిగేషన్ మినిస్టర్‌గారితో మాట్లాడినపుడు కూడ నేను పరిస్థితులన్నీ వివరిస్తూ, ఒక రిప్రజెంటేషన్ ఇచ్చాను. అప్పుడు వారు అన్ని విషయాలు మాట్లాడారు కాని, ఇంతవరకు నీళ్లు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారు.

మ.12.30

ఈ పరిస్థితులలో నీళ్లు ఉండి కూడా తీసుకోలేని పరిస్థితులలో ఉన్నాము. వెంటనే కేంద్ర బలగాలను పెట్టి, నీళ్లు తీసుకోకపోతే మాత్రం అనంతపురం జిల్లా చాలా నష్టపోయే పరిస్థితి ఉంది. వెంటనే ఆ కార్యక్రమాన్ని చేయాలని కోరుతున్నాను. మొన్న ముఖ్యమంత్రి గారు కర్ణాటక ముఖ్యమంత్రితో మాట్లాడేరు. ఈ విషయం అక్కడ చర్చకు వస్తుందని అన్నారు. కాని కేంద్ర బలగాలు లేకపోతే ఎపి రిజర్వుపోలీసుతో జాయింట్ పెట్రోలింగ్ పెట్టి నీళ్లు తీసుకునే కార్యక్రమం చేపట్టాలని, జాయింట్ ఇన్స్‌పెక్షన్ పెట్టాలని అన్నారు. ఏమీ కాలేదు.

ఎల్.ఎల్.సి. కింద ఉండే రైతాంగానికి 90 శాతం సబ్సిడీతో విత్తనాలిస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. అదే విధంగా మాకు కూడా ఇవ్వాలి. వారన్నది రికార్డెడ్‌గా ఉంది. హెచ్ఎల్‌సి కింద 53,400 ఎకరాలకు నీళ్లు ఇచ్చామంటున్నారు. వాటికి సక్రమంగా నీళ్లు ఇవ్వడం లేదు. కడైకల్ వంటి ప్రాంతాలకు నీళ్లివ్వలేదు. అలాగే వారి పైన పెట్టిన కేసులను ఎత్తివేయాలి. మొన్న బెంగుళూరులో శ్రీహరి గారికి ఇచ్చిన లేఖను పంపిస్తున్నాను. దాదాపు 105 కిలోమీటర్లలో 27 కిలోమీటర్లు చాలా అధ్వాన్న స్థితిలో ఉంది. ఈ సంవత్సరం 19 గండ్లు పడ్డాయి. వచ్చే సంవత్సరమైనా ఈ పరిస్థితి రాకుండా బోర్డుకు ఆదేశాలు జారీ చేసి, సమగ్రంగా ఫండ్సు ఇచ్చి, రైతులను కాపాడకపోతే ఇబ్బందులు పడతారని ముఖ్యమంత్రి గారికి దీనిని పంపిస్తున్నాను.

శ్రీ ఎ. రాజేంద్ర ప్రసాద్ (వేమూరు): అధ్యక్షా, ఇది కృష్ణా జలాల సమస్య. ముఖ్యంగా డెల్టా ప్రాంతంలో చాలా ఉందీ సమస్య. ఈ పరిస్థితులు మనందరికీ తెలుసు. జలాశయాలలో నీళ్లు లేవు. గత సంవత్సరానికి, అంతకు ముందు సంవత్సరానికి

పోలిస్తే ఈ సంవత్సరం వర్షపాతం కూడా చాలా తక్కువ. అయితే ఈనాడు రైతాంగం ఆవేదన అర్థవంతమైనది. ఆలోచించవలసిన అవసరం కూడా ప్రభుత్వం మీద ఉందని నేననుకుంటున్నాను. ఇది ఒక రాజకీయ సమస్య కాదు. ఈనాడు ఒక రైతు సమస్య. కొంతమంది దీనిని రాజకీయ లబ్ధి కోసం రాజకీయ సమస్య గా పరిగణించుకుంటూ కొన్ని ఉద్యమాలు చేస్తున్నారు. ఈనాడు మా వద్ద కూడా కొంత ఆందోళన జరుగుతోంది. అయితే మా ఆందోళనను కూడా ఒకసారి మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఆనాడు 1852 వ సంవత్సరంలో మా ప్రాంతంలో ఆనకట్ట కీ.శే. సర్ ఆర్థర్ కాటన్ గారి ఆధ్వర్యంలో నిర్మాణం జరిగితే ఆ నాటి నుంచి ఈనాటి వరకూ మా ప్రాంతంలో ఉన్న రైతాంగం గాని, ఈనాడు 13.5 లక్షల ఎకరాలను సాగు చేసుకుంటున్నామంటే మేమందరమూ గర్వపడుతూ ఉంటాము. డెల్టాలో పుట్టినందుకు, డెల్టాలో పెరిగినందుకూ ఆ విధంగా ఆర్థిక వనరులు పెరిగినందుకు గర్వపడుతూ ఉండేవాళ్లం ఈనాటి వరకూ. అయితే ఈ రోజు పరిస్థితి భిన్నంగా ఉంది. వర్షాలు లేక నీరు లేక త్రాగడానికి కూడ సమస్య వచ్చే పరిస్థితికి వచ్చాము.

ఈనాడు ఒకసారి చూస్తే, రైపేరియన్ రైట్సు గురించి మీకు చెప్పాల్సిన అవసరం ఉంది. కొంత మంది పెద్దలు వాటిని గురించి చెప్పారు. ఈనాడు నాగార్జున సాగరు డ్యాం కట్టేక ఈనాడు ఎలొకేషన్ చేసిన నీటిని గమనంలోకి తీసుకుంటే, 151.2 టిఎంసి వాటర్ కృష్ణా డెల్టాకు, అదే విధంగా ఈనాడు 132 ఎడమ కాలువ, 132 కుడి కాలువకు కేటాయించిన తర్వాత ఈనాడు లొయర్ రైపేరియన్ రైట్సు మాకు ఉన్నాయా లేవా అనేది ప్రశ్నార్థకంగా ఉన్న పరిస్థితి వచ్చింది. ఒక్కటి గమనంలోకి తీసుకోవాలి. ఎక్కడైనా ప్రపంచంలో లోతట్టు ప్రాంతాల వారిని, రైతాంగాన్ని కాపాడటానికి గాను పై ప్రాంతాలలో ఆనకట్ట నిర్మిస్తే, లోప్రాంత ఆయకట్టు ఉన్న వారికి ప్రథమ ప్రాధాన్యతను ఇచ్చేకనే మిగిలిన వారికి నీరు ఇవ్వవలసిన పద్ధతి దేశంలోనే కాదు, యావత్ ప్రపంచంలోనే ఏర్పాటు చేసినది అని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఈనాడు ప్రతి ప్రాంతంలో అలజడి, ఆవేదన ఉంది. దానిని అర్థం చేసుకోవాలి. నేను మనవి చేసేది, మాకు కూడా గత సంవత్సరంలో వర్షం లేదు. గత సంవత్సరం నాగార్జునసాగరు కుడి కాలువ, గుంటూరు జిల్లా ఎగువ ప్రాంతం అయిన పల్నాడు ప్రాంతంలో నీరు ఇవ్వలేకపోయాం. ఆనాడు అక్కడున్న సమస్యను అర్థం చేసుకుని, సమస్య పరిష్కారానికి పశు పక్ష్యాదులను ఆదుకోడానికి, త్రాగడానికి నీరు అందించడానికి, మా వద్ద ఉన్న పంటలను, గడ్డిని తరలించడానికి, పశువులను మా వద్దకు పంపిస్తే కొట్టాలు ఏర్పాటు చేయడానికి, వాటిని రక్షించడానికి ఆనాడు మేము తోడ్పడ్డాము. కృష్ణా మోడర్నయిజేషనులో సేవింగ్సు చూపించారు. ఆ విధంగా సేవింగ్సు చూపించి బీమా పథకానికి కేంద్ర జల వనరుల నుంచి పర్మిషను తీసుకువచ్చిన పరిస్థితి చెబుతున్నాను. వెనుకబడిన ప్రాంతం ఎక్కడ ఉందో అక్కడ ఆదుకోడానికి శ్రీశైలం కుడి ఎడమ కాల్వలను, తెలుగుగంగ కాని, ప్రియదర్శిని జూరాల వంటి ప్రాజెక్టులను పెంపొందించుకోడానికి అప్పుడు మా మద్దతును పలికాము.

( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

వెనుకబడిన ప్రాంతం ఉంది. ఆ వెనుకబాటు తనాన్ని పోగొట్టడానికి, అభివృద్ధి చేయడానికి ఈనాడు ప్రభుత్వం ముఖ్యంగా ముఖ్యమంత్రి గారు చేసిన కృషిని మీ ద్వారా గుర్తు చేయాలనుకుంటున్నాను. 1792లో కరువు వచ్చింది. 1832లో కరువులో అనేకమంది చనిపోతే 1852లో ఆనాడు కాటన్ దొర గారిని పంపించి ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు జిల్లాలలో ఆదుకోడానికి, వరి సాగుకి నాంది పలికి, ఆదుకున్నారు. తర్వాత బ్రిటిష్ పార్లమెంటు ఆనాడు కాటన్ గారిని పార్లమెంటుకి పిలిపించి, 1200 ప్రశ్నలు వేయడం జరిగింది. ఎందుకు చేశావు అని అడిగేరు. 1200 ప్రశ్నలు వేస్తే '' నాకు అక్కడ ఇల్లు లేదు, వాకిలి లేదు, వ్యక్తిగత స్వార్థం లేదు, స్వార్థ రహితంగా క్షామాన్ని తొలగించడానికి అభివృద్ధి చేశాను '' అని చెప్పడం జరిగింది. ఈనాడు ముఖ్యమంత్రి గారు ప్రథమ వరుసలో ఉండే విధంగా కాటన్ గారిని గుర్తుకు తెస్తున్నారు. కొందరు ప్రాంతాలను బట్టి మాట్లాడుతున్నారు. ప్రతి వారిని సమన్వయపరచుకుంటూ, అభివృద్ధికి ప్రయత్నం చేస్తూ, సమయస్ఫూర్తితో ఈ రాష్ట్రాన్ని

స్వర్ణాంధ్రప్రదేశ్‌గా చేయాలని అందరూ హర్షించే విధంగా ప్రయత్నిస్తూ వుంటే ఈనాడు కొందరు అసంబద్ధమైన ఆలోచనలతో ఈ ఆరోపణలు చేస్తున్నారు.
ము 12 .40

ఈనాడు మనం ఇంత అసంబద్ధమైన ఆలోచనలతో ఆరోపణ చేస్తున్నాము . నా ప్రాంతాన్ని రక్షించాలంటే పులిచింతల అవసరం . గత కొన్ని సంవత్సరాలుగా చాలా నీరు వృధాగా సముద్రం పాలవుతున్నది . ఈ సంవత్సరం వర్షాలు తక్కువగా ఉన్నా కూడా ప్రకాశం బ్యారేజీ నుండి నీరు వృధాగా సముద్రంలోకి పోతున్న పరిస్థితి చూస్తున్నాము . దీనిని గమనంలోకి తీసుకుని పులిచింతల నిర్మాణం జరగాలి . అది జరిగితే, వెనుకబడిన ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి, ఈ నీటిని ఉపయోగించడానికి, ఆస్కారం లభిస్తుంది అని మనవిచేస్తున్నాను . దీనికి పులిచింతల కడితే వూరుకోము అని ప్రతిపక్షంలో ఉండే నాయకులు గౌరవ మైసూరా రెడ్డిగారు చెబుతున్నారు . ముందుగా మాప్రాంతం అభివృద్ధి చేయాలి . గౌరవనీయులైన పెద్దలకు నేను మనవచేసేది వృధాగా సముద్రం పాలవుతున్న నీటిని కరువు కాటకాలతో ఇబ్బంది పడుతున్న ప్రాంతాలకు వాడడానికి దానిని కాపాడడం మన బాధ్యత కాదా ? ఈనాడు మనం అర్థం, అవగాహన, విచేచనతో ఆలోచించాల్సిన అవసరం ఉన్న సభలో వున్నాము . ప్రజలు మనం ఈ సభలో వచ్చి మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు అంటే, ప్రజల సమస్యలు సమన్వయంతో ఆలోచన చేసి ముందుకు వెళ్లాల్సిన బాధ్యత మన మీద లేదా అని అడుగుతున్నాను . నాకు అతి తక్కువ సమయం కేటాయించడం జరిగింది . మా ఆవేదన అర్థం చేసుకోవాలి . పదమూడున్నర లక్షల ఎకరాలలో సాగు ప్రశ్నార్థకంగా మారుతున్నది అనేది అర్థం చేసుకోవాలి . బచావత్ ట్రిబ్యునల్ 180 టిఎంసి ఇవ్వడం జరిగింది . సాగర్ నుండి 80 టిఎంసి సాగర్ డ్యాం నుండి వర్షపాతం ద్వారా వచ్చే 100 టిఎంసి ని కలుపుకుంటే 180 అవుతుంది . ఆయకట్టు ఉంది కాబట్టి ...........

శ్రీ ఎన్ వరద రాజులు రెడ్డి ః అధ్యక్షా, రాష్ట్రంలో అత్యంత తక్కువ వర్షపాతం పడే జిల్లాలు మా రాయలసీమ జిల్లాలు . అందులో మా కడప జిల్లాలో గత మూడు నాలుగు సంవత్సరాలుగా వర్షాలు లేక కరువు కాటకాలకు గురై పంటలు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు , త్రాగునీరు లేదు . నాలుగయిదు వందల అడుగులు బోర్లు వేస్తే గానీ, మంచినీరు దొరకడంలేదు . లారీల కొద్దీ పశువులు కబేళాలకు వెళ్లిపోతున్నాయి . పనులు లేని పరిస్థితిలో ప్రస్తుతం రాయలసీమ ఉండి పేద ప్రజానీకం పని వెతుక్కంటూ వలస పోతున్నారు . కర్నూలు, కడప జిల్లాలకు ఉన్న ఏకైక జలాధారం కెసి కెనాల్ . దానికి గత మూడు నాలుగు సంవత్సరాలుగా నీరు రాక పంటలు పండక చాలా ఇబ్బందులకు గురౌతున్నాము . కెసి కెనాల్లో నీళ్ల లేవు, పంటలు లేవు . గతంలో కెసి కెనాల్‌కు శ్రీశైలం డ్యాములో 854 అడుగుల నీరు ఉండాలని దానిని నిర్మించేప్పుడు ........

శ్రీ ఎ రాజేంద్రప్రసాద్ ః అధ్యక్షా, మా విషయాలు పూర్తిగా మీకు వివరించి, విషయాలు ఎక్కడా తప్పుదారి పట్టించకుండా చెబుతున్నాను . ప్రభుత్వదృష్టికి ఉన్న సమస్యను తెస్తున్నాను . సక్రమంగా పరిష్కరించడానికి చెబుతున్నాను . బచావత్ ట్రిబ్యునల్‌లో మనకున్న 180 టిఎంసికి గాను 100 టిఎంసి మనం వర్షం ద్వారా ప్రొటెక్ట్ చేసుకోవలసింది తగ్గుతున్నది . దానికి కారణం మీరు గమనించవలసి ఉంది . ఈనాడు చివరగా ఒకటి కోరుతున్నాను . పులిచింతల నిర్మాణం జరగాలి . ప్రతి ప్రాంతాన్ని ఆదుకోడానికి పులిచింతల నిర్మాణం జరిగితే, మా ప్రాంత రైతాంగమే కాక, ఇతర వెనుకబడిన రైతాంగం కూడా అభివృద్ధి కావడానికి ఆస్కారం ఉంటుంది అని కోరుకుంటూ, చంద్రన్న కల స్వర్ణాంధ్రప్రదేశ్ అయితే, డెల్టా తమ్ముళ్ల స్వప్నం పులిచింతల నిర్మాణం . ఆ నిర్మాణం చేపట్టాలని కోరుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ ఎన్ వరదరాజులు రెడ్డి ః అధ్యక్షా, కడప జిల్లాలో ఉన్న ఏ కైక జలవనరు కెసి కెనాల్ గత 130 సంవత్సరాలుగా కెసి కెనాల్ ద్వారానే కడప, కర్నూలు జిల్లాలో సేద్యం జరుగుతున్నది . గత మూ నాలుగు సంవత్సరాలుగా జలాశయాల్లో నీరు లేదు .

ఈ పరిస్థితిలో కెసి కెనాల్‌కు నీళ్లు రాలేదు . శ్రీశైలం డ్యామ్ కట్టేప్పుడు 854 ఎండిడి లెవెల్ మెయిన్‌టెయిన్ చేయాలని సెంట్రల్ వాటర్ కమీషన్ ఇక్కడ వున్న ఇంజనీర్లు నిర్ధారణ చేసి డ్యాం కట్టారు . డ్యాం నిర్మాణం చేయడమే ఆ ప్రాతిపదికపై చేశారు . ముఖ్యమంత్రిగారు జివో 69 విడుదల చేస్తూ, దానిని 834 అడుగులకు కుదించిన ఫలితంగా కడప, కర్నూలు జిల్లాలకు సాగు నీరు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది . కడపజిల్లాలో తెలుగుగంగ లెఫ్ట్ రైట్, గాలేరు, నగరి, సోమశిల, కండలేరు, మొదలైనవి ఉండడమే కాకుండా ఈ లెవెల్ కుదించిన ఫలితంగా మద్రాసుకు కూడా మంచినీరు అందించలేని పరిస్థితి ఉంది . వేల కోట్ల రూపాయలతో కట్టిన ప్రాజెక్టులు వృథాగా ఉండే పరిస్థితి నెలకొని ఉంది . గౌరవ ముఖ్యమంత్రిగారు 24వ తేదీ మాట్లాడుతూ, సెప్టెంబరు 15వ తేదీ వరకు నీరు క్రిందికి పోకుండా ఆపుతామని చెప్పారని తెలుగుదేశం గౌరసభ్యులు, నాయకులు అంటున్నారు . కొంతమంది చెప్పలేదని అంటున్నారు . కెసి కెనాల్ క్రింది ఆరుతడి పంటలకు రెండు మూడు సార్లు నీరు ఇస్తామని ప్రభుత్వం చెబుతున్నారు . రెండు టిఎంసి నీరు ఇస్తే 2 లక్షల 78 వేల ఎకరాలకు ఆరుతడి పంటలకు అందుతుంది . గత సంవత్సరం రెండుసార్లు ఆరుతడి పంటలకు ఇస్తామని చెప్పారు . కనీసం ఒక్కసారి కూడా ఇవ్వలేదు . ఈ పరిస్థితిలో ప్రభుత్వం రెండు మూడు తడులు నీరు ఇస్తామని చెప్పడం జరిగింది . తెలుగుగంగ లో కూడా శాశ్వతంగా నీరు ఉండాలంటే 854 అడుగుల లెవెల్ మెయిన్‌టెయిన్ చేయవలసి ఉంది . ఎలక్ట్రిసిటీ కొరకు ముద్దనూరు, ఆర్‌టిబిపి లకు కూడా 854 మెయిన్‌టెయిన్ చేసినపుడే పవర్ ఉత్పత్తి చేసుకోడానికి అవకాశం ఉంటుంది . ఒకసారి 854 అడుగులు మెయిన్‌టెయెన్ చేసి ఇప్పుడు దిగువ ప్రాంతాలకు కూడా ఇవ్వండి . ఇటువంటి పరిస్థితిలో మాకు భవిష్యత్తులో నీళ్లు వస్తాయనే నమ్మకం లేదు . ప్రభుత్వం శ్రీశైలంలో 760 అడుగుల కు డెడ్ స్టోరేజీ తీసుకుని వెళ్లడం జరిగింది . ఆల్ మట్టి కర్ణాటక వారు ప్రాజెక్టు ఎత్తు పెంచడం జరుగుతున్నది . కాబట్టి ఇక ముందు వచ్చే నీరు ఆ ప్రాజెక్టు డెడ్ స్టోరేజికి సరిపోతుంది . రాబోయే రోజులలో ఇక్కడ నీళ్లు వచ్చే పరిస్థితి ఉండదు . ఏది ఏమైనా ఒక సారి మన ప్రాజెక్టుకు 854 స్టోరేజికి వాటర్ తెచ్చి అదే మెయిన్‌టెయిన్ చేస్తూ, ఆ పై వచ్చే నీళ్లలో అన్ని ప్రాంతాలకు నీళ్లు ఇవ్వండి, మాకు ఇవ్వండి .
మ.12.50

భవిష్యతులో కర్నాటక వారు కూడా అదే విధంగా డెడ్ స్టోరేజ్ మెయిన్‌టెయిన్ చేస్తే రాబోయే కాలంలో వర్షాలు పడినపుడు ఆ ప్రాజక్టులు నిండడానికే ఆ నీరు సరిపోతుంది తప్ప వినియోగానికి నీరు వచ్చే అవకాశం వుండదు. కడప, కర్నులు జిల్లాలలో మేము మంచినీటికి కూడా ఇబ్బంది పడుతున్నాము. అందువల్ల ప్రభుత్వం శ్రీశైలం రిజర్వాయర్‌లో 854 అడుగుల నీటి నిల్వను మెయిన్‌టెయిన్ చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఆ విధంగా మెయిన్‌టెయిన్ చేసినట్లయితే కె.సి.కెనాల్‌కు నీరు వస్తుంది, నాగార్జునసాగర్ ఆయకట్టదారులకు, కృష్ణా డెల్టా మరియు తెలంగాణా ప్రాంతాల వారికి కూడా మీరు నీరు ఇవ్వవచ్చు. వచ్చిన నీటిని వచ్చినట్లుగా ఒదిలిపెట్టడం వల్ల దిగువ ప్రాంతాల వారికి ఇబ్బంది కలుగుతోంది. అదే విధంగా శ్రీశైలంలో నీటి మట్టం 834 అడుగులు వుండాలని ప్రభుత్వం విడుదల చేసిన జి.ఒ.నెం.69ను రద్దు చేయాలని కూడా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

కె.సి. కెనాల్‌కు 134 సంవత్సరాల చరిత్ర వుంది. ఇప్పుడు కర్నూలు, కడప ప్రాంత వాసులు పశువులకు మేత లేక, మంచినీటి ఎద్దడితో, వ్యవసాయ కూలీలకు పనులు లేక, ఇతర అవసరాలకు కూడా నీరు లేక అనేక ఇబ్బందులలో వున్నారు. మన ఆంధ్ర ప్రదేశ్‌కి సంబంధించి అన్ని ప్రాంతాలలో ఏ ఏ ప్రాంతాల వారికి ఎంతెంత నీరు ఇవ్వాలనే విషయంలో ప్రభుత్వం జోక్యం కల్పించుకోకుండా పూర్తి స్వేచ్ఛను ఇంజనీర్లు, అధికారులకే ఇవ్వండి. ప్రభుత్వం యొక్క అనవసర జోక్యంతో, కొన్ని ప్రాంతాల వారికి నీరు ఇవ్వాలని, కొన్ని ప్రాంతాల వారికి నీరు ఇవ్వకూడదని నిర్ణయాలు చేయడం మంచిది కాదు. కొంత మంది రాయలసీమకు వాటర్ ఇవ్వకూడదు, వారికి హక్కు లేదని మాట్లాడుతున్నారు. కాని అది సరియైంది కాదు.

ఎందుకంటే రాయలసీమలో ప్రాజక్ట్ వుంది. కె.సి. కెనాల్ క్రింద వున్న 8 నుంచి 10,000 ఎకరాల ఆయకట్ట నీరు లేక పూర్తిగా ఎండిపోయే ప్రమాదం వుంది. కాబట్టి వారు అట్లా మాట్లాడడం మంచిది కాదు. నీరు అందరికీ అవసరమే. మా

రాయలసీమలో కనీసం సంవత్సరానికి ఒక్కసారైనా పంటలు పండించుకోడానికి అవకాశం ఇవ్వండి. గతంలో మేము ఖరీఫ్, రబీ పంటలను ఒక సంవత్సరంలో పండించుకునేవారం. సంవత్సరానికి కనీసం ఒక్క పంటైనా పండించుకునే అవకాశం మేము కోల్పోతున్నాము.

ప్రభుత్వం కర్నూలు, కడప జిల్లాల వారికి వాగ్దానాలు చేసారు. ఇక్కడేమో ఎటువంటి వాగ్దానాలూ చేయలేదని చెబుతున్నారు. అది మంచి పద్ధతి కాదు. ప్రభుత్వం ఒక స్టాండ్ తీసుకుని అన్ని ప్రాంతాల వారికీ నీరు ఇచ్చే సమగ్రమైన చర్యలు తీసుకోవాలని మరొక్కసారి కోరుతున్నాను.

డా. ఎం.ఎస్.పార్థసారధి (కదిరి): అధ్యక్షా, రాయలసీమకు ఈ రోజు ఉన్న పరిస్థితి గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేకపోయినా మౌలికమైన విషయంగా కృష్ణా జలాలను రాయలసీమకు ఇవ్వడం తప్ప వేరే మార్గాంతరం లేదు. అయితే గతంలో కృష్ణా జలాలను కోరే సమయంలో ఇంతకు ముందు వరదరాజుల రెడ్డిగారు చెప్పినట్లుగా కొంతమంది పత్రికలలోనూ, బయటా కూడా రాయలసీమ వారికి హక్కులేదని వాదించిన విషయం వాస్తవం.

అయితే వారికి గుర్తుండవలసిన విషయం, శ్రీభాగ్ ఒడంబడిక ప్రకారం రాయలసీమ ప్రాంతంలో అవసరాలు తీర్చిన తరువాతనే నీరు మిగతా ప్రాంతాలకు వెళ్లాలి. అయితే దురదృష్టవశాత్తు ఈ రోజు చూస్తే ఆ ఒడంబడికలో కనీసం 10 శాతం కాదు కదా ఒక్క శాతం నీరు కూడా రాయలసీమకు రాని పరిస్థితి వుంది. అప్పట్లో టెక్నాలజీ లేదు కాబట్టి ఆనాడు మేము బాధ పడలేదు. ఈ రోజు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని, వృధాగా సముద్రంలోకి వెళ్లే గోదావరి నీటిని వినియోగించుకోవచ్చు. మేము కూడా కృష్ణా బేసిన్‌లో వున్న ఎగ్జిస్టింగ్ ఆయకట్టను తగ్గించుకోమని కాని, వారికి వచ్చే లబ్దిని తగ్గించుకోమని కాని కోరడం లేదు. భారతీయ జనతాపార్టీ వారి ఆధ్వర్యంలో, గోదావరీ నదీ జలాల వినియోగంలో మేము స్పష్టంగా పేర్కొనడం జరిగింది. సముద్రంలో వృధాగా కలిసే గోదావరి జలాలు 200 టి.ఎం.సి.లను కృష్ణా బేసిన్‌కు ట్రాన్స్‌ఫర్ చేయడం ద్వారా తుంగభద్ర దగ్గర 200 టి.ఎం.సి.లను సేవ్ చేసుకునే అవకాశం వుంది. ఆ సేవ్ చేసుకున్న నీటిని గ్రావిటీ ద్వారా రాయలసీమలో అత్యంత ఎత్తులో వున్న మదనపల్లి ప్రాంతానికి కదిరి మీదుగా చేర్చే అవకాశం వుంది.

ప్రభుత్వం దీనిపై ఒక దృఢమైన నిర్ణయం తీసుకోవాలి. ఈ రోజు కృష్ణా డెల్టాలో వారు దాదాపు 50, 60 సంవత్సరాలుగా వరుసగా 2,3 పంటలు వేసుకుంటూ వుండగా, ఇప్పుడు అక్కడ రెండవ పంట లేకపోతేనే అక్కడ వున్న రైతాంగం విపరీతంగా బాధ పడుతోంటే, రాయలసీమలో 10 సంవత్సరాల కాలంలో కనీసం 7 సంవత్సరాలు మేము ఘోర, నిరంతర కరువుతో బాధపడుతూ, ఆఖరికి మంచినీటికి కూడా కనీసం 3, 4 కి.మీ. దూరం పోయే పరిస్థితి వస్తోంది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలూ సమానంగా అభివృద్ధి చెందితేనే తప్ప మన రాష్ట్రంలో విజన్–2020 సాధ్యం కాదు. కేవలం తల ఒకటే లావుగా వుండి, శరీరం అంతా బలహీనంగా వున్నపుడు సంపూర్ణ పురుషుడు కాలేడు. అదే విధంగా శరీరమంతా లావుగా వుండి తల లేకపోతే ఎట్లా వుంటుందో అదే విధంగా ఆంధ్రలో కోస్తా, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలు మూడింటిలోనూ సమానంగా అభివృద్ధి జరిగితే తప్ప సమగ్రాభివృద్ధి సాధ్యం కాదు.

దాని దృష్ట్యా ప్రభుత్వం దృఢమైన నిర్ణయం తీసుకుని కృష్ణా డెల్టాలో వుండే రైతాంగాన్ని ఒప్పించి గోదావరి జలాలను కృష్ణా బ్యారేజ్‌కు మార్చి, తద్వారా కృష్ణా బేసిన్ ద్వారా వచ్చే మిగులు లభ్యత నుంచి 200 టి.ఎం.సి.ల నికర జలాలను రాయలసీమ ప్రాంతానికి మొత్తం కేటాయిస్తే తప్ప భవిష్యత్తు అంధకారం అవుతుంది. అయితే అది చేయాలన్నా కూడా ఈ రోజు ప్రారంభిస్తే కనీసం 10 సంవత్సరాలలో పూర్తవుతుంది. ఈ రోజు వున్న కరువు పరిస్థితుల దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా, కనీసం ఈ రోజు ప్రజలకు ఫలితం అందడం లేదు. ప్రభుత్వం అన్ని పార్టీల వారినీ పిలిపించి ఒక దృ

ధమైన నిర్ణయం ద్వారా గోదావరీ జలాలను కృష్ణా బేసిన్‌కు మార్చడానికి, కృష్ణా బేసిన్‌లో మిగులు నీటిని రాయలసీమ ప్రాంతానికి ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకోవలసిందిగా నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి.వి.బాలవర్ధనరావు (గన్నవరం): అధ్యక్షా, ఈ రోజున కృష్ణా జలాల మీద మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు నా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ రోజున కృష్ణా డెల్టాలో ప్రకాశం బ్యారేజ్ క్రిందన వున్న 13 లక్షల ఎకరాలకు ఆయకట్టను సాగుచేస్తారా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారిపోయింది. ఎందుకంటే, దాదాపు 140 సంవత్సరాల నుంచి అక్కడ వరి తప్ప ప్రత్యామ్నాయంగా ఎటువంటి పంటా లేదు. ఒక్క రైతాంగమే కాకుండా దాదాపు 20 లక్షల మంది వ్యవసాయ కూలీలు కాని, ఒక లక్ష మంది ఇతర కార్మికులు కాని ఈ కృష్ణా జలాల మీద ఆధారపడి జీవిస్తున్నారు. కాని న్యాయ ప్రకారంగా 181 టి.ఎం.సి.ల నీరు కృష్ణా బ్యారేజ్ దగ్గర వుండవలసిన పరిస్థితి వుంటే, దాదాపు 26 టి.ఎం.సి.ల నీరు ఒదలడం జరిగింది. నాగార్జునసాగర్ నుంచి 8 టి.ఎం.సి.ల నీరు ఒదిలిపెట్టడం జరిగింది.

ఈ రోజు కృష్ణా జలాల పరిష్కారానికి ఒక్క పులిచింతల ప్రాజక్టే సమాధానం. దాదాపు 10, 15 సంవత్సరాల నుంచి చూస్తే 665 టి.ఎం.సి.ల నీటిని వృధాగా సముద్రం పాలు చేయడం జరుగుతోంది. అందులో మనం 50 టి.ఎం.సి.ల నీటిని సేవ్ చేసుకుంటే, పైన వున్న నాగార్జునసాగర్, శ్రీశైలం జలాశయాలలో ఆ నీటిని నిల్వ చేసుకుని అక్కడ వుండే కొత్త ప్రాజక్ట్‌లకు నీరు అందించే అవకాశం వుంటుంది. కాని పులి చింతల ప్రాజక్ట్ అంటేనే దాని మీద కొన్ని అపోహలు వున్నాయి. డెల్టా ప్రాంతం వారికి ఉపయోగంగా వుంటుంది, తెలంగాణా ప్రాంతానికి నష్టం జరుగుతుందనే ఒక అపోహ వుంది. కాని అది నిజం కాదు. ఈ రోజు వృధాగా పోయే నీటిని నిల్వ చేసుకుని పంటలకు జూన్ నెలలోనే ఇస్తే, అక్కడ నాట్లు వేసుకునే అవకాశం వుంటుంది. దాని వల్ల 50 టి.ఎం.సి.ల నీటిని నాగార్జునసాగర్‌లో నిల్వ వుంచితే, లెఫ్ట్, రైట్ కెనాల్స్‌కు ఇవ్వడానికి అవకాశం వుంటుంది.

ఈ రోజు నాగార్జునసాగర్ ఎడమ కాల్వ క్రింద, కృష్ణా జిల్లాలో వుండే మెట్ట ప్రాంతాలకు ఈ రోజుకూ నీరు అందని పరిస్థితి వుంది. మా ప్రాంతంలో కూడా త్రాగడానికి కూడా నీరు లేని పరిస్థితి వుంది. ఇప్పుడు సోదర శాసన సభ్యులు చిన్నారెడ్డిగారు నల్గొండ, ఖమ్మం వరకే చెప్పారు. కాని కృష్ణా జిల్లాలో వుండే మెట్ట ప్రాంతాలలో కూడా గత 4 సంవత్సరాల నుంచీ నీటి ఎద్దడి వుంది. గన్నవరం నియోజకవర్గంలో కూడా అటువంటివి కొన్ని గ్రామాలు వున్నాయి. గ్రామాలకు మంచినీరు దొరకని పరిస్థితులను అక్కడ చూస్తున్నాము. పులిచింతల ప్రాజక్ట్ నిర్మాణం చేసినట్లయితేనే అది సాధ్యమవుతుంది. ఎందుకంటే అది బహుళార్థసాధక ప్రాజక్ట్.

దానివల్ల నాగార్జునసాగర్ జలాశయం మీద వత్తిడి తగ్గించే విధంగా మనం అక్కడ ఇంకా ఎక్కువ పొలాలను సాగు చేసుకోడానికి, త్రాగునీటిని ఇవ్వడానికీ అవకాశం వుంటుంది. అంతే కాక 80, 100 మె.వాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకునే అవకాశం వుంది. అట్లాగే రాబోయే ట్రిబ్యునల్‌లో కృష్ణా డెల్టా, నాగార్జునసాగర్ ప్రాంతాలకు కూడా టైమ్ షెడ్యూల్ కేటాయించాలి. ఏ టైమ్‌లో ఎంత నీరు ఇవ్వాలనే ఒక టైమ్ షెడ్యూల్‌ను ఏర్పాటు చేయాలి. కృష్ణా డెల్టా ప్రాంతంలో చాలా ఆందోళనగా వుంది. దుర్భరమైన పరిస్థితులలో వారున్నారు. 140 సంవత్సరాల నుంచీ వ్యవసాయం చేసుకుంటూ, ప్రత్యామ్నాయ పంటలు లేని పరిస్థితులలో నానా ఇబ్బందులూ పడడం జరుగుతోంది. ఈవాళ కృష్ణా జిల్లాలో మంచి నీటి బావులలో ఉప్పునీరు వచ్చింది, మంచినీరు దొరకని పరిస్థితి వుంది. ఇంతకు ముందు గోదావరీ జలాలు పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరు కాల్వ వరకూ వస్తూ వుండేవి. కృష్ణా జలాలు ఏలూరు వరకూ వస్తున్నాయి. అక్కడ వుండే రెండు కాల్వలనూ వెడల్పు చేసినట్లయితే, గోదావరి నీటిని ఏలూరుకు లిఫ్ట్ చేసి వెస్ట్ గొడావరిలో ఒక భాగానికీ, కృష్ణా జిల్లాలో ఒక భాగానికీ ఇచ్చే అవకాశం వుంటుంది.
మ.1.00

ఒక సూచన మాత్రమే చేస్తున్నాను. కొల్లేరు రెగ్యులేటర్ కడితే అక్కడ కైకలూరు, కలిదిరి మండలాల్లో ఉన్న చుట్టుప్రక్కల గ్రామాలలో నీరు అందించే పరిస్థితి ఉంటుంది. ముఖ్యంగా పులిచింతల ప్రాజెక్ట్ నిర్మాణం చేయడానికి అక్కడ కృష్ణా డెల్టా ప్రాంతంలో ఉన్న రైతు సోదరులందరూ, ఒక్కో ఎకరానికి ఒక్కో బస్తా చొప్పున 5 సంవత్సరాలు ఇవ్వడానికి ముందుకు రావడం జరుగుతోంది. ఈ కృష్ణా జలాల పరిష్కారానికి, ఈ సమస్య పరిష్కారానికి పులిచింతల నిర్మాణం చేయవలసిన అవసరం ఉంది. డెల్టా ప్రాంతాల్లో ఉన్న 4 జిల్లాల్లో ప్రకాశం, గుంటూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో ఉన్న రైతాంగానికి ఉపయోగపడుతుంది. మొన్న నేను పొలాల్లో వెళుతూ ఉంటే, అక్కడున్న వ్యవసాయ కూలీలు మహిళా సోదరీమణులు పాపం, మా పరిస్థితి ఏమిటని అడగడం జరిగింది. భగవంతుడు కరుణిస్తే, వర్షాలు కురుస్తాయి, నాట్లు వేసుకుందామని చెప్పడం జరిగింది. వర్షాలు పడడం, సాధ్యమయినంతవరకూ, ఎక్కువ నాట్లు వేసుకోవడం జరుగుతోంది. ముఖ్యమంత్రిగారు ఈనాడు ఈ రాష్ట్రాన్ని ఎంతో ముందుకు తీసుకువెళ్లాలి. అన్ని విధాల అభివృద్ధి చేయడానికిగాను ఏనాడు రైతు సంతోషాన్ని పట్టించుకోలేదు. కానీ ఈనాడు అన్ని వర్గాలతో రైతులను కూడా పట్టించుకున్నారు. కాలువ చిట్టచివర భూములను నిర్ణయించే పరిస్థితి ఉంది. అన్ని ప్రాంతాలవారికి సాగునీరు, త్రాగునీరు ఇచ్చే ఉద్దేశ్యంతో ఉన్నారు. కృష్ణా డెల్టా ప్రాంతాన్ని ఈ పులిచింతల నిర్మాణం చేసి అక్కడున్న రైతాంగానికి మంచి చేయవలసిందిగా కోరుతూ, నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

( అంతరాయం )

శ్రీ పి. గోవర్ధనరెడ్డిః దయచేసి నాకొక అవకాశం ఇప్పించండి..

( అంతరాయం )

నాకు ప్రొటెస్ట్ చేయడానికిగాను అవకాశం ఇప్పించండి. ఎవరెవరికో మాట్లాడడానికి మైక్ ఇస్తున్నారు. నాకు కూడా ఇవ్వాలి..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః సభలో సభ్యులే మాట్లాడుతున్నారు. ఇక్కడ రెండు సబ్జక్ట్స్ ఉన్నాయి. మీకు క్లారిఫికేషన్స్‌లో మాట్లాడడానికి అవకాశం వస్తుంది. అప్పుడు మాట్లాడండి.

శ్రీ పి. గోవర్ధనరెడ్డిః నేను ఎక్కువ సమయాన్ని తీసుకోదలచుకోలేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నీటిపారుదలకి సంబంధించి నిర్మించబడింది. బచావత్ ట్రిబ్యునల్‌లో 13వ అధ్యాయంలోచాలా క్లియర్‌గా చెప్పారు. కృష్ణా నీటిని విద్యుదుత్పత్తికి సంబంధించి వాడకుండా విద్యుత్‌ని బొగ్గుతోకానీ, వేరే ఇతర మార్గాల ద్వారాకానీ ఉత్పత్తి చేయవచ్చు కాబట్టి నీటిని ఆ విధంగా వృ ధా చేయవద్దుఅని బచావత్ ట్రిబ్యునల్‌లో కూడా చెబుతున్నారు. నాగార్జున్‌సాగర్‌లో, శ్రీశైలంలో మినిమం డ్రా లెవెల్ మెయిన్‌టైన్ చేయడం చాలా అవసరం. ప్రభుత్వం క్రమశిక్షణ పాటించక గత మూడు, నాలుగు సంవత్సరాల నుండి నాగార్జునసాగర్ రైతులను తీవ్రమయిన ఇబ్బందులకు గురిచేస్తోంది. కాబట్టి విద్యుదుత్పత్తి చేయాలంటే ప్రాజెక్ట్ రిపోర్ట్ ప్రకారంగా టైల్‌బండ్స్‌ని కట్టమనండి, టర్‌బైన్స్ వినియోగించుకొని నాగార్జునసాగర్‌కి నీటిని పంపించమనండి. ప్రతిసారి పులిచింతల ప్రాజెక్ట్ విషయం మాట్లాడుతున్నారు. నేను దానికి వ్యతిరేకం కాదు. నీరు లేని దగ్గర పులిచింతల ప్రాజెక్ట్ కడతారా? అసలక్కడ నీరు ఎక్కడుంది? మునేరు పరీవాహక ప్రాంతం వద్ద సర్‌ప్లస్ వాటర్ ఉంది. ప్రతి సంవత్సరం వర్షాకాలంలోదాదాపు 50, 60 టియంసి నీరు సముద్రంలో వృధాగా పోతుంది. మునేరు ఎక్కడ కలుస్తుందో అక్కడ ప్రాజెక్ట్ కట్టమనండి. నీరు లేని చోట్ల ప్రాజెక్ట్ ఎలా కడతారు? పులిచింతల ప్రాజెక్ట్‌దగ్గర నీరు లేదు. కృష్ణా నీరే రావాలి. కృష్ణలో నీరు ఎక్కడుంది? నాగార్జున్‌సాగర్, శ్రీశైలం నిండడం లేదు కాబట్టి ఇటువంటి తప్పుడు ఆలోచనలు చేయవద్దని వారికి తమద్వారా తెలియచేస్తున్నాను. నాగార్జున్‌సాగర్ లెఫ్ట్ కెనాల్‌లో 9.4 టి.యం.సి. తెలంగాణా ప్రాంతాలకు రావాలి. కానీ రాలేదు.

ఆనాడు ఉన్న ప్రభుత్వాలన్నీ శ్రీశైలం లెఫ్ట్‌బ్యాంక్ కెనాల్ టన్నల్ ద్వారా నిర్మించాలని ఒక నిర్ణయం తీసుకున్నారు. కో ట్ల విజయభాస్కరరెడ్డిగారి ప్రభుత్వం ఉన్నప్పుడు గ్లోబల్ టెండర్స్ కాల్‌ఫర్ చేశారు. టన్నల్ నిర్మించాలని వృథాగా లిఫ్ట్ పెడితే లాభం లేదని ఎకరానికి రు.1000 ఖర్చుఅవుతుందని, అంతా వృథాఅని ఆ నాడు వారంతా ఆలోచన చేసి టన్నల్ నిర్మించాలని గ్లోబల్ టెండర్స్ కాల్‌ఫర్ చేస్తే, ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా ఉంది. 22 సంవత్సరాల నుండి ఒక్కచుక్క నీరు రాలేదు. ఏమయినా అంటే రు.550 కోట్లు ఖర్చు పెట్టామని అంటున్నారు. ఎటువంటి దానికి ఖర్చు పెట్టారు. ఇటువంటి తప్పుడు ఆలోచనలు ప్రభుత్వం మానుకొని టన్నల్‌ని వెంటనే ప్రారంభించాలి. ఈనాడు టెక్నాలజీ బాగా డెవలప్ అయింది. రెండు మూడు సంవత్సరాల్లో టన్నల్ పూర్తవుతుంది. సమయం వృథా చేయకుండా ఈ ప్రభుత్వం టన్నల్ మొదలుపెట్టి శ్రీశైలం లెఫ్ట్‌బ్యాంక్ కెనాల్‌ని టన్నల్ ద్వారా నిర్మించాలని కోరుతున్నాను.

జైహింద్, జై తెలంగాణా.

శ్రీ కె. శ్రీహరిః గత మూడు రోజులుగా కృష్ణా జలాలపైన సభ్యులు మాట్లాడుతున్నారు. వివిధ జిల్లాలకు, వివిధ ప్రాంతాలకు చెందినవారు దాదాపు 15 మంది గౌరవసభ్యులు ఈ చర్చలో పాల్గొన్నారు. కృష్ణా నదిపైన ఉన్న రిజర్వాయరులో ఏ మేరకు నీటి నిలువలు ఉన్నాయి, ఆ ఉన్న నీటి నిలువలను ఏ విధంగా ఉపయోగించుకోవాలనే విషయం మీద ప్రధానంగా చర్చకు అనుమతి ఇవ్వడం జరిగింది.

మ. 1.10

అయితే, చర్చ సందర్భంగా సభ్యులు చాలా విషయాలు ప్రస్తావించారు. కృష్ణానదితోబాటు మొత్తం ఇరిగేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పైన, రీజినల్ ఇంబ్యాలెన్‌సెస్ పైన, అవార్డులపైన, ట్రిబ్యూనల్‌పైన, ఓల్డ్ అగ్రిమెంట్స్‌పైన, ఇతర అంశాలపైన, సభలో మాట్లాడడం జరిగింది. కృష్ణానదికి సంబంధించినంత వరకు, కృష్ణా జలాల వినియోగానికి, అలకేషన్‌కి సంబందించిన విషయాలకు, మన ముందు ఉన్న అతి ప్రధానమైన డాక్యుమెంట్ బచావత్ అవార్డు. ఇది మన ముందున్న ప్రధానమైన డాక్యుమెంట్. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, 1969లో కృష్ణా వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబ్యూనల్ ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీ ఆర్.ఎస్. బచావత్‌ని ఛైర్మన్‌గా నియమించారు. 31.5.1976లో ట్రిబ్యునల్ అవార్డు గెజిట్ చేయడం జరిగింది. అప్పటి నుండి ఈ అవార్డు అమల్లోకి వచ్చిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆనాడు ప్రీ రైపేరియన్ స్టేట్స్ మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్ లకు అలకేషన్స్ స్పష్టంగా ఇచ్చారు. స్టేట్‌కి ' ఎన్ బ్లాక్ 'అలకేషన్ ఇచ్చారు. ఆ ఎన్ బ్లాక్ అలకేషన్‌లో కూడా ప్రాజెక్టు వైజ్ అలకేషన్ ఇచ్చారు. స్టేట్ గవర్నమెంట్స్‌కి ఆయా రాష్ట్రాలకు రీ అలకేషన్ చేసుకొనే ఫ్రీడం ఇచ్చారు. దాని ప్రకారం మన రాష్ట్రానికి 8వందల టిఎంసి 75శాతం డిపెండబిలిటీ పైన 2060 టిఎంసి నీటి లభ్యత కృష్ణా నదిలో ఉంటుందని భావించి 800 టిఎంసి నీటిని అలకేట్ చేశారు. 11 టిఎంసిలను రీ జనరేషన్ క్రింద యాడ్ చేశారు. 811 టిఎంసి నీటిని మనకు అలకేట్ చేయడం జరిగింది. ప్రాంతాల వారి అలకేషన్ చూస్తే, ఏఏ ప్రాంతాల్లో ఏ ఏ ప్రాజెక్టులు ఉన్నాయో వాటిని పరిగణలోకి తీసుకొని క్యాలుక్లేట్ చేస్తే, రీజియన్ వైజ్‌గా స్టేట్‌కి ఇచ్చిన ఎన్ బ్లాక్ అలకేషన్ క్యాలుక్లేట్ చేయడానికి అవకాశం ఉంటుంది. ప్రధానంగా 800 టిఎంసి ల అలకేషన్ స్టేట్ అలకేషన్‌లో ఉండగా, రాయలసీమ రీజియన్‌కి 122 టిఎంసిలు, ఆంధ్రా రీజియన్‌కి 300 టిఎంసిలు.........

(అంతరాయం )

అవార్డులో రాయలసీమకు ఇంత నీరు ఇవ్వాలని లేదు. రాయలసీమలో ఉన్న ప్రాజెక్టుల అలకేషన్ చూసుకొంటే, మనకు 122 టిఎంసిల నీరు వస్తుంది. 122 + 19 ఎస్ఆర్‌బిసి కలుపుకొంటే 141 టిఎంసిలు ఔతాయి. ఒరిజినల్‌గా 800 టిఎంసిలలో 122 ఇచ్చారు. ఆంధ్రా రీజియన్‌లో 377, తెలంగాణా రీజియన్‌లో 266 భీమ నీటిని కలిపితే 286 టిఎంసిలు ఔతాయి. వాస్తవంగా

అవార్డులో రీజియన్ వైజ్ అలకేషన్ లేదు. కానీ ప్రాజెక్టులు రీజయన్‌లో ఉన్న వాటి అలకేషన్ చూస్తే నేను చెప్పిన టోటలింగ్ వస్తుందని తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం కృష్ణానది పరిస్థితి గురించి ఆలోచించి చూస్తే, మన రాష్ట్రానికి సంబంధించి వర్షపాతం చాలా జిల్లాల్లో నార్మల్‌గా ఉంది. కొన్ని జిల్లాలో ఎక్సెస్ ఉంది. కొన్ని జిల్లాలో తక్కువగా ఉంది. వర్ష పాతానికి సంబంధించిన వివరాలను ఇంతకు ముందు ముఖ్యమంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో క్లియర్‌గా చెప్పడం జరిగింది. కృష్ణా క్యాచ్‌మెంట్ ఏరియా, కర్నాటకకు సంబంధించిన రెయిన్ ఫాల్ పర్టిక్యులర్స్ తీసుకొంటే, ఏ ఏ ప్రాంతాల్లో వర్షం పడినప్పుడు కృష్ణా నదిలోకి నీరు వస్తుందో ఆయా జిల్లాల రెయిన్ ఫాల్ ఈ సంవత్సరం అత్యల్పంగా ఉంది. కర్నాటకలో ఉన్న కృష్ణా క్యాచ్‌మెంట్ ఏరియాల్లో ఉన్న జిల్లాల లోని వర్షపాతం గురించి తెలియజేస్తాను. బగల్‌కోట్, బెల్గాం, బీజాపూర్, దార్వార్, గదర్, గుల్బర్గ ల్లో వర్షపాతం ఎక్కువగా పడితే మన రాష్ట్రంలో ని నదికి నీరు వచ్చేది. మన రాష్ట్రంలో నీరు వచ్చే ప్రాంతాలు ఏవైతే ఉన్నాయో, క్యాచ్‌మెంట్ ఏరియాల్లో, దాదాపు మైనస్ 25% నుండి మైనస్75% డెఫిసిట్ రెయిన్‌ఫాల్ కర్నాటకలో నమోదయింది. తక్కువ వర్షపాతము నమోదు అవడం వల్ల, కర్నాటక క్యాచ్‌మెంట్ ఏరియాల్లో వర్షాలు లేకపోవడం వల్ల, ఆశించిన మేరుకు కృష్ణా నదిలోకి ఇన్‌ఫ్లోస్ రాలేదని తెలియజేస్తున్నాను. ఆల్‌మట్టి , నారాయణపూర్‌లలోకిఏదైతే ఇన్‌ఫ్లో వచ్చిందో అది మహారాష్ట్రలో కురిసిన వర్షాల వల్ల వచ్చిందే తప్ప, కర్నాటకలో కురిసిన వర్షాల వల్ల మాత్రం కాదని తెలియజేస్తున్నాను. నేటికి (30.9.2003) ఆల్‌మట్టి లో 173 టిఎంసిల నీరు మాత్రమే వచ్చింది. ఈ వాటర్ ఇయర్, జూన్ ఒకటి నుండి 30 సెప్టెంబరు వరకు లెక్కిస్తే, ఇప్పటి వరకు ఆల్‌మట్టిలోకి 173 టిఎంసి.ల నీరు మాత్రమే వచ్చింది. వాస్తవంగా, ఇదే సీజన్‌లో గత సంవత్సరం 250 టిఎంసిల నీరు వచ్చింది. అంతకు ముందు సంవత్సరాల్లో నీరు ఎక్కువగా వచ్చింది. కృష్ణా క్యాచ్‌మెంట్ ఏరియాల్లో రెయిన్‌ఫాల్ పరిస్థితి చాలా లోయస్ట్‌గా ఉంది. ఈ పరిస్థితుల్లో మన ఇరిగేషన్ రిక్వయిర్‌మెంట్, డ్రింకింగ్ వాటర్ రిక్వయిర్‌మెంట్‌ని ఏ విధంగా ప్రొటెక్ట్ చేసుకోవాలా అని ఆలోచించాల్సిన వసరం ఉంది. జూన్ ఒకటి నుండి సెప్టెంబర్ 30 వరకు శ్రీశైలంలో 84టిఎంసిలు మాత్రమే వచ్చింది. ఈ రోజు ఇన్‌ఫ్లో కలుపుకొంటే దాదాపు 84 టిఎంసిల నీరు వచ్చింది. గతంలో ఇదే సీజన్‌లో 200, 350 టిఎంసిల నీరు వచ్చిన సందర్భాలు ఉన్నాయని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈ పరిస్థితుల్లో మన రాష్ట్రంలో మేజర్ ఇరిగేషన్ క్రింద ఆయకట్టు ఏ విధంగా వచ్చింది, ఏ రకమైన డెవలప్‌మెంట్ చేసుకొన్నామని ఆలోచిస్తే, కృష్ణా నదికి సంబంధించిన రిజర్వాయర్‌లో నీరు లేని పరిస్థితుల వల్ల, రాష్ట్ర ప్రభుత్వం, ఇరిగేషన్‌కి నీరు ఇచ్చే విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం వచ్చిందని గౌరవ సభ్యులకు తలెలియజేస్తున్నాను. ఈనాడు మనం ఎస్.ఆర్.ఎస్.పి. క్రింద గానీ, నిజాంసాగర్ క్రింద గానీ, గోదావరి డెల్టా, జూరాల, నాగార్జునసాగర్ లెఫ్ట్ మరియు రైట్ కెనాల్ క్రింద ఐ.డి., కృష్ణా డెల్టాలో కొంత మేరకు, హెచ్ ఎల్‌సి క్రింద 53వేల ఎకరాలు, ఎల్ఎల్‌సి క్రింద 37 వేల ఎకరాలు, వంశధార క్రింద ఒక లక్ష65వేల ఎకరాలు, తోటపల్లి నారాయణపూర్ క్రింద 40వేల ఎకరాలు, కొన్ని ప్రాజెక్టుల క్రింద ఉన్న సిస్టం ద్వారా మనం వాటర్ రిలీజ్ చేశామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అయితే, ఇరిగేషన్‌కి నీరు ఇవ్వడానికి రాష్ట్రంలో ఉన్న రిజర్వాయర్‌ల పరిస్థితిని, ప్రత్యేకంగా కృష్ణానదిలో ఉన్న ఇన్‌ఫ్లో గురించి అన్ని రాజకీయ పార్టీలకి వివరించి చెప్పి, వారి సూచనలను పరిగణలోకి తీసుకొని, ఇరిగేషన్‌కి కాక డ్రింకింగ్ వాటర్‌కి నీరు ఇవ్వడానికి ఆలోచించాము. ముఖ్యమంత్రి గారు సెప్టెంబరు 2న అఖిల పక్షసమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మన రాష్ట్రాలలో అన్ని రాజకీయపార్టీలు, ప్రధానంగా శాసనసభలో ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీలు హాజరయ్యాయి. చర్చల అనంతరం రెండు ప్రధానాంశాలపై ఏకాభిప్రాయం కుదిరింది. కృష్ణా నది త్రాగునీటి పై ఆధారపడిన పట్టణాలు, గ్రామాలు ఏవైతే ఉన్నాయో, వాటికి ప్రాధాన్యత నిచ్చే విధంగా వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా జాగ్రత్త పడడానికి వీలుగా, ఫస్ట్ ప్రియారిటీ క్రింద, ఇప్పుడున్న నీటి నిలువలో డ్రింకింగ్ వాటర్ కోసం ప్రిజర్వు చేసుకోవాలని చెప్పారు. మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం, కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాలు, ప్రధానంగా త్రాగునీటి నిమిత్తం కృష్ణా నదిపైన ఆధారపడ్డాయి. టెంపుల్ టౌన్ శ్రీశైలం కూడా కృష్ణా నదిపైనే ఆధారపడింది. వీటి అన్నిటి రిక్వయిర్‌మెంట్ ముందుగా ఉన్న నిల్వలో జూలై 2004 నాటికి డ్రింకింగ్ వాటర్ రిక్వయిర్‌మెంట్ మీట్ అయ్యే విధంగా మొత్తం ప్రిజర్వు చేసుకొని, ఆ తరువాత ఇరిగేషన్ గురించి ఆలోచించాలని అఖిలపక్షం సమావేశంలో హాజరైన సభ్యులు తెలియజేయడం జరిగింది. దానిప్రకార ంగా,

రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో 2004 నాటికి త్రాగునీటి అవసరాలను తీర్చాలంటే 50 టిఎంసిల నీటి అవసరం అవుతాయని చెప్పారు. ఆ 50 టిఎంసిల నీటిని ప్రిజర్వు చేస్తున్నామని స్పష్టంగా చెప్పడం జరిగింది. ఆ తరువాత అప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం మన రాష్ట్రంలో నెలకొని ఉన్న వాతావరణ పరిస్థితులను, వర్షాభావ పరిస్థితులను వివరించి చెప్పి, అంతకు ముందే రైతాంగానికి విజ్ఞప్తి చేయడం జరిగింది.

మ. 1.20

ఇన్‌ఫ్లోస్ తక్కువగా ఉన్నాయి. రిజర్వాయరులో వాటర్ లేదు. నేను ఆగస్టు మాసంలో రైతులందరికీ వీలు అయితే ఇరిగేటెడ్ డ్రై కు వెళ్లాలని చాలా స్పష్టంగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఆ విషయం చెప్పిన తర్వాత కృష్ణా డెల్టాలో అక్కడ ఐ డి క్రాప్స్ వేసుకునేందుకు వీలు కాదని నాగార్జున సాగర్ ప్రక్కన , బ్యారేజ్ మధ్యన , ప్రక్కన ఇంటర్మిటెంట్ క్యాచ్‌మెంట్‌లో వర్షాలు ఏవైతే వచ్చాయో వాటి ఆధారంతో వాళ్లు ట్రాన్స్‌ప్లాంటేషన్ కు వెళ్లారు. ఈ విషయాన్ని సమావేశం దృష్టికి తెచ్చిన వాళ్లు అంతా కూడా కృష్ణా డెల్టాలోని స్టాండింగ్ క్రాప్‌ను కాపాడాలని రెండవ ప్రయారిటీగా చెప్పడం జరిగింది. ఫస్ట్ ప్రయారిటీ డ్రింకింగ్ వాటర్‌కు, సెకండ్ ప్రయారిటీ కృష్ణా డెల్టాలో ఉన్న క్రాప్స్‌ను కాపాడటానికి జాగ్రత్తలు తీసుకోవలసిందిగా ఆ రోజు అఖిల భారత సమావేశంలో ఒక అభిప్రాయానికి రావడం జరిగిందని నేను తెలియజేస్తున్నాను. ఆ రోజు అఖిల పక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు ఈ నాడు డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించిన రిక్వైర్‌మెంట్‌ను ప్రిజర్వ్ చేస్తున్న కృష్ణా డెల్టా క్రాప్స్‌ను ప్రొటెక్ట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఆ మేరకు వాటర్ రిలీజ్ చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

కృష్ణా డెల్టాకు సంబంధించి ఇప్పటి వరకు దాదాపు 30 టిఎమ్‌సిల నీటిని వాడటం జరిగింది. 30 టిఎమ్‌సిల నీటిలో ఇంటర్మిటెంట్ క్యాచ్‌మెంట్ దాదాపు 21.5 టిఎమ్‌సిల నీరు వచ్చింది. నాగార్జున సాగర్ నుంచి ఇప్పటి వరకు 8.5 టిఎమ్‌సిలు మాత్రమే సప్లిమెంట్ చేయడం జరిగిందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. మిగతా విషయాలకు వచ్చినపుడు ఎమ్‌డిల్ మీరు మెయింటెయిన్ చేయడం లేదని మీరు ఎప్పటికప్పుడు ప్రాజెక్టును డిప్లీట్ చేస్తున్నారని అంటున్నారు. అది వాస్తవం . వాస్తవంగా జిఓ 69 ప్రకారం అక్కడ శ్రీశైలంలో, నాగార్జున్ సాగర్ వద్ద 834 ఎఫ్‌ఆర్‌ఎల్, ఇక్కడ 510 ఎఫ్‌ఆర్‌ఎల్ మెయింటెయిన్ చేయవలసి ఉంది . కానీ గత సంవత్సరం తీవ్ర దుర్భిక్ష పరిస్థితుల వల్ల మనకు వేసవిలో మంచి నీటి ఒత్తిడి రావడం వల్ల మనం ఎమ్‌డిడిఎల్ రిజర్వాయరు లెవెల్‌ను డిప్లీట్ చేసి మంచి నీరు ఇవ్వవలసిన పరిస్థితి వచ్చింది. చాలా మంది శాసన సభ్యులకు ఈ విషయం తెలుసు. జూన్, జులై మాసాలలో త్రాగు నీటి కొరకు మనం వాటర్ రిలీజ్ చేసిన సంఘటనలు ఉన్నాయని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అయితే జిఓ 69 లో చాలా స్పష్టంగా త్రాగు నీటి కోసం ఎమ్‌డిడిఎల్ మెయింటెయిన్ చేయవలసిన అవసరం లేదని , బిలో ఎమ్‌డిడిఎల్ వాటర్ డ్రా చేయవచ్చునని ఉంది. కాబట్టి మేము ఆ విధంగా చేయడం జరిగింది. అయితే ఎమ్‌డిడిఎల్ మెయింటెయిన్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. కానీ ఇలాంటి వర్షాభావ పరిస్థితులలో కృష్ణా నదిలో పూర్ ఇన్‌ఫ్లోస్ ఉన్నపుడు , డ్రింకింగ్ వాటర్ రిక్వైర్‌మెంట్స్‌ను మీట్ కావడానికి తప్పనిసరిగా ఈ విధంగా రిజర్వాయరు లెవెల్స్‌ను డిప్లీట్ చేయవలసి వస్తుందని తెలియజేస్తున్నాను.

ఈ నాడు 8.5 టిఎమ్‌సి లకు ఒక వైపు, కృష్ణా డెల్టాలో స్టాండింగ్ క్రాప్‌ను ప్రొటెక్ట్ చేయడానికి నీటిని సప్లిమెంట్ చేసి దాదాపు 3.8 టిఎమ్‌సి వాటర్‌ను నాగార్జున సాగర్ రైట్ కెనాల్ ద్వారా గుంటూరు, ప్రకాశం జిల్లాలలోని పట్టణాలకు త్రాగు నీటిని వదలడం జరిగింది. ప్రధానంగా ఒంగోలు టౌన్, చిలకలూరిపేట, సత్తెనపల్లి, వినుకొండ, అద్దంకి బ్రాంచ్ కెనాల్ కింద ఉన్న ఇతర పట్టణాలకు, గ్రామాలకు దాదాపుగా ఒక 3.8 టిఎమ్‌సిల నీటిని నాగార్జున సాగర్ రైట్ కెనాల్ ద్వారా డ్రింగింక్ వాటర్ వదలడం జరిగిందని తెలియజేస్తున్నాను.

ప్రధానంగా నల్గొండ జిల్లాకు సంబంధించి డ్రింకింగ్ వాటర్ రిక్వైర్‌మెంట్స్ ఉన్నాయి. వారికి నీళ్లు కావాలని డిడిఆర్‌సి లో ఒక తీర్మానం చేశామని నిన్ననే ఆ జిల్లా కలెక్టరుగారు ఒక రిపోర్టును మాకు పంపించడం జరిగింది. ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ఫస్ట్ ప్రయారిటీ డ్రింకింగ్ వాటర్‌కు ఇవ్వడం జరుగుతుంది. దానికి సంబంధించిన డిమాండు ఏ ప్రాంతం నుంచి వచ్చినా నీరు ఇవ్వడం జరుగుతుందనీ, ప్రాంతీయ భేదాలు, వివక్షతలు లేవని, తప్పకుండా నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ నుంచి త్రాగు నీటి అవసరాల మేరకు వారికి నీరు ఇవ్వడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈ నాడు నాగార్జున్ సాగర్ లెఫ్ట్ కెనాల్ డెల్టా ప్రాంతంలో కూడా కొన్ని స్టాండింగ్ క్రాప్స్ ఉన్నాయి. వాటిని ప్రొటెక్ట్ చేయవలసిందిగా మాకు నిన్న ఒక డిమాండు వచ్చింది. నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్‌పై ఆధారపడిన డ్రింకింగ్ వాటర్ రిక్వైర్‌మెంట్‌ను తప్పకుండా మీట్ చేస్తాము. అలాగే స్టాండింగ్ క్రాప్‌ను పరిశీలిస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

వాస్తవంగా ఈ నాడు కృష్ణా నదిలో నీటికి సంబంధించి చర్చ జరుగుతోంది. ఆ నదిలో నీరు లేకపోవడంతో ప్రస్తుత పరిస్థితులలో రాష్ట్ర ప్రజలు, రైతులు అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తున్నది. దానితో వివిధ ప్రాంతాలలో ఆందోళనలు జరుగుతున్నాయి. ఆ విషయమై నేను ఎవరినీ తప్పు పట్టడం లేదు. ఏ జిల్లాకు , ఏ ప్రాంతానికి సంబంధించిన శాసన సభ్యులకు ఆయా జిల్లాలపై, ప్రాంతాలపై ఇంట్రెస్ట్ ఉండటం సహజం. కాబట్టి ఈ రాష్ట్రంలోని రాజకీయ పార్టీలకు నేను తెలియజేసేది, ఈ విషయంలో మంచి దూరదృష్టితో ఒక ఖచ్చితమైన అభిప్రాయానికి మన మంతా రావలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతి విషయంలో తప్పకుండా ఒక విధానం ఉంటుంది. ఆ విధంగా చేయవలసిన అవసరం ఉంది.

దురదృష్టవశాత్తు ఈ నాడు ఉన్న పరిస్థితులలో మీతో నేను ఒక విషయమై విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక సందర్భంలో ఇక్కడ చర్చ చేయడం జరిగింది. ఆ చర్చలో ప్రధానంగా ఆల్‌మట్టి డ్యాం హైట్ పెంచాలని, ఆ విధంగా పెంచి మహబూబ్‌నగర్ జిల్లాకు గ్రావిటీ ద్వారా సాగు నీరు ఇవ్వాలన్న ఒక ప్రతిపాదన వచ్చింది. మహబూబ్ నగర్ జిల్లా వెనుకబడిన జిల్లా . ఆ జిల్లాకు సాగు నీటిని ఇచ్చేందుకు ఎవరికీ ఎటువంటి అభ్యంతరం లేదు. సాగు నీటి ప్రాజెక్టులు కూడా చేపట్టాలి. తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పుడిప్పుడు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికిగాను ప్రయత్నాలు చేస్తున్నాము. ఆ జిల్లాను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. దయచేసి అందరూ రాజకీయాలకు అతీతంగా, ప్రాంతీయ అభిమానాలకు అతీతంగా ఆలోచించవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

ఆల్‌మట్టి డ్యాం హైట్‌ను పెంచడం వల్ల ఏ విధమైన ఇబ్బందులు కలుగుతాయో ఒకసారి మనం ఆలోచించవలసి ఉంది. నేను మరొకసారి ఈ విషయమై తెలియజేస్తాను. ఎందుకంటే ప్రతిసారీ ఆల్‌మట్టి హైట్‌ను పెంచండి అని, మహబూబ్ నగర్ జిల్లాకు గ్రావిటీ ద్వారా సాగునీరు ఇవ్వవలసిందని సభ్యులు కొందరు ఒక ప్రతిపాదన ఇక్కడ తీసుకువస్తున్నారు. అది సాధ్యం అవుతుందని చాలా మంది అనుకుంటున్నారు. కాని దాని వలన చాలా ఇబ్బందులు ఉన్నాయి.

ఆల్‌మట్టి డ్యాం హైట్ 519.6 మీటర్లు ఉన్నప్పుడు ఆల్‌మట్టి ఇంపాక్ట్ ఏ విధంగా ఉంటుందన్న విషయమై మన రాష్ట్రంలో సుభాస్ చంద్ర అనే ఒక రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ స్టడీ చేయడం జరిగింది. ఆయన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి హైడ్రాలజీకి సంబంధించిన అడ్వయిజర్. వారు ఆల్‌మట్టి 519.6 మీటర్ల హైట్ ఉన్నట్లైతే దానివల్ల మనకు రాబోయే పరిణామాల గురించి ఆలోచించి, రెండు విషయాలను మనకు తెలియజేశారు. అవి ఆల్‌మట్టి డ్యాం 519.6 మీటర్ల హైట్ ఉన్నట్లయితే కర్ణాటకలో 90 శాతం డిపెండబిలిటీ కలుగుతుందని, వారు ఇరిగేషన్‌కు 90 శాతం నీటిని ఉపయోగించుకోగలుగుతారు. 128 టిఎమ్‌సిల

నీటిని స్టోరేజ్ రావడం వల్లనూ, ఇంకా నారాయణపూర్ స్టోరేజ్ కలుపు కుంటే , దాని ప్రకారం దాదాపు 170 టిఎమ్‌సిల వరకు నీరు ఉంటే, వాళ్లు 250 టిఎమ్‌సిల వరకు నీటిని వాడుకునే అవకాశం ఉంది. ఆ విధంగా వారికి 90 శాతం డిపెండబిలిటీ ఉంటుంది. దానితో వారు ఫస్ట్, సెకండ్ క్రాప్స్ పండించుకుంటారు. కాకపోతే ఆంధ్ర ప్రదేశ్ ప్రాజెక్టులకు సంబంధించినంత వరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రాజెక్టుల కింద గల ఆయకట్టుకు సంబంధించి 75 శాతం డిపెండబిలిటి కూడా ఉండదు. 50 శాతం మాత్రమే చేసుకోవలసి ఉందని, ఒక క్రాప్ పండించుకునే అవకాశాలు మాత్రమే మనకు ఉంటాయి. ఈ విధంగా ఆల్‌మట్టి ఇంపాక్ట్ ఆంధ్ర ప్రదేశ్ పైన ఉంటుందని ఆయన తెలిపారు.

ఆల్‌మట్టి 519.6 మీటర్స్ ఎత్తుకే మనకు ఈ విధమైన పరిణామాలు ఉంటాయని చాలా స్పష్టంగా ఆయన రిపోర్టు ఇచ్చారు. అలాంటపుడు 519.6 మీటర్స్ నుంచి ఆ ప్రాజెక్ట్ ఎత్తును 524 మీటర్స్‌కు పెంచినట్లయితే వారు 228 టిఎమ్‌సిల నీటిని నిలువ చేసుకునే అవకాశాలు పొందుతారు. ఆ విషయాన్ని ఆలోచించి రాష్ట్ర ప్రభుత్వం 1996 సంవత్సరం నుంచి కూడా ఆల్‌మట్టి హైట్‌ను పెంచటాన్ని వ్యతిరేకిస్తున్నదనే విషయాన్ని తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. అంతకు ముందు నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్ ఉన్నపుడు, దేవెగౌడ ప్రధాన మంత్రిగా ఉన్నపుడు మన రాష్ట్ర అభ్యంతరాలను దృష్టిలో పెట్టుకుని ఆ నాడు ఉన్న కేంద్ర ప్రభుత్వం నాలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రులతో ఒక స్టీరింగ్ కమిటీని వేయడం జరిగింది. దానికి జ్యోతిబసు గారు ఛైర్మన్‌గా ఉన్నారు. ఆ నలుగురు ముఖ్యమంత్రుల కమిటీ ఏడుగురు నిపుణులను వారి స్టీరింగ్ కమిటీలో పెట్టుకున్నారు. వారంతా టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్, ఇంజినీర్స్. వారిని వాళ్ల కమిటీలో తీసుకుని వారితో ఈ ప్రాజెక్టులను తనిఖీ చేయించి, ఒక రిపోర్టును తయారు చేయించి దానిని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించారు. ఆ రిపోర్టులో ఎట్టి పరిస్థితులలోనూ ఆల్‌మట్టి హైట్ ను 524 మీటర్స్ లెవెల్‌కు పెంచకూడదని, 519.6 మీటర్ల హైట్‌కు మాత్రమే కన్‌ఫైన్ అయి ఉండాలని చెప్పారు. 224 మీటర్స్ హైట్‌కు పెంచినట్లయితే ఆంధ్ర ప్రదేశ్ లోని ఆయకట్టు రైతాంగం అంతా తీవ్రంగా నష్టపోతారని, అందువల్ల ఎట్టి పరిస్థితులలోనూ ఆల్‌మట్టి ఎత్తును పెంచకూడదని చెప్పడం జరిగింది. ఈ స్టీరింగ్ కమిటీ రిపోర్టును కూడా ఒక రెకమెండేషన్‌గా సుప్రీం కోర్టు తీసుకుని తన ఫైనల్ జడ్జిమెంట్‌లో చాలా స్పష్టంగా చెప్పింది. ఆ విధంగా ఆల్‌మట్టి సైజు 519.6 మీటర్స్ మాత్రమే కన్‌ఫైన్ అయి ఉండాలని సుప్రీం కోర్ట్ తన జడ్జిమెంట్‌లో పేర్కొంది. కాబట్టి ఈ విషయాన్ని ఒకసారి ఆలోచించాల్సి ఉంది. ఆల్‌మట్టి హైట్ 524 మీటర్స్‌కు పెంచడానికి మనం అవకాశం ఇచ్చినట్లయితే వారు 228 టిఎమ్‌సిల నీరు నిలువ చేసుకునే అవకాశం ఉంది. 100 టిఎమ్‌సిల నీరు వారు అదనంగా స్టోరేజ్ చేసుకునే అవకాశం ఉంది. ఈ 225 టిఎమ్‌సి మరియు అక్కడ నారాయణపూర్ కింద 38 టిఎమ్‌సిల నీటిని కలిపి దాదాపు వారు 256 నుంచి 260 టిఎమ్‌సిల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుంది. వారికి స్టోరేజ్ కెపాసిటీ 260 టిఎమ్‌సిలు ఉన్నపుడు, వారు దాదాపు 400 టిఎమ్‌సిల నీటిని ఉపయోగించుకునే అవకాశం ఉంది. అంటే ఒకటిన్నర రెట్లు ఉపయోగించుకునే అవకాశం ఉంది. కాబట్టి ఆల్‌మట్టి, నారాయణపూర్ టాంపరింగ్ ను కలిపి , put together ఆ టోటల్ అప్పర్ కృష్ణా ప్రాజెక్టుకు సంబంధించి కాంప్లెక్స్‌లో 3 ప్రాజెక్టులు ఉన్నాయి.

మ.1.30

అధ్యక్షా, ఈ మూడు ప్రాజెక్ట్సు కలిపి 400 టిఎంసి నీరు ఉపయోగించుకొనే అవకాశం ఉంటుంది. 400 టిఎంసిలు కర్నాటకలోనే ఉపయోగించుకొనే పరిస్థితి వస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రాజెక్ట్సు అన్ని ఒట్టి పోతాయి. ఇక్కడ మనం రకాలైన ఆంధోళన చేసుకుంటున్నాము. అనేక రకాలైన జగడాలు చేసుకుంటున్నాము. ప్రాంతానికి ఒక రకంగా మాట్లాడుకుంటున్నాము. జిల్లాకు ఒక రకంగా మాట్లాడుకుంటున్నాము. అసలు ఆల్ మట్టీ ఎత్తు 524 మీటర్లకు పెంచినట్లయితే 400 టిఎంసి నీటిని కర్నాటక వాడుకొనే విధంగా మనం అవకాశం కల్పించినట్లయితే ఎట్టి పరిస్థితుల్లో కూడా మన ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి న్యాయం చేసిన వాళ్లం కాదు అని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. రాజకీయాలకు అతీతంగా ప్రాంతాలకు అతీతంగా ఆల్‌మట్టి హైట్ పెంచవద్దు అనే విషయం పైన మనలో ఏకాభిప్రాయం ఉండవలసిన అవసరం వుంది. అలాకాకుండా రాజకీయాల కొరకు రాష్ట్రాన్ని

తాకట్టు పెట్టే ప్రయత్నం ఎవరు చేసినా దయచేసి తెలివిగల వారు, విజ్ఞులు,రాజకీయాలకు అతీతంగా ముందుకువచ్చి దీనిని కాపాడుకోవలసిన అవసరం వుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఏదో ఒక సమాన్యమైన విషయంగా తీసుకుంటున్నారు. అనవసరమైన ఆర్గ్యుమెంట్సును మనం రోజు బలం చేకూర్చే ప్రయత్నం చేస్తున్నాము. బేస్‌లేని ఆర్గ్యుమెంటుకి బలంచేకూర్చే ప్రయత్నం చేస్తున్నాము. మన రాష్ట్రానికి అన్యాయం జరిగే ఆర్గ్యుమెంటుకు బలం చేకూర్చే ఎవరు కూడా దానిన డిఫర్ కావడానికి ప్రయత్నం చేయడం లేదు. కాంగ్రేస్ పార్టీ, భారతీయ జనతాపార్టీ, సిపిఎం , తెలంగాణా రాష్ట్ర సమితి, ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విషయంలో విజ్ఞతతో వ్యవహరించండి, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడండి రాజకీయలు చేయవద్దు ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం)

వాళ్లు చేస్తున్న ఆర్గ్యుమెంట్సుని అపోజ్ చేయవలసిన అవసరం కూడా వుంది. అది మనం శాసన సభలో అపోజ్ చేయడం లేదు సైలంట్‌గా వుంటున్నాము. అంటే అర్థం ఏమిటి? సిఎల్‌పి లీడర్‌గారు మాట్లాడినప్పుడు, బిజెఎల్‌పి లీడరుగారు మాట్లాడినప్పుడు కాని చాలా స్పష్టంగా దానిని వ్యతిరేకించవలసిన అవసరం వుందని చెబుతున్నాను. But they did not oppose it.

డా . కె. హరిబాబు: అధ్యక్షా, ఆల్‌మట్టి డ్యామ్ పెంచాలన్న వాదనను టిఆర్‌ఎస్ అధ్యక్షులు చంద్రశేఖరరావుగారు తీసుకొచ్చారు. అది నేను మాట్లాడిన తరువాత వచ్చిన వాదన, నా ముందే మాట్లాడి వుంటే నేను తప్పకుండా ఖండించే ఉండే వాడిని, అందుకని నేను మాట్లాడినప్పుడు నాకు అవకాశం రాలేదు. కాబట్టి మా పార్టీ తరపున నిన్న దానిని ఖండించడం జరిగింది. నిన్న హిందులో మొదటి పేజీలో మా యొక్క వాదనను వినిపించాము. ఆల్‌మట్టి ఎత్తు పెంచడంవల్ల ఆంధ్రప్రదేశ్ రైతులకు ఏవిధమైన ప్రయోజనం జరగదు. ఆ వాదన ఇబ్బందికరమైన వాదన. ఆ విధమైన వాదన ద్వారా మన రాష్ట్రానికి నష్టం జరుగుతుంది. ఆ వాదనతో మేము ఏకీభవించలేదు.

డా. ఎం .వి.మైసూరారెడ్డి: అధ్యక్షా, మేము ఆల్‌మట్టి ఎత్తు పెంచమనలేదు. కాని ఇప్పటికైతే 519 మీటర్లు ఉన్నది మేము 515 మీటర్లు ఉండాలని మేము కోరుకుంటున్నాము. కాబట్టి మేము అపోజ్ చేయలేదని మీరు అనుకోవలసిన అవసరం లేదు. ప్రతి దానికి కష్టం అయితే మీరందరు ఉండండి, సుఖమైతే మేము భోజనం చేస్తాము ఇదే అర్థం వచ్చే విధంగా వుంది. ప్రభుత్వం నిర్ద్వంద్వగా ప్రకటించాము. ప్రభుత్వం చెప్పినప్పుడు మేము ఎవరైనా అపోజ్ చేస్తే దానికి మీరు అడిగితే అర్థం వుంది కాని ఎవరో అరుస్తుంటే వెనుక ప్రతి ఒక్కరు మాట్లాడడం వల్ల అర్థం లేదండి.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, మైసూరారెడ్డిగారు కష్ట సుఖాల గురించి మాట్లాడుతున్నారు. సుఖంగా వుంటేనేమో రాజశేఖరరెడ్డిగారు సమాధానం చెబుతున్నారు. కష్టంగా వుంటేనేమో సురేష్‌రెడ్డిగారు, మైసూరారెడ్డిగారు సమాధానం చెబుతున్నారు. ( సభలో నవ్వులు)

డా. కె.లక్ష్మణ్: అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడినప్పుడు బిజెపి వారి స్టాండ్ గురించి ప్రస్తావించారు. ఈ రోజు హరిబాబు గారు ఈ హౌస్‌లో క్లారిఫై చేశారు. అంతకు ముందు రోజు నేను మా స్టేట్ వైస్ ప్రెసిడెంటు కూడా స్పష్టంగా ఆల్‌మట్టి డ్యామ్ 519 మీటర్ల నుంచి 524 మీటర్లకు పెంచినట్లయితే దాని పరిణామాలు ఏ విధంగా వుంటాయో రాష్ట్ర ఏ విధంగా నష్టపోతుందో స్పష్టం చేయడం జరిగింది. అయితే మంత్రిగారు ఇంకొకటి స్పష్టత చేయవలసిన అవసరం వుంది. ఒక వైపు కొన్ని జిల్లాల ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి. 524 మీటర్లకు పెంచినట్లయితే మహబూబునగర్ జిల్లాకు గ్రావిటి ద్వారా

నీరు వస్తుందని విషయాన్ని నమ్మబలికే రీతిలో ఏ పార్టీ అయితే ప్రయత్నం చేస్తుందో అది వాస్తవం కాదు. వాస్తవ విరుద్ధం విషయాలు ప్రభుత్వం ఆ స్పష్టత ఇవ్వలేకపోతావుంది అక్కడ ఉన్న జిల్లా ప్రజలలో అపోహలు కల్గుతున్నాయి. రాష్ట్ర ప్రయోజనాలు ఉన్నప్పటికి కూడా మా జిల్లా వరకు వచేచ సరికి మాకు లాభం చేకూరుతుంది భావన ఆ ప్రజలలో కల్గుతుంది. ఆ విధంగా జిల్లా ప్రజలు అపోహలో పడి వారు ఈ అంశాన్ని లేవనెత్తుతున్నారో వారు వారి జిల్లా ప్రజలను నమ్మించే రీతిలో ఆ పార్టీ అక్కడ వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టత రావలసిన అవసరం వుంది. 524 మీటర్లకు పెంచినట్లయితే రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు, మహబూబ్‌నగర్ జిల్లా ప్రాంత ప్రజల ఏ మాత్రం ప్రయోజనం చేకూరదు, గ్రావిటి ద్వారా వచ్చే అవకాశం ఏమి లే దు. ఆ విధంగా కర్నాటక ప్రభుత్వం రిజర్వాయర్‌ల్లో నీరు నిల్వ చేసుకుంటునే తద్వారా మనకు వదిలే అవకాశం లేదని చెప్పి వాదన స్పష్టత కొరపడుతుందన్న ప్రభుత్వం ఖచ్చితంగా చెప్పవలసిన అవసరం వుంది . ఆ ప్రాంతలో ఉండే ప్రజల అపోహలను కూడా తొలగించవలసిన బాధ్యత కూడా ఈ ప్రభుత్వం మీద ఉందని మీ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

డా.ఎన్.జనార్దనరెడ్డి: అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు ఎవరు కూడా ఈ అపోహలేదు. కల్వకుర్తి లిఫ్టు ఇరిగేషన్ మనం శాంక్షన్ చేసి టెండర్సు పిల్చాము. దీనిని ఏ విధంగా ప్రజలను మోసం చేసే ప్రయత్నం లేదు. ఇవాళ ఆల్‌మట్టి ఎత్తు పెంచి గ్రావిటి మీద వస్తుంది . ఏ విధంగా లిఫ్టు ఇరిగేషన్ పాజబుల్టిస్ ఉన్నాయి అని చప్పే ఒక వితండ వాదనతో వాళ్లుఏ విధంగా ప్రచారం చేశారు కాని వారు ప్రజలను నమ్మడం లేదు. విశ్వసించడం లేదు నేను క్లారిఫై చేస్తున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, కడియం శ్రీహరి మాట్లాడినపుపడు 260 టిఎంసిల కెపాసిటి ప్రాజెక్టు వాళ్లు నిర్మించుకుంటే అంటే 524 మీటర్సు నిర్మించుకొంటే స్టోరేజీ కెపాసిటి ఇంత ఉంటే అంటే 1 బీ టైమ్సు 400 టిఎంసి వాడుకోడానికి అవకాశం వుంటుంది అనే విషయం చెప్పడం జరిగింది. నా ఆర్గ్యుమెంటు కాదు సుమా చంద్రశేఖరరావుగారి ఆర్గ్యుమెంటు ఏమంటే అక్కడ స్టోరేజీ కెపాసిటి పెట్టుకొని గ్రావిటీ ద్వారా కెనాల్సు తెచ్చుకొంటే కాస్టు తగ్గుతుంది. లిఫ్టుకి భీముకు అయితే కాస్టు ఎక్కువ వుంటుందని ఆ పద్ధతిలో ఆయన చెబుతున్నారు. కాని మన ప్రాక్టికల్ ఎక్స్‌పీరియన్సు ఏమంటే తుంగభద్ర ప్రాజెక్టు మనకు స్టాడింగ్ ఎగ్జాంపుల్. తుంగభద్ర ప్రాజెక్టులో కర్నాటక స్టేట్‌లో కొంత టెరిటరీలో మనకు నీరు రావలసివచ్చినపుడు మన న్యాయమైన హక్కులను చాలా అన్యాయంగా నీరుగారుస్తున్న విషయాన్ని మనం అందరికి చెప్పగల్గుతాము. మీరు చెప్పిన దాంట్లో ఈ పాయింట్ కూడా కొంచెము గట్టిగా చెబితే బాగుంటుంది. ఇంకా టెరిటరీ మనకు రావలసిన నీరు వస్తే వుంటే అంత అన్యాయంగా మనయొక్క హక్కులను హరించబడతాయని తుంగభద్రనే పెద్ద ఎగ్జాంపుల్. తమిళనాడుకు కావేరి లాంటి ఎగ్జాంపుల్సు ఉన్నాయి కాబట్టి ఇటువంటి ఎగ్జాంపుల్సు మన కళ్ల ముందు ఉన్నాయి. మన రాష్ట్రానికి సంబంధించి మనకు ఉన్న హక్కులను మనం సక్రమంగా ప్రక్క జిల్లాలకో లేకపోతే ప్రక్క వాళ్లకు ఇచ్చి దాంట్లో ఎంతో ఇబ్బంది పడుతున్నాము. ఇతర రాష్ట్రాలకు సంబంధించి వాళ్లు మనకు ఇవ్వడం అంటే చాలా ఇబ్బందికర పరిస్థితి చెబితే బాగుంటుంది.
మ.1.40

శ్రీ కడియం శ్రీహరిః కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ, బిజెఎల్‌పి చాలా స్పష్టంగా వారి స్టాండ్‌ను తెలియ చేసినందుకు రాష్ట్ర రైతాంగం తరపున ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను.

శ్రీ పి.గోవర్థన్ రెడ్డిః అధ్యక్షా, నా పేరు మెన్షన్ చేశారు. నేనెక్కడా తప్పు మాట్లాడలేదు.

(అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరిః నేను వారి పేరు ఎక్కడా చెప్పలేదు. ఆల్‌మట్టి విషయంలో రాజశేఖర్ రెడ్డిగారు చెప్పిన విషయాన్ని కూడా తప్పకుండా ప్రభుత్వం దృష్టిలో ఉంది. ఆలోచిస్తుంది. ఈనాడు 225 టిఎమ్‌సిల నీటిని ఆల్‌మట్టి ఎత్తు 524 వరకు పెంచితే నారాయణపూర్‌లో దాదాపు 38 టిఎమ్‌సిలు, దీనికి 1 1/2టైమ్స్ కలిపితే యుటిలైజేషన్ కలుపుకుంటే 400 టిఎమ్‌సిల నీటిని వాడుకునే అవకాశం ఉంది. ఒరిజినల్‌గా అప్పర్ కృష్ణా ప్రాజెక్టును కాంటెప్లేట్ చేసినప్పుడు 25 లక్షల ఎకరాలను ఇరిగేషన్ చేయాలని ప్లాన్ చేశారు. This everybody should keep in mind. కెనాల్స్ డిజైనింగ్ కెపాసిటి, కెనాల్స్ యొక్క డిస్టెన్స్‌ను, అప్పర్ కృష్ణ ప్రాజెక్ట్ క్రింద ఆల్‌మట్టి క్రింద ఇప్పుడు వస్తున్న దాదాపు పదహారు షుగర్ ఫ్యాక్టరీల విషయాన్ని కూడా మొత్తం 400 టిఎమ్‌సిలను దృష్టిలో పెట్టుకొని చేసినవే. ఈ వాటర్ అంతా అక్కడే వాడుకుంటారు తప్ప ఇక్కడ టోటల్ ఆయకట్టు డెవలప్ కాలేదు. కాబట్టి రీజనరేషన్ కాని, పవర్ జనరేషన్ కాని మనకు వస్తుంది. టోటల్ ఆయకట్టు డెవలప్ అయిన తరువాత ఈ వాటర్ వచ్చే పరిస్థితి లేదు. గ్రావిటీ ద్వారా మహబూబ్‌నగర్‌కు నీరు వచ్చే అవకాశం లేదు. ఆ ప్రతిపాదన మనకు ఉపయోగకరం కాదు. దాని వల్ల రాష్ట్ర ప్రయోజనాలకు చాలా నష్టం జరుగుతుందని తెలియచేస్తున్నాను. ఈ రోజు తెలుగు గంగ గురించి చిన్నారెడ్డిగారు మాట్లాడారు. తెలుగు గంగ ద్వారా ఎలకేషన్ తక్కువగా ఉంది. ఎలకేషన్ సర్‌ప్లస్ వాటర్స్ మీద ఆధారపడి ఉంది. మీరు పెద్ద పెద్ద రిజర్వాయర్సు గురించి చెబుతున్నారు. కృష్ణ బేసిన్ నుంచి పెన్నా బేసిన్‌కు తీసుకువెళ్లారనే ప్రయత్నం చేస్తున్నారనే విషయాన్ని వారు మాట్లాడారు. వాస్తవంగా తెలుగు గంగ ప్రాజెక్టు గాని ఎస్ఎల్‌బిసి కాని అంతకు ముందు, కర్నాటక ఐదు ప్రాజెక్ట్సు పైన అభ్యంతరం పెట్టింది. ఎస్ఆర్‌బిసి, భీమా, పులిచింతల, ఎస్ఎల్‌బిసి తెలుగు గంగ ప్రాజెక్టు . మనం కృష్ణా డెల్టా మోడర్నైజేషన్ ద్వారా కెసి కెనాల్ మోడర్నైజేషన్ ద్వారా మనం కొంత వాటర్ సేవింగ్స్ చూపించుకొని భీమాకు, పులిచింతలకు ఎస్ఆర్‌బిసికి, సిడబ్ల్యుసి నుండి క్లియరెన్స్ తీసుకున్నాము. ఆ తరువాత తెలుగుగంగ పైన, ఎస్ఆర్‌బిసి పైన దృష్టి పెట్టారు. దాని ప్రకారం వారు లేటెస్టుగా సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఆంధ్ర ప్రదేశ్ వారు సెర్‌ప్లస్ వాటర్ పైన ఆధారపడి పెద్ద ప్రాజెక్ట్సు కడుతున్నారని, ఆ ప్రాజెక్ట్సును వెంటనే ఆపమని డైరెక్షన్ ఇవ్వమని గవర్నమెంట్ ఆఫ్ కర్నాటక వారు సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఒరిజినల్ స్యూట్‌లోనే మీ యొక్క ప్లీని వినలేదు. మీ యొక్క అభ్యంతరాన్ని పరిష్కరించా ము. మరల మీరు అదే అభ్యంతరంతో వచ్చారు. ఇప్పుడు మరల కన్సిడర్ చేయవలసిన అవసరం లేదు. మీరు మరల ట్రిబ్యునల్‌కు వెళ్లి తెలియ చేయడం జరిగింది. తెలుగు గంగ ప్రాజెక్ట్సు ద్వారా సర్‌ప్లస్ వాటర్ వినియోగించుకోవడానికి, సర్‌ప్లస్ వాటర్ వచ్చినప్పుడు స్టోర్ చేసుకొని రెండు, మూడు సంవత్సరాలు వాడుకునే విధంగా స్టోరేజెస్ క్రియేట్ చేస్తున్నాము. వెలుగోడు, వీరబ్రహ్మేంద్రస్వామి రిజర్వాయర్ కాని, లెఫ్ట్ సోమశిల, ఖండలేరు కాని చెన్నైకి వాటర్ పంపుతూనే రెండవ వైపు సర్‌ప్లస్ ఇయర్స్‌లో ఒక సంవత్సరం ఎక్కువ సర్‌ప్లస్ వచ్చినప్పుడు స్టోర్ చేసుకొని సబ్సిక్వెంట్ ఇయర్స్‌లో వాడుకోవడానికి మాత్రమే ఉపయోగిం చుకోవడానికి తప్ప ఇంకొకటి కాదు. క్రింద ఉన్న ఆయకట్టును ఎండపెట్టి వాటర్‌ను అదే తెలుగు గంగకు డైవర్ట్ చేయాలని ప్రభుత్వం యొక్క ఆలోచన కాదని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను. ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం ఆనాడు ఎన్‌టిఆర్ గారు దుర్భిక్షంలో ఉన్న రాయలసీమను ఆదుకోవాలని తెలుగు గంగను కంటెంప్లేట్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం వర్షాలు లేవు. రు.1500 కోట్లు ఈ రోజు ఖర్చు పెట్టాము. దుర్భిక్ష పరిస్థితిని ఎదుర్కొంటున్నాము. ఈ సంవత్సరం దాదాపు లక్ష ఎకరాలకు తెలుగు గంగ ద్వారా నీరు ఇచ్చే వారమని అనుకుంటున్నాము. తెలుగు గంగ ప్రాజెక్ట్ పైన అందరం కూడా ఏ రకమైన అపోహలు అనుమానాలు ఉండవలసిన అవసరం లేదు. ఇప్పుడున్న వాటర్‌ను డైవర్ట్ చేస్తున్నారన్న ఆలోచన చేయవలసిన అవసరం లేదు. మనందరం అన్ని రాజకీయ పార్టీలు కలిసి ఒక ఏకాభిప్రాయానికి వచ్చి మన వాటాపై హక్కులు కాపాడుకుంటూనే సర్‌ప్లస్ వాటర్ పైన కూడా హక్కులు సంపాదించుకోగలిగితే ఎస్ఎల్‌బిసి, తెలుగు గంగ కల్వకుర్తి, నెట్టెంపాడు మొదలైన ప్రాజెక్టులకు వాటర్ ఎలకేట్ చేసే అవకాశం ఉంటుందని తెలియ చేస్తున్నాను. ఏ అభ్యంతరాలను కర్నాటక లేవ దీసిందో, ఆ అభ్యంతరాలను మనం మన రాష్ట్రంలో లేవదీయడానికి మాత్రం ప్రయత్నం చేయవద్దని తెలియ చేస్తున్నాను. మనకు మన రాష్ట్రంలో ఉన్న అపోహలు మన ప్రక్క రాష్ట్రాలను పోవద్దని తెలియ చేస్తున్నాను. ఈనాడు కెసి కెనాల్‌కు ఆర్‌డిఎస్‌కు సంబంధించిన సమస్య ఉంది. కెసి కెనాల్‌కు ఆర్‌డిఎస్‌కు, తెలంగాణా, మహబూబ్‌నగర్ జిల్లాలో రాయలసీమ కర్నూలు, కడప జిల్లాలలో సాగునీరు అందిస్తున్న విషయం మీ దృష్టికి తెస్తున్నాను. కెసి కెనాల్ ద్వారా రెండు లక్షల డెబ్బై వేల ఎకరాలకు , ఆర్‌డిఎస్ ద్వారా 87 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే

ప్రయత్నం చేస్తున్నాము. కాని ఈ సంవత్సరం మనం ఇప్పటి వరకు తుంగభద్రలో ఇన్ ఫ్లో స్టార్ట్ కాలేదు. వాస్తవంగా ఆర్‌డిఎస్‌కు కాని శుంకేసులకు కాని మనం ఆశించిన విధంగా తుంగభద్రకు ఇన్‌ఫ్లోస్ రావడం లేదు. దానికి సంబంధించి మొన్ననే ముఖ్యమంత్రిగారు సమావేశం ఏర్పాటు చేసి కెసి కెనాల్ క్రింద , ఆర్‌డిఎస్ క్రింద ఉన్న ఈ భూములకు రబీలో అయినా ఐడి క్రాప్స్ వేయాలని తక్కువ ఖర్చుతో వచ్చే పంటలు సన్‌ఫ్లవర్ మొదలైన వాటిని వేయమని చెప్పాము. వాటికి తొంభై శాతం సీడ్ సబ్సిడీ ఇచ్చి ఆ రైతులకు కెసి కెనాల్‌కు ఆర్‌డిఎస్ క్రింద ఉన్న పంటలకు రెండు వెట్టింగ్స్ ఇచ్చి పంటలను కాపాడాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ విధంగా యాక్షన్ ప్లాన్ తయారుచేస్తున్నాము. ఆర్‌డిఎస్ క్రింద ఉన్న 87 వేల ఎకరాలలో 57 వేల ఎకరాలలో మాత్రమే ఆర్‌డిఎస్ ద్వారా రెండు వెట్టింగ్స్ ఇవ్వాలని చూస్తున్నాము. జూరాల రైట్ కెనాల్ ద్వారా లింక్ కెనాల్ ద్వారా రబీలో 30 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. మొన్న దాదాపు రు.4.40 కోట్ల విలువైన పనులకు సంబంధించి ఆర్‌డిఎస్ లింక్ కెనాల్స్ లైనింగ్ వర్క్సుకు శాంక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఆ పనులు చాలా స్పీడ్‌గా జరుగుతున్నాయి. మహబూబ్‌నగర్‌కు అన్యాయం జరిగిందని అన్నారు. మహబూబ్‌నగర్‌కు అన్యాయం ఎవరు చేశారు? అనేక సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెసు పార్టీ అన్యాయం చేసిందా? లేక తెలుగుదేశం పార్టీ అన్యాయం చేసిందా? అనే విషయాన్ని ఆత్మవిమర్శ చేసుకోవాలి. జూరాల పరిస్థితి ఏమిటి? ఎప్పుడు ప్రారంభం అయింది? ఎప్పుడు నీళ్లు వచ్చాయి? ఎఐడిపి ద్వారా అసిస్టెన్స్ తీసుకువచ్చామా? ఈ రోజు 87 వేల ఎకరాలకు నీళ్లు ఇస్తున్నాము. జూరాలలో 2004 జూలై నాటికి 11 టిఎమ్‌సిల నీటిని నిల్వ చేయడమే కాకుండా లక్షా రెండు వేల ఎకరాలకు మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీరు ఇస్తున్నాము. జూరాలకు వారు ఏ రకంగా చేశారు? ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు జూరాలను ఏ విధంగా పట్టించుకున్నారు? అనేది అందరికీ తెలియంది కాదు. 1989 నుండి 1994 మధ్య కాలంలో జూరాలకు ఎంత ఇన్వెస్టిమెంట్ చేశారు? ఏ మేరకు వర్క్సు జరిగాయి? 1994 తరువాత చంద్రబాబుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఎఐడిపి నిధులు తీసుకొచ్చి వర్క్సు కంప్లీట్ చేసిన విషయం వాస్తవమా, కాదా? అని చిన్నారెడ్డిగారిని అడుగుతున్నాను. కల్వకుర్తికి టెండర్స్ పిలిచాము. పనులను త్వరలో ప్రారంభించబోతున్నాము. 25 టిఎమ్‌సిల నీటిని లిఫ్ట్ చేసి రెండు లక్షల యాభై వేల ఎకరాలకు నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి నాలుగు నియోజక వర్గాలలో నీటిని లిఫ్ట్ చేయడానికి టెండర్స్ పిలిచాము. రు.187 కోట్ల విలువైన టెండర్సు పిలిచాము. త్వరలోనే ఆ పనులను ప్రారంభించబోతున్నాము. భీమా లిఫ్ట్ ఇరిగేషన్ ఉంది. ఫేజ్-1, ఫేజ్-2 ఉన్నాయి. దానిలో సంగంబండ రిజర్వాయర్ పనులు చేస్తున్నాము.

మ. 1.50

అదేవిధంగా ఈనాడు మహబూబ్ నగర్ జిల్లాలోని భీమా లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించిన పనులు, సంగంబండ రిజర్వాయర్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. సంగంబండ రిజర్వాయర్‌పనుల కోసం వంద కోట్ల రూపాయలను నబార్డు అసిస్టెన్స్ తీసుకొచ్చి త్వరలోపూర్తి చేయాలనే ఆలోచనతో వున్నాము. భీమా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు సంబంధించి స్టేజ్ వన్, స్టేజ్ టు అనే తేడా లేకుండా వాటికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ త్వరలో ఇవ్వబోతున్నాము. అదేవిధంగా నెట్టెంపాడు స్కీమ్ ద్వారా తక్కువ హైట్‌తో నీటిని లిఫ్ట్ చేసి ఆ ప్రాంతానికి సాగునీరు ఇచ్చే అవకాశముంది. దీని కోసం ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఐదు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఈ డబ్బుతో ఇన్‌వెస్టిగేషన్ వర్క్సు, ఎస్టిమేట్స్ తయారు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. గతంలోవున్న ప్రభుత్వాలు మహబూబ్ నగర్ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల ఆ జిల్లా నుండి వలసలు, ఆకలి చావులు సంభవించడం జరిగింది. వాటిని అరికట్టడానికి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ఆ జిల్లాలోని ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయడానికి కృషి చేస్తుంటే ఈ ప్రభుత్వం మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నదనే అపవాదు వేయడం సరియైనది కాదు. అంతే కాకుండా ఇరిగేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి కొంతమంది సభ్యులు మాట్లాడ్డం జరిగింది. నేను దీని గురించి అనేక సందర్భాల్లో చెప్పడం జరిగింది. ఇరిగేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయంలోకాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు ఏవిధంగా నిధులు ఖర్చు చేశారు, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఏ విధంగా ఖర్చు చేసిందన్న వివరాలను జిల్లాల వారీగా ప్రాజెక్టుల వారీగాపూర్తి గణాంక వివరాలతో వివరించడానికి నేను సిద్ధంగా వున్నాను. ఒకవేళ నేను చెప్పిన వివరాలు తప్పని

మీరంటే నేను వాటిని సరిదిద్దుకోవడానికి సిద్ధంగా వున్నాను. లేకపోతే అవి కరెక్ట్‌గా వున్నాయని, తెలుగుదేశం ప్రభుత్వం బాగా చేసిందని మీరు ఒప్పుకోవలసిన అవసరముంది. మీరు ఒప్పుకోకపోయినా ప్రజలే ఆ అనుభవాలను చూస్తున్నారు. ఒక్కసారి ఈ వివరాలను చూసినట్లయితే 1989-94 మధ్య కాలంలో రాష్ట్రవ్యాప్తంగా వున్న అన్ని మైనర్, మీడియమ్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై మీ ప్రభుత్వం రు.2380 కోట్లు ఖర్చు చేసింది. దాని ద్వారా రాష్ట్రంలో లక్షా 50 వేల ఎకరాలు మాత్రమే ఆయకట్టులోకి వచ్చింది.

శ్రీ బి.నారాయణ రెడ్డి(అనంతపూర్)ః తుంగభద్ర హెచ్ ఎల్.సి. గురించి చెప్పండి.

శ్రీ కడియం శ్రీహరిః ఆ వివరాలు కూడా చెబుతాను.అదేవిధంగా 1994-2003 మధ్య కాలంలో మా తెలుగుదేశం ప్రభుత్వం రు.8,864 కోట్లు ఖర్చు పెట్టింది. అంత ఖర్చు పెట్టి దాదాపు పది లక్షల ఎకరాలు కొత్తగా ఆయకట్టులోకి తీసుకురావడం జరిగింది. వరంగల్ జిల్లాలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద కొత్తగా ఆయకట్టు సాగులోకి వచ్చింది. అదేవిధంగా కరీంనగర్ జిల్లాలో అదనంగా రెండున్నర లక్షల ఎకరాల గ్యాప్ ఆయకట్టు, మహబూబ్‌నగర్ జిల్లాలో 80 వేల ఎకరాలు, కర్నూలు జిల్లాలో తెలుగు గంగ కింద, శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ కింద దాదాపు లక్ష ఎకరాలు వచ్చింది. అదేవిధంగా శ్రీకాకుళం జిల్లాలో వంశధార, చాగల్నాడు, మద్దువలస, చెయ్యేరు, పెంగళరాయ సాగర్ ప్రాజెక్టులను పూర్తి చేయడం జరిగింది. ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో ఈ ప్రాజక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు ఇవ్వబోతున్నాము. మీరు ఒక్కసారి ఆలోచించండి. ఎన్నడో 1975-76 మధ్య కాలంలో కీ.శే. జలగం వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు శంఖుస్థాపన చేసి మీరు పట్టించుకోకుండా వదిలిపెట్టిన ప్రాజెక్టులైన వట్టివాగు స్టేజ్ వన్, సాతనాల, కౌలాస్నాల, తాలిపేరు, ఆంధ్ర, వెంగళరాయసాగర్, చెలిమలవాగు, బుగ్గవంక, మద్దువలస, వరదరాజస్వామి ప్రాజెక్టు, చాగల్నాడు లిఫ్ట్ ఇరిగేషన్, అన్నమయ్య.. ఈ ప్రాజెక్టులన్నిటినీ మేము ఈ మధ్య కాలంలో చేశాము. ఇక తెలంగాణా ప్రాజెక్టుల గురించి గౌ.సభ్యులు పాల్వాయి గోవర్ధన రెడ్డి గారు ఇంకా చాల మంది మాట్లాడడానికి ఇబ్బంది పడుతున్నారు. వారి ఇబ్బంది చూస్తుంటే నాకు ఆశ్చర్యం వేస్తున్నది. ఇంత తపన, చిత్తశుద్ధి మీరు అధికారంలో వున్నప్పుడు చూపించివుంటే బాగుండేది. ఈ నాడు చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను చేపట్టి పూర్తి చేస్తుంటే గుండెలు బాదుకుంటున్నారు. తెలంగాణా ప్రాంతంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులకు న్యాయం జరిగిందీ అంటే అది చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని తెలుగుదేశం లోనే అని తెలియజేస్తున్నాను.

**(అధికార పక్షం సభ్యుల చప్పట్లు)**

ఈనాడు తెలంగాణా ప్రాంతంలోని వరంగల్ జిల్లాలో ఎఐబిపి ద్వారా రు.500 కోట్లు తీసుకువచ్చి ఆనాడు వదిలిపెట్టబడిన కాకతీయ కాలువల పనులను చేపట్టి ఈ రెండు మూడు సంవత్సరాల్లో రెండు లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత చంద్రబాబు నాయుడు గారికే దక్కింది. ఈనాడు వరంగల్ జిల్లాలో పత్తి, మిరప, వరి మొయిజ్ వంటి పంటల విషయంలో జిల్లా ముందంజలో వుంది. ఈ నాడు ఇలాంటి వ్యవసాయోత్పత్తుల విషయంలో వరంగల్ జిల్లా రాష్ట్రంలోని 23 జిల్లాలన్నింటిలో కూడా రెండవ స్థానంలో వుందని నేను గర్వంగా చెప్పగలను. ఈ పంటల ద్వారా గడచిన ఐదు సంవత్సరాల కాలంలో గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రాడక్ట్ వృద్ధి రేటు విషయంలోరెండవ స్థానం సంపాదించిందంటే దానికి కారణం చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం సాగునీటి విషయంలో తీసుకున్న శ్రద్ధ తప్ప మరొకటి కాదని తెలియజేస్తున్నాను.

**(ఈ దశలో కాంగ్రెస్ సభ్యులు క్రిష్ణా జలాలకు సంబంధించిన విషయాలు చెప్పకుండా వేరే విషయాలన్నీ మాట్లాడుతున్నారంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు)**

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, గౌరవ సభ్యులు క్రిష్ణా వాటర్‌తోపాటు అనేక ఇతర విషయాలు కూడా మాట్లాడారు. ప్రభుత్వానికి బాధ్యత వుంది కాబట్టివాటన్నిమీద సమాధానం చెప్పవలసిన అవసరం ప్రభుత్వానికి వుంది. కాబట్టి అన్ని విషయాలపై సమాధానం చెప్పనివ్వండి. అధ్యక్షా, ఈ నాడు ఒకసారి ప్రాజెక్టులవారీగా చూస్తే వంశధారపై మీ ప్రభుత్వ హయాములో

1989-94 మధ్య కాలంలో కేవలం రు.15 కోట్లు ఖర్చు పెడితే మేము రు.50 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది. సోమశిలపై మీరు రు.51 కోట్లు ఖర్చు చేస్తే మేము రు.136 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. తెలుగు గంగపై మీరు రు.400 కోట్లు ఖర్చు చేయగా మేము రు.800 కోట్లు ఖర్చు పెట్టాము. శ్రీరాంసాగర్ స్టేజ్ వన్ పై మీరు రు.241 కోట్లు ఖర్చు పెడితే మేము ఎనిమిది సంవత్సరాల్లో రు.1473 కోట్లు ఖర్చు పెట్టాము. నల్గొండ జిల్లాలో సీనియర్ సభ్యులైన పాల్వాయి గోవర్థన రెడ్డి గారు, పురుషోత్తమ రెడ్డి గారలు నాలుగు దశాబ్దాలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నాకంటే కూడా చాలా సీనియర్లు, కాని రేపాల శ్రీనివాస్, కోమటి రెడ్డి వెంకట రెడ్డి గారలు ఈ మధ్య కాలంలో శాసనసభ్యులయ్యారు. వారు జూనియర్లు. అంతటి సీనియర్లైనప్పటికీ వారు తమ జిల్లాకు సంబంధించిన శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌కు ఒరగబెట్టిందేమిటి? 1989-94 మధ్య కాలంలో కేవలం ఆ ప్రాజెక్టుకు రు.26 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అది కూడా ఎస్టాబ్లిష్‌మెంట్ చార్జీలకు, జీతాలకు ఖర్చు చేశారు. చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వ కాలంలోని ఏడెనిమిదేళ్లలో దానిపై రు.500 కోట్లు ఖర్చు చేసి నాలుగు పంపులను ఎరెక్ట్ చేసి ట్రయల్ రన్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం నీళ్లు లేవు కాబట్టి డిస్ట్రిబ్యూటరీ పనులను కూడా ఇప్పుడు చేపడుతున్నాము. జూరాల ప్రాజెక్టుకు ఐదు సంవత్సరాల్లో మీరు రు129 కోట్లు ఖర్చు పెడితే ఏడు సంత్సరాల్లో మేము రు.816 కోట్లు ఖర్చు పెట్టాము. వెనుకబడిన ప్రాంతాల్లో వున్న ఈ జూరాల, శ్రీరాంసాగర్ స్టేజ్ వన్, స్టేజ్ టు, ఎఎమ్ ఆర్ ప్రాజెక్టు, ఫ్లడ్ ఫ్లో కెనాల్ మొదలైన వాటికి పెద్దయెత్తున నిధులు తీసుకువచ్చి ఖర్చు చేస్తున్నది ఈ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. ఇక ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించి మొన్నటికి మొన్న తోటపల్లి, పెద్ద గడ్డ, వంశధార స్టేజ్ టుకు క్లియరెన్స్ ఇచ్చాము. వాటి పనులు వేగంగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. అదేవిధంగా కేసీ కెనాల్ మాడర్నయిజేషన్‌కు వెయ్యి కోట్ల రూపాయలు మొబిలైజ్ చేయడం జరిగింది. అది పూర్తయితే దాదాపుగా టేలెండ్ ప్రాంతాలకు కూడా నీరివ్వడానికి అవకాశముంది. అదేవిధంగా వెలిగల్లు ప్రాజెక్టు, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు రు.10 0కోట్లు అవసరమవుతుంది. ఆ ప్రాజెక్టుకు అవసరమైన డబ్బు కోసం ఎఐడిపికి ప్రాజెక్ట్ చేసి దాని అసిస్టెన్స్ కోసం ప్రయత్నిస్తున్నాము. ఆవిధంగా పులివెందుల నియోజకవర్గంలోని చిత్రావతి బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌ను తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే పూర్తి చేయగలుగుతుందని తెలియజేస్తున్నాను. అదేవిధంగా అన్ని నియోజకవర్గాలలోని ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అవసరమైన నిధులను ప్రపంచబ్యాంకు, నబార్డు, ఎఐబిపి, జెబిఐసినుండి దాదాపు ఐదు వేల కోట్ల రూపాయలను మొబిలైజ్ చేసి నాలుగు వేల కోట్లు స్టేట్ ఫండ్స్‌నుండి ఖర్చు చేసి వెనుకబడిన ప్రాంతాలలోని ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నాము. ఈనాడు తెలంగాణా ప్రాంతానికిగ్రావిటీ ద్వారా సాగు నీరు అందించడానికి అవకాశాలు చాలా తక్కువగా వున్నాయి. అందువల్లనే గోదావరి నీటిని వుపయోగించుకొని ఎత్తిపోతల పథకాలను అమలు చేయవలసిన అవసరముంది. అందువల్ల వాటికి ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నాము. నిజాంసాగర్ గురించి అందరికీ తెలుసు. రాష్ట్రంలోనే అత్యధికంగా వరి పండే ప్రాంతం ఎండిపోవడం జరిగింది. అందుకే అక్కడ అలీసాగర్, గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌ను చేపట్టి నిజాం సాగర్ ఆయకట్టులోని దాదాపు లక్షా 60 వేల ఎకరాలకు సాగునీరు సప్లిమెంట్ చేయడానికిప్రపోజ్ చేశాము. అదేవిధంగా ఎల్లంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా ఎన్‌టిపిసికి ఎల్ఎమ్‌డికి సప్లమెంటేషన్ ఇచ్చి కిందవున్న శ్రీరాంసాగర్ స్టేజ్ వన్, స్టేజ్‌టులను కాపాడడానికి ప్రయత్నం చేస్తున్నాము. గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా 50 టిఎమ్‌సిల నీటిని లిఫ్ట్ ద్వారా ఇచ్చి కరీంనగర్, వరంగల్, మెదక్, నల్గొండ జిల్లాలలో ఐదు లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వడానికిగాను రు.930 కోట్ల మేరకు టెండర్లను పిలిచాము. ఈ టెండర్లలో ప్రపంచవ్యాప్తంగా పేరు పొందిన అనేకమంది పార్టిసిపేట్ చేస్తున్నారు. ఆ టెండర్లను త్వరలోనే ఫైనలైజ్ చేసి పనులను ప్రారంభిస్తాము. అదేవిధంగా ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి జిల్లాలలో గోదావరిపైన తాటిపూడి, పుష్కరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌ను ప్రపోజ్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మ.2.00

అదే విధంగా లెండి ప్రాజెక్టుకు సంబంధించి అగ్రిమెంట్ ఫైనలైజ్ చేసుకోబోతున్నాం .

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ఇది కృష్ణా వాటర్ డిస్ట్రిబ్యూషన్‌కు సంబంధించిన విషయమా లేకపోతే బడ్జెటులో ఇరిగేషన్ డిమాండ్స్‌కు సంబంధించి మంత్రిగారు జవాబు చెబుతున్నారా? మీ ఇష్టం వచ్చినట్లు చెప్పుకుంటూ పోతున్నారు. మళ్లీ మేము క్లారిఫికేషన్స్ కావాలంటే మాకు అవకాశం ఇవ్వరు. ఇది పద్ధతి కాదండీ. మీరు కృష్ణా వాటర్స్ గురించి మాట్లాడండి, మాకేవిధమైన అభ్యంతరం లేదు. ఇరిగేషన్ డిమాండ్స్ మీద మాట్లాడవలసి వస్తే, గడచిన 9 సంవత్సరాల తెలుగుదేశం పార్టీ పరి పాలనలో కాలువల క్రింద అంటే మేజర్, మీడియం, మైనర్ ఈ మూడు ఇరిగేషన్ల క్రింద ఆయకట్టు పెరిగిందా, తరిగిందా ఒక్క మాటలో చెప్పండి. లేదు, బావుల క్రింద పెరిగిందా, తరిగిందా? ఒకవేళ అది పెరిగింటే, దానికి కారణం రైతుల సొంత కృషి వల్లే పెరిగింది, అవునా కాదా? ఇరిగేషన్ డిమాండ్స్ గురించి ఇప్పుడు కాదండీ, ఇప్పుడు కృష్ణా వాటర్స్ మీద, వాటి డిస్ట్రిబ్యూషన్ మీద మాట్లాడండి.

శ్రీ కె. శ్రీహరిః అధ్యక్షా, గౌరవ సిఎల్‌పి లీడర్‌గారు చాలా చక్కటి సూచన చేశారు, మొన్నటి నుంచి వాళ్ల సభ్యులు మాట్లాడుతున్నపుడు వారు విన్నట్లు లేదు. వారిని నిన్న ఒక వివరణ అడిగాను. అనుకోకుండా హౌస్ వాయిదా పడింది. గౌరవ సభ్యులు చిన్నారెడ్డి గారు మాట్లాడిన తర్వాత పెద్దలు రాజశేఖర్ రెడ్డిగారిని ఒక వివరణ అడిగాను. చిన్నారెడ్డిగారు ఈ రకమైన స్టేట్‌మెంటు చేశారు, తెలుగు గంగ, అప్పర్ కృష్ణా మీద ఆయన ఈ రకంగా మాట్లాడారు, మిగతా విషయాలు రికార్డుల్లో ఉన్నాయి, చిన్నారెడ్డిగారు ఇచ్చిన స్టేటుమెంటు ఆయన తన వ్యక్తిగతంగా ఇచ్చారా లేక సిఎల్‌పి మెంబర్‌గా ఇచ్చారా లేక కాంగ్రెస్ పార్టీ తరపున ఇచ్చారా, దయచేసి వివరణ ఇవ్వమని నేను రాజశేఖర్ రెడ్డిగారిని అడిగాను. కాని టైము లేక మీరు వారికి అవ కాశం ఇవ్వలేదు. రాజశేఖర్ రెడ్డిగారూ, మీరు ఈ సూచన నాకు చేయడం కాదు, మీరంతా కృష్ణా వాటర్‌కే కన్‌ఫైన్ అయి మాట్లాడి వుంటే, తప్పకుండా I would have confined to this discussion only. మీరు కన్‌ఫైన్ కారు, నేను మాత్రం కావాలి.

శ్రీ పి. గోవర్ధన్‌రెడ్డిః We have confined to Krishna Water only. ఏమీ చేయకుండా చేసినట్లుగా మాట్లాడుతు న్నారు, చేసినట్లుగా నటిస్తున్నారు.

శ్రీ కె. శ్రీహరిః అధ్యక్షా, వాళ్లు గోదావరి గురించి కూడా మాట్లాడారు. సభ్యులు ఏఏ విషయాల మీద మాట్లాడారో నా నోట్స్‌లో ఉంది. ఆ మాటకు వస్తే హరిబాబు గారు కూడా linkage of rivers గురించి మాట్లాడారు. సభ్యులు మాట్లాడిన విషయాలపై సమాచారం ఇవ్వవలసిన బాధ్యత నామీద ఉంది. సభ్యులు అడిగిన వాటికే నేను సమాధానం చెబుతున్నాను.

డా. ఎం . వి. మైసూరారెడ్డిః Speaker Sir, I am on a Point of Order. ఎజెండాలో కృష్ణా వాటర్ వుంది, సభ్యులు ఎవరు ప్రక్కదారి పట్టినా సభాదృష్టికి తీసుకరావలసింది స్పీకర్‌గారు. ఎవరో సభ్యులు మాట్లాడారని చెప్పి మంత్రిగారు కూడా రూల్స్ వాయిలేట్ చేస్తామంటే ఇక వారిష్టం . వారి wisdom కే వదలి పెడుతున్నాం . మేము చెప్పేదేమి లేదు. కాని ఇది తప్పుడు సాంప్రదాయం .

శ్రీ కె. హరిబాబుః అధ్యక్షా, కృష్ణా జలాల మీద చర్చ జరుగుతున్నపుడు గోదావరి గురించి మాట్లాడానని వారు అన్న అంశం మీద వివరణ ఇవ్వవలసిన బాధ్యత నాకుంది. నేను మాట్లాడుతున్నపుడు గోదావరి జలాల గురించి కూడా మాట్లాడాను. కృష్ణా జలాలకు పరిష్కార మార్గాలను సూచించేటపుడు నేను కూడా ఒక సూచన చేయడం జరిగింది. సర్‌ప్లస్ వాటర్ బేసిన్స్ నుంచి డెఫిసిట్ వాటర్ రివర్ బేసిన్స్‌కు కొంత ట్రాన్స్‌ఫర్ జరిగితేనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని, ఆ దిశలో మీరు ఆలో చించాలని నేను సూచించిన మాట వాస్తవం . కృష్ణా జలాల గురించి మాట్లాడినపుడు మన రాష్ట్రంలో ఉన్న రెండవ పెద్ద నది గోదా

వరి గురించి మాట్లాడకపోవడమన్నది కరెక్ట్ కాదు. రెండింటినీ కలిపి మాట్లాడవలసిన అవసరం ఉంటుందన్నదే నా అభిప్రాయం .

డా. ఎం .వి . మైసూరారెడ్డిః స్పీకర్ సార్, కృష్ణాలో స్టెబిలైజ్ చేయడానికి గోదావరిని కలపాలని సూచన చేయడం వేరు. కృష్ణా జలాలలో గోదావరి జలాలు లేదా ప్రాజెక్టులని ఎజెండాలో పెట్టాల్సింది, మేము వద్దన్నామా? బిఏసిలో మాట్లాడినపుడు కృష్ణా జలాల మీదే చర్చ చేయాలని చెప్పారు. దీన్ని మంత్రిగారే వాయిలేట్ చేస్తే మేమ ఏమి చేసేది? మినిస్టర్‌గా ఉండి ఆయన ఆవిధంగా చేస్తే ఎలా? సభ్యులుగా ఉన్న వాళ్లం మేము ఏమి చేయాలి?

శ్రీ కె. శ్రీహరిః అధ్యక్షా, నేనేమీ ప్రొసీజర్స్‌ను వాయిలేట్ చేయడం లేదు. గౌరవ సభ్యులు అనేక విషయాల మీద మాట్లాడారు. Utilization of Krishna Waters, rivers linkage తదితర అనేక విషయాల మీద మాట్లాడారు . సభ్యులు లేవనెత్తిన అంశాలకే నేను సమాధానం చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఈరోజ నారాయణరెడ్డిగారు, వేణుగోపాల్ రెడ్డిగారు ఒకే అంశం మీద మాట్లాడారు. ఈ సంవత్సరం తుంగభద్ర ప్రాజెక్టులోకి 94 టిఎంసిలు మాత్రమే నీరు వస్తుందని అంచనా వేశారు. అందులో prorata entitlement ప్రకారం హెచ్ఎల్‌సి కి 14.41 టిఎంసి లు వస్తుంది. ఇప్పటివరకు అందులో నాలుగు టిఎంసి లే వాడాము. ప్రధానంగా హెచ్ఎల్‌సి మీద ఆధారపడిన టౌన్స్‌కు 3.6 టిఎంసిల త్రాగు నీటిని అందించవలసిన అవసరం ఉంటుంది. బ్యాలెన్స్ 6.8 టిఎంసి లను above Mid Pennarలో ఆయకట్టు డెవలప్ అయి స్టాండింగ్ క్రాప్స్ ఏవైతే వున్నాయో వాటిని కాపాడడానికి ఉపయోగిస్తున్నాము. Below Mid Pennar గాని, ఏవైతే టౌన్స్, విలేజెస్ డ్రింకింగ్ వాటర్‌కు హెచ్ఎల్‌సి మీద ఆధారపడి ఉన్నాయో వాటి కొరకు 3.6 టిఎంసిలను రిజర్వ్ చేసుకోవడం జరిగింది.

ఈనాడు అందరికీ తెలియజేసేదేమంటే, సెప్టెంబర్ ఆరవ తేదీన నేను బెంగుళూరుకు వెళ్లి అక్కడి కర్ణాటక ఇరిగేషన్ మినిస్టర్ తో మాట్లాడడం జరిగింది. ఒక్క మాటలో చెప్పాలంటే కర్ణాటక వాళ్లు తుంగభద్ర మీద ఆధిపత్యం చెలాయిస్తున్నారు. తుంగభద్ర బోర్డు నిర్ణయాలు తీసుకుని వాటిని అమలు చేసే పరిస్థితుల్లో లేదు. ఆ విషయాలను చాలా స్పష్టంగా వారి దృష్టికి తీసుకెళ్లి హెచ్ఎల్‌సి లో మాకున్న ఎలాట్‌మెంట్ ఏమిటి? మీకున్న ఎలాట్‌మెంటు ఏమిటి? discharges లో prorata తీసుకుంటేనే మా రాష్ట్రంలో మా సీజన్ కాపాడబడుతుంది, లేకుంటే మేము ప్రొరేటా ఇస్తున్నాం, సీజన్ అయిపోయిన తర్వాత నీరు ఇస్తామంటే మాకు ఉపయోగం కాదు, discharges prorata ప్రకారంఉండాలని చాలాస్పష్టంగా తుంగభద్ర బోర్డుకు చెప్పడం జరిగింది. I am happy to state that. మేము మాట్లాడిన తర్వాత తుంగభద్ర బోర్డు సమావేశంలో 2 : 1 రేషియోలో హెచ్ఎల్‌సిలో వాటర్‌ను షేర్ చేయాలని వారు నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయం మేరకు గత వారం, పది రోజుల నుంచి హెచ్ఎల్‌సిలో పదమూడు, పధ్నాలుగు వందల క్యూసెక్స్ వరకు మనం డ్రా చేసుకోగలుగుతున్నాం . ఏదేమైనా హెచ్ఎల్‌సి ద్వారా మన ప్రొరేటా సంపాదించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం . ఇదే గాకుండా ఇంకొక సజెషన్ కూడా ఆరోజు చేశాం . ఒకవేళ హెచ్ఎల్‌సి మీద ఏ రాష్ట్రానికి సంబంధించిన ఎలాట్‌మెంట్ ఆ రాష్ట్రం సక్రమంగా వినియోగించునే పరిస్థితులు లేకుంటే తప్పకుండా జాయింట్ పెట్రోలింగ్, మానీటరింగ్ చేయాలని చెప్పాం, దానికి వాళ్లు ఒప్పుకున్నారు. అంతేగాకుండా మొన్న ముఖ్యమంత్రి గారు బెంగుళూరు కు వెళ్లినపుడు హెచ్ఎల్‌సి పై మాకు జాయింట్ పెట్రోలింగ్ పెట్టాలని, లేకుంటే మీ వాళ్లు over drawal చేస్తారని, మా రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందని చాలా స్పష్టంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దానికి వాళ్లు ఒప్పుకున్నారు. త్వరలోనే ఇరు రాష్ట్రాల వాళ్లు దాన్ని ఫాలో అప్ చేసి తప్పకుండా సమస్యను overcome చేయడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మీద్వారా మనవి చేస్తున్నాను.

ఈరోజు ఎల్ఎల్సి లో టెయిలెండ్‌కు నీరు రావడం లేదు. దాన్ని కలెక్టర్‌కు చెప్పి టెయిలెండు వరకు వాటర్‌ను పుష్ చేయడానికి ప్రయత్నం చేస్తాం . ఈనాడు కోడుమూరు, ప్రత్తికొండ నియోజకవర్గాలకు నీటిని పుష్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం . ఎల్ఎల్సి లో ఈనాడు తీవ్రమైన పరిస్థితి, ఇబ్బందేమీ లేదని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను.
మ.2.10

తుంగభద్ర సబ్ బేసిన్, కృష్ణ సబ్ బేసిన్‌లో కాని నీటి నిల్వలు తక్కువగా ఉన్నాయి. ఇన్‌ఫ్లోస్ తక్కువ ఉన్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. కృష్ణా నదిపై ఆధారపడిన టౌన్సుకు, విలేజెస్‌కు డ్రింకింగ్ వాటర్ ఇవ్వడానికి వీలుగా జూలై 2004 నాటికి సమస్య రాకుండా ప్రిజర్వ్ చేశాము. 50 టిఎమ్‌సిల నీటిని ప్రిజర్వ్ చేసుకోవడం . స్టాండింగ్ క్రాప్స్‌ను ప్రొటెక్ట్ చేయడానికి ప్రయత్నం చేయడం . కెసి కెనాల్, ఆర్‌డిఎస్ సిస్టమ్ క్రింద తొంబై శాతం సీడ్ సబ్సిడీ ఇవ్వడం . అక్కడ రెండు వెట్టింగ్స్ ఇచ్చి పంటలను కాపాడడం . ఎగువ మిడ్ పెన్నార్ ద్వారా ఇప్పుడున్న నీటితో ఆ పంటలను కాపాడడం . మిగిలిన నీటితో డ్రింకింగ్ వాటర్‌ను ప్రిజర్వ్ చేసుకోవడం . ఎల్ఎల్సి క్రింద ఉన్న స్టాండింగ్ క్రాప్స్‌ను కాపాడుకొని , మిగిలిన నీటిని క ర్నూలు డ్రింకింగ్ వాటర్ వాడుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. జూరాల క్రింద 80 వేల ఎకరాలకు ఎస్ఆర్ఎస్‌పి క్రింద 6లక్షల 50 వేల ఎకరాలకు స్టాండింగ్ క్రాప్స్ ఉన్నాయి. వాటిని కాపాడే ప్రయత్నం చేస్తున్నాము. సింగూర్, గణపూర్ ఆయకట్టును, నిజాంసాగర్ ఆయకట్టు క్రింద ఉన్న వాటిని ప్రొటెక్ట్ చేయడానికి మొన్ననే నిర్ణయం తీసుకున్నాము. సింగూరు నుండి వాటర్ రిలీజ్ చేయడానికి ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు వచ్చాయి. అందువల్ల తీవ్రమైన ఇబ్బందులు వచ్చాయి. ఈ పరిస్థితులలో రైతుకు మనం అండగా ధైర్యం చెప్పవలసిన అవసరం ఉంది. కాని దానికి భిన్నంగా ఈ తీవ్రమైన వర్షాభావ పరిస్థితులను మనం రాజకీయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఒకసారి ఆలోచించండి. మనం ఆంధ్రలో ఏ విధమైన ఆందోళన చేశామో, తెలంగాణాలో ఏ రకమైన ఆందోళన చేశామో, రాయలసీమలో ఏ రకమైన ఆందోళన చేశామో ఆత్మవిమర్శ చేసుకోవలసిన అవసరం ఉంది. ఒకే రాష్ట్రంలో ఉన్న జాతీయ పార్టీకి సంబంధించిన నాయకులు ఒకే ప్రాంతంలో ఉన్న శాసనసభ్యులు శాసనసభలో ఏ రకంగా మాట్లాడుతున్నారో దయచేసి అర్థం చేసుకోవాలి. కృష్ణా డెల్టా ద్వారా పది లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని, పది వేల క్యూసెక్కుల నీరు విడుదల చేయాలని కొంతమంది ఆందోళన చేస్తున్నారు. కృష్ణా డెల్టాకు నాగార్జున సాగర్ డామ్ క్రింద నీటిని విడుదల చేయవద్దని రేపాల శ్రీనివాసరావుగారు అంటారు. లేదంటే ఆయన కృష్ణానదిలో కూర్చుంటారు. కొంతమంది నల్గొండ బంద్ చేస్తామంటారు. రాయలసీమలో ఉన్న నాయకులు ఎమ్‌డిడిఎల్ 854 ఎఫ్ఆర్ఎల్ మెయింటెయిన్ చేయాలని అప్పటి వరకు నీరు క్రిందకు వదలమని, ఆ విధంగా చేయవద్దని వారు మాట్లాడుతూ ఉంటారు. ఒకే పార్టీలో ఉన్న వాళ్లు ఒకే ప్రాంతానికి చెందిన వారు ఈ విధంగా మాట్లాడితే ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం కాంగ్రెసు పార్టీ వారు చేయడం న్యాయమా? ఇది సందర్భమా? దుర్భిక్ష పరిస్థితులలో రైతాంగంలో ఉన్న ఆందోళనను, రాజకీయంగా సొమ్ము చేసుకోవడానికి ప్రయత్నం చేయడం, కరువును కూడా సొమ్ము చేసుకోవడానికి ప్రయత్నం చేయడం పద్ధతి కాదు. సందర్భం కాదు. ఇప్పటికైనా ఉన్న నీళ్లను ఏ రకంగా వాడుకోవాలో సూచన చేయమని కాంగ్రెసు పార్టీ వాని అడుగుతున్నాను. కృష్ణా నదిలో ఉన్న నీటి నిల్వలను మీకు ఇచ్చాము. కృష్ణా నది క్రింద ఉన్న ఆయకట్టు వివరాలు మీకు ఇచ్చాము. మేము ఒక నిర్ణయం తీసుకున్నాము. ఆ నిర్ణయం సరైంది కాదని , కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా ఒక సూచన చేస్తే దానిని అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. నాకు ఆశ్చర్యం వేసింది.

(అంతరాయం)

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః పార్లమెంటరీ సంప్రదాయాలను మరచి పోతున్నారు. Please see page 350 of Kaul and Shekdher. "...Members of Parliament have duel capacity. They represent a Constituency and a

party."  ఆయన పార్టీని గురించి అడిగారు కాబట్టి చెబుతున్నాను. Please see 136 also. "As the Council of Ministers is collectively responsible to the Lok Sabha, it is the responsibility of the Cabinet to see that the will of the nation as expressed in Parliament is carried out." అంటే సభ్యులకు నియోజక వర్గాలు ఉంటాయి. పార్టీ ఉంటుంది. వారు అభిప్రాయాలు ఎక్స్‌ప్రెస్ చేస్తారు. దానిని క్యాబినెట్ మినిస్టర్‌గా ఇంప్లిమెంట్ చేయవలసిన బాధ్యత మీకు ఉంది. నీవు వెళ్లి పార్టీని అడిగితే మేము ఏమి చెబుతాము స్వామి?

శ్రీ టి.దేవేందర్ గౌడ్: డిబేట్ ప్రధానంగా కృష్ణ వాటర్ గురించి జరుగుతుంది. ఈ సంధర్భంలో మినిస్టరుగారు ఒక సూచన చేశారు. ఎవరో ఒక వ్యక్తులు బాధ్యత లేని వ్యక్తులో ఏదో ఒక ఉద్యమం లేపితేనో ఇంకో రకంగా చేసినప్పుడు మనం పెద్దగా పట్టించుకోవలసిన అవసరం లేదు. అంత జనియన్ అయితే అటెండ్ అవలేకపోతే ఎలా? ఇది ప్రకృతి పరంగా వచ్చిన సమస్య. ఎన్నడూ , ఎప్పుడూ లేని విధంగా కృష్ణలో వాటర్ రాకపోతే దీనిపైన ఆధారపడిన రైతాంగం అంతా ఆందోళనగా ఉన్నారు. పరిస్థితి ఏమిటనేది ఎవరికి వారు వాళ్ల యొక్క ఆలోచన చేస్తారు. వాటర్ వస్తే మాకు బాగుంటుందనే ఆందోళన రైతాంగానికి తప్పనిసరిగా ఉంటుంది. బాధ్యత గల రాజకీయ పార్టీగా క్రైసిస్ వచ్చినప్పుడు రాజకీయ పార్టీలు ఒక సొల్యూషన్ ఇచ్చి, ఏ విధంగా ఉండాలో ప్రాపర్‌గా ఉండేట్టు మనం వారిని గైడ్ చేయాలి. కృష్ణలో ఉండే నీళ్ల ప్రకాశం బ్యారేజికి వదల వద్దనడం, అదే కాంగ్రెసు పార్టీ వాళ్ల నల్గొండలో ఉన్న వాళ్లు ఎట్టి పరిస్థితులలో వాళ్లకు నీళ్ల వదలడానికి వీలు లేదని అనడం . ఒకే రాజకీయ పార్టీ కి చెందిన వారు ఇక్కడున్న సభ్యులే. ఒక వైపు సభ్యులు వదల మంటారు. రెండవ వైపు సభ్యులు వదలవద్దంటారు. రాయలసీమకు వచ్చేసరికి అసలు వదలడానికి వీలు లేదని అక్కడున్న వారు నిరాహార దీక్ష చేస్తున్నారు. సహజంగా ఎవరైనా ఒక బాధ్యత గల రాజకీయ పార్టీ చేయవలసిన పనేనా? మీరంతా కలసి ఒక పాలసీ క్రింద ఎందుకు మాట్లాడరని మా యొక్క క్వశ్చన్. అందరికి నియోజక వర్గాలుంటాయి. అందరూ వారి యొక్క నియోజక వర్గాన్ని రిప్రజెంట్ చేస్తున్నారు. యాజ్ ఎ పొలిటికల్ పార్టీగా మీ యొక్క స్టాండ్ ఏమిటని అడుగుతున్నాను. ఒక రాజకీయ పార్టీగా కాంగ్రెసుకు ఒక విజన్ అంటూ మీకు ఉందా? ఎవరికి వారు వ్యక్తిగతంగా, ప్రాంతాల వారీగా మాట్లాడడం . ఇదంతా కన్‌ఫ్యూజన్ క్రియేట్ చేస్తుంది. 294 మంది సభ్యులందరూ అన్ని ప్రాంతాల సభ్యులూ ఇక్కడ ఉన్నారు. ఏ ప్రాంతానికి, ఆప్రాంతం వారు నా నియోజక వర్గంలో , నా గ్రామంలో బాగా జరగాలని తపన ఉంటుంది. ఎప్పుడైతే కామన్ ఇష్యూ వచ్చిందో అందరం కలిసి ఒక్క త్రాటిపై ఉండి పని చేయవలసిన అవసరం ఉంది ఈనాడు. మేమందరం ఒక్క త్రాటి మీద ఉన్నాము. ఎలాంటి ప్రాంతీయ వివక్షత ఉండదు. ఇటువంటి సిట్యుయేషన్‌లో దీనిని రాజకీయం చేయవద్దని కోరుతున్నాను. దీని మీద మీ స్టాండ్ ఏమిటని అడుగుతున్నాము. ఒక్కొక్క రీజియన్‌లో ఉన్న వారు సేమ్ పార్టీ వ్యక్తులు సేమ్ ఎమ్ఎల్ఏలు ఇవ్వాలని, ఇవ్వకూడదని, ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా ఇవ్వాలని మాట్లాడడం ఎంత వరకు సమంజసం? రాజకీయంగా లబ్ధి పొందడానికి ఏ ప్రాంతానికి చెందిన వారు ఆ విధంగా మాట్లాడడం ఏమిటి? దీనికి సంబంధించి మీ నాయకుడిని అడుగుతున్నాము.

మ.2.20

రాజశేఖర్ రెడ్డిగారు మీ లీడర్ వున్నారు. చెప్పమని చెప్పండి. What kind of a solution? ఒకసారి సమస్య వస్తుంది. సమస్య పైన డిస్కషన్ చేస్తాము. ప్రభుత్వం వుంది. ఫైనల్‌గా we are going to take a decision and we will definitely take a decision on it. But as a major political party, what is your solution to this problem? ఈ సమస్యకు మీరు ఇస్తున్న సొల్యూషన్ ఏమిటి? కాంప్రెహెన్సివ్‌గా మీరు చెప్పాలని చెప్పి మేము కోరుతున్నాము.

డా. ఎం.వి. మైసూరారెడ్డి : మంత్రిగారికి సమాధానం చెప్పేముందు సార్, ఏమీ అనలేదు, ఎందుకు అంత తొందర పడుతున్నారు. మీ ముందు, మీ దృష్టికి తీసుకువచ్చేది ఏమిటంటే దేవేందర్ గౌడ్ గారిని, కడియం శ్రీహరి గారిని, హోం శాఖామాత్యులు, మేజర్ ఇరిగేషన్ శాఖామాత్యులను నేను అడుగుతున్నాను. ప్రభుత్వం తరపున ఈ ప్రశ్న వేసినారా? పార్టీ తరపున

ఈ ప్రశ్న వేసినారా? చెబితే తరువాత చెబుతాను. ప్రభుత్వం తరపున మంత్రులుగా ఈ ప్రశ్న వేసినారా? పార్టీ సభ్యులుగానో, పార్టీ అధ్యక్షులుగానో, పార్టీ పొలిట్ బ్యూరో మెంబర్లుగానో ఈ ప్రశ్న ఇక్కడ లేవనెత్తినారా? దానికి కరెక్ట్‌గా చెబితే సమాధానం చెబుతాము. మాదగ్గర సమాధానం లేక కాదు.

CHAIRMAN : No, no, it is not a point of order. Let us go to the agenda.

డా. ఎం.వి. మైసూరా రెడ్డి ః పాయింట్ ఆఫ్ ఆర్డర్ కాదు సార్. ఆయన అడిగినారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని నేను మిమ్మల్ని అడగలేదు. మంత్రిగారు ప్రశ్నించారు. మీరేం చెబుతారో చెప్పండి అన్నారు. అంటే వారు ముందు సమాధానం చెబితే తరువాత సమాధానం చెబుతాను. ప్రభుత్వంలో మంత్రులుగా మేము మాట్లాడుతున్నాం, బాధ్యతగా రెస్పాన్సిబిలిటీ వుంది మాకు, మేము ప్రభుత్వం తరపున మాట్లాడుతున్నాం అంటే తరువాత వేరే విషయం, లేదు పార్టీ తరపున మాట్లాడుతున్నాం అంటే దానికి నేను సమాధానం చెబుతాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, We are in democracy, Sir. డెమోక్రసీలో మీరే చదివి వినిపించారు. పొలిటికల్ పార్టీలన్నీ కూడా ఎలక్షన్స్‌లో మ్యానిఫెస్టో ఇస్తాయి. ప్రజలు ఓట్లు వేస్తారు. మనం ఏదైతే ఎలక్షన్ మ్యానిఫెస్టో ఇచ్చామో ఆ నమ్మకంతో ఓట్లు ఇస్తే ఇక్కడి పొలిటికల్ పార్టీ గవర్నమెంట్ ఫాం చేస్తున్నాము. ఇప్పుడు మా హోం మినిష్టరు గారు చెప్పింది అయన పొలిట్‌బ్యూరో మెంబర్‌గా ప్లస్ హోం మినిష్టరుగా, గవర్నమెంట్, పార్టీ పరంగా ఆయన చాలా స్పష్టంగా చెప్పారు. మీ పార్టీలో మీరెవరైనా ఒక ఆథరైజేషన్ తీసుకొని మేము కూడా ఒక పద్ధతి ప్రకారం పని చేస్తున్నాం, ఒక విధంగా ఆలోచిస్తే మీరు చెప్పవలసింది ఇప్పుడు మీరు ప్రజలకు ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వాలి, నాకు కాదు. కృష్ణా జిల్లాలను మీరు చూస్తే చాలా హారిబుల్‌గా వుంది. ఆ రోజున వీళ్లంతా ఎంత హెసిటేషన్ చేశారంటే.....

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

చిన్నారెడ్డి గారూ, అసెంబ్లీలో మీరు మాట్లాడిన స్పీచ్ అంతా మేము చూశాము. తప్పులేదు, అది మీ వాళ్లంతా ఎండార్స్ చేసినందుకు చాలా సంతోషం. '' కృష్ణా డెల్టాకు 50 టి.యం .సి.,ల నీళ్లు ఇవ్వాలి. గవర్నర్‌ను కలిసిన కృష్ణా జిల్లా పరిరక్షణ సమితి. సాగర్ నీళ్లపై తాడో,పేడో తేల్చండి. కృష్ణా డెల్టా రైతు నేతల డిమాండ్, 15 దాటితే రాజీనామా – కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ.,ల హెచ్చరిక. అది ఎం.ఎల్.ఏ.,ల ఉద్దేశ్యం, ఇప్పుడు చూస్తే ఒకే ఎం.ఎల్.ఏ., వున్నాడు. ఇక్కడ ఎం .ఎల్.ఏ.,లు ఎవరూ లేరు.ఒక్క ఎం.ఎల్.ఏ., వున్నారు. దానిని బట్టి చూస్తే వాళ్లకు దీనిపైన ఎంత వుందో అర్థమవుతుంది. "Six Krishna delta MLAs. seek A.P.C.C. permission to resign" అంటే మీరుగాని ఇది చేయకపోతే మాకు పర్మిషన్ ఇవ్వండి. మేము ఇమ్మిడియట్‌గా ఇది చేస్తామని. అదే మాదిరిగా అధ్యక్షా "Sagar waters - Three MLAs threaten fast unto death." అంటే ఈ రోజు మాత్రం నీళ్ల మీద ఇంత సీరియస్‌గా డిస్కషన్ జరుగుతూ వుంటే ఇక్కడ లేరు గాని మనుషులు చనిపోడానికి కూడా సిద్ధంగా వున్నామని చెప్పి మీరు మాట్లాడుతున్నారు. అదే మాదిరిగా అధ్యక్షా, "MLA. stands in water for four hours." ఇంకొకరు నాలుగు గంటలు కూర్చొని ఆయన ఇదే చేశాడు. దీని పైన నల్గొండలో ఒక విషయం అర్థం చేసుకోవాలి. మైసూరా రెడ్డి గారు చెప్పిన దానిలో కొంతమంది ఒకరిద్దరు వ్యక్తులు డిఫర్ కావచ్చేమో గాని it is dangerous if the party units of districts differ కావడం చాలా ప్రమాదకరం . ఇదే దానిపైన శ్రీశైలంలో కాంగ్రెస్ పార్టీ స్టాండ్ అయ్యి, అక్కడి నుంచి నీళ్లు వదిలి పెట్టకూడదు, 854 వరకు పెంచి తీరాలని వీరి డిమాండ్. లేకపోతే ఇక్కడంతా కూడా .......

( కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

మీరు కాదు, అక్కడ హెసిటేషన్ చేసిన వారి గురించి చెప్పేది. చెప్పినా మారరు. అదే పార్టీకి సంబంధించిన శ్రీనివాస్ వున్నారు, నల్గొండ ఎం.ఎల్.ఏ.,లు కొంతమంది ఇప్పుడు వాళ్లు వెళ్లిపోయారు గాని మొత్తం నల్గొండ జిల్లా అంతా బంద్ చేసి ఆయన సాగర్‌లో పడుకొని జలకాలాడి, ఆయనైతే ఆ రోజు చెప్పింది ఎట్టి పరిస్థితులలో ఈ లెవెల్ కంటె తగ్గించి కృష్ణా డెల్టాకు నీళ్లు ఇస్తే మేము ఒప్పుకోమని ఆయన అన్నారు. ఆయన పక్కనే వున్నారు వెంకటేశ్వరరావు గారు. వాళ్లు ఏ విధంగా తయారయినారంటే నీళ్లు ఇవ్వకపోతే మొత్తం ఏదో జరుగిపోతుందని పెద్ద ధర్నా చేసి ఒక ఇష్యూ చేశారు. ఆల్ పార్టీల వాళ్లు వచ్చారు. మూడు ప్రాంతాల నుండి వచ్చిన వాళ్లు మాట్లాడారు. కడకు ఏ నిర్ణయం తీసుకున్నారో వాళ్లకే అర్థం కాలేదు. నేను చెప్పాను ఫస్ట్ ప్రయారిటీ త్రాగు నీటికి ఇవ్వాలి, రెండో ప్రయారిటీ ఏవైతే కృష్ణాలో పంటలు వేశారో, అక్కడ కూడా కొంత సమస్య వుందని మేము ముందుగానే చెప్పాము. కృష్ణా డెల్టా, కృష్ణా రివర్ అంతా కూడా సమస్య వుంది. సమస్య వున్నప్పుడు మెట్ట పైరులు వేసుకోమన్నాము. వర్షాధార పంటలు వేసుకోమన్నాము. 70,80 శాతం నాగార్జునసాగర్ రైట్ కెనాల్‌లో, లెఫ్ట్ కెనాల్‌లో మెట్ట పైరులు వేశారు. కృష్ణాలో మాత్రం వాటర్ లాగింగ్ వల్ల వేయలేదు. అక్కడ వీలైతే ఇస్తామన్నాం. మినిష్టరు కూడా ఇప్పుడు అదే చెప్పారు. 21 టి.యం.సి.,ల నీళ్లు నాగార్జునసాగర్ క్రిందకు జనరేట్ అయ్యి దానికి నీళ్లు వచ్చాయి. 9 టియంసి.,ల నీళ్లు మనం సప్లిమెంట్ చేశాము. నేను ఇక్కడ నీళ్లు యిచ్చి పంటలు కాపాడదామంటే కృష్ణా జిల్లా ఎం.ఎల్.ఏ., కూర్చొని ఆమరణ నిరాహార దీక్ష చేసి పదివేల క్యూసెక్స్ నీళ్లు దినానికి ఇవ్వాలి, 80 టియంసి.,ల నీళ్లు ఇవ్వాలని అక్కడ అడిగితే ఆ రోజు మేము చాలా స్పష్టంగా చెప్పాము. పంటలు కాపాడతామంటే దానికి ఒప్పుకోకుండా మా శర్మ గారు పాపం అధ్యక్షా, మీకు ఎంతవుందో ప్రజలే చూస్తున్నారు. ఇక్కడ ఎవరూ లేరు. పంటలు కాపాడుకోమని నేను పదే,పదే ఎప్పటి నుంచో చెబుతూ వుంటే పదివేల క్యూసెక్స్ ఇవ్వాలి, అదే మాదిరిగా వీళ్ల కాంగ్రెస్ నేతలు శర్మగారు అక్కడికి వెళ్లి, అక్కడి అరేంజ్‌మెంట్స్ చూస్తున్నారు. ఆయన దగ్గరకు పోయి నీళ్లు కావాలంటే గవర్నమెంటు కూడా కీన్‌గా వున్నారు. పంటలు కాపాడతామంటే శర్మగారు 80 టియంసి., నీళ్లు ఇస్తామన్నారు కాబట్టి మేము హెసిటేషన్ నుండి లేస్తున్నామని చెప్పి మీరు లేచి వెళ్లిపోవడమే కాకుండా తరువాత రోజు మరలా స్టేట్‌మెంట్ ఏమి ఇచ్చారండి? అధ్యక్షా. ఆ రోజే మేము ఈ ప్రభుత్వానికి వార్నింగ్ ఇస్తున్నాం అన్నారు. 80 టియంసి.,ల కంటె తక్కువిస్తే మాత్రం ఈ ప్రభుత్వం భరతం పడతామని మరలా మీరే వార్నింగ్ ఇచ్చే పరిస్థితి వస్తే ఏ విధంగా చెప్పాలో నాకు అర్థం కావడం లేదు. రెండో విషయం ఇప్పుడే అసెంబ్లీలో చూశాము. కొంతమంది కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ.,లు పులిచింతల కావాలని అంటారు. ఒకరిద్దరు కాదు, మా వాళ్లందరూ పులిచింతల కావాలంటున్నారు. మా తెలుగుదేశం పార్టీ నిర్ణయం పులిచింతల కావాలని. యునానిమస్‌గా ఒక్కటే వాయిస్. No difference of voice. మీరు గుర్తు పెట్టుకోవాలి. మీరు చెప్పగలుగుతారని ఇప్పుడు నేను అడుగుతున్నాను. ఇప్పుడు మీపార్టీని నేను సవాలు చేస్తున్నాను. మీ పార్టీ చెప్పలేరు. మీరు చెప్పే పరిస్థితిలో లేరు. అదీ మీ పార్టీ. నేను ఏమి చెప్పాలో అర్థం కాదు కాని ఇది ఒక నేషనల్ పార్టీ అని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. మా హోం మినిష్టరు గారు ఒకటే అడిగారు. ఈ రోజు భీమా కావాలి. దానిని ఎట్టి పరిస్థితులలో ప్రారంభిస్తాము. సంగంమండకు వంద కోట్లు ఖర్చు పెడుతున్నాము. రేపు రాబోయే రోజులలో భీమాకు కూడా సమగ్రంగా పర్మిషన్ ఇచ్చి పనిని ప్రారంభిస్తామని తెలియజేసుకుంటున్నాను. దీనితో సమానంగా పులిచింతల కూడా కావాలి. దానిని ప్రారంభించవలసిన అవసరముందని, రెండూ సైమల్టేనియస్‌గా ప్రారంభిస్తాము. ఈరోజున నేను మీపార్టీని అడుగుతున్నాను. కృష్ణా నదిలో నీటి సమస్య వచ్చింది. ఒక్కటే సింగిల్ వాయిస్. No difference of voice. ఈ రోజు టి.ఆర్.యస్. మాదిరిగా ఆల్మట్టి ఎత్తు పెంచమని, రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీసే పరిస్థితి వస్తే కూడా మీరు సపోర్టు చేసే పరిస్థితి వుంది. మీరు ఇన్‌డైరెక్ట్‌గా, డైరెక్ట్‌గా సపోర్టు చేస్తున్నారు. అది మీరు ఎందుకు చేస్తున్నారో, మీకు ఏమి రాజకీయం వస్తుందో నాకు తెలియదు గాని ఇంకొక విషయం కూడా గుర్తుపెట్టుకోవాలి. ఈ హౌస్‌లో నేను చాలాసార్లు చెప్పాను. తెలంగాణా ప్రాంతంలో వెనుకబడిన ప్రాంతాలు వున్నాయి. రాయలసీమలో వెనుకబడిన ప్రాంతాలు వున్నాయి. ఆంధ్రలోని కోస్టల్‌లో వెనుకబడిన ప్రాంతాలు వున్నాయి.

మ. 2.30

అధ్యక్షా, ఈ మూడు ప్రాంతాలలో కూడా మ్యాక్సిమమ్ అభివృద్ధి చేసినది తెలుగు దేశం ప్రభుత్వమే. వాళ్లను కావాలంటే తెలంగాణా ప్రాంతాలలో డిస్కస్ చేయమని పోయిన అసెంబ్లీలో డిస్కస్ చేయమన్నాము, వాళ్లు డిస్కస్ చేయలేదు. ఎందుకంటే వాస్తవాలు బయటపడతాయని. వాస్తవాలు బయట పడితే వాళ్లు బయటచెప్పుకోలేరు. కాబట్టి వాళ్లు మాట్లాడే పరిస్థితులలో లేరు. ఈరోజు కాంగ్రెస్‌పార్టీని అడుగుతున్నదేమిటంటే, కృష్ణా నీళ్లలో వ్యత్యాసం లేదు. అదే నీళ్లు వాడుతున్నారు. ఈ సంవత్సరం కృష్ణా క్యాచ్‌మెంట్‌లో ఇబ్బంది వచ్చింది, పైన నీళ్లు రాలేదు. నేను త్రాగడానికి నీళ్లు ఇచ్చినతరువాత నీళ్లు మిగిలితే నాగార్జునసాగర్ క్రింద కొంత వాటర్ వచ్చింది. ఆ వాటర్‌తో పంటలు వేసుకున్నారు. ఆ పంటలను కాపాడుదామని నేనంటే, పార్టీకి ఒకొక్క మాట మాట్లాడుతున్నారు. నిన్న ప్రతిపక్ష నాయకులు అన్నారు, అవును, మా పార్టీ విధానం జిల్లా జిల్లాకు ఒకటి మాట్లాడుతాం, ప్రాంతానికి ఒకటి మాట్లాడుతామని. వారు సమర్థించే పరిస్థితి ఉంటే నేను ఏమి మాట్లాడలేను. డెమోక్రసీలో కొన్ని విభేదాలు రావచ్చు, వచ్చినతరువాత అందరూ కూర్చొని కన్సెన్సస్ తెచ్చుకోవాలి. ఇంటర్నల్ డెమోక్రసీ ఉండాలేమో కాని రెచ్చిపోయి వారు రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నం చేసారని నా ఉద్దేశ్యం. వారు అనంతపురంలో అజిటేషన్ పెట్టారు, కర్నూల్‌లో, కృష్ణా, నల్గొండలలో కూడా పెట్టారు. ఒక వ్యక్తిపై అందరికీ నిమ్మరసం ఇస్తారు వారు. ఇది బ్రహ్మాండమైన డెమోక్రసీ అని నాకు ఏ మాత్రం అనుమానం లేదు. అలాంటి డెమోక్రసీని ఏ విధంగా రెచ్చగొడుతున్నారో,ఎందుకు రెచ్చగొడుతున్నారో వారికే అర్థం కావాలి. ప్రజలు చాలా స్పష్టంగా ఆలోచిస్తున్నారు. మనమందరం కలసి ప్రజాసమస్యలు పరిష్కారం చేయాలి. అదే మాదిరిగా నీళ్లు ఉన్నప్పుడు, కరవు వచ్చినప్పుడు సమిష్టిగా ఆలోచించుకొని ప్రయారిటీస్ చేసుకొని వారి పార్టీ పరంగా సూచనలు ఇచ్చి అందరికీ న్యాయం చేయండి, తగు విధంగా చేయండి అనేది పోయి ఎక్కడికి అక్కడే చెబుతున్నారు. ఈ విధంగా చేస్తే రాజకీయ లబ్ధి వస్తుందనుకుంటే మాత్రం వారికి రాజకీయ లబ్ధి రాదు. ప్రజలు తప్పకుండా అపార్థం చేసుకుంటారు. తెలుగుదేశం పార్టీ ఈ రాష్ట్రంలో న్యాయం చేయడం కోసం, అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయడం కోసం ముందుకు వెళ్తుందని తెలియజేసుకుంటున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ఎక్కడైనా రైతులు కాని రైతులకు సంబంధించిన బాధలు కాని ముఖ్యమంత్రి గారికి అవహేళన తప్ప మరొకటి కాదు. వారు ఇష్టం వచ్చినట్లుగా అవహేళన చేస్తున్నారు, వారి టైం బాగుంది. ఇంకెన్ని రోజులు చేయగల్గుతారో అన్ని రోజులు చేస్తారు. ప్రజలు అన్నీ చూస్తునే ఉంటారు. ఇవ్వాళ కాకపోతే రేపు ఆయనకు సరైన రీతిలో సరైన పద్ధతిలో జవాబు చెబుతారు. నిరాహారదీక్షలు చేసినప్పుడు, తెల్లవాళ్లు కూడా మహాత్మా గాంధీ గారిని ఇదే రీతిలో అవహేళన చేశారు. ఇది ఏమి కొత్త కాదు. అలాంటి వాళ్లు చాలా మంది వస్తారు, చాలా మంది చరిత్ర గర్భంలో కలసిపోతారు. సమస్యకు మూల కారణం వారే. సమస్యను ఇంత దూరం తీసుకొచ్చింది కూడా వారే, సమస్యను ఇంత జటిలం చేసింది వారే. ప్రాజెక్టులు కట్టినప్పుడు యం.డి.ఎల్స్ ఉంటాయి, డ్రింకింగ్ వాటర్‌కు తప్ప దానిని తగ్గించకూడదనే విషయం తమకు తెలుసు. వారు ఇవ్వాళ ఏమి చెబుతున్నారంటే, కేవలం డ్రింకింగ్ వాటర్ కోసం అంతో ఇంతో తగ్గించామని చెబుతున్నారు. ఒక్క దాని మీద ఛాలెంజ్‌కి సర్ధంగా ఉన్నారా. ఎం.డి.ఎల్స్ ఒక్క డ్రింకింగ్ వాటర్‌కి మాత్రమే తగ్గించారు. కరెంట్ కావలసివచ్చినప్పుడల్లా రైతాంగానికి సంబంధించిన సేద్యపునీరు, కరెంట్ ముఖ్యం అనే ఆలోచన ఎప్పుడూ చేయలేదు. పోయిన సంవత్సరం ఆగస్టు 15వ తేదీనాడు అందుకు సంబంధించి క్వాలిటీ పవర్ ప్రతి గ్రామంలో ఇస్తామని పాత సబ్‌స్టేషన్‌ల దగ్గర ఫోటోలు తీయించుకున్న ఘనత వారికే దక్కింది. పాత సబ్‌స్టేషన్ల దగ్గర, ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర ఫోటోలు తీసుకున్నారు. ఆగస్టు నెల 15వ తేదీ నుండి 24 గంటలు కరెంట్ ఇస్తామని చెప్పారు. 24 గంటలు కరెంట్ కావాలని బీద వర్గాల వారు ఏడ్చారా అండి? గ్రామాలలో రైతాంగం పగలు కూడా కరెంట్ ఇవ్వండి, గ్రామాలలో గృహస్తులు సాయంత్రం 6 నుండి రాత్రి 9 దాకా కరెంట్ ఇవ్వండి అంటే ..............................................

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా కౌల్ అండ్ షెక్థార్ అని మన శాసనసభలో .... with all apology నేను వేరుగా చెడుగా చెప్పడం లేదు. మళ్లీ మైసూరా రెడ్డి గారు అది ఎట్లా అంటారేమో. వాళ్లు లేవగానే కౌలని అనుకుంటాము, వీళ్లు లేవగానే షెక్థార్ అనుకుంటాము. ఇంతకు ముందు కౌలు గారు లెగిసి మీ డిస్కషన్ ఎటు పోతుంది, మా నోటీస్ ఏమిటి, డిస్కషన్ ఏమిటని అన్నారు. రాజశేఖర రెడ్డి గారు ఇప్పుడేమి మాట్లాడుతున్నారు, పవర్ గురించి మాట్లాడుతున్నారు. కృష్ణానదులు వదిలేసారు,

ఇప్పుడు పవర్ గురించి మాట్లాడుతున్నారు. అసలు వాళ్ల పాలసీ ఏమిటని ఈరోజు మా హోంమినిస్టర్ గారు కూడా అడిగారు, నేను నిన్నటినుండి అడుగుతున్నాను, ముఖ్యమంత్రి గారు రోజూ అడుగుతున్నారు. కృష్ణా నదిలో ఉన్న నీళ్లు ఎంత, నీటి నిల్వలు ఎంత? ఆయకట్టు వివరాలు అన్ని ఇచ్చాము. దయచేసి వారంతా మాకు సహకరించాలి, ప్రభుత్వం ఇబ్బందిలో ఉంది, రైతాంగం ఇబ్బందిలో ఉంది, ఆయకట్టుని కాపాడాలి. వివిధ ప్రాంతాలలో ఆందోళనలు కలుగుతున్నాయి వాళ్ల ఆందోళనలను దృష్టిలో పెట్టుకొని పార్టీ పరంగా సలహాలు, సూచనలు చేయాలి. అది మాట్లాడడం లేదు. పోని, పెద్దలు మైసూరా రెడ్డి గారు రెయిజ్ చేసిన దానిపైన డిస్కషన్ ఆ నోటీస్‌కే కన్‌ఫైన్ అయి మాట్లాడతారనుకుంటే తిరిగి పవర్‌కి వెళ్తారు. కౌలు గారు మళ్లీ లెగిసారు, ఆ కౌలు గారు నాకు చెబుతారు పాయింట్ ఆఫ్ ఆర్డర్. వారు ఎడమ వైపే కాదు, కుడి వైపు కూడా చెబితే బాగుంటుంది. నోటీసుకు కన్‌ఫైన్ అయి మాట్లాడితే బాగుంటుంది.

డా.యం.వి. మైసూరా రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెప్పే ముందు మేము చెప్పాము. వాళ్లు చెప్పేది వాళ్లు చెబుతున్నారు, మేము చెప్పేది మేము చెబుతున్నాము. మీ వ్యవహారం ఏ విధంగా ఉందంటే, చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నట్లుగా ఉంది. శ్రీశైలం లెవల్స్ నా దగ్గర ఉన్నాయి. నాగార్జున సాగర్ లెవల్స్ వారు ఫర్నిష్ చేస్తే రెండు కలిపి చెప్పగలను. నాగార్జునసాగర్‌లో కాని శ్రీశైలంలో కాని ఏదో ఇంజనీరింగ్ సాంప్రదాయాల ప్రకారం ఇంకా ఏవో ఉన్నాయి. ఎందుకంటే ఎం.డి.ఎల్‌లో 2003-2004లో కేవలం మంచినీటి కోసం ఇబ్బంది ఉంది కాబట్టి వాడుతున్నామని మంత్రి గారు చెప్పారు. పది నిమిషాల క్రితం మా సమాధానం రాక ముందు చెప్పారు.

మ. 2.40

చెప్పినప్పుడు నేను అడుగుతున్నాను. వీటన్నిటికీ సమాధానం చెబితే, పార్టీపరంగా ఏదయినా చెప్పగలుగుతాము. శ్రీశైలంలో జూన్,99 న ఎఫ్.ఆర్.ఎల్ 828 అడుగులు ఉంది. జూన్,2001న కూడా 814 అడుగులే ఉంది. జూన్ 2002లో 800 అడుగులు ఉంది. జూన్ 2003లో 763 అడుగులు ఉంది. ఇది బాగానే ఉంది. మంచినీరుకు వాడుతున్నాము అన్నారు. మిగతా సంవత్సరాలలో మంచి నీటి సమస్య వచ్చిందా? రాలేదు. 2002-03లో నెల వారీగా చూస్తే, జూన్ 1వ తేవ, 15వ తేదీన డిస్చార్జెస్ తీస్తారు. తీసినప్పుడు 2002-03 జూన్ వరకూ కాలిక్యులేట్ చేస్తే, దాదాపు 300 టి.ఎం.సిలు శ్రీశైలం నుంచి వాడారు. జూన్ 2002లో నీటి మట్టము తీసుకుని, జూన్ 2003 వరకూ నీట మట్టం తీసుకున్నప్పుడు సుమారుగా 300 టి.ఎం.సిలు శ్రీశైలం నుంచి డ్రా చేశారు. నా వద్ద నాగార్జునసాగర్ ఫిగర్స్ లేవు. డ్రా చేసినప్పుడు లెఫ్ట్ బ్యాంక్‌కి 35 టి.ఎం.సిలు వాడారు. 45 టి.ఎం.సిలు రైట్ బ్యాంక్‌కు వాడారు. డెల్టాకు 127 టి.ఎం.సిలు వాడారు. మొత్తం 207 టి.ఎం.సిలు వాడారు లాస్ట్ ఇయర్ కూడా. ఖరీఫ్ వచ్చినా నీరు ఇవ్వలేము, డెల్టా పంటలను పరిరక్షిస్తాము, మిగతాది మంచినీరుకు ఇస్తాము అని నాగార్జునసాగర్ రైట్, లెఫ్ట్ కెనాల్స్‌కు ఇస్తామని నీరు ఇచ్చారు. 100 టి.ఎం.సిల నీరు ఎక్కడకు పోయాయి 300 టి.ఎం.సిలు డ్రా చేసినప్పుడు? అది పవర్‌కు పోయిందనే మాట చెబుతున్నారనుకుంటున్నాను నాకు తెలిసినంత వరకూ. ప్రకృతి వైపరీత్యం అంటే మా పార్టీ తప్పకుండా సహకరిస్తుంది. ప్రకృతి వైపరీత్యం వచ్చింది సహకరించండి అంటే సహకరించేవారము. దాంతో పాటు జలాశయాల మెయిన్‌టెనెన్స్‌లో పూర్తిగా వైఫల్యం చెందిందనడానికి నిదర్శనంగా ఇది చెబుతున్నాను. మీ వైఫల్యాన్ని పెట్టుకుని, మీరు చెప్పండి, మీరు చెప్పండి అంటే మమ్మల్నేం చెప్పమంటారు? గత నాలుగు సంవత్సరాల నుంచీ నాగార్జున సాగర్‌లో జూన్‌కి ఏ లెవెల్ ఉంది? శ్రీశైలంలో ఏ లెవెల్ ఉంది చెప్పమనండి. కరెక్ట్‌గా మా పార్టీ స్టాండ్ తప్పకుండా చెబుతాను. మేము ఒకటే అడుగుతున్నాము. ఈ సంవత్సరం కరవు వచ్చింది. ముఖ్యమంత్రిగారు ఇప్పుడే చెప్పారు. నిన్న మేము చెప్పామని చెప్పారు. అడ్వర్టయిజ్‌మెంట్స్ వేసుకున్నారు. ముఖ్యమంత్రిగారితో మేము సమావేశం అయినప్పుడు ఈ సమస్య ప్రతి సంవత్సరం ఉత్పన్నం అవుతుంది, ఆల్‌మట్టి నిర్మాణం చేసిన తరువాత, మహారాష్ట్ర ప్రాజెక్టులను నిర్మాణం చేసిన తరువాత, ఎం.డి.ఎల్ క్రిందకు పోతే, డెడ్‌స్టోరేజ్‌కి పోతే, ఈ సమస్య ప్రతి సంవత్సరం ఉత్పన్నం అవుతుందని చెప్పాము. కనీసం ఈ సంవత్సరం అయినా ఆలోచిస్తారా అంటే సెప్టెంబర్ 15 వరకూ ఎంత నీరు అయినా రానివ్వండి ఇన్‌ఫ్లోస్‌లో శ్రీశైలంలో, నిలుపుతాము అన్నారు. సరే, సెప్టెంబర్ 15 వరకూ

రాకపోతే చెయ్యగలిగేది ఏమీ లేదు. అప్పుడు టి.డి.పి వారూ, మేము ఉన్నాం అందరం ఉన్నారు. అందరం కలసి మాట్లాడాము. సెప్టెంబర్ 15 వరకూ నిలపండి, వస్తే ఏమయినా సహాయం చెయ్యండి క్రిందకు, కెసి కెనాల్‌కు కానీ, ఎస్.ఆర్.బి.సికి కానీ తెలుగుగంగకు కానీ ఇవ్వండి, సహాయం చెయ్యండి లేకపోతే మీరే ఏదయినా ఆలోచించండి, వచ్చిన డిస్‌చార్జ్ వాడుకోండి, డెల్టాలో వాడుకోండి, ఎక్కడయినా కరవు ప్రాంతాలలో వాడుకోండి అన్నాము. ఆ 15వ తేదీ వరకూ చూశారా? 854 అడుగులు వచ్చే వరకూ చూశారా? లేదు. చూడలేదు. మా సోదరీమణిని నేను తప్పు పట్టే అవసరం లేదు , మేమంతా ఒకటే వాయిస్ అని తప్పట్లు కొట్టించుకున్నారు. బాగానే ఉంది. నేను ఏమీ అనలేదు. మా అందరితో కలసి వచ్చి అడ్వర్టయిజ్‌మెంట్స్ ఇచ్చుకున్నారు. రాయలసీమలో రైతు ప్రయోజనాలు చేకూర్చే ఉద్దేశంతో ఎం.పి భూమా నాగిరెడ్డి గారు శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు నీరు విడుదల చెయ్యకుండా, సెప్టెంబరు 15 వరకూ నిలుపుదల చేయించి, కర్నూలు, కడప పరీవాహక ప్రాంతాల రైతులకు మహోపకారం చేసిన నాయకుడికి గోస్పాడు మండల రైతులు కృతజ్ఞతాభివందనలు అని అడ్వర్టయిజ్‌మెంట్స్ ఇచ్చుకున్నారు. మళ్లీ ఏమి అన్నారు? మాకు చెప్పలేదు అన్నారు. నేను సత్యదూరం అని చెప్పడం లేదు. నా వాదనంతా ఈ సంవత్సరం ఇబ్బంది చేశారు మమ్మల్ని. గత మూడు, నాలుగు సంవత్సరాల నుంచీ మెయిన్‌టెయిన్ చెయ్యక పోవడం వల్ల. ఇప్పటికయినా మెయిన్‌టెయిన్ చేస్తారా మంత్రిగారు అన్నాము. చెయ్యగలిగేది ఏమీ లేదు. పోయిన సంవత్సరం పోయింది. ఈ సంవత్సరం అయినా జాగ్రత్త పడతారా అంటే మంత్రిగారు పశ్చాత్తాపం లేకుండా మీరు చెప్పండి, మీ పార్టీ తరఫున చెప్పండి అంటే ఏం చెప్పాలి? కృష్ణా జలాల మీద సమస్య ఇది. సరే ఇర్రిగేషన్ డిమాండ్ గురించి మార్చిలో వచ్చినప్పుడు మాట్లాడవచ్చు. అది వేరే సమస్య.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః మైసూరా రెడ్డిగారు మాట్లాడిన దానికి క్లారిఫికేషన్. ఆ రోజే నేను చాలా క్లియర్‌గా చెప్పాను. వారూ వచ్చారు. నిన్న కూడా చెప్పాను. ఆ రోజున చెప్పింది వంద శాతం కరెక్ట్‌గా చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. 854 అడుగులు ఉంచడానికి ప్రయత్నం చెయ్యండి సెప్టెంబర్ 15 వరకూ, వర్షాలు పడకపోతే ఏమీ చెయ్యలేరు, సెప్టెంబర్ 15 తరువాత రెవ్యూ చేసుకుందాము ఆ తరువాత కావాలంటే త్రాగునీరుకు, దేనికి కావాలంటే దానికి ఉపయోగించుకోవచ్చు, శ్రీశైలం రిజర్వాయరులో నీరుఉంటే, క్రిందకు రిలీజ్ చెయ్యవచ్చు అంటే నేను తప్పకుండా ప్రయత్నం చేస్తామని చెప్పాను. ఇటీ వల రెండు, మూడు సంవత్సరాలుగా కరవు వచ్చింది. కరవు వచ్చినప్పుడు, ఆ వాటర్ వదిలాము. ఎక్కడా కూడా లెవెల్స్ మెయిన్‌టెయిన్ చెయ్యలేకపోయాము, ప్రయత్నం చేస్తాను అన్నాను. పంటలు ఎండిపోయే పరిస్థితి, త్రాగు నీటికి సమస్య వస్తే, హామీ ఇవ్వలేము, సిన్సియర్‌గా ప్రయత్నం చేస్తాము, నిలుపుతాము అని ఆ రోజే పవర్ జనరేషన్ నిలిపాము. ఆ విధంగా పవర్ జనరేషన్‌కు ఉపయోగించలేదు కానీ త్రాగు నీటి కోసం కృష్ణా డెల్టా కోసం 8.5 టి.ఎం.సిల నీరు అక్కడ నుంచి రిలీజ్ చేసి, ఆ పంటలు కాపాడాము తప్ప మరొకటి కాదు. ఆ రోజే కాదు ఈ రోజు కూడా అదే మాట చెబుతున్నాను. మీ ఉద్దేశం అక్కడ పంటలు ఎండిపోతాయి అని చెప్పలేదు. క్రిందికి వాటర్ ఉపయోగించండి, నాగార్జున సాగర్‌లో ఉపయోగించండి, వీలు కాని పరిస్థితి వస్తే తప్ప, వీలయినంత కాపాడగలిగినంత కాపాడితే 854 అడుగులకు వస్తే మాకు కూడా నీరు వస్తుంది అంటే దానికీ ఒప్పుకున్నాము. ఎండిఎల్ గురించి మాట్లాడుతున్నారు. మేము వచ్చాకే మార్చలేదు. 1998-99లో 797 అడుగులు , అంతకు ముందు 1990-91లో 812 అడుగులు, 1991-92లో 796 అడుగులు, 1992-93లో 797 అడుగులు, 1993-94లో 797 అడుగులు ఉంది. కాబట్టి వేరియెస్ టైమ్స్ చూస్తే ఈ విధంగా జరిగింది. మీ ప్రభుత్వంలో కూడా బిలో ఎం.డి.ఎల్ కి తీసుకుపోయారు. ఆ విధంగా జరిగింది తప్ప వేరు కాదు. పవర్ జనరేషన్‌కు చేశాము. పవర్ ఎవరికి ఇచ్చాము? రాయలసీమ, తెలంగాణాలో మెట్ట ప్రాంతాలలో ఇచ్చాము. పంటలు వేసుకున్నారు. వాటిని కాపాడే విధంగా ప్రభుత్వం చేసింది తప్ప మరొకరికి ఇవ్వలేదు. అదే కాకుండా పవర్ జనరేషన్‌కు తగ్గించి, పంటలు కాపాడవలసినవి కాపాడడానికి నీరు ఇచ్చాము. నల్గొండ గురించి చెప్పారు. 30 వేల ఎకరాలు వేశాము, పంటలు ఎండిపోతే ఒకటి, రెండు తడులకు ఇవ్వాలని అన్నారు. దానికి ప్రిపేర్ అవుతున్నాము. ఆ విధంగా త్రాగు నీటికి, పంటలు కాపాడడానికీ ప్రయత్నం చేస్తున్నాము. ఈ విధంగా వక్రీకరించి మాట్లాడడం కరెక్ట్ కాదు. ఆ దృష్టితో ఉన్నాము. రేపు కూడా ఆ దృష్టితోనే ముందుకు పోతున్నాము. ఈ రోజు కూడా నాగార్జున సాగర్‌లో వర్షాలు వచ్చి 14 వేలు 15 వేల క్యూసెక్కుల నీరు వస్తే, వెంటనే శ్రీశైలంలో నీరు నిలిపాము. వాడలేదు. శ్రీశైలంలో వదిలిన నీరు

నాగార్జున సాగర్‌కు పోతుంది. అక్కడ నుండి కృష్ణా డెల్టాకు, త్రాగు నీరుకు ఎంత కావాలో అంతే ఇస్తున్నాము. పెద్ద వర్షం వస్తే, 60, 70 టి.ఎం.సిలు వస్తే అప్పుడు ఇవ్వవచ్చని అది కూడా స్టోర్ చేస్తున్నాము. కర్నాటక ముఖ్యమంత్రిగారితో మాట్లాడి నీరు అడిగాము. మాగ్జిమం ఒకేసారి ఇస్తే, 40,50 టి.ఎం.సిలు ఇస్తే ఆ నీరు రిలీజ్ చెయ్యగలిగితే వెలుగోడుకు 5 టి.ఎం.సిలు ఇచ్చే అవకాశం ఉందేమో దానిని కూడా ఎక్స్‌ప్లోర్ చేస్తున్నాము. నాగార్జున సాగర్ రైట్ కెనాల్ కానీ లెఫ్ట్ కెనాల్ కానీ, కృష్ణా డెల్టా కానీ, జూరాల లింక్ కెనాల్ కానీ సమగ్రంగా ఆలోచిస్తున్నాము. అన్ని ప్రాంతాలకు కూడా న్యాయం చెయ్యడానికి పని చేస్తున్నాము.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఇప్పుడు చెబుతూ కూడా అప్పుడెప్పుడో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా , 1989-90, 1990-91లో ఎం.డి. ఎల్ మెయిన్‌టెయిన్ చెయ్యలేదు అన్నారు. ముఖ్యమంత్రిగారూ ఆ రోజున ఆల్‌మట్టి పూర్తయిందా? ఇంత మటుకు ఆలోచన మీకు ఉండదా? ఆల్‌మట్టి డ్యాం ఎప్పుడు పూర్తయింది? పూర్తయింది కాబట్టే సమస్యలు వచ్చాయి. ఆ రోజు కాలేదు. ఎం.డి.ఎల్‌కి కిందకు పోయినా కూడా ఇబ్బంది లేకుండా కావలసిన నీరు వచ్చేది. అన్నీ నిండేవి. కనీసం ఇప్పుడయినా చేసిన తప్పు కొంతలో కొంతయినా రియలైజ్ చేసి, తప్పయింది, ఈ సారి జరగకుండా చేద్దాము అన్న ఆలోచన లేదు. ఎంత సేపూ మా మీద బురద జల్లాలనే కార్యక్రమం చేస్తున్నారు.
మ.2.50

ఇష్టం వచ్చినట్లుగా దబాయిస్తున్నారు. రాయలసీమలో ఒక మాట మాట్లాడతారు. కోస్తా ఆంధ్రలో ఒక మాట మాట్లాడతారు. తెలంగాణాలో ఒక మాట మాట్లాడతారు.

శ్రీ ఆర్. వెంకటేశ్వర రావు(గుడివాడ):- మీరే మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- నేను అడుగుతున్నది కృష్ణా జిల్లాలో మా శాసన సభ్యులు నిరాహార దీక్ష చేసినప్పుడు ఎర్నేని సీతాదేవి భర్త నాగేంద్రనాధ్ మావాళ్లతోబాటు చేయలేదా? ఆయన మా పార్టీనా, మీ పార్టీనా? చెప్పండి ఏ పార్టీనో? ఇంత సమస్య వచ్చినప్పుడు ఈ సమస్య కోసం మిర్యాలగూడ మునిసిపల్ చైర్మన్ గారు మీకు రాజీనామా పంపించారా, లేదా? అది ఒప్పుకోరు. మీకు సంబంధించిన నంద్యాల ఎమ్.పి భూమా నాగిరెడ్డి గారు ---

(అంతరాయం)

పేపర్లలో వచ్చింది. రాజీనామా చేస్తాను అని చెప్పి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు:- రాజశేఖర రెడ్డి గారు. ఒక్క నిముషం. మేము చాలా స్పష్టంగా చెబుతున్నాము. మా పార్టీలో ఒకరో, ఇద్దరో ఉన్నా అవసరం అయితే మా పార్టీ వారిని వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. క్రమశిక్షణా రాహిత్యంగా ఎవరు ప్రవర్తించినా వారిని వదిలిపెట్టే సమస్య లేదు. మీరు ఏదో ఎక్జాంపుల్ చెప్పుకోవచ్చు కాని ఆయనకు కూడా చాలా స్పష్టంగా చెప్పాము. మిర్యాలగూడ చైర్మన్ ఎక్కడా రాజీనామా చేయలేదు. నా నోటీసుకు రాలేదు. ఎర్నేని సీతాదేవి గారి భర్తగారైన చిట్టిబాబుకి చాలా క్లియర్‌గా నోటీసు ఇచ్చాము. పార్టీకి వ్యతిరేకంగా చేస్తే బాగుండదు, చేయవద్దు అని స్పష్టంగా చెప్పాను. మీరు కూడా అదే మాదిరిగా ఒక స్పష్టమైన వైఖరి తీసుకోమంటున్నాము. ఇంతవరకు ఆ వైఖరి ఎందుకు తీసుకోలేదో మాకు అర్థం కావడం లేదు. కృష్ణా జిల్లా వారు చేసినా కరక్టు కాదు. అదే విధంగా నల్గొండ జిల్లా, కర్నూలు జిల్లా వారు ఎవరు చేసినా కరక్టు కాదు. మీ పార్టీ ఏమిటి, ఏ వైఖరి తీసుకుంటున్నారు అంటే అది చెప్పకుండా మీ పార్టీ వారు కూడా జాయిన్ అయ్యారని చెప్పడం

కరక్టు కాదు. నేను ఇక్కడ కూడా చెబుతున్నాను. నేను చాలా స్పష్టంగా ఉన్నాను. మా పార్టీలో ఎవరైనా ఒకసారి పార్టీ నిర్ణయం తీసుకున్నప్పుడు వారు ఆ నిర్ణయానికి కట్టుబడతారు. అందరమూ ఒక మాట మీద ఉంటాము.

డా.వై. ఎస్. రాజశేఖర రెడ్డి:– చాలా గట్టిగా చెప్పారండి. ఆర్.డి.ఎస్‌లో తూములు మూయడానికి గట్టు భీముడు గారు వస్తారు. ఆ తూములు తీయడానికి నందికొట్కూరు ఎమ్.ఎల్.ఏ గారు వస్తారు. వారిద్దరూ మీ పార్టీకి సంబంధించిన వారు కాదా?

శ్రీ మండవ వెంకటేశ్వర రావు:– మిర్యాలగూడ ఛైర్మన్ గారు కూడా అక్కడ జరుగుతున్న జల రాజకీయాలు చేసి రిజైన్ చేస్తామని గోల చేస్తేనే నీళ్లు వస్తాయి అంటే అది తప్పు అదే పరిష్కారం అయితే నేను రిజైన్ చేస్తాను అని చెప్పి దానికి నిరశనగా చేశారు తప్ప మరొకటి కాదు.

డా. జి. చిన్నారెడ్డి(వనపర్తి):– అది కరక్టు కాదు.

శ్రీ మండవ వెంకటేశ్వర రావు:– చిన్నా రెడ్డి గారు నేను చెప్పేది వినండి. Information sake I am telling. మీరు క్లారిఫై చేసుకోవచ్చు. శ్రీనివాసు గారినే అడగండి.

శ్రీ ఆర్. శ్రీనివాసు(మిర్యాలగుడ):– అధ్యక్షా, చాలా కృతజ్ఞతలు. వారం రోజుల నుంచి మైకు కావాలని మొత్తుకున్నా ఎవరూ ఇవ్వలేదు. ఈ రోజున కూడా నాకు మైకు ఇవ్వకుండా ఉంటే అసలు నేనే ఒక మైకు తెచ్చుకుందాము అనుకున్నాను. ఇక్కడ ప్రజలు చూస్తున్నారు ఒక వైపు, పాత్రికేయులు చూస్తున్నారు ఒకవైపు. అందరూ చూస్తున్నారు. గత నెల రోజులుగా కృష్ణా వాటర్ గురించి జరుగుతోంది. మా ప్రాంత ప్రజానీకం ఎన్నుకున్న ఎమ్.ఎల్.ఏని. మా ప్రాంతం కోసం నీళ్లు అడగవలసిన బాధ్యత మాకు లేదా? మా ప్రాంతానికి నీళ్లు కావాలని డిమాండ్ చేశాము. మీ పార్టీ వారు కూడా మిర్యాలగూడ నియోజక వర్గంలో డిమాండ్ చేశారా, లేదా? చెప్పండి.

శ్రీ గద్దె బాబూరావు(చీపురుపల్లి):– డిమాండ్ చేయలేదు.

(అంతరాయం)

శ్రీ ఆర్.శ్రీనివాసు:– బాబూరావు గారు మీరు కూర్చోండి. నేను చెప్పేది వినండి. మిర్యాలగూడ నియోజక వర్గంలో టిడిపి వారు కృష్ణా జలాల కోసం డిమాండ్ చేశారా, లేదా? కృష్ణా డెల్టా నీటి కోసం, రైట్ కెనాల్ నీళ్ల కోసం టిడిపి వారు డిమాండ్ చేశారా, లేదా? కెసి కెనాల్ క్రింద రాయలసీమ వారు నీటి కోసం డిమాండ్ చేశారా, లేదా? వాస్తవాలు పరిశీలించండి. కృష్ణమ్మ క్రింద చంద్రబాబు నాయుడు గారిని, రాజశేఖర రెడ్డి గారిని కూర్చోబెట్టి వాస్తవాలు పరిశీలించండి. వాస్తవాలు ఒక విధంగా ఉంటాయి. ఇంకో పక్క రెండవ మైకు ఉందని చెప్పి దబాయించితే ఎలా? మిర్యాలగూడ మునిసిపల్ ఛైర్మన్ గారు ఆ రోజు మేము నీళ్లు కావలసిందే అని అడిగినప్పుడు ఔను నీళ్లు కావలసిందే కాని నీళ్లు అడిగినా కూడా నీళ్లు లేవు కదా అని వారు చెప్పారు. తరువాత గాంధీ విగ్రహం దగ్గరకు పోయి ఆయన రాజీనామా చేస్తూ అఖిలపక్ష రైతులకు లెటరు ఇచ్చారు. జైపాల్ రెడ్డి గారు, ఉత్తమకుమార్ రెడ్డి గారు, రేబాల శ్రీనివాస్, జానారెడ్డి గారు నలుగురు రాజీనామా చేశారు. నా రాజీనామా యాక్సెప్టెడ్ అని చెప్పి మిర్యాలగూడ ఛైర్మన్ గారు చెప్పారు. ఆయన డ్రామా ఆడినప్పుడు దానికి తగినట్లుగా నేను కూడా యాక్ట్ చేద్దాము అనుకున్నాను కాని సభ్యతగా ఉండదని చెప్పి ఆగాను. ఉమా మాధవ రెడ్డి గారిని, ముఖ్యమంత్రి గారిని నీళ్లు ఇస్తారా, లేదా, లేక రాజీనామా చేస్తారా అని అడిగితే బాగుండదు విచక్షణా సభ్యతా కాదని చెప్పి నేను ఆగాను. వాస్తవాలు ఇవి. ప్రతి ప్రాంతంలో నీళ్ల కోసం అందరూ,

అన్ని ప్రాంతాల వాళ్లు, అన్ని పార్టీల వారు అడుగుతున్న మాట వాస్తవం. నల్గొండ జిల్లాలో నీళ్ల కోసం డిడిఆర్‌సి మీటింగ్‌లో విద్యాధర రావు గారి ముందు అన్ని పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానం చేశాయి. వాస్తవం కాదా? మీ పార్టీ వారు నీళ్లు కావాలని అడగలేదా? కృష్ణా జిల్లాలో వరి నాట్లు వేసుకుంటే రక్షించండి అని వడ్డే శోభనాద్రీశ్వర రావు గారు అంటారు. మీరు రాష్ట్రానికి అంతటికీ ముఖ్యమంత్రి. ఒక్క కృష్ణా డెల్టాకే కాదు. వరి ఎక్కడైనా వేసుకుంటారు. వరి పండించే వారు ఎవరైనా ప్రయత్నాలు చేయవలసిందే. కరవు వచ్చింది ఒకవైపు. నీళ్లు లేవు. అది వాస్తవం. కానీ మీ ప్రకటనలతో రైతాంగం మోసపోతున్నారు. రైతాంగం చూస్తున్నారు. ఆలోచిస్తున్నారు. ఏదో ఒక విధంగా వడ్డే శోభనాద్రీశ్వర రావు గారు నీళ్లు తీసుకు వస్తారా, లేదా? ఏదో ఒక విధంగా కోడెల శివప్రసాద రావు గారు నీళ్లు తీసుకు వస్తారా, లేదా? ఏదో ఒక విధంగా ఉమా మాధవ రెడ్డి గారు నీళ్లు తీసుకు వస్తారా, లేదా? ఏదో ఒక విధంగా భూమా నాగిరెడ్డి గారు నీళ్లు తీసుకు వస్తారా, లేదా అనే ఆలోచనలో రైతులు ఉన్నారు. ఆ భ్రమలో ఉంచడం మీకు న్యాయంగా ఉందా? మీకు బాధ్యత లేదా? కరవు చాలా తీవ్రంగా ఉంది. రైతాంగం చాలా ఇబ్బందులు పడుతున్నారు. మీరు రాజకీయం చేస్తున్నారు, రాజకీయం చేస్తున్నారు అంటున్నారు. ఈ 9 సంవత్సరాల కాలంలో రైతుల ఆత్మహత్యలు జరిగాయా, లేదా?

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్షా, డిడిఆర్‌సి మీటింగ్‌లో చైర్మన్‌గా విద్యాధర రావు గారు ఉన్నారని శ్రీనివాసు గారు మిర్యాలగూడ శాసన సభ్యులు కోట్ చేశారు. వారు ఒక్కటి గుర్తుంచుకోవాలి. వారు ఒక వ్యక్తిని నేమ్ చేసినప్పుడు, అంతే కాకుండా అక్కడ జరిగిన సంఘటన కోట్ చేసినప్పుడు వాస్తవాలు చెబితే ప్రజలు జీర్ణించుకుంటారు. వక్రీకరించి మాట్లాడడం కరక్టు కాదు. వారు చెప్పింది వాస్తవం. ఏది వాస్తవం అధ్యక్షా – నీరు కావాలని అడగడం వాస్తవం కానీ ఇతర ప్రాంతాలకు నీళ్లు వెళ్లకూడదు మాకే కావాలని అడగడం వాస్తవం కాదు. డిడిఆర్‌సి లో జరిగిన సంఘటన ఏమిటంటే అగ్రిమెంట్ 854అడుగులు కావాలి అంటున్నారు. మీరు 510 అడుగులు కావాలి అంటున్నారు. ఆ విధంగా లెవల్స్ మెయిన్‌టెయిన్ చేసుకుంటే నీళ్లు ఒక ప్రాజెక్టు నుంచి ఇంకో ప్రాజెక్టుకు వచ్చి మిగతా ప్రాంతాలకు లేటు అవుతుంది. మీకు కావలసింది మంచినీళ్లు అన్నారు. ప్రభుత్వం కమిట్ అయింది. Wherever there is scarcity, we are committed to give drinking water. Top priority is given to drinking water requirement. రెండవది – కృష్ణా జిల్లాలో కారణం ఏమంటే రీజనరేటెడ్ వాటర్ ద్వారా అక్కడ కొంత క్రాప్ వేశారు కాబట్టి దానిని సేవ్ చేయాలి కాబట్టి అవసరం అయితే దానిని కూడా సేవ్ చేస్తాము అని చెప్పాము. నాలుగు చెరువుల క్రింద పంట ఉంది అని జానారెడ్డి గారు చెప్పారు. ఆ నాలుగు చెరువుల క్రింద పంట సేవ్ చేసే విధంగా ఇన్‌క్లూడ్ చేస్తాము అంటే లెవల్ ప్రస్తావన లేకుండా డ్రింకింగ్ వాటర్ గురించి తీర్మానం చేయడానికి అందరమూ కలసి సపోర్ట్ చేశాము. -- also to save the crops రిక్వెస్ట్ చేశారు. అంతే కాని బెదిరించడం, డిక్టేట్ చేయడం చేసి 854 అడుగులు కావాలని చెప్పి పోతురెడ్డిపల్లి రెగ్యులేటరీ వద్ద వారు పట్టుకుని కూర్చుంటే మీకు 510 అడుగులు వచ్చే స్కోప్ ఎక్కడ ఉంది? 510 అడుగులు ఇస్తే కృష్ణా డెల్టా సేవ్ చేయాలన్నా వారికి నీళ్లు ఎక్కడ నుంచి వస్తాయి అని చెప్పి నేను అడుగుతున్నాను. అది ఆలోచించకుండా విచక్షణా రహితంగా మీరు మాట్లాడారు. క్రమశిక్షణా రహితంగా మీరు మాట్లాడారు. తెలుగు దేశం పార్టీలో వారు మంచినీళ్లు కావాలని అడిగారు. ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం సమగ్రంగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటుంది.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, మొత్తం మీద సబ్జెక్ట్ అయితే బాగా సెన్సిటివ్. Every one is agitated అన్న విషయంలో ఉన్నాము. అధ్యక్షా, అటువంటప్పుడు ఆ యా ప్రాంతాలకు సంబంధించిన ప్రజాప్రతినిధులుగా మీరు మేము అందరమూ గట్టిగా ఆ ప్రాంతానికి సంబంధించిన అవసరాలను గురించి హక్కులను గురించి మాట్లాడడంలో తప్పులేదు అన్న విషయాన్ని ఒప్పుకోవాలి కదా? మీ పార్టీలో కొంత నిరంకుశత్వం పాలు ఎక్కువ. డెమాక్రసీ పాలు మాకు ఎక్కువ.

(అంతరాయం)

కాని దయచేసి ఒక్కటి గమనించండి అని కోరుతున్నాను. శ్రీహరి గారు కృష్ణా జిల్లాకు వెళ్లినప్పుడు అక్కడ టిడిపి మీటింగ్‌లో ఆయనను ఎన్నెన్నో రకాలుగా ఎంతో గట్టిగా వత్తిడి తీసుకు వచ్చిన విషయం పత్రికలలో వచ్చింది కదా. ఇందులో అసత్యం లేదు కదా. అలాగే ప్రతి ప్రాంతానికి సంబంధించిన కడప, కర్నూలు జిల్లాలకు సంబంధించిన తెలుగు దేశం, కాంగ్రెస్ పార్టీ, సి.పి.ఎమ్ పార్టీలు అందరూ కలసి ముఖ్యమంత్రి గారి దగ్గరకు వచ్చారు.

మ.3.00

అట్లాగే భూమా నాగిరెడ్డి గారు రాజీనామా యిస్తాననో, మరొక విధంగానో గట్టిగా ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేశారు. ఇది ఎంత సున్నితమైనదంటే, పోయిన ఖరీఫ్‌లోనో, రబీలోనో – నాకు సరిగా జ్ఞాపకం లేదు – రాయదుర్గం నియోజకవర్గంలోని బొమ్మనాల మండలంలో యిద్దరు అన్నదమ్ములు వారికి రావలసిన నీటి వనరుల కోసం ఒకరిని మరొకరు చంపుకున్న ఘటన మర్చిపోలేము. ఇస్యూ యింత సీరియస్‌గా వున్నప్పుడు మీరు మాటిమాటికి '' ప్రతిపక్ష పార్టీగా మీరు ఏమి చేస్తారు? ఏమి జవాబు చెబుతారు'' అంటున్నారు. తప్పులు మీరు చేస్తారు. మీరు యండియల్ లెవెల్స్ మెయిన్‌టెయిన్ చెయ్యరు. మంచినీటికోసం లెవెల్స్ తగ్గించవలసి వచ్చి తగ్గించామంటే అర్థం వుంది. మంచినీటి కోసం కాకుండా కేవలం కరెంట్ ఉత్పత్తి కోసం ఎగ్జిస్టింగ్ ఆర్‌టిపిపి, బిటిపియస్‌లలో ప్రొడక్షన్ తగ్గించండని ప్రభుత్వం ఉత్తర్వులు యిచ్చి, ప్రాజెక్ట్‌లోని నీటిని డిప్లీట్ చేసి , హైడల్ పవర్‌ను ఉత్పత్తి చేసే కార్యక్రమం చేపడతారు. మీరు చేసిన తప్పులకు కారణం మేమంటారా? ఎందుకు ఈ విధంగా యండియల్ డిప్లీట్ చేశారని అడిగితే 1989లో, 1993లో చేయలేదా అంటారు. ఆ సమయంలో ఆల్మట్టి పూర్తి కాలేదు. అప్పట్లో యింతకంటే బాగా నీరు వచ్చిందని తెలిసీ తెలీనట్లు నటిస్తారా? నేను ఒకటే కోరుతున్నాను. మీరు ఏ ప్రాంతానికి సంబంధించిన అవసరాలు ఏమిటో , హక్కులు ఏమిటో, యిప్పుడు కృష్ణలో నీరు ఎంత వుందో, తుంగభద్ర ప్రాజెక్టులో నీరు ఎంత వుందో శ్వేత పత్రం యివ్వండి. ఇదీ పరిస్థితి యింత యివ్వగలము, యింత యివ్వలేము అని చెప్పండి. కనీసం యిప్పటి నుండి అయినా యండియల్ మెయిన్‌టెయిన్ చేయకపోతే , మంచినీరు యివ్వడానికి లెఫ్ట్ కెనాల్ ద్వారా అవకాశం లేకపోతే మంచినీరు యిచ్చే బాధ్యత కూడా తీసుకోరా? యండియల్ శ్రీశైలంలో మెయిన్‌టెయిన్ చేయకపోతే చెన్నయ్‌కి వాటర్ సప్లయ్ శ్రీశైలం నుండి పంపవలసింది ఎలా పంపుతారు? మద్రాస్‌కు పంపవలసిన 15 టియంసి మన నీరు కాదు కదా. మిగిలిన రాష్ట్రాలకు సంభంధించిన 10 టియంసి నీరు వుంది కదా. ఆరకంగా యివ్వకపోతే మిగిలిన 10 టియంసి నీరు ఆల్మట్టిలో impound చేసే కార్యక్రమం చేస్తారు కదా. శ్రీశైలంలో యండియల్ మెయిన్‌టెయిన్ చేయాలి కదా. కెసి కెనాల్ ప్రాంతంలో, నెల్లూరు వరకు మంచినీటి సమస్య తీర్చాలంటే శ్రీశైలంలో 854 టియంసి లెవెల్ పెట్టవలసిన అవసరం వుందా, లేదా? దానికి ఏమి జవాబు చెబుతారు? ఇప్పటికైనా కేటగారికల్‌గా యండియల్ గురించి మాట్లాడండి. మేము ఏమి మాట్లాడినా ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు మాట్లాడవలసిన అవసరం వచ్చినప్పుడు తప్పకుండా మాట్లాడతారండీ . ప్రజలచే ఎన్నిక కాబడి ఆ ప్రాంతపు ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలను గురించి మాట్లాడకపోతే వారి కర్తవ్యం ఎట్లా నిర్వహించినట్లవుతుంది? తప్పకుండా మాట్లాడతారు. అందులో బేదాభిప్రాయం లేదు. మీ పార్టీకి చెందిన వారి నోరు నొక్కి మాట్లాడకుండా చేస్తారు. మేము తప్పకుండా మాట్లాడిస్తాము.

శ్రీ కాగిత వెంకట్రావు : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. రాజశేఖరరెడ్డిగారు కృష్ణా జిల్లాలో మాట్లాడిన మాటలు, ఇప్పుడు శాసనసభలో మాట్లాడే మాటలు ద్వంద్వంగా, రెండు నాల్కల ధోరణిలో వున్నాయి. రాష్ట్ర ప్రజలు క్షమించరు. కృష్ణా పరీవాహక ప్రాంతంలో వున్నటువంటి నీటి వనరులన్నీ ఈనాటి పరిస్థితుల్లో లెవెల్స్ లేకపోవడం వల్ల ఎట్లా మేనేజ్‌చేయాలో, డ్రింకింగ్ వాటర్‌కు, సాగునీటికి సంబంధించి ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుంటే, ఆల్‌మట్టి లెవెల్స్ పెంచాలని టిఆర్‌యస్ మాట్లాడినప్పుడు, సియల్‌పి నాయకుడు సపోర్ట్ చేయడం జరిగింది. ఇది దురదృష్టకరం . ఈ రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్నారు. ఇది క్షమించరాని నేరం . ఇప్పటికైనా సరే ఒక పద్ధతి ప్రకారం ఈ ప్రభుత్వం ఆలోచన చేసి తీసుకున్న నిర్ణయన్ని బలపరచి, రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేయకుండా వుంటే మంచిదని తెలియజేస్తున్నాను.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: ఆయన ఎప్పుడు కలగన్నారో మాకు తెలియదు గాని ఆల్‌మట్టి లెవెల్స్ పెంచడానికి మేము సపోర్ట్ చేశామని వారనడం సరికాదు.

( ఇంటరప్షన్స్ )

ఏమిటండీ యిది? టిఆర్‌యస్‌తో మాకు సంబంధం ఏమిటి?

( ఇంటరప్షన్స్ )

అధ్యక్షా, నేను ముగిస్తున్నాను. ఆల్ పార్టీ మీటింగ్ గురించి చెప్పారు. ఆల్ పార్టీ మీటింగ్‌లో ముఖ్యమంత్రిగారు కేటగారికల్‌గా చెప్పింది ఏమంటే " వున్న నీటిని డ్రింకింగ్ వాటర్ కొరకు మొట్టమొదటి ప్రయారిటీగా యిద్దాము. తప్పకుండా ఎక్కడెక్కడైతే స్టాండింగ్ క్రాప్ వుందో వీలైనంతవరకు స్టాండింగ్ క్రాప్‌ను కాపాడడానికి చూద్దాము. సెప్టెంబర్ 15 వరకు ప్రతిరోజు కేవలం నారు మళ్లు ఎండకుండా వుండడం కోసం వెయ్యి క్యూసెక్స్ నీరు మాత్రం వొదులుదాము. 15 రోజులు వాడినా ఒకటిన్నర టియంసి కంటే ఎక్కువ నీటిని నాగార్జునసాగర్ నుండి వదలవలసిన అవసరం వుండదు. సెప్టెంబర్ 15 నాటికి యిన్‌ఫ్లోస్ బాగా వస్తే కృష్ణా డెల్టాకు నీటిని అధికం చేస్తాము. ఏవిధమైన కమిట్‌మెంట్ యివ్వలేదు" అని చెబుతూ మరొక మాట కూడా అన్నారు. కృష్ణా డెల్టా మటుకే నారు మడులు గాని వరి గాని సాగు చేయడం జరిగింది. లెఫ్ట్ కెనాల్ క్రింద, రైట్ కెనాల్ క్రింద వరి సాగు చేయలేదని కేటగారికల్‌గా ఆరోజు ఆల్‌పార్టీ మీటింగ్‌లో అన్నారు. ఈనాడు యిచ్చిన నోట్‌లో లెఫ్ట్ కెనాల్ క్రింద 35 వేల ఎకరాలు వరి సాగులో వుందని యిచ్చారు. జానారెడ్డి గారు మాట్లాడుతూ 70 వేల ఎకరాల వరి సాగులో వుందని అన్నారు. స్టాండింగ్ క్రాప్‌ను కాపాడవలసిన అవసరం వచ్చినప్పుడు కాపాడవలసిందే. మొట్టమొదటి ప్రయారిటీ మంచి నీటికి యివ్వాలనేది అందరూ ఒప్పుకోవలసిందే. దానికి ఎవరూ కాదనరు. మంచినీటికి వాడిన తరువాత తరువాతి ప్రయారిటీ స్టాండింగ్ క్రాప్‌కి యివ్వాలి. మాకు ఆరోజు ఆల్ పార్టీ మీటింగ్‌లో స్టాండింగ్ క్రాప్ లెఫ్ట్ అండ్ రైట్ కెనాల్స్ క్రింద లేనే లేదని చెప్పిన విషయం అవాస్తవమా, కాదా? కృష్ణా డెల్టాలో మాత్రమే వుందని చెప్పిన విషయం వాస్తవం కాదా? స్టాండింగ్ క్రాప్ ఎక్కడెక్కడుందో, అక్కడల్లా యివ్వండని అంటున్నాము. We are neither against to the interests of delta, we are neither against to the interests of telangana, and we are neither against to the interests of right canal or left canal or any one else. కొన్ని పద్ధతులను విశ్లేషించండి. పద్ధతి ప్రకారం పోవలసిందిగా చెబుతున్నాను. ఆరోజే కేటగారికల్‌గా ముఖ్యమంత్రిగారిని అడిగాము. శ్వేతపత్రంతో ముందుకు రాండి. ఎవరెవరి అవసరాలు, హక్కులు ఏమిటో చెప్పండి. కృష్ణా డెల్టా రైతులు తమకు లోయర్ రైపేరియన్ రైట్స్ 150 సంవత్సరాలుగా వున్నాయని గట్టిగా చెబుతున్నారు. కెసి కెనాల్ రైతులు తమవి 133 సంవత్సరాల నాటి రైపేరియన్ రైట్స్ అని చెబుతున్నారు. వారు నీరు అడుగుతున్నారు. ఎవరి హక్కులు ఏమిటనే విషయంతో మీరు బయటకు రాండి. యు ఆర్ ది గవర్నమెంట్. మీకు కావలసిన విధంగా లీగల్ అసిస్టెన్స్, సపోర్ట్ మీకు వుంది. మీరు తేల్చి చెప్పండి. ఎవరెవరికి ఏవిధమైన హక్కులు వున్నాయో చెప్పండి. It is for the government to come clean.

మ.3.10

అధ్యక్షా, it is for the Government to come with the clean hands. మీరు చెప్పండి. అధ్యక్షా, గవర్నమెంట్ తరఫు నుండి ఏయే ప్రాంతాలకు సంబంధించిన హక్కులేమిటి? ఏయే ప్రాంతాలకు సంబంధించిన అవసరాలేమిటో చెప్పండి. హక్కులను పరిరక్షించాలి. నేను మహబూబ్‌నగర్‌కు ఆర్‌డిఎస్‌కు సంబంధించిన యాజిటేషన్ సందర్భంగా పోయాను. వెళ్లినపుడు ఆ ప్రాంతానికి సంబంధించిన హక్కులను, రాజోలిబండ్ డైవర్షన్ స్కీమ్ కింద ఉన్న హక్కులను తప్పనిసరిగా ప్రొటెక్టు

చేయవలసిన అవసరం ఉందని చెప్పాను. That doesn't mean that I am against KC Canal. కె.సి. కెనాల్‌కు సంబంధించిన హక్కులు ఏమేమి ఉన్నాయో వాటిని ప్రొటెక్టు చేయండి, అదే విధంగా ఆర్‌డిసి కింద ఉన్న హక్కులను కూడ ప్రొటెక్టు చేయాలి. పెద్ద జడ్జిమెంట్ వచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ ఇచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ ఎవరెవరికి ఏమేమి అలాట్ చేశారు, ఆ అలాట్ చేసిన మేరకే పోతారా లేదా అనే విషయాన్ని మీరు క్యాటగరికల్‌గా ఓపెన్‌గా బయటకు రండి. అల్టిమేట్‌గా ......

ఛైర్మన్ : కన్‌క్లూడ్ చేయండి.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, నేనల్లా కోరుతున్నది ఏమిటంటే, మాటి మాటికి మీరు ప్రతిపక్షంలో ఉన్నారు, మీరు సలహాలు చెప్పండి, మీరు జిల్లాకు ఒక మాట మాట్లాడుతున్నారు అన్నారు. అది కాదండీ, మీరే ఆలోచన చేయండి.

(అంతరాయం )

మళ్లా అట్లా మాట్లాడుతారేమిటి? As you all very well know that the issue of water is a very sensitively significant subject. అన్నదమ్ములు హత్యలు చేసుకున్న సంఘటనలు మన కళ్ల ముందు చూస్తున్నాం. అటువంటి పరిస్థితిలో రాజకీయం కాదు, మరొకటి కాదు, ఆయా ప్రాంతాలకు సంబంధించిన ఆర్ద్రతను అర్థం చేసుకోండి, ఆయా ప్రాంతాలకు సంబంధించిన అవసరాలను అర్థం చేసుకోండి. ఆయా ప్రాంతాలకు ఉన్న హక్కులను పరిరక్షించండి. హక్కుల్ని పరిరక్షిస్తూనే, అవసరాలను ఏ మేరకు తీర్చగల్గుతామనే విషయంలో మీరు క్యాటగరికల్‌గా క్లియర్‌గా రండి. It is the basic duty and responsibility of the Government as a whole. శ్రీహరిగారు, ముఖ్యమంత్రిగారు. ఫ్రమ్ ది గవర్నమెంట్ సైడ్, మీరు క్లియర్‌గా రండి. మీరు క్లియర్‌గా వచ్చి, ఇదిగో ఫలానా చోట నీళ్లు తక్కువ ఉన్నాయి, నీళ్లు తక్కువ ఉన్నాయని మాకు కూడ తెలుసు, ఈ రోజు కృష్ణాలో ఉన్న పరిస్థితులను వివరించండి. తుంగభద్రలో ఉన్న పరిస్థితులను బట్టి, తుంగభద్రలోని నీళ్లు కూడ మరీ ముఖ్యంగా అనంతపురం జిల్లా పరిస్థితి చూస్తే మంచి నీటికి కూడ విపరీతమైన సమస్యగా ఉంది. పాపం ఆ పుట్టపర్తిసాయిబాబా గారు చాల స్కీమ్‌లే కట్టించారు. ....

(మైక్ కట్ చేయబడింది )

ఏమిటండీ? I am not indulging in politics at all. 250 కోట్ల రూ.లు ఖర్చు పెట్టి సత్యసాయిబాబాగారు మంచినీటి ప్రాజెక్టులు కట్టించారు. ఆ స్కీమ్‌లన్నింటికి మంచినీళ్లు సరఫరా చేయవలసి ఉంటుంది. మంచినీటికి తప్పనిసరిగా ప్రయార్టీ ఇవ్వవలసిందే. హెచ్‌ఎల్‌సి నుండి ఎంత నీళ్లు ఉంటే అంతా డ్రా చేయండి. కనీసం మంచినీటి సమస్యను అయినా తీర్చే కార్యక్రమాలు చేయండి. ప్రతి చోట కూడ ఎండిఎల్ లెవల్స్‌ను, ఇంతకు ముందు ఒకవేళ మేయిన్‌టేయిన్ చేయలేకపోయినా, అది మా తప్పా, మీ తప్పా అని పొద్దంతా మీ మీద మేము, మా మీద మీరు బురద చల్లుకోవడం వల్ల ప్రయోజనం ఉండదండీ, జరిగిన పొరపాట్లను సవరించుకుందాం . అధికారంలో ఉన్న మీరు ఎండిఎల్ మేయిన్‌టేయిన్ చేయకపోయినట్లయితే, కనీసం ఇప్పటికైనా మేయిన్‌టేయిన్ చేసే కార్యక్రమాలు చేయండి. ఎండిఎల్‌లు మేయిన్‌టేయిన్ చేయకపోతే, ఎవరికీ మంచినీళ్లు కూడ ఇవ్వలేము. ఈ సమస్య ఈ సంవత్సరమే వచ్చింది. వచ్చే సంవత్సరానికి ఈ సమస్య ఉండకపోవచ్చు. లేదా ఎప్పుడైనా వచ్చే అవకాశం కూడ ఉంది. కాబట్టి ఎండిఎల్ మేయిన్‌టేయిన్ చేయాలి. ఎండిఎల్ మేయిన్‌టేయిన్ చేస్తే తప్ప చెన్నై, నెల్లూరుకు కాని, కడపకు కాని, కర్నూలుకు కాని, అనంతపురానికి కాని మంచినీళ్లు ఇచ్చే పరిస్థితి ఉండదు.....

ఛైర్మన్ : కన్‌క్లూడ్ చేయండి.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : కన్‌క్లూడ్ చేస్తున్నాను. మీరు ఫర్దర్‌గా ఊరికే ఆవేశాకావేశాలకు పోకుండా, గవర్నమెంట్ సైడ్ నుండి మీరు ఈ సమస్య పరిష్కారానికి ఏ విధంగా చేస్తారు ఏమి కథ చెప్పండి. First of all, let the Government come

with a concrete proposal. It is not that we don't understand that there is no water in Krishna River. ఆల్మట్టి కట్టారు. చాల ఇబ్బందికరమైన పరిస్థితుల్లో ఉన్నాం . ఉన్న పరిస్థితుల్లో రాష్ట్రానికి సంబంధించి మనమందరం కూడ కొంత పెద్ద మనస్సు చేసుకొని ఎవరెవరికి ఉన్న హక్కులను, ఎవరెవరికి ఉన్న అవసరాలను దృష్టిలో పెట్టుకొని, మంచినీటికి మొట్టమొదటి ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకొని, తరువాత స్టాండింగ్ క్రాప్స్‌ను కాపాడుకోవాలనే దానిని రెండవ ప్రాధాన్యంగా పెట్టుకొని, మళ్లీ జూన్ వచ్చేనాటికి ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండాలంటే ఎండిఎల్ ను మేయిన్‌టేయిన్ చేసే కార్యక్రమాన్ని తప్పనిసరిగా దృష్టిలో పెట్టుకొని, కనీసం ఈసారికైనా ఈ కార్యక్రమాలు పూర్తి చేయండి. మీరు, పదిహేను రోజులకో, నెలకో, నెలన్నరకో, నాలుగైదు వారాలకో, టైమ్ మీరు డిసైడ్ చేసి, ఆల్ పార్టీ మీటింగ్స్ పెట్టండి. మమ్మల్ని పిలవండి. మాకు సంబంధించి తప్పకుండా మా యొక్క సలహాలు ఇవ్వడానికి ఎటువంటి అభ్యంతరం లేదు. అయితే మా సలహాలు ఇచ్చే ముందు మాకు కొంత క్లారిటీ కావాలి. కాబట్టి కొన్ని క్లారిఫికేషన్స్ కావాలి. అది అడిగితే మీరు ఇవ్వరు. మొన్న జరిగిన ఆల్ పార్టీ మీటింగ్‌లో కూడ చెప్పాం Therefore, I request this Government to please come with a White Paper. ఎవరెవరి హక్కులు, ఎవరెవరి అవసరాలు ఉన్నాయో, వాటిని పూర్తిగా గమనించి మీరు సజేషన్స్ ఇవ్వండి. ఆ సజేషన్స్ మేరకు ఎంతో కొంత మేము చెప్పడానికి అవకాశం ఉంటుందనే విషయం చెపుతూ మీ నుండి సెలవు తీసుకొంటున్నాను.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, గౌరవనీయులు రాజశేఖర్ రెడ్డిగారు మా జిల్లాలో అరుణగారు ఆర్.డి.ఎస్. విషయమై యాజిటేషన్ చేస్తుండగా, దానికి మద్ధతు పలకడానికి అక్కడకు వచ్చారు. వచ్చినపుడు, అక్కడ పత్రికల వాళ్లు అడిగారు. ఆర్.డి.ఎస్. తూములు మూయకుండా ఎట్లా నీరు ఇస్తారు అని అడిగితే, దానికి సమాధానం చెప్పకుండా వచ్చేశారు. మరి వారు ఏ విధమైన మద్ధతు పలికి వచ్చారో మాకు అర్థం కావడం లేదు. అధ్యక్షా, ఇందాక వారు చెప్పారు, మా పార్టీలో స్వాతంత్ర్యం ఉంది, కాబట్టి మా పార్టీలో తెలంగాణ ప్రాంతం వారు వారికి ఇష్టమైంది మాట్లాడుకోవచ్చు, ఆంధ్ర ప్రాంతం వాళ్లు వాళ్లకు ఇష్టమైంది మాట్లాడుకోవచ్చు, రాయలసీమ వాళ్లు మాట్లాడుకోవచ్చు, ఏదైనా మాట్లాడుకోవచ్చు, ఏవైనా ఉద్యమాలు తీయవచ్చు, అరాచకాలు సృష్టించుకోవచ్చు ఈ రాష్ట్రంలో, నేను మాత్రం నా స్టాండ్ ఏమిటో చెప్పనని రాజశేఖర్‌రెడ్డిగారు అంటూ కూర్చొన్నారు. అధ్యక్షా, ఒక సిఎల్‌పి లీడర్‌గా ఆయన స్టాండ్ ఏమిటో చెప్పుకోలేక, నిస్సహాస్థితిలో ఉన్న సంఘటన ఈ రోజు అసెంబ్లీ చరిత్రలోనే మరవలేని రోజు . అటువంటి వ్యక్తి ఇక కాంగ్రెస్ పార్టీకి ఏ విధమైన న్యాయం చేస్తారని నేను ప్రశ్నిస్తున్నాను.

శ్రీ ఇ. దయాకర్‌రావు అధ్యక్షా, ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచడానికి మేము వ్యతిరేకిస్తున్నాం, మేము సపోర్టు చేయడం లేదని రాజశేఖర్‌రెడ్డిగారు ఇంతకు ముందు చెప్పారు. నిన్న చంద్రశేఖర్‌రావుగారు అదే విషయాన్ని మాట్లాడితే, తెలుగుదేశం పార్టీ సభ్యులంతా ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచడం పద్ధతి కాదని అంటే, ఇక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులు ఎవరూ కూడ మాట్లాడలేదు. చంద్రశేఖర్‌రావుగారు మాట్లాడుతుంటే, చిన్నారెడ్డిగారు, గోవర్ధన్‌రెడ్డిగారు , లేచి బల్లలు కొట్టారు. ఈ రోజు రాజశేఖర్‌రెడ్డిగారు చెపుతున్నారు, మళ్లీ కొత్త ఉపన్యాసాలు చెపుతున్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసే విధంగా నిన్న చంద్రశేఖర్‌రావు మాట్లాడుతుంటే, కాంగ్రెస్ పార్టీ నుండి ఒక్కరైనా లేచి, అది తప్పు అని ఖండించారా? ఈ రోజున రాజశేఖర్‌రెడ్డిగారు పెద్ద పెద్ద ఉపన్యాసాలు చెపుతున్నారు. నిన్న కాంగ్రెస్ పార్టీ సమర్థించి, ఈ రోజు సమర్థించడం లేదంటున్నారు . అది ఎంతవరకు సమంజసమో మీరు ఆలోచించాలని కోరుతున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, మా పార్టీకి సంబంధించిన నాయకులు మహబూబ్‌నగర్‌లో నిరాహారదీక్ష చేస్తున్న సందర్భంగా నేను అక్కడకు వెళ్లినపుడు, నేను పత్రికల వారికి, ప్రజలకు, అందరికీ కూడ చెప్పడం జరిగింది. ఆర్.డి.ఎస్.. రైతాంగానికి ఉన్న హక్కులు పరిరక్షించబడాలి. I am once again very categorically reiterating that I will stand by my statement and that there is no second opinion on that. అందులో ఏమాత్రం తేడా లేదు.....

(ఎట్లా పరిరక్షించాలి అని తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి ప్రశ్నలు )

ఎట్లా పరిరక్షిస్తారో మీరు చెప్పాలండీ. గవర్నమెంట్‌లో మీరు ఉన్నారు. ఎట్లా, ఎట్లా అని అడుగుతున్నారు. ఎట్లా పరిరక్షిస్తారో మీరు చెప్పండి. అందరికీ సంబంధించిన హక్కులు పరిరక్షించబడాలి. మీరు చెప్పండి. అధికారంలో మీరు ఉన్నారా, మేము ఉన్నామా? మేము అధికారంలో ఉంటే మమ్మల్ని అడగండి. We are categorically clear on this issue. స్పాట్‌లెస్‌గా, క్లియర్‌గా వస్తాం . మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. మీరు అధికారంలో ఉండి, మీరు పరిపాలిస్తూ, మీరు చేయవలసిన కార్యక్రమాలను సక్రమంగా చేయక, మీ పార్టీకి సంబంధించిన గట్టు భీముడు తూములు మూయాలని పోతాడు, మీ తెలుగుదేశం పార్టీకే సంబంధించిన మరొక సభ్యుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తూములు తీయాలంటూ, పగులగొట్టడానికి ఆయన వస్తారు. ఇది రెండు నాలికల ధోరణి కాదా? మీ పార్టీకి సంబంధించి ఒకే కార్యక్రమం చేస్తున్నారా? మీకు సంబంధించి అక్కడ ఒకరు, ఇక్కడ ఒకరు మాట్లాడటం లేదా? ఏ జిల్లాకు సంబంధించిన వాళ్లు అ జిల్లాకు సంబంధించి మాట్లాడటం లేదా? ఎవరికండీ చెపుతున్నారు? ఇప్పుడు విప్‌గారు మాట్లాడుతూ మరొకటి అంటారు. నిన్న చంద్రశేఖర్‌రావుగారు ఆల్మట్టి విషయం మాట్లాడినపుడు తెలుగుదేశం పార్టీ సభ్యులు అభ్యంతరం పెట్టారు, కాంగ్రెస్ పార్టీకి సంబంధిరిచన వాళ్లు ఎవరూ అభ్యంతరం పెట్టలేదన్నారు. ఇదేనా మా పని?

మ.3.20

మీరు గవర్నమెంటులో ఉన్నారు. మీరు చెప్పండి. ప్రతిదానికీ స్పందించాల్సిన అవసరం మాకు లేదు. మేము ప్రతిపక్షంలో ఉన్నాం. మీరు ఏమి చేస్తారో మీ సంగతి ఏమిటో బయటకు రండి. మమ్మల్ని అడిగితే మేము చేయాల్సిన సూచనలు మేము చేస్తాము. గాని టి.ఆర్.ఎస్. వాళ్లు ఏదో మాట్లాడేరని దానికి చెప్పాల్సిన అవసరం మాకు లేదు. తెలియకపోతే ప్రజాస్వామ్యంలో ఎలా నడపాలో మీరు తెలుసుకోండి. మీ బాధ్యత మీరు విస్మరించి, మీరు అధికారంలో ఉన్న సంగతి మీరు మరిచిపోయారు. అది మరిచిపోయి కాంగ్రెసు పార్టీని సూచనలు అడుగుతారేమిటి? అధికారంలో ఉన్నది మీరా మేమా? మీరు చేయాల్సిన కార్యక్రమాలను మీరు సక్రమంగా చేయండి.

శ్రీ సంకినేని వెంకటేశ్వరరావు (తుంగతుర్తి): అధ్యక్షా, ఇంతకు ముందు శ్రీనివాస్ గారు చాలా ఆవేశంగా మాట్లాడేరు. గత సంవత్సరం కూడా తీవ్రంగా కరువు వచ్చినపుడు నాగార్జున సాగరులో నీరు లేని సందర్భంలో ప్రభుత్వం కూడా లెఫ్ట్ కెనాల్ కింద నీరు వదలిపెట్టాలని నిర్ణయం తీసుకుంది. డీడీఆర్సీ మీటింగ్‌లో డీడీఆర్సీ మినిస్టరు విద్యాధరరావు గారు క్లియర్‌గా ప్రభుత్వ స్టాండు గురించి చెప్పారు. లెఫ్ట్ కెనాల్ కింద గాని, రైట్ కెనాల్ కింద గాని వాస్తవంగా త్రాగు నీటికి ప్రయారిటీ ఇచ్చి, నీటిని విడుదల చేస్తామని అన్నారు. మంచినీటి ట్యాంకుల కింద, లెఫ్ట్ కెనాల్ కింద రైతాంగం ఆయకట్టు వేసుకున్నారు. ఈరోజు వాటికి కూడా మంచినీళ్లు ఇచ్చిన సందర్భంలో రైతాంగం వాటిని ఉపయోగించుకునే అవకాశం ఉంది. వాళ్లు ప్రతిపాదనలు పంపించేక కలెక్టరు గారు నీళ్లు ఇస్తామని చెప్పారు. డీడీఆర్సీ మీటింగులో నీరు వదలిపెడతారని ఎప్పుడైతే తెలిసిందో వెంటనే రంగారెడ్డి గారు మిర్యాలగూడాలో నిరాహార దీక్ష ప్రారంభించారు. ఒకవేళ నీళ్లు వదలిపెట్టకుంటే గుండు గీయించుకుంటానని, మరోసారి నల్ల బట్టలు వేసుకుంటానని, మొన్న విజయకుమార్ రాజీనామా గురించి మాట్లాడుతున్నారు. రాజీనామా చేస్తే నీళ్లు వస్తే ఈ ప్రాంతం కోసం నేను రాజీనామా చేస్తానని నేనంటే దానిని రాజకీయం చేశారు.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఒక్క విషయం స్పష్టం చేయదలచుకున్నాను. మీరేమో ఛైర్‌లో ఉన్నారు. మినిస్టరు గారు చాలాసేపు మాట్లాడేరు. తర్వాత అక్కరలేని వైపు, ప్రతిపక్ష నాయకులు మాట్లాడిన దానికి కౌంటర్ దాడికి దిగేరు. ఇప్పుడు కృష్ణా జలాల మీద చర్చ చేస్తున్నాము. మంచి,చెడు ప్రతిపాదన ఏదైనా ఉంటే ప్రభుత్వం వైపు నుంచి పెట్టాల్సిన బాధ్యత మీ మీద ఉంది. అది పెట్టకుండా కౌంటర్ దాడి చేసే పరిస్థితి ఏమీ బాగాలేదు. లేని కృష్ణా జలాల గురించి మాట్లాడటం అంటే, '' చచ్చిన

బర్రె పగిలిపోయిన బుట్టడంత పాలిచ్చింది'' అన్నట్లు కరువు గురించి తగాదా పడాల్సిందే. గోదావరి కింద సూచనలు లేవు. కృష్ణా గురించి సూచనలు లేవు.

మినిస్టరు గారంటే నాకు చాలా గౌరవం. నిన్ననే వారొక ప్రకటన చేశారు. కలెక్టరు గారు ఏదీ పంపలేదు, వారి నుంచి వస్తే చెబుతాను అన్నారు. ఇది డీడీఆర్సీలో తీర్మానం కాపీ. పాపం, మా సంకినేని వెంకటేశ్వరరావు గారికి తెలిసో తెలియకో చెబుతున్నారు. మీటింగుకు ముందే ఆయన ఆమరణ నిరాహార దీక్షలో కూర్చున్నారన్నది నిజం. మనందరం ఏకగ్రీవంగా తీర్మానం చేశాం. కలెక్టరు గారు రాశారు. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. ఇది చదువుతాను. "It is also to be submitted here that many of the tanks located in the tail-end areas could not be filled-up with water because of lack of development. Therefore, it is requested to release water @ 2000 cusecs in order to ensure that all the tanks are filled-up with at least 50% capacity. I solicit early orders from the Government in this regard".

ఇది ఎన్నడో వచ్చింది. మీరు మినిస్టరుగా ఉన్నారు. ఇది సోమవారం నాడు పత్రికలలో వచ్చింది. మీరంటే నాకు చాలా గౌరవం. అది వస్తే చేస్తాను అన్నారు. వారు రాసి పంపించారు. కుడి కాల్వకు ఈ రకంగా వస్తేనే మీరు ఇచ్చారు. కలెక్టరు గారు రాసి పంపించేక, మీరు దానిని మరుగున పెట్టి, మా వద్ద పక్షపాత వైఖరి లేదు, ప్రాంతీయ భేదాలు లేవు అంటారు. ఆందోళన చేయడంలో తప్పు లేదు. దీనికి ఉరుకులు పరుగులు పెట్టడం కాదు. నేను కోరేది, కృష్ణా జలాలకు సంబంధించి, కాంకరెంట్‌గా సూచనలు కొన్ని చేశాము. దాని మీద తుంగభద్ర గాని, ఇప్పుడున్న పరిస్థితులలో కృష్ణా వాటర్సు గురించి కాని ముఖ్యమంత్రి గారిపుడు చెబుతున్నారు, కృష్ణా వాటర్‌లో వాటర్ వెళ్లిపోతోంది కాబట్టి ఆపేమని చెబుతున్నారు. మేము చేసిన సూచనలు తీసుకుంటారా? కౌంటర్ దాడి చేస్తారా? అఖిలపక్షంలో చెప్పారు. మళ్లీ అఖిల పక్షాన్ని వారం రోజుల్లో పిలవండి. వాస్తవాలు తీసుకోండి. సభా సమయం వృధా చేశారు ప్రతిపక్షాలు అంటే, మీ ప్రతిపాదన ఏమిటి? ప్రజలకు చెప్పండి. లెఫ్ట్ కెనాల్ గురించి చెప్పారు. కలెక్టరు రాసి పంపించారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : నర్సింహయ్య గారూ, మీరు లేనపుడు చెప్పాము. త్రాగునీటి కోసం ఎడమ కాల్వలో కూడా నల్గొండ, ఖమ్మం జిల్లాలలో త్రాగడానికి తప్పకుండా ఇస్తాము. అలాగే పంటలు వేసుకున్నారు. రాజశేఖరరెడ్డి గారు కూడా అన్నారు. మాకు ఆల్ పార్టీలో ఎందుకు చెప్పలేదన్నారు. ఆ రోజు పంటలు వేసుకోవద్దని చెప్పాము. నాగార్జున సాగరు లెఫ్ట్ కెనాల్‌లో గాని, రైట్ కెనాల్‌లో గాని ఎవరూ పంటలు వేసుకోవద్దని, కేవలం రెయిన్‌ఫెడ్ వర్షాధార పంటలకు పొమ్మని చెప్పాము. అయితే కొందరు చెరువులు ఉన్నాయని వేసుకున్నారని తెలిసింది. తర్వాత మా నోటీసుకు వచ్చింది. మేము చాలా స్పష్టంగా చెప్పాం ఆ పంటలకు వెళ్లవద్దని. వాళ్లు లోకల్ వాటర్ చూసుకుని వేసుకున్నారు. ఇప్పుడు పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తే తప్పకుండా ఆ పంటలను కాపాడతాం. ఇలా పంటలు వేసుకుంటారని మేము ఊహించలేదు. వేశారు. అయినప్పటికీ కాపాడతాము. We are are very clear.

అదే మాదిరిగా ఇంకో విషయం. అల్మట్టి వచ్చేక ఒకసారి ఆలోచిస్తే 2001-02లో అప్పుడు 66 టిఎంసి నీళ్లు పెట్టుకోవడం, 2002-03లో 125 టిఎంసికి పెంచుకోవడం, 2003-04లో 108 టిఎంసిలు పెట్టుకోవడం జరిగింది. మామూలుగా అల్మట్టి లేకపోతే మనకు 60-70 టిఎంసి ఎక్కువ వచ్చేది. ఈ రోజు శ్రీశైలం, నాగార్జునసాగరులో పని ఈజీ అయ్యేది. 2001-02లో గాని, 2002-03 లో గాని మనకు తీవ్రంగా కరువు వచ్చింది. ఒక పక్క కృష్ణాలో నీళ్లు రావడం లేదు. ఇంకో పక్క కరువు వచ్చింది. ఒకపక్క తాగునీటికి ఎన్ని అవస్థలు వచ్చాయో చూశాము. ప్రతిరోజూ వర్కవుట్ చేసుకుని, కనీసం అక్కడ నుంచి రీఛార్జి కోసం వదలి పెట్టిన నీటితో, పవర్ జనరేషన్ కోసం పెట్టిన నీటితో మనం బయటపడ్డాం. ముందు వేసుకున్న పంటలను కాపాడుకుంటూ బయట పడ్డాం. ఈ రోజు క్లియర్‌గా మా వైఖరి చెప్పమని అడుగుతున్నారు. నేను చాలా స్పష్టంగా

చెప్పాను. ఈ రోజు ఉండే వాటర్‌ను తాగడానికి తప్పకుండా రిజర్వు చేసుకుంటాము. నాగార్జునసాగరు లెఫ్ట్ కెనాల్ గాని, రైట్ కెనాల్ గాని మొత్తం ప్రకాశం, గుంటూరు, కృష్ణా, నల్గొండ, ఖమ్మం – ఈ జిల్లాలలో కూడా త్రాగడానికి నీళ్లు ఎట్టి పరిస్థితులలో పెట్టుకుంటాము. పెట్టుకున్నాక కృష్ణా డెల్టాలో పంటలు వేశారు. ఆ పంటలను కాపాడటానికి ప్రయత్నం చేస్తున్నాం. దీనిని ఆలోచిస్తే, ఈ శ్రీశైలంలో ఎంత వాటర్ ఉంది? ఎంత వాటర్ వస్తుంది అనేది కాలిక్యులేట్ చేస్తున్నాం. ఇంకా అదృష్టం కలిసి వస్తే, ఇంకా నీళ్లు వచ్చే అవకాశం ఉంది. ఈ రోజు 50 టిఎంసి త్రాగడానికి కావాలి. ఈ రోజు కృష్ణా డెల్టాలో ఉండే పంటలు కాపాడటానికి 2-3 విషయాలు ఆలోచించాలి. లోకల్‌గా వర్షాలు వస్తే వాళ్ల నీటి వినియోగం తగ్గుతుంది. లేకపోతే, మనకు 60-70 టిఎంసిలు కావాలి. దీనికి ఏం చేయాలో చూడాలి. శ్రీశైలంలో 70 టిఎంసి మాత్రమే ఉంది.
మ 3 .30

ఇప్పుడు యాంటిసిపేటరీ వాటర్ కొద్దిగా రీ జనరేషన్‌లో గానీ ఇన్‌ఫ్లో గానీ పవర్ జనరేషన్‌కు వెళ్లేది చూసుకుని తీసుకుని వెళతాము .వాళ్లు అక్కడ పంటలకు వాడితే కొంతవరకు రీజనరేషన్ వాటర్ రావడం జరుగుతుంది . దానితో మన పంటలు కాపాడుకోవాలి . 35 వేల ఎకరాలు లెఫ్ట్ కెనాల్‌లో వేశామని అన్నారు . అది కాపాడుకుంటూ, నేను కర్ణాటక ముఖ్యమంత్రిగారిని అడిగింది మీరు మీ అవసరాలకు పోను కనీసం 45 టిఎంసి ఇవ్వాలని కోరాము . దానికి మాకు కూడా అవసరాలు ఎక్కువగా ఉన్నాయి ఒక వైపు పవర్ జనరేషన్ చేస్తున్నాము . ఇంకొక వైపు రబీ, ఖరీఫ్ ఉంది . త్రాగునీరు కావాలి . దానిపై మన ఆఫీసర్స్, వాళ్ల ఆఫీసర్స్ కూర్చుని ప్రాక్టికల్‌గా ఆలోచించిన తరువాత ఎన్ని నీళ్లు ఇవ్వగలుగుతారో చూసుకుంటాము . ఈ లోగా వర్షం పడితే ఇన్‌ఫ్లో చూసుకుని నాగార్జున సాగర్ లెఫ్ట్, రైట్, శ్రీశైలంలకు ఏ విధంగా ఇవ్వగలుగుతామో ఎప్పటికప్పుడు బేరీజు వేసుకోవాలి తప్ప ప్రస్తుతం ఫిక్స్‌డ్ ఫిగర్ చెప్పే పరిస్థితి లేదు . ప్రస్తుతానికి త్రాగునీరు ఇస్తున్నాము . కృష్ణా డెల్టా పంటలు కాపాడే ప్రయత్నం చేస్తున్నాము . లెఫ్ట్ కెనాల్ పంటలు కాపాడడానికి త్రాగునీటికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేస్తూ, దయచేసి ఇప్పుడు మీరంతా చూశారు, ఇక్కడ ఒక మాట అన్నారు . ప్రతిపక్ష నాయకులయితే స్పష్టంగా, మీరు అధికారంలో వున్నారు మీరే చేయాలి అని అన్నారు . మేము చాలా స్పష్టమైన వైఖరితో వున్నాము . ఆ రోజు, ఈ రోజు కూడా మా వైఖరిలో మార్పు లేదు . మీరు కూడా మీ సభ్యులకు చెప్పుకోవాలి . ఈ హౌస్‌లో చూస్తే మెంబర్స్‌లో ఏ విధంగా డిఫరెన్స్ వస్తుందో చూస్తున్నాము . ఒక బాధ్యత కలిగిన పార్టీగా మీరు కూడా బాధ్యత తీసుకుని రాష్ట్రప్రయోజనాలు ఏ విధంగా కాపాడాలో, ఏ విధంగా ఆదుకోవాలో మీరు కూడా ముందుకు వచ్చి పూర్తిగా సహకరించాలని కోరుకుంటూ , అవసరం అయితే, సమాచారం అందరికీ ఇవ్వాలంటే ఇస్తాము . అందరం కలసి పనిచేద్దాము . రాష్ట్రప్రయోజనాలు కాపాడడం కోసం మనమంతా ఒక్కటిగా ఉండాల్సిన అవసరం ఉంది . రేపు కర్ణాటక సి . ఎం ఎంత వాటర్ ఇస్తారో తెలితే మళ్లీ మీ అందరితో మాట్లాడి, ఏ విధంగా చేయాలో చేద్దాము . దయచేసి మీరంతా పూర్తిగా సహకరించాలని మరొక్కసారి కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు డ్రింకింగ్ వాటర్ అవసరం లేదు . కృష్ణా డెల్టా లెఫ్ట్ రైట్ కెనాల్ ప్రాంతాలకు సంబంధించి ఎక్కడెక్కడ డ్రింకింగ్ వాటర్ అవసరం అయితే తీర్చడానికి ప్రధానంగా ప్రయత్నం చేస్తున్నామని అన్నారు . మాకు అభ్యంతరం లేదు . చేయండి . దానితో పాటు శ్రీశైలం నుండి కూడా డ్రింకింగ్ వాటర్ అవసరం ఉంది కదా . కాబట్టి శ్రీశైలం ఎండిడిఎల్ లెవెల్ మెయిన్‌టెయిన్ చేయడానికి చర్యలు తీసుకుంటారా ? ఇక్కడికంటే చాలా అన్యాయంగా ఉన్న ప్రాంతాలకు సెప్టెంబరు నెలలో తీవ్రమైన మంచినీటి సంక్షోభం ఉంది . అక్కడ ఎండిడిఎల్ మెయిన్‌టెయిన్ చేయకపోతే ఇబ్బంది కలుగుతుంది . శ్రీశైలం నుండి డ్రింకింగ్ వాటర్ తీసుకుని ఏ మేరకు తీర్చగలుగుతున్నారు ? నాగార్జున సాగర్ నుండి శ్రీశైలంలోకి తేవాలి . ఆ వచ్చిన నీళ్లతో శ్రీశైలంలో ఎండిడిఎల్ మెయిన్‌టెయిన్ చేయడానికి చర్యలు తీసుకుంటారా ?

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, ఇంతకుముందే నా స్పీచ్‌లో చెప్పాను . నిన్న మొన్న మున్నేరుకు నాగార్జున సాగర్ క్రింద వాటర్ వస్తే కృష్ణా డెల్టా దగ్గర సుమారు నాలుగయిదు వేల క్యూసెక్కులు రెండు మూడు రోజుల పాటు సముద్రంలోకి పోయాయి . నాగార్జున సాగర్ రైట్, లెఫ్ట్ కెనాల్స్‌కు త్రాగునీరు ఇస్తూనే కృష్ణ డెల్టాలో ఉండే పంటలు ఎండిపోకుండా కాపాడుతూ, రేపో ఎల్లుడో మళ్లా ఫ్లడ్స్ వస్తే శ్రీశైలంలో నీళ్లు పడతాయి . కర్ణాటక నుండి నీళ్లు అక్కడకు తెస్తాము . ఇవన్నీ కలిపి 854 వరకు తెచ్చి అక్కడ నుండి నీళ్లు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది . నీళ్లు వస్తాయని అక్కడి పంటలు ఎండబెట్టలేము కాబట్టి కృష్ణా డెల్టాకు ఐదు వేల క్యూసెక్కులు అవసరం అయితే అంతే శ్రీశైలం నుండి తీసుకుంటాము తప్ప అంతకుమించి ఒక్క డ్రాప్ కూడా తీసుకుని వెళ్లము . పవర్ జనరేషన్‌కు కూడా ప్రాధాన్యం ఇవ్వకుండా అన్ని ప్రాంతాలకు సాగునీటికి న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో వున్నాము . అవసరం అయితే నాగార్జున సాగర్ నుండి తీసుకుని పోతాము, అక్కడ నుండి త్రాగునీరు, లెఫ్ట్ కెనాల్‌లో తక్కువ నీళ్లతో పంటలు కాపాడుతాము . వాటర్ మానిటరింగ్ పెట్టి పోలీసు, రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులను పెట్టి చాలా తక్కువ నీళ్లతో పంటలు కాపాడడానికి ప్రయత్నం చేస్తున్నాము . దీనిని రెగ్యులేట్ చేస్తున్నాము . అల్టిమేట్‌గా వరద వచ్చినా పైనుండి నీళ్లు తెచ్చి ఇది మెయిన్‌టెయిన్ చేస్తామని చెబుతూ అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తామని ప్రతిపక్ష నాయకులకు స్పష్టంగా వివరణ ఇస్తున్నాను .

డా ఎంవి మైసూరా రెడ్డి ః స్పీకర్ సర్, 15 .6 96 న ఒక జివో ఇష్యూచేశారు . తద్వారా ఎండిడిఎల్‌ను 854 నుండి 839కి కుదించారు . కర్ణాటకలో ఈ విధంగా ఉంటే భవిష్యత్ సంవత్సరాలలో కూడా కర్నూలు, కడప జిల్లాలకు మంచినీరు వచ్చే పరిస్థితి లేదు . ఎస్ ఆర్ బిసి గానీ, తెలుగుగంగ గానీ, కెసి కెనాల్ గానీ మొత్తం అవసరం లేదు . కర్ణాటక నుండి నీళ్లు తెచ్చినపుడు ఇవ్వాలంటే కూడా ఈ లెవెల్ మెయిన్‌టెయిన్ కావాలి . కావాలంటే 839 జివో రద్దు చేస్తారా లేదా ? కనీసం హామీ ఇస్తారా లేదా ? ఈ సంవత్సరం ఏదో చెప్పారు . ఆ విషయం వేరు . మీరు జారీచేసిన జివో ద్వారా వాటర్ లెవెల్ రెడ్యూస్ చేశారు . దీనిద్వారా కడప, కర్నూలు జిల్లాలో ఉండే ప్రాజెక్టులకు, మద్రాసు మంచినీటి సరఫరాకు, అక్కడ వుండేవారికి సమాధి కట్టడమే అవుతుంది . కడప, కర్నూలులో ఓట్లు లేవు, ఏదో కొట్లాడుకుంటారని వదిలిపెడతారా ? మాకు శ్రీశైలం మీద హక్కు ఉందని అంటారా ? ఈ జివో రద్దు చేస్తారా ? చెప్పండి .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా చెప్పాను . కర్నూలుకు నిన్న కూడా కర్ణాటక సిఎం దగ్గరకు వెళితే తుంగభద్ర కు 10 టిఎంసి అదనంగా అడిగాము . కెసి కెనాల్‌కు గానీ, ఆర్‌డిఎస్‌కు గానీ త్రాగునీటి సమస్య చాలా ఉంది . కనీసం ఒక పంటకయినా ఇవ్వవచ్చు అని అడిగాము . మన దగ్గర కూడా నీళ్లను బట్టి సన్ ఫ్లవర్ రాష్ట్రంలో మొదటిసారిగా 90 శాతం సబ్సిడీ క్రింద కెసి కెనాల్, ఆర్‌డిఎస్ క్రింద వున్న కడప, కర్నూలు, మహబూబ్ నగర్ జిల్లాలో సీడ్ సప్లయి చేస్తున్నాము . రోజు ఇంతకు మునుపే చెప్పాను . ఉండే నీళ్లు ఇస్తున్నాము . రెండు వెట్‌లకు ఇస్తామని ఒప్పుకున్నాము . దాని ప్రకారంగా వాటికి ప్రయత్నం చేస్తున్నాము . నీళ్లు లేకుండా మీ పార్టీ ఎందుకు ఉందని ఎలిగేషన్ చేస్తున్నారు . జిల్లాకు ఒక రకంగా ఆందోళన చేస్తున్నారు . నీళ్లు లేవని తెలిసి కూడా రాజకీయం చేస్తున్నారు . ఇది మంచిది కాదు . కాబట్టి అర్థం చేసుకోవాలి . నేను చాలా స్పష్టంగా చెప్పాను . ఏ విధంగా లెవెల్ చేయాలో చేస్తున్నాము . అన్ని ప్రాంతాలకు న్యాయం చేయడం కోసం ఈ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది .
మ.3.40

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః స్పీకర్ సర్, నేను స్పెసిఫిక్‌గా అడిగాను. ఈ సంవత్సరానికి సంబంధించి తుంగభద్ర నుంచి 10 టి.ఎం.సి.లు అడిగారు. లెవెల్ మెయిన్‌టెయిన్ చేస్తామని అన్నారు. నేను అది కాదు అడిగేది, ఈ జి.ఒ.ను రద్దు చేస్తారా లేదా అని అడుగుతున్నాను. నేను ఎవరికీ నీరు ఇవ్వవద్దని అనలేదు. నేను అడిగిన దానికి సమాధానం చెప్పమనండి.

చైర్మన్ ః మీరు అడిగిన దానికి వారు ఆన్సర్ చేసారు కదా.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః నా ప్రశ్నకు స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పకుండా ఏదో చెబితే ఎట్లా ? 15-6-96 నాడు 854' లెవెల్‌ను తగ్గిస్తూ జి.ఒ. ఇస్యూ చేసారు. మీరు శ్రీశైలంలో ఇచ్చినా, నాగార్జునసాగర్‌లో ఇచ్చినా అది మంత్రిగారు సమాధానం చెప్పాలి, నాకైతే తెలియదు కాబట్టి నేను అడగడం లేదు. అక్కడ 510 ఎం.డి.డి.ఎల్. మెయిన్‌టెయిన్ చేయడానికి మీరు ఫ్రెష్‌గా జి.ఒ. ఇస్యూ చేస్తారా లేదా ? నేను స్పెసిఫిక్‌గా అడిగిన దానికి సమాధానం చెప్పమనండి.

శ్రీ నోముల నర్సింహయ్య ః సర్, నేను మైసూరా రెడ్డిగారు అడిగిన దానికి అడిషనల్‌గా అడుగుతున్నాను. మినిమమ్ లెవెల్స్ మెయిన్‌టెయిన్ చేయవలసిన అవసరం వుందని ముఖ్యమంత్రిగారే ఒప్పుకుంటున్నారు. ముఖ్యమంత్రిగారు కర్నాటక సి.ఎం.గారితో మాట్లాడినట్లు ఇంతకు ముందు మాట్లాడినపుడు చెప్పారు. కర్నాటక వారు మనకు నీరు ఇచ్చిన తరువాత మనం వారికి విద్యుత్ ఇస్తే ఇబ్బంది ఏముంది ? శ్రీశైలంకు వారు వాటర్ రిలీజ్ చేసిన తరువాత మనం వారికి విద్యుత్ ఇవ్వవచ్చు కదా ?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః నోముల నర్సింహయ్య గారూ, మీరు ఫాలో అవ్వాలి. లేనిపోని ఆలోచనలు కర్నాటక గవర్నమెంట్‌కు మీరు ఇస్తున్నారు. వారు అడిగింది ఏమిటంటే, దానికీ దీనికీ లింక్ పెట్టలేదు. '' మాకు విద్యుత్ సమస్య వుంది, మీకు ఎన్.టి.పి.సి. 1000 మె.వా. యూనిట్ వచ్చింది, మేము చాలా ఇబ్బందులలో వున్నాము, మాకు కనీసం కాస్ట్ ప్రైస్‌కు 200 మె.వా. ఇవ్వగలుగుతారా'' అని అడిగారు. నేను ఆ రోజే వారికి చెప్పాను. '' మాకు కూడా హైడల్ మొత్తం డిప్లీట్ అయిపోయింది, చాలా ఇబ్బందులలో వున్నాము, మీరు అడిగిన దానిని ఎగ్జామిన్ చేస్తాము తప్ప కమిట్ కాలేమని '' చెప్పడం జరిగింది, దానికి వారు ఒప్పుకున్నారు. కాబట్టి నేను ఏమీ కమిట్ కాలేదు.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి ః సర్, నర్సింహయ్య గారు అడిగిన దానికి సమాధానం చెప్పారు. ఎం.డి.డి.ఎల్.కు సంబంధించిన జి.ఒ. గురించి స్పష్టంగా చెప్పండి.

శ్రీ కె.శ్రీహరి ః సర్, ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా అన్ని విషయాలూ చెప్పారు. కృష్ణానదిలో నీటి ప్రవాహాల గురించి, నీటి నిల్వల గురించి, వాటి యుటిలైజేషన్ గురించీ చెప్పారు. గవర్నమెంట్ స్టాండ్ మరొకసారి ముఖ్యమంత్రిగారు చెప్పారు, నేను మరొకసారి చెబుతున్నాను.

మొత్తం కృష్ణా రివర్‌కు సంబంధించి డ్రింకింగ్ వాటర్ రిక్వైర్‌మెంట్స్ ఏమైతే వున్నాయో వాటిని మీట్ కావడానికి జూలై 2004 నాటికి 50 టి.ఎం.సి.లు రిజర్వ్ చేసుకుంటున్నాము. ఇక రెండో విషయం ఏమిటంటే, కృష్ణా డెల్టాలో క్రాప్స్ ప్రొటెక్ట్ చేయడానికి నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద వుండే క్రాప్స్ ప్రొటెక్ట్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. తరువాత ప్రధానంగా ఇంకా అడిషనల్ ఇన్‌ఫ్లోస్ ఏమైనా వస్తే దానినిబట్టి వాటర్ ఏ విధంగా జుడిషియస్‌గా యుటిలైజ్ చేసుకోవాలి, ఏ రకంగా ఆయకట్టను ప్రొటెక్ట్ చేసుకోవాలని ఆలోచన చేస్తున్నాము. హెచ్.ఎల్.సి., గురించి ఎల్.ఎల్.సి. గురించి, ఆర్.డి.ఎస్. గురించి, కె.సి.కెనాల్ గురించి కూడా చెప్పాము. తరువాత రాజశేఖర రెడ్డిగారు మాట్లాడుతూ ఒకటి అడిగారు. వారు ఒకసారి కాదు, రెండు మూడుసార్లు అడిగారు. ఒక వైట్ పేపర్ ఇవ్వండి, దాంట్లో రైపేరియన్ రైట్స్ ఏమున్నాయని వారు అడిగారు. రీజియన్‌వైజ్ యుటిలైజేషన్ ఏమిటని కూడా అడిగారు. నేను ఇంతకు ముందే చెప్పాను.

ఏ రీజియన్‌కు ఏ రకమైన ఎలొకేషన్స్ వున్నాయి, ఏ ప్రాజక్ట్‌కు ఏ రకమైన ఎలొకేషన్స్ వున్నాయి, అది తుంగభద్ర బేసిన్ కాని, కృష్ణా బేసిన్ కాని, అవన్నీ బచావత్ అవార్డ్ ఫైనల్ ఆర్డర్‌లో చాలా క్లియర్‌కట్‌గా వున్నాయి. దాని గురించి అదనంగా వైట్

పేపర్ ఇవ్వవలసిన అవసరం లేదు. అది ఒకసారి చూస్తే, ఎవరెవరి హక్కులు ఏమిటి అనేది స్పష్టంగా తెలుస్తుంది. రైపేరియన్ రైట్స్ కాని, ఇతర హక్కులు కాని, కొత్త ప్రాజెక్ట్ల గురించి కాని, అన్నీ చాలా స్పష్టంగా వున్నాయి, అందులో వర్డింగ్ కూడా క్లియర్‌గా వుంది, యాంబిగ్యునిటీ అనేది ఆ అవార్డ్‌లో నాకు తెలిసినంత వరకూ ఎక్కడా లేదు. అది చాలా క్లియర్‌కట్ డాక్యుమెంట్.

అది చదివితే ఎవరి హక్కులు ఏమిటనేది స్పష్టంగా తెలుస్తుంది. ఎం.డి.డి.ఎల్.కి సంబంధించి, అవసరాన్నిబట్టి దిగువకు వాటర్‌ని డిప్లీట్ చేస్తున్నాము. డ్రింకింగ్ వాటర్ రిక్వైర్‌మెంట్స్, ఇరిగేషన్‌కు సంబంధించి అక్కడ వున్న క్రాప్స్‌ను ప్రొటెక్ట్ చేసుకోడానికి, ఎం.డి.డి.ఎల్. కు దిగువన వెళుతున్నాము. అయితే అనేక సంవత్సరాలుగా డిప్లీట్ చేస్తూనే వస్తున్నారు. వచ్చే సంవత్సరం ఏమి చేస్తారని అడిగారు. వాస్తవంగా వచ్చే సంవత్సరాల గురించైనా మనం ఎం.డి.డి.ఎల్. గురించి ఆలోచన చేయవలసిన అవసరం వుంది.

ఈ సంవత్సరం దుర్భిక్ష పరిస్థితులు వున్నాయి. ఎం.డి.డి.ఎల్. మెయిన్‌టెయిన్ చేసే పరిస్థితి కనిపించడం లేదు. వచ్చే సంవత్సరాలలోనైనా ఎం.డి.డి.ఎల్. గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. జి.ఒ. గురించి మీ వైఖరి ఏమిటని అడిగారు. పోయినసారి సమావేశాలకు వచ్చినపుడు కూడా అడిగారు. అప్పుడు కూడా ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు. ప్రభుత్వం ఒకసారి జి.ఒ.ను ఎగ్జామిన్ చేయించి అన్ని ప్రాంతాలకూ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తమ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : శ్రీశైలం డ్యామ్ మీద మాకు రైట్ వుందా ? 834 సిల్ లెవెల్ పెట్టిన తరువాత, ఈ సంవత్సరం సరే, వచ్చే సంవత్సరమైనా ఈ రాష్ట్రంలో రాయలసీమ వద్దా ? మేము అసలు వుండాలా, మాకు వాటర్ ఎట్లా అనేది చెప్పండి. అసలు మీ పార్టీ సిద్ధాంతం ఏమిటనేది ముందు చెప్పండి.

శ్రీ కె.శ్రీహరి : మా పార్టీకీ, మా ప్రభుత్వానికీ స్పష్టమైన అవగాహన వుంది, క్లారిటీ వుంది, లేనిదల్లా కాంగ్రెస్ పార్టీకే. ఒకాయన కృష్ణా డెల్టాకు నీరు ఇవ్వమని అంటారు. ఒకాయన నల్గొండకు నీరు ఇవ్వమంటారు. ఒకాయన లెవెల్ మెయిన్‌టెయిన్ చేయమని అంటారు. ఒకాయన రాజీనామా చేస్తానని అంటారు, ఒకాయన ఆత్మహత్య చేసుకుంటానంటారు. విభిన్నమైన ధోరణులతో మీరుండి, మీరు నీరు లేని పరిస్థితులలో రాజకీయాలు చేస్తూ, దుర్భిక్ష పరిస్థితులలో వ్యవహారాలు చేసుకుంటూ నానా హంగామా చేసుకుంటూ వుంటే ఎట్లా అధ్యక్షా ?

నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఆ జి.ఒ.లో శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయిర్‌లలో ఎం.డి.డి.ఎల్. ఏ విధంగా వుండాలనేది పేర్కొన్నారు. ఏ లెవెల్ వుంటే ఏ రకంగా ఫుల్‌ఫిల్ చేసుకోవాలని అందులో పేర్కొన్నారు. జి.ఒ.69 1996లో వచ్చింది. ఆ జి.ఒ. రాకముందు మనకు వున్న సాగునీటి, త్రాగునీటి అవసరాలనుబట్టి ఎం.డి.డి.ఎల్. కంటే దిగువకు వెళ్లాము. అయితే 1996లో జి.ఒ. వచ్చినపుడు 1996 నుంచీ మీరు ప్రస్థావన తీసుకురాలేదు. ఇప్పుడు ప్రస్థావన తీసుకొచ్చారు, తప్పకుండా గవర్నమెంట్ ఎగ్జామిన్ చేస్తుంది, అన్ని ప్రాంతాల వారికీ సమ దృష్టితో న్యాయం తప్పకుండా చేస్తుంది.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : స్పీకర్ సర్, పోతిరెడ్డిపాడు వద్ద సిల్ లెవెల్ వుంది. ఈ రోజుకు రాయలసీమలో కర్నూలు, కడప జిల్లాలకు మంచినీరు ఇవ్వలేని పరిస్థితులలో ఈ ప్రభుత్వం వుంది. ఈ సంవత్సరం మిగతా ప్రాంతాలకు నీరు ఇస్తున్నామని అంటున్నారు కాని రాయలసీమ ప్రాంతానికి ఇవ్వలేమని అంటున్నారు. 840 లెవెల్‌కు ఎప్పటికీ వెళ్లలేదు కాబట్టి ఇవ్వలేమని అంటున్నారు. కాని ఈ సంవత్సరం ఎట్లా వున్నా వచ్చే సంవత్సరానికైనా ఆ జి.ఒ. సంగతి చెప్పండి.

ఇంక తెలుగు గంగ ఎందుకు, ఎస్.ఆర్.బి.సి. ఎందుకు ? మద్రాస్‌కు మంచినీరు ఎట్లా ఇస్తారు ? 840' కంటే పైన నీరు వస్తేనే నీళ్లు నిలబడతాయి. 854' నీరు వుండాలని జి.ఒ. ఇష్యూ చేస్తున్నారా లేదా అని అడుగుతున్నాను. ఈ సంవత్సరం కృష్ణా జలాలను ఏ ప్రాంతంలో ఎట్లా వాడుకోవాలనే విషయం కాదు నేనడిగేది. దానికి రకరకాలైన ఫాక్టర్స్ వున్నాయి. 50 టి.ఎం.సి.లు పెట్టుకుంటారో, రైట్ బ్రాంచ్‌కు, లెఫ్ట్ బ్రాంచ్‌కు ఎట్లా పెట్టుకుంటారో నాకు తెలియదు. రాయలసీమకు మాత్రం మంచినీరు కూడా లేదని సంసిద్ధంగా చెబుతున్నారు. కాని ఈ జి.ఒ.ను మాత్రం రద్దు చేస్తానని చెప్పకపోతే ఎట్లాగ ?

మ.3.50

డా.యం.వి. మైసూరారెడ్డిః కానీ కనీసం ఉత్తర్వును అయినా, రద్దు చేస్తానని అనకపోతే ఎలా? ఇది అన్యాయం కాదా? ఈ రాష్ట్రంలో రాయలసీమ వద్దా? వద్దంటే వదిలిపెట్టమనండి. మంచినీరు ఈ సంవత్సరం ఇవ్వకపోతామా? కాగితం రద్దు చేయడానికి ప్రకృతి వైపరీత్యం అడ్డం వస్తుందా? మంచినీరు ఇవ్వనంటున్నారు, కాగితం మీద వేసిన దానిని రద్దు చేయడానికి కొత్తగా బచావత్ ట్రిబ్యునల్‌లో ఉంది. వైటుపేపర్ అడిగితే అవసరం లేదని, దీనిలో ఉందని అన్నారు. దీనిలో ఉన్నదానిని వారు ఎందుకు రద్దు చేస్తున్నారు. దీనిలో ఉంది. ప్రాజెక్ట్ రిపోర్ట్‌లో ఉంది. కావాలంటే ఈ రోజు చదువుకోమనండి.

శ్రీ కె. శ్రీహరిః దానిలో ఏముందో ఒక్కసారి చదివి వినిపించమనండి. వారు దానిలో ఉంది, ఉందిఅని అంటున్నారుకదా, వినిపించమనండి.

డా.యం.వి. మైసూరారెడ్డిః ప్రాజెక్ట్ రిపోర్ట్ వాల్యూమ్ 2, పేజి నెంః274. The MDDL 854 has been fixed to ensure minimum cutting of the leading channel from the irrigation source when undertaken at a future date. తరువాత లాసెస్ చూసినట్లయితే పేజి నెంః123 బచావత్ ట్రిబ్యునల్‌లోది. వారి దగ్గర ఉంది, వారికి తెలియకపోతే ఎలా?

( అంతరాయం )

రాయలసీమకు మంచినీరు అవసరం లేదంటే సరే. నీరు ఇస్తారా, ఇవ్వరా అనే విషయం చెప్పమనండి, ఈ రామాయణం ఎందుకు? 854 ఉన్నది రద్దు చేస్తారా, లేదా? మంత్రిగా వారికి చెప్పవలసిన బాధ్యత ఉంది, వారు చదవమంటే నేను చెప్పాలా?

శ్రీ కె. శ్రీహరిః బచావత్ అవార్డ్‌కి సంబంధించి రెండు వాల్యూమ్స్ ఇవే. ( చూపిస్తూ ) ఇది వాల్యూమ్ 1, మొత్తం చర్చ జరిగింది. దీనికి సంబంధించి డిస్కషన్ అంతా చేశారు. ఇది ఫైనల్ ఆర్డర్. దీనిని గెజిట్ చేశారు. మే 31వ తేదీన గెజిట్ చేశారు. మైసూరారెడ్డిగారికి అన్ని విషయాలు తెలుసు. వారు తెలియక మాట్లాడడం లేదు. ఒక్క విషయం వారిని వినమనండి. ఇది ఫైనల్ ఆర్డర్. గెజిట్ చేయడం జరిగింది. దానిలో ఏముంది అంటే, I am told that you are practising law. Whether it is correct or not, I do not know.

( అంతరాయం )

వారు డాక్టర్ కాదు, క్రిమినల్ లాయరుగా ప్రాక్టీస్ చేశారు. ఇందులో ఏముందో వారికి తెలుసు. మేము ఇక్కడ రాయలసీమ ఇంట్రస్ట్‌ని ప్రొటెక్ట్ చేయడానికి కట్టుబడి ఉన్నాము. కట్టుబడ్డామనే ఆలోచనతోనే ఈనాడు తెలుగుగంగను తెచ్చాము. ఎస్ఆర్‌బిసి తెచ్చాము. కె.సి కెనాల్ మాడ్రనైజేషన్ పెట్టాము. 841 లెవెల్ మెయిన్‌టైన్ చేయకుంటే ప్రాజెక్ట్స్‌కి నీరు ఎలా ఇస్తారని ప్రశ్న వేశారు. It is a pertinent point. I do agree with your point. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ దగ్గర 841 కాంటూర్ పెట్టి మీరు 834 యండిడిఎల్ పెడితే నీరు ఎలా ఇస్తారని ప్రశ్న లేవనెత్తారు. It is a pertinent point and I do

agree. దీనిలో ఏమి వ్రాశారు, దానిలో ఎలా వ్రాశారుఅనే మాట మాట్లాడడానికి ప్రయత్నం చేయవద్దు. దానిలో ఏమీ వ్రాయలేదు. ఈ రోజు ప్రభుత్వ పరంగా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. రాయలసీమకి న్యాయం చేయవలసిన అవసరం ఉంది.

( అంతరాయం )

కాబట్టి అప్పుడు ఇష్యూ చేసిన ఉత్తర్వుని పరిశీలన చేస్తామని మేము అంటున్నాము. తప్పకుండా రాయలసీమకి న్యాయం చేస్తాము.

(Interruptions)

CHAIRMAN: Discussion on Krishna Waters is closed. Please. It is going on indefinitely. Mysoora Reddy garu.

డా.యం.వి. మైసూరారెడ్డిః కన్‌స్ట్రక్షన్ ఆఫ్ శ్రీశైలం డ్యాం అన్నప్పుడు Construction of a dam of order of 400 ft in height of Srisailam with FRL the same as that of proposed for Siddeswaram reservoir ie., 885 would be far more economical proposition avoiding construction of two dams. అంటే సిద్ధేశ్వరం, మళ్లీ శ్రీశైలం ఎందుకని అడుగుతున్నాము. ప్రాజెక్ట్ రిపోర్ట్‌లో 854 మినిమం డ్రా లెవెల్ ఉంది. ఫర్‌దర్ రిపోర్ట్‌లో ఏముందని చెబుతున్నానంటే ఎవాపరేషన్ లాసెస్‌కి ఎందుకిచ్చారు? ఎందుకు ఈ.ఎల్.,33 ఇచ్చారని అడుగుతున్నాను. యండిడిఎల్ 854 ఉన్నప్పుడు ఎవాపరేషన్ లాసెస్ ఎక్కువ అవుతాయి. పేజి.నెంః123 చూడమనండి . Srisailam dam shed is situated inside the guage. The drawing FRL No. 459 in Srisailam water shed given in APRK Vol. IV shows that the reservoir watershed extend upto Kurnool where evaporation is one of the highest in Krishna basin. ఎందువల్ల 33 ఇచ్చారు. ఎందుకు 854 అడుగుతున్నాను. ఎందుకు మారదు అనేదానికి ఉదాహరణ చెబుతున్నాను.

( అంతరాయం )

ఏమి వ్రాశారో చెప్పమంటారే, ఏమి వ్రాశారని చెప్పాలి. అసలు ఈ ఉత్తర్వు ఎందుకు ఇవ్వవలసి వచ్చిందో చెప్పమనండి.

శ్రీ కె. శ్రీహరిః ఇప్పుడు చర్చలోకి వెళితే ఫ్యాక్ట్స్ చెప్పవలసి వస్తుంది. వాస్తవంగా 854 యండిడిఎల్ ఉంటుంది. సర్‌ఫేస్ ఏరియా ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఎవాపరేషన్ లాసెస్ ఎక్కువగా ఉంటుంది. 33 టియంసి ఇస్తామని ఎక్కడా చెప్పలేదు. అది కరెక్ట్ కాదు. ఇక్కడ కావలసింది ఒక్కటి మాత్రమే పర్టినెంట్‌గా ఉంది. దానిని ఆలోచించవలసిన అవసరం ఉంది. పేజి నెంః123 బచావత్ ఆర్డర్‌లో ఉందని చదివారు. కానీ ఆ పాయింట్ ఎక్కడా లేదు.

( మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః స్మాల్ సబ్మిషన్. పోతిరెడ్డిపాడు హెడ్ రె గ్యులేటర్ నుండి ఎస్.ఆర్.బి.సి, తెలుగుగంగ, ఇంక్లూడింగ్ మద్రాస్ వాటర్ సప్లయి అంతా టేకప్ అవుతుంది. బచావత్ అవార్డ్‌లోకూడా స్పెసిఫిక్ అలోకేషన్ ఆఫ్ వాటర్ ఉంది. ఎస్.ఆర్.బి.సికి గానీ, తెలుగుగంగకికానీ, మద్రాస్ వాటర్ సప్లయికిగాని నీరు ఇవ్వాలంటే తప్పకుండా 854 లెవెల్ మెయిన్‌టైన్ చేయవలసిన అవసరం ఉందా, లేదా? 854 సిల్ లెవెల్ ఆఫ్ పోతిరెడ్డిపాడు దానికన్నా పైన ఉండాలికదా. టు టేక్ కేరాఫ్ ఎవాపరేషన్ లాసెస్ . కాబట్టి ఆ ఉద్ధేశ్యంతో ప్రాజెక్ట్ రిపోర్ట్‌లో 854 యండిడిఎల్ డిజైన్ చేశారు. అటువంటప్పుడు యండిడిఎల్ లెవెల్‌ని ఎందుకు తగ్గించారు.

శ్రీ కె. శ్రీహరిః మొదటి నుండి ఆర్డర్‌లో ఎక్కడా 854అని లేదు.

డా.యం.వి. మైసూరారెడ్డిః ప్రాజెక్ట్ రిపోర్ట్ ఉంది. అందులో అలా ఉంది..

శ్రీ కె. శ్రీహరిః అది త ప్పు. 834అనే ఒక ఉత్తర్వు ఇష్యూ చేశారు. 854 యండిడిఎల్‌అని లేదు. శ్రీశైలం పాత ప్రాజెక్ట్ రిపోర్ట్‌లో ఉందని అంటున్నారు. దాని తరువాత చాలా మార్పులు, చేర్పులు వచ్చాయి. ఈ విషయం అందరికి తెలుసు. 841కాంటూర్‌లో ఉన్న పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ ద్వారా ఇక్కడ ఎస్ఆర్‌బిసికి, కె.సి.కెనాల్‌కి, తెలుగుగంగ వాటర్, మద్రాస్‌కి వాటర్ ఇవ్వాలన్నా 841 లెవెల్‌కన్నా ఎక్కువ మెయిన్‌టైన్ చేయాలి. ఈ జి.వో ఆ విధంగా లేదు. 841కన్నా తక్కువ ఉంది. 834అని ఉంది. కానీ ఎలా ఇష్యూ చేశారని వారంటే, Yes, We have to examine అని అంటున్నాను. కానీ ఇంకో రకంగా అటూ, ఇటూ కన్‌ఫ్యూజ్ చేయడానికి ప్రయత్నం చేయవద్దని తమద్వారా చెబుతున్నాను.
సా.4.00

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా, కృష్ణా డెల్టా మరియు లెఫ్ట్ రైట్ కెనాల్స్ యొక్క డ్రింకింగ్ వాటర్ నీడ్స్ చూడాల్సిందే. సెకండ్ ప్రియారిటీ క్రింద స్టాండింగ్ క్రాప్స్ విషయాన్ని కుడా చూడాల్సిందేనని అంటున్నారు. అయితే, ఈ సంవత్సరం శ్రీశైలం నుండి డ్రింకింగ్ వాటర్ నీడ్స్ చూడాల్సిన అవకాశాలు లేవనే పద్ధతిలో మాట్లాడుతున్నారు. పై నుండి నీరు రాకపోతే, నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం లోకి నీరు పంపు చేయమని మేము అడగడం లేదు. అది సాధ్యం కాదు. పై నుండి నీరు వచ్చిన మేరకు, ఇప్పటికైనా 854 లెవల్ మెయింటేన్ చేయకపోతే, పోతిరెడ్డిపాడు ద్వారా కనీసం మంచినీటికైనా కృషి చేయడానికి ఇచ్చే అవకాశం లేదు కదా. కె.సి. కెనాల్‌ని ప్రక్కన పెట్టండి. ఇరిగేషన్ నీడ్స్‌ని ప్రక్కన పెట్టండి. మంచినీటికైనా ఇవ్వాల్సిన అవసరం ఉందా? లేదా? ఆ ప్రాంతానికి సంబంధించి, మంచినీటి సమస్యను చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదని సెలవు ఇవ్వబోతున్నారు. అటువంటప్పుడు 854 లెవల్ లేకపోతే పోతిరెడ్డిపాడు ద్వారా నీరు తీసుకోడానికి అవకాశం లేకుండా పోతోంది. అటువంట ప్పుడైనా, పొరపాటువల్లో, లేక తెలియకో 1996లో ఇచ్చిన జి.ఓ.ని క్యాన్సిల్ చేయడానికి ఎందుకు ఇబ్బంది పడుతున్నారు. ఇది అన్యాయం కాదా ముఖ్యమంత్రిగారు. ఎక్కడైనా త్రాగునీటి అవసరాలను మొట్ట మొదట చూసుకోవాల్సిన అవసరం ఉందా, లేదా? రాయలసీమ ప్రాంతానికి త్రాగునీటి అవసరాలను చూడాల్సిన అవసరం లేదని మీరు క్యాటగారికల్‌గా మాట్లాడతారు. ఈ జి.ఓ. విత్‌డ్రా చేయాల్సిన అవసరం ఉందా, లేదా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :–అధ్యక్షా, ఓవరాల్‌గా చూస్తే మనం చాలా ఇన్‌వెస్ట్‌మెంట్ పెట్టాము. రాయలసీమలో 1994 వ సంవత్సరం నుండి నేటి వరకు రూ.3023కోట్లని ఖర్చు చేశాము. తెలంగాణా పైన రూ.841కోట్లు, కెసి కెనాల్‌పైన రూ.422కోట్లు, ఎస్.ఆర్.బి.సి. పైన రూ.816 కోట్లు ఇప్పటివరకు ఖర్చు చేశాము. తెలుగు గంగ వచ్చినప్పటి నుండి రు.408 కోట్లు ఖర్చు చేస్తే, ఇటీవల 8 సంవత్సరాల్లో రూ.841 కోట్లు ఖర్చు చేశాము. ఎస్.ఆర్.బి.సి. కి రూ. 270 కోట్లు అంతకు ముందు ఖర్చు చేస్తే, ఎ.పి. 2 ప్రాజెక్టు ఇదైపోతే, ఉపయోగించుకోకుండా మళ్లీ ఎ.పి. 3 తీసుకువచ్చి రూ.816 కోట్లు ఖర్చు చేశాము. కె.సి. కెనాల్ మోడ్రనైజేషన్‌కి 420 కోట్లు ఖర్చు పెడుతున్నాము. కెసి కెనాల్‌కి గానీ, ఎస్.ఆర్.బి.సి., మద్రాస్‌కి వాటర్ ఇవ్వడానికి మీరు చెప్పిన లెవల్ మెయింటేన్ చేయాల్సిన అవసరం ఉంది. కెసి కెనాల్‌కి, ఆర్‌డిఎస్‌కి ప్రాబ్లం ఉంది. ఈ విషయాన్ని మొన్నకూడా చెప్పాను. we are thinking how to sort it out. దీనిని ఎగ్జామిన్ చేసి తొందరగా డెసిషన్ తీసుకొంటాము. ఇన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి, నీరు ఇవ్వకపోతే అది కరెక్టు కాదు. తప్పకుండా దీనిపై చర్య తీసుకొంటామని మనవి చేస్తున్నాను. ఆ విధంగా పాజిటీవ్ డెసిషన్ తీసుకొంటాము.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ఇన్ని ఇబ్బందులు జరుగుతున్నప్పటికీ, ఒక ఓవరాల్ వ్యూ తీసుకోకుండా, ప్రాజెక్టుల మేనేజ్‌మెంట్ విషయంలో తీవ్రమైన నిర్లక్ష్యానికి గురిచేస్తూ, ఎప్పుడు, ఎటువంటి జి.ఓ.లు, ఎందుకు జారీ చేస్తున్నారో కూడా ప్రభుత్వానికి తెలియని విధంగా జి.ఓ.లు జారీ చేస్తున్నారు. ఆ జి.ఓ. లను విత్‌డ్రా చేయండి. వారాలు, నెలలు చర్చ జరిపినా సక్రమమైన జవాలు రావడం లేదు. ఈ ప్రాజెక్టుల విషయంలో తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రభుత్వం ప్రదర్శిస్తున్నందుకు మా కాంగ్రెస్ శాసనసభా పక్షం నిరసన తెలియజేస్తూ, కూర్చుంటోంది.

శ్రీ ఆర్. పాపారావు :- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు శ్రీ చంద్రశేఖరరావు గారు సభలో లేనప్పుడు, గౌరవ సభ్యులు శ్రీ దయాకరరావు గారు మాట్లాడుతూ, 'రాష్ట్రానికి ద్రోహం తలపెట్టారన్న ' పదాన్ని వాడారు. దయాకరరావు గారు 'తెలంగాణాకి ద్రోహం' తలపెట్టినట్లుగా నేను భావిస్తున్నాను. ఆల్‌మట్టి డ్యాం పెంచడానికి చంద్రశేఖరరావు గారు సూచనగా చెప్పినప్పుడు కాంగ్రెస్ పార్టీ తరఫున .......

(అంతరాయం)

(అధికార పక్షం సభ్యులు మీరు ఏ పార్టీనో మొదట చెప్పండి అని అన్నారు.)

శ్రీ ఆర్. పాపారావు :- నేను ఈ సభలో గౌరవ శాసనసభ్యునిగా మట్లాడుతున్నాను. ఆల్‌మట్టి ఎత్తు పెంచినప్పుడు రాష్ట్రానికి సంబంధించిన అవసరాలు దెబ్బతింటాయని చెప్పడం జరిగింది. వాస్తవంగా, ఆల్‌మట్టి ఎత్తు పెంచుకొన్నందువల్లే నాగార్జునసాగర్‌కి గానీ, శ్రీశైలంకి గానీ 550 టిఎంసి ల నీరు నిండ కుండా ఉంది. నార్మల్‌గా వర్షాలు పడ్డప్పుడు, ఆ ఎత్తు పెంచడం వల్ల ఎలక్ట్రిసిటీ గురించి ఆ నీటిని వదిలిపెడతారు. దానితో మహబూబ్‌నగర్‌లో 17లక్షల ఎకరాలు సాగు అవుతుంది. నాగార్జున సాగర్, శ్రీశైలం, రాయలసీమ, క్రింద ఉన్న కోస్తాకి లాభం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ విషయంలో ప్రభుత్వం ఏదైతే చెప్పడం జరుగుతోందో, అది చాలా తప్పు. ఆల్‌మట్టి ఇంటర్ స్టేట్ డ్యామ్ లాగా, తుంగభద్ర లాగా నిర్మాణం చేశారు. ఆ విధంగా చేపడితే బాగుంటుందని చెపితే, చంద్రశేఖరరావు గార్ని రాష్ట్ర ద్రోహిగా వర్ణించడం చాలా తప్పు. దయాకరరావు గారు ఆ వర్డ్స్‌ని విత్‌డ్రా చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను. ఆల్‌మట్టి ఎత్తు పెంచడం వల్ల మహబూబ్‌నగర్ జిల్లాకి లాభం జరుగుతుంది. అలాగే రాయలసీమ కోస్తే ప్రాంతాల వారికి కూడా లాభం జరుగుతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు ప్రొటెస్ట్ తెలియజేస్తారా, లేదా, చెప్పండి.

శ్రీ ఆర్. పాపారావు :-అధ్యక్షా, ముఖ్య మంత్రి గారి సమాధానం కృష్ణా వాటర్‌కి సంబంధం లేకుండా ఉంది. దీనికి నేను తృప్తి చెందని దృష్ట్యా సభ నుండి వాకౌట్ చేస్తున్నాను.

( సభ్యులు శ్రీఆర్. పాపారావు గారు సభ నుండి వాకౌట్ చేశారు. )

శ్రీ నోముల నర్శింహయ్య :- అధ్యక్షా, సాగునీటిని ఇచ్చే విషయంలో ప్రభుత్వం వైపు నుండి కొంత స్పష్టత వచ్చింది కాదనడం లేదు. ఈ తరుణంలో ఇంకా అదనంగా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉంది. కర్నాటకకి సంబంధించి మనం చేయాల్సిన కృషి జరగడం లేదు. వారు విద్యుత్ కి సంబంధించి ఇబ్బంది ఉందని చెప్పకనే చెపుతున్నారు. వారు నీరు తీసుకోవడం, అదనంగా నీరు ఇవ్వల ని చెప్పడం, అవసరమనుకొంటే, వారిచ్చే నీటితో ఉత్పత్తి చేసిన విద్యుత్ ఇవ్వడానికి ఇబ్బంది లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు సబ్జెక్టు లోకి వెళ్లకండి.

శ్రీ నోముల నర్సింహయ్య :- నాలుగు రోజుల నుండి చర్చ జరిగింది. స్పష్టత లేని సమాధానాలు వారు చెప్పడం లాంటివి చూస్తున్నారు. ఇది ఎలా ఉందంటే, వీరి లాంటి ఒక పెద్ద మనిషి బజారులో పెరుగు ఎండబోసుకొన్నాడుట. అది బజారు కాబట్టి, బజారులో ఎవరు ఎండబెట్టారని వచ్చిన, ప్రతి ఒక్కరూ అడిగితే అడ్డగోలు కూతలు కుసే కార్యక్రమం మొదలు పెట్టారుట. ఆ విధంగా కృష్ణానదిపై జరిగిన చర్చలో ఒకరికి అరడజను మంది ఇన్‌వాల్వై ఎదేదో చెపుతున్నారు. చర్చపై రావాల్సిన స్పష్టత రాలేదు. తప్పుద్రోవ పట్టించారు. ఈ స్పష్టత రానందుకు నిరసనగా సిపిఐ.ఎం. పార్టీ ప్రొటెస్ట్ చేస్తున్నది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఈ సబ్జెక్టును ఇంతటితో క్లోజ్ చేస్తున్నాను.
సా. 4.10

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, ఉదయం నోముల నరసింహయ్య గారు లాఠీ చార్జ్ కి సంబంధించి ఇన్ఫర్మేషన్ తెప్పించి ఇవ్వమని అడగడం జరిగింది. స్పీకర్ గారు ఇన్ఫర్మేషన్ తెప్పించి ఇవ్వమని చెప్పారు. ఆ ఇన్ఫర్మేషన్ నేను తెప్పించడం జరిగింది. దానిని ఇప్పుడు తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

నిన్న 12.00 గంటలకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి వారు పర్మిషన్ తీసుకుని ఇందిరా పార్కు నుంచి బాగ్‌లింగం పల్లి వరకు ప్రొసెషన్ నిర్వహించడం జరిగింది. వారు తీసుకున్న పర్మిషన్ ఇందిరా పార్కు నుంచి బాగ్‌లింగం పల్లి వరకు మాత్రమే ఉంది. అయితే వారు తీసుకున్న పర్మిషన్ ప్రకారం ఇందిరా పార్కునుండి బాగ్‌లింగం పల్లి వరకు పోకుండా ఇక్కడ బాబూ జగ్‌జీవన్ రాం విగ్రహం వద్దకు రావడం, తర్వాత అక్కడ నుంచి అసెంబ్లీకి రావడానికి ప్రయత్నం చేయడం జరిగింది. ఆ విధంగా ప్రయత్నం చేయడంతో పోలీసులు 144 సెక్షను ఉందని చెప్పినప్పటికీ వారు వినకుండా ముందుకు రావడానికి ప్రయత్నించారు. ఆ ప్రయత్నంలో లాఠీ చార్జ్ చేయవలసి వచ్చింది. అందులో నలుగురు ఏజిటేటర్స్, ముగ్గురు పోలీసులు గాయపడ్డారు. వారు పర్మిషన్ లేకుండా బాగ్‌లింగంపల్లి వెళ్ల వలసిన ప్రొసెషన్‌ను ఇక్కడి వరకు తీసుకు వచ్చారు. పోనీ అక్కడ నుండి వెళ్లి పోతే బాగుండేది. అలా కాకుండా ఖచ్చితంగా అసెంబ్లీకి వస్తామని తీవ్ర ప్రయత్నాలు చేయడం వల్ల ఈ లాఠీ చార్జ్ సంఘటన జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు : 23 వ తేదీన కడప జిల్లాలో దువ్వూరు మండలంలో పాన్నేలి కృష్ణయ్య అనే రైతు విత్తనాలు తీసుకునే నిమిత్తం వెడుతున్న సందర్భంగా అతను చని పోయిన అంశాన్ని గౌరవ సభ్యులు ప్రస్తావించారు. దీని పైన తమరు స్టేట్‌మెంట్ ఇవ్వవలసిందిగా ఆదేశించారు. దానికి అనుగుణంగా నేను ఇప్పుడు స్టేట్‌మెంట్ ఇస్తున్నాను.

కడప జిల్లాలో సెప్టెంబర్ 20 వ తేదీ నుండి సబ్సిడీ పై ప్రొద్దు తిరుగుడు విత్తనాల పంపిణీ ప్రారంభమైంది. దువ్వూరు మండలం మూడిండ్లపల్లి శివారు రామసాయినగర్ గ్రామ నివాసి పెంచలయ్య కుమారుడు సుమారు 55 సంవత్సరాల వయస్సు గల శ్రీ పాన్నేలి కృష్ణయ్య అనే రైతు 23-9-03 సాయంత్రం 5.30 గంటలకు దువ్వూరులో చనిపోయాడు. సంబంధిత పంచాయతీ కార్యదర్శి జారీ చేసిన పర్మిట్లు అందిన మీదట దువ్వూరులోని విక్రయ కేంద్ర కౌంటరు వద్ద ప్రొద్దు తిరుగుడు విత్తనాలను తీసుకొనడానికి ఆయన క్యూలో నిలబడ్డారు. విత్తనాలను తీసుకు వెళుతున్న వాహనం రైతుల ఆందోళన మూలంగా కడప నుండి మార్గ మధ్యంలో మైదుకూరులో నిలిచి పోయింది. అంతేగాకుండా, రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు కెసి కాలువ నీటిని విడుదల చేయవలసిందిగా ధర్నాలు చేసి, ఆ రోజంతా బంద్‌ను నిర్వహించినందున విత్తనాల స్టాకులను 22-9-03 న స్టాక్

పాయింట్ వద్దకు తీసుకు వెళ్లడానికి వీలు పడలేదు. పోలీసు సిబ్బంది రక్షణతో సుమారు మధ్యాహ్నం 3.00 గంటలకు పంపిణీని ప్రారంభించడమైంది.

విత్తనాల ప్యాకెట్స్‌ను తీసుకోడానికి క్యూలో ఉన్న ఆ రైతు అనారోగ్యం వలన బయటకు వచ్చి దువ్వూరులోని డా. ఓబుల రెడ్డి ప్రయివేటు క్లినిక్‌కు వెళ్లారు. డాక్టరు ఓబుల రెడ్డి ఆయనను పరీక్షించి ఒక సెలైను బాటిల్‌ను ఇంజక్షనుగా తీసుకోమని సూచించారు. కాని కృష్ణయ్య మాత్రలు ఇవ్వమని కోరారు. డాక్టరు పి.హెచ్.-4 మాత్రలు తీసుకో వలసిందిగా ప్రిస్క్రిప్షన్ ఇచ్చారు. డాక్టరు సలహా ఇచ్చినట్లుగా మందుల షాపు నుండి మృతుడు కృష్ణయ్య మాత్రలను కొనుక్కొని గ్లాసు మంచి నీళ్లతో ట్యాబ్లెట్స్‌ను మింగారు. అకస్మాత్తుగా ఆయన పడిపోయి మరణించారు.

ఆ మృత దేహాన్ని ఆయన గ్రామం రామసాయినగర్‌కు తీసుకు వెళ్లారు. ఆ గ్రామస్తులు , రైతులు మృత దేహాన్ని మరల దువ్వూరుకు తీసుకు వచ్చి దువ్వూరు మండలం లోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ముందు 18 వ జాతీయ రహదారిపై అడ్డంగా ఉంచారు. పెద్ద సంఖ్యలో రైతు బృందాలు రాత్రి 7.30 గంటల నుండి రాస్తా రోకోను నిర్వహించారు. ఆందోళనను అర్ధరాత్రి విరమించారు. ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో 24.9.2003 న పంచనామా, శవ పరీక్షను పూర్తి చేశారు. ఆ పరీక్షలో శరీరంపై గాయాలు ఏవీ లేనట్లు వెల్లడయింది గౌరవ ముఖ్య మంత్రి గారి ఉత్తర్వుల ప్రకారం మృతుడి సమీప బంధువుకు రూ. 50,000 లు చెల్లించడం జరుగుతున్నది.

అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు ధర్మారావు గారు ప్రస్తావించిన అంశం గురించి తెలియజేస్తాను.

## వివరణ

## వరంగల్ జిల్లాలో బయో ఉత్పత్తులు , యాంటీ బయాటిక్స్‌ను అక్రమంగా తయారు చేయుట గురించి

వరంగల్ జిల్లా, ధర్మసాగర్ మండలంలోని రాంపూర్‌లో గల శ్రీ అవధూతేంద్ర కెమికల్స్ అక్రమంగా బయో ఉత్పత్తులను, యాంటిబయాటిక్స్‌ను తయారు చేస్తున్నదని వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారుల దృష్టికి వచ్చింది. 25.9.03 న సాయంత్రం 5.30 గంటలకు సమాచారం అందిన మీదట, స్టేషన్ ఘనాపూర్ వ్యవసాయ శాఖ అసిస్టెంటు డైరెక్టరుతో పాటు వరంగల్ వ్యవసాయ శాఖ అసిస్టెంటు డైరెక్టర్ వరంగల్ జిల్లా ధర్మసాగర్ మండలం లోని రాంపూర్‌లో గల మెస్సర్స్ అవధూతేంద్ర కెమికల్స్ ఆవరణను తనిఖీ చేసి, ఆ యూనిట్‌కు తాళం వేసినట్లు గమనించారు. యూనిట్‌ను గత మూడు నెలలుగా మూసి వేయడం జరిగిందని, ఆ యూనిట్‌కు కనీసం ఎవరూ కాపలా కూడా లేరని విచారణలో తేలింది. ఆ తాళాలు విరగగొట్టి అక్కడ ఉన్న స్టాకులను తనిఖీ చేసి తగు విధంగా పంచనామ జరిపి ఆ స్టాకులను సంబంధిత మండల వ్యవసాయ శాఖ అధికారి స్వాధీనంలో ఉంచడమయింది.

పరిశీలించిన మీదట శ్రీ సానపరెడ్డి రాంగోపాల్ రెడ్డి భార్య అయిన శ్రీమతి డి.ఎల్. ప్రసన్న కుమారి ఆ యూనిట్‌కు యజమాని అని గమనించడమయింది. యజమాని ఎక్కడ ఉంటున్నది తెలియ లేదు.

రూ. 54,33,710/- విలువ గల స్టాకును యూనిట్ నుండి జప్తు చేయడమయింది. స్టాకులో ప్రధానంగా స్టార్‌నీమ్ బ్యాక్టెరీమైసిన్ 9000, సేఫ్ ( ఫోలిక్ యాసిడ్, అమినో యాసిడ్స్, అల్కలైన్స్ ) బయోసైమి 999, అమినోస్టార్, ఎయిర్గోస్టిమ్ వంటి ఉత్పత్తులు, యాంటీబయాటిక్స్ ఉన్నాయి. పై పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం కింది చర్యలను తీసుకున్నది.

జిల్లాలోని రెవెన్యూ డివిజినల్అధికారులు మండల రెవెన్యూ అధికారులు, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్స్, వ్యవసాయ శాఖ అధికారులందరినీ క్రిమి సంహారక డీలర్ల, డిస్ట్రిబ్యూటర్స్ ఆవరణలను తనిఖీ చేసి , స్టాకులు లభ్యంగా ఉన్న చోట రాంపూర్ ఐడిఏ లోని మెస్సర్స్ అవధూతేంద్ర కెమికల్స్ తయారు చేసిన ఉత్పత్తులను జప్తుచేసి, 1985 , ఎరువుల నియంత్రణ ఉత్తరువు, 1968 క్రిమి సంహారకాల చట్టంలో నిబంధించిన విధంగా చర్యను ప్రారంభించి ,తక్షణమే అమలు నివేదికను వరంగల్లోని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్కు సమర్పించవలసిందిగా ఆదేశించడమైనది.

జరిపిన ప్రత్యేక తనిఖీలలో వరంగల్ జిల్లా నర్సంపేట, చెన్నారావుపేట, ములుగు మండలాలలోని వివిధ డీలర్ల నుండి రూ. 41,735/- ల విలువ గల ఉత్పత్తులను స్వాధీన పరచుకోవడమైంది.

కేసును నమోదు చేసి నేరస్థులను వెంటనే అరెస్టు చేయవలసిందిగా పోలీసు సూపరింటెండెంటును కోరడమైంది. ఆ ప్రకారంగా , పోలీసులు సర్కిల్ ఘన్పూర్ ( స్టేషన్) ధర్మసాగర్ పోలీసు స్టేషనులో ఐపిసి 420 సెక్షను , 1968 క్రిమి సంహారకాల చట్టం లోని 29(1 )( ఎ ) (బి) (సి ) సెక్షను కింద నేరం నెంబర్ 122/03 గా ఒక కేసును నమోదు చేశారు. ఈ కేసు విచారణలో ఉంది.

పోలీసు సూపరింటెండెంట్ జిల్లా వెలుపల నేరస్థుడిని వెదకి, గుర్తించడానికి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం ఇప్పటికే ఈ పనిని చేపట్టింది నేరస్థులను గుర్తించే నిమిత్తం జిల్లాలోని వారి స్నేహితులు, ఇతర బంధువులను విచారించడానికి స్పెషల్ పార్టీని ఏర్పాటు చేయడమైంది. వారు ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించారు.

నేరస్థులను గుర్తించవలసిందిగా జిల్లాలోని స్టేషన్ హౌస్ అధికారులకు, సర్కిల్ ఇన్స్పెక్టర్లకు, సబ్ డివిజినల్ అధికారులకు పోలీసు సూపరింటెండెంట్ ఆదేశాలు జారీ చేశారు.

క్రిమి సంహారకాల డీలర్ల, డిస్ట్రిబ్యూటర్స్ ఆవరణలను తనిఖీ చేసి రామ్పూర్ ఐ.డి.ఎ. లోని శ్రీ అవధూతేంద్ర కెమికల్స్, తయారు చేసిన ఉత్పత్తుల స్టాకులు ఎక్కడ లభ్యమయినా చర్య తీసుకోవలసిందిగా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టరును, వ్యవసాయ శాఖ అధికారులను హైదరాబాదులోని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ కమీషనర్, డైరెక్టర్ ఆదేశించారు.

అట్టి స్టాకులు ఉన్న డీలర్లపై కఠిన చర్య తీసుకోవడం అయింది. ఆ డీలర్ల డేటాను రూపొందించడమయింది. దీనివల్ల, ఆ డీలరుకు ఏదేని ఇతర అనధీకృత ఉత్పత్తులతో ప్రమేయం ఉందా అనే విషయమై తగిన దర్యాప్తు చేపట్టడానికి, తద్వారా అవసరమైతే ఆ నెట్వర్క్ను తుదముట్టించడానికి వీలవుతుంది. ఇందుకోసం సంబంధిత అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటరును సంప్రదించడం జరుగుతుంది.

సా.4.20

(అంతరాయం)

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, వారి చెప్పింది రికార్డులోకి పోయిందా? లేదా?

డిప్యూటి స్పీకర్: రికార్డులోకి పోలేదు.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: లేదు కదా? ఓకె.

(అంతరాయం)

డిప్యూటి స్పీకర్: స్టేట్‌మెంటు మీద డిస్కషన్ ఉంటుంది అండీ?

(అంతరాయం)

శ్రీ వడ్డే శోభనాదీశ్వరరావు: అధ్యక్షా, ఇందాకే స్టేట్‌మెంటు చదివాను కదా? ఆమె పేరు శ్రీమతి డి.ఎల్.ప్రసన్నకుమారి,

(అంతరాయం)

పోలీసు అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. ఎవరైనప్పటికి కూడా తగు చర్య తీసుకోవడం జరుగుతుంది. అందలో ల్యాక్‌సిటీ వుండదు.

(అంతరాయం)

డిప్యూటి స్పీకర్: స్టేట్‌మెంటుపైన డిస్కస్ చేద్దామా, డిస్కస్ చేస్తే చాలా టైము పోతుంది. మళ్లీ కరువు మీద చర్చ పోతుంది. మంత్రిగారు స్టేట్‌మెంటు ఇచ్చారు కదా?

శ్రీ ఎం . ధర్మారావు(హన్మకొండ): అధ్యక్షా, నేను చర్చ మొదలు పెట్టడం లేదు, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ అడుగుతున్నాను. మొన్న ఈ అంశం చర్చకు వచ్చినప్పుడు మంత్రిగారు స్టేట్‌మెంటు ఇస్తామని చెప్పారు, స్టేట్‌మెంటు ఇచ్చారు. స్టేట్‌మెంటు ఇచ్చినప్పుడు మహిళ పేరు చెప్పడం జరిగింది. ఆ మహిళయొక్క భర్త పత్రికల్లో వచ్చిన దాని ప్రకారం డి.ఎల్. రవీంద్రారెడ్డిగారి అల్లుడు అని చెప్పడం జరిగింది. డి.ఎల్. రవీంద్రారెడ్డిగారు ఏ పార్టీకి చెందిన వ్యక్తి, గత 10 సంవత్సరాలుగా రైతులయొక్క నోట్లో మట్టి కొడతావుంటే ఆ పార్టీ ఏమి చేస్తుంది. ఈ రకంగా 10 సంవత్సరాల నుండి నిరాఘాటంగా జరుగుతూ వుంటే మరీ ఆ వ్యక్తి పారిపోయాడా? పారిపోయే దానికి పార్టీలు వత్తాసు పలుకుతున్నాయా అని నేను అడుగుతున్నాను. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం లేదు.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి:అధ్యక్షా, ధర్మారావుగారు మాట్లాడుతూ "On verification it was noticed that Smt.D.L.Prasanna Kumari, W/o Sri Sanapareddy Ram Gopal Reddy was a registered owner of the unit and on enquiry it is learnt that the whreabouts of the owners were not known" అని రిపోర్టు వుంది. బి.జె.పి.కి చెందిన శాసన సభ్యులు పత్రికల్లో వచ్చిన విషయాన్ని ఉటంకించారు. డి.ఎల్. ప్రసన్నకుమారిగారు డి.ఎల్ . రవీంద్రారెడ్డి కూతురని సానపరెడ్డి రామగోపాలరెడ్డిగారు డి.ఎల్. వీంద్రారెడ్డిగారి అల్లుడని చెప్పడం జరిగింది. దయాకర్, డి.ఎల్. రవీంద్రారెడ్డిగారికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు, ఆ ఇద్దరు కూతుళ్లు అమెరికాలో ఉన్నారు. ఆ ఇద్దరు కూతుళ్లకు భర్తలు ఒకరేమో గాదె వెంకటరెడ్డిగారి కొడుకు, ఇంకొకరు ఏమో చంద్రశేఖరరెడ్డిగారి కొడుకు, ఇద్దరు కంప్యూటర్సు ఇంజనీర్లు, అమెరికాలో ఉన్నారు. ఈ సానపరెడ్డి రామగోపాల్‌రెడ్డిగారు నాకు తెలిసి బద్వేల్ నియోజకవర్గానికి సంబంధిన వారు. బద్వేల్ మండలంలో ఒక గ్రామానికి సంబంధించిన వారు, తెలుగుదేశం పార్టీకి గడచిన 15, 20 సంవత్సరాల నుంచి గట్టి మద్దతుదారుడు. మీ పార్టీకి సంబంధించిన పార్టీ శాసన సభ్యురాలు, సభలో ఉన్నారో లేదో ఇవాళ కాకపోయిన రేపు అయిన ఆమెకు మద్దతుదారుడు అవునో కాదో చెప్పమని చెప్పండి.

డి.ఎల్. ప్రసన్న కుమారి రెడ్డిగారు కాజీపేట ప్రాంతానికి చెందిన డి.ఎల్. రవీంద్రారెడ్డిగారి డిస్టెంట్ కజిన్‌కు సంబంధించిన వారి కూతురు. ఈ సానపరెడ్డి రామగోపాలరెడ్డిగారితో 15 సంవత్సరాల క్రితం పెళ్లి అయిన అమ్మాయి. ఈ అమ్మాయి భర్త సానపరెడ్డి రామ గోపాల రెడ్డి, తన భార్య పేరిట యూనిట్ పెట్టుకున్నాడు. వీళ్లు నూటికి నూరు పాళ్లు తెలుగుదేశం పార్టీకి సంబంధించి వాళ్లే. మంత్రి వీరారెడ్డిగారు చనిపోతే ఆయన కూతురు ఉపఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ ఉపఎన్నిక సందర్భంగా మా పార్టీ శాసన సభ్యులు పి. లక్ష్మయ్యగారు వారి ఊరికి వెళ్లారు. లక్ష్మయ్యగారిని అడగండి వారు చెబుతారు. వారి ఇంట్లో సానపురెడ్డి రామగోపాలరెడ్డిగారు ఉన్నారు. వారి ఇంటికి కూడా వెళ్లారు. వారు తెలుగుదేశం పార్టీకి సపోర్టు చేశారా ? లేదా? లక్ష్మయ్యగారిని చెప్పమనండి, వీళ్లు తెలుగుదేశం పార్టీకి సంబంధంచిన వాళ్లు కాకపోతే భారతీయ జనతా పార్టీ వారు కాని దయాకరరావుగారు కాని చెప్పమని చెప్పండి. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన నాయకులు స్వర్గీయ వీరారెడ్డిగారికి చాలా దగ్గర అనుచరులు. ఇవ్వాళ్టికి కూడా నాకు తెలసి సానపరెడ్డి రామగోపాల్‌రెడ్డి, డి.ఎల్. ప్రసన్నకుమారిగారి పిల్లలు బద్వేల్ శాసన సభ్యురాలిగారి ఇంట్లో వుండి చదువుకుంటున్నారు. వాళ్ల పిల్లలు వారి ఇంట్లో ఉన్నారనేది నాకు తెలుసు. లేకపోతే దీనికి సంబంధించిన వివరాలు వరదరాజులరెడ్డిగారు చెబుతారు చెప్పమని చెప్పండి.

సా.4.30

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, గత ఎన్నికలప్పుడు మా జిల్లాలో కాంగ్రెస్ నాయకులకు టికెట్స్ ఇప్పిస్తానని కాంగ్రెస్ వారినుండి పైసలు వసూలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కాదని అంటున్నారు. రాజశేఖరరెడ్డిగారికి, రవీంద్రారెడ్డికి అల్లుని వరుస అవుతానని పైసలు వసూలుచేసిన వ్యక్తిని వారు మా పార్టీ కాదంటే ఎట్లా? ఆయన ఏ పార్టీనో మా జిల్లాలో ప్రతి ఒక్కరూ చెబుతారు. రాజశేఖరరెడ్డిగారికి చెప్పి టికెట్స్ ఇప్పిస్తానని చెప్పేవారు.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఒక్క విషయం మాత్రం ఒప్పుకున్నారు. రాజశేఖరరెడ్డిగారు మాట్లాడినప్పుడు రవీంద్రారెడ్డిగారి బంధువు అవుతాడని చెప్పారు. వారు మాట్లాడుతూ ఎమ్.ఎల్.ఎ.గారు సపోర్ట్ చేశారని అన్నారు. ఈ విషయంలో వివరాలు చెప్పటానికి ఎమ్.ఎల్.ఎ.గారు హౌస్‌లో లేరు. ప్రజలకు ఈ విషయమై ఒక హామీ ఇవ్వదలచాను. వారెవరైనా కావచ్చు, ఎవరి సపోర్ట్ అయినా ఉండవచ్చు, ఎవరి బంధువైనా కావచ్చు, ఏ పార్టీ అయినా కావచ్చు మందులు కల్తీచేసి దొంగమందులను తయారుచేసిన అతనికి తప్పకుండా పనిష్‌మెంట్ ఇచ్చి తీరాలి. ఎక్కడున్నా సరే అతనిని పట్టుకుని అవసరమైతే ఆర్గనైజ్డ్ క్రైమ్‌క్రింద బుక్‌చేసి తీరతామని ఈ హౌస్‌ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియచేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: రఘువీరారెడ్డిగారూ, డ్రౌట్‌పైన మాట్లాడండి.

## లఘుచర్చ

## రాష్ట్రంలో కరువు పరిస్థితిపై

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: డ్రౌట్‌పైన మాట్లాడే ముందు ముఖ్యమంత్రిగారు ఏదైతే చెప్పారో దానిపైన ఒక్క మాట చెప్పాలి. దయచేసి అతనిని శిక్షించండి. పోటాక్రింద శిక్షించినప్పటికీ మేము పూర్తిగా సపోర్ట్‌చేస్తాము. ఈ రోజు మన ముందు ఉన్న ఎజెండా ''short discussion on drought and power supply to agriculture". నేను 9 సంవత్సరాలు శాసనసభ్యునిగా ఉన్నాను. నాకు ఉన్న తక్కువ అనుభవంతో ఒక విషయం చెబుతాను. మంత్రిగారు ఈ షార్ట్ డిస్కషన్‌పైన ఒక నోట్ సర్క్యులేట్ చేశారు. దీనిమీద ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. వీరిలో సమన్వయం ఉందో, లేదో నాకు అర్థంకావటంలేదు. ఒకే

షార్ట్ డిస్కషన్‌పైన ముఖ్యమంత్రిగారు వేరుగా, మంత్రిగారు వేరుగా స్టేట్‌మెంట్స్, నోట్స్ మాకు ఎందుకు పంపిస్తున్నారో మాకు వివరణ ఇచ్చుకోవాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఆయన ఎక్కడనుండి వచ్చారో నాకు తెలియదు. మేమేమి స్టేట్‌మెంట్ ఇవ్వలేదు. మొదటిరోజు ఫేక్ స్టాంప్స్ , కృష్ణావాటర్‌పైన, కరువుపైన చర్చ అడిగారు. కాంగ్రెస్‌పార్టీ మరచిపోయినప్పటికీ నేను స్టేట్‌మెంట్ ఇచ్చాను. దానిపైన క్లారిఫికేషన్స్ అడగమన్నాము. ఇది షార్ట్ డిస్కషన్ కాదు, క్లారిఫికేషన్స్ మాత్రమే. నా స్టేట్‌మెంట్‌పైన మీరు క్లారిఫికేషన్స్ అడుగుతున్నారు. అది గుర్తుంచుకోవాలి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, సభ నడుపుతుంది మీరా లేక ముఖ్యమంత్రిగారా? దయచేసి రూలింగ్ ఇవ్వండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: నేను స్టేట్‌మెంట్ ఇచ్చాను. దానిపైన మీరు ఏమి ఎలా చేశారో చెప్పండి. ఇది షార్ట్ డిస్కషన్ కాదు. నేను స్టేట్‌మెంట్ ఇచ్చాను. మీరు దానిపైన ఏమి రూలింగ్ ఇస్తారో ఇవ్వండి.

మిష్టర్ డెప్యూటి స్పీకర్: ఉదయం ముఖ్యమంత్రిగారు డ్రౌట్‌పైన స్టేట్‌మెంట్ ఇచ్చారు. బి.ఎ.సి.లో మాట్లాడుకున్నప్పుడు డ్రౌట్ మీద డిస్కషన్ అని చెప్పారు. వారు స్టేట్‌మెంట్ అంటున్నారు. క్లారిఫికేషన్స్ అడగండి. వారు క్లియర్‌గా మండలాలవారీగా ఇచ్చారు కదా? క్లారిఫికేషన్స్ అడగండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: వారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత నేను మాట్లాడాను. డెఫినెట్‌గా it has gone on record wherein the Chair said, కృష్ణావాటర్‌పైన చర్చ పూర్తయిన తరువాత డ్రౌట్‌కు సంబంధించిన మొదలవుతుందని చెప్పారు. ఎక్కువమందిని మాట్లాడనీయమని అప్పుడు కూడా నేను క్లియర్‌గా చెప్పాను. ఇది రికార్డ్‌లో వచ్చింది. ఒక్కొక్క పార్టీకి చెందిన ఒక్కొక్కరు మాట్లాడతారని, తరువాత ముఖ్యమంత్రిగారిని రిప్లై ఇవ్వమని చెప్పాము. దానికి వారు ఒప్పుకున్నారు, ఛైర్ ఒప్పుకున్నారు. మీరు కావాలంటే రికార్డ్స్ వెరిఫై చేయండి.

శ్రీ పి. అశోక గజపతిరాజు: అధ్యక్షా, మనం ఏడు రోజులుగా రెండు అంశాలపైనే చర్చించటం జరిగింది. కరువు అనేది చాలా తీవ్రమైన సమస్య. ఈ సమస్యపై మన రాష్ట్ర శాసనసభ స్పందించకపోతే బాగుండదనే దృష్టితో గౌరవ ముఖ్యమంత్రిగారు ఈరోజు మార్నింగ్ తమరికి నోటీస్ ఇచ్చి స్టేట్‌మెంట్ ఇచ్చారు. రాజశేఖరరెడ్డిగారు లేచి స్టేట్‌మెంట్ అయిన తరువాత పార్టీకి ఒకరికి చొప్పున క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇవ్వాలన్నారు. ఈ రోజు ఆఖరి రోజు. క్లారిఫికేషన్స్ కూడా పార్టీకి ఒకరికి చొప్పున ఇచ్చి తొందరగా ముగించాలనే ఉద్దేశ్యంతో ఉన్నాము. చాలామంది గౌరవసభ్యులు వెళ్లిపోవాలి. నాయిస్‌చేసే పెద్దలకు తెలియని విషయాలు కావు. ఏడు రోజులుగా లేవనెత్తిన అంశాలకు న్యాయం చేశామో, లేదో వారికి తెలుసు. నా శాసనసభ జీవితంలో ఒక్క 304 కూడా రాని సెషన్, ఒక్క 74 కూడా రాని సెషన్ ఇదే. ఇస్యూస్ చర్చకు రావాలనుకుంటే మనకు ఒక పద్ధతి ఉంటుంది. చర్చకు రాకూడదు అవతలివారిని తిడుతూ, తిడుతూ, తిడుతూ ఉండే కార్యక్రమం పెట్టుకుంటే, ఎవరు తిడతారో వారిని ప్రజలు క్షమించరని అనుకుంటున్నాను. This does not contribute to a vibrate democracy. మల్టీ ఇస్యూస్ బయట ఉంటాయి. ఆ ఇస్యూస్ చర్చకు రావాలి. క్వశ్చన్ అవర్ లేదు, జీరో అవర్ అసలే లేదు. ఇక్కడ ఎన్ని నిమిషాలు ఏ సభ్యులు దేనిపైన మాట్లాడారో స్టాటిస్టిక్స్‌పెడితే who has taken this House to ransom అనేది క్లియర్‌గా అర్థం అవుతుంది. తమరిని ఎప్పటినుండో రిక్వెస్ట్ చేస్తున్నాను. ప్రతిరోజు ఆ ముందు రోజు జరిగిన చర్చలో సభ్యులు తీసుకున్న సమయం తాలూకూ సమాచారం టేబుల్‌పైన పెడితే అందరూ చూస్తారు. డెమొక్రసీని వైబ్రెంట్‌గా ఉంచుకోవటంలో మన పాత్ర ఏమిటో మనకు అర్థం అవుతుంది, ప్రజలకు అర్థం

అవుతుంది.  దయచేసి let us go ahead. దీనిని కంప్లీట్ చేసి ఏదైనా న్యాయం చేద్దామని తమరిద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:  మాకు అభ్యంతరం లేదు.  ఎవరెవరు ఎంత సమయం తీసుకున్నారో పెట్టండి.  మొదటి రోజు మా సభ్యులు సురేష్‌రెడ్డిగారు మాట్లాడిన సమయంలో ఇంటరప్షన్స్‌కు ఎంత సమయం పోయిందో మీ అందరకు తెలుసు. ఆయనకు రెండు గంటలు సమయం  కేటాయిస్తే అందులో గంటకు పైగా ఇంటరప్షన్స్‌కే పోయిన విషయం అందరూ చూస్తున్నారు.  ఇక్కడ సమస్యల్లా number of days పెంచమంటే పెంచరు, ఎక్కువసేపు కూర్చోమంటే కూర్చోరు.

సా. 4.40

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః  ఈ రోజు కూడా ఇంత ముఖ్యమైన డిస్కషన్ ఉంది. సాయంత్రం 6 గంటలకు ముగించాలి, ఊర్లకు పోవాలి అంటే ఎట్లా?

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ పి. అశోక్ గజపతి రాజుః  కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఎంత మంది సభలో ఉన్నారు?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అవసరం ఉన్న వారు, మాట్లాడాలి అనుకున్న వారు మాట్లాడతారు. చర్చిస్తారు. మీరయితే ఎక్కడికీ పోరు కదా రాత్రికి? విజయనగరం పోవడం లేదు కదా? ముఖ్యమంత్రి గారు ఉంటారు కదా? క్లారిఫికేషన్స్ అని అనలేదు, చర్చిస్తామన్నాము. ఒక్కొక్క పార్టీకి ఒకరు మాట్లాడతారు. జవాబు చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః రఘువీరా రెడ్డిగారూ అరగంట తీసుకోండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఒక్క సబ్మిషన్. కాంగ్రెస్ పార్టీలో చాలా మంది వెళ్లిపోయారు. పది మందే ఉన్నారు. తెలుగు దేశం పార్టీ వారికి క్రమశిక్షణ ఉంది కనుక కూర్చున్నాము. పది మంది కూర్చుని రాత్రి 12 గంటల వరకూ కూర్చుంటాము, సమాధానం ఇవ్వమనడం కరెక్ట్ కాదు. తక్కువ సమయం తీసుకోమనండి.  నేను స్టేట్‌మెంట్ ఇచ్చాను. సజెషన్స్ ఇవ్వమనండి. రాజశేఖర రెడ్డిగారు 5 నిమిషాలు ఇవ్వమంటే మీరు అరగంట అంటున్నారు. మరీ దారుణం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః అరగంటలో కంప్లీట్ కావాలి అంటున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు బహుశా మంత్రులను కలిపి చూసుకున్నట్లున్నారు. వారిని ప్రక్కకు పెట్టి సభ్యులను చూడమనండి. రేషియో సరిపోతుంది.

ఈ రోజున రాష్ట్రంలో కొన్ని చోట్ల పరిస్థితి భయంకరంగా ఉంది. అనంతపూర్ జిల్లాలో, కరీంనగర్ జిల్లాలో పంటల పరిస్థితి, మంచి నీటి పరిస్థితి తలక్రిందులయింది. కరవు కాదు, దుర్భిక్షం. కొన్ని చోట్ల కరవు కానీ కొన్ని చోట్ల దుర్భిక్షం ఉంది. చినుకు లేక రైతుకు కునుకు లేక వట్టిపోయింది మెట్ట. డెల్టా పల్టీకొట్టింది. రాయలసీమలో లక్షలాది ఎకరాలలో పంట వెయ్యలేదు. వేరుశెనక పూర్తిగా పోయింది. కృష్ణా డెల్టా క్రింద పరిస్థితి కూడా దానికి భిన్నంగా లేదు. తెలంగాణాలో సాగర్ క్రింద పరిస్థితి భయంకరంగా ఉంది. అల్టిమేట్‌గా  కొన్ని ప్రాంతాలలో తినడానికి తిండి లేక, పశువులకు మేత లేకుండా, త్రాగడానికి నీరు లేక, రైతులు మూటా ముల్లె పట్టుకుని పట్టణాలకు వలస పోయే పరిస్థితి వచ్చింది. ఈ రోజు ముఖ్యమంత్రిగారు శాసన సభలో ఒక ప్రకటన చేశారు.

ముఖ్యమంత్రిగారు చెప్పిన చాలా మాటలు దానిలో లేవు. మాకు సరఫరా చేసిన దానిలో కొద్ది సమాచారమే ఉంది. ముఖ్యమంత్రిగారు ఒకటే అన్నారు. అన్ని గవర్నమెంట్ విద్యా సంస్థలలో ఇంటర్మీడియెట్ వరకూ ట్యూషన్ ఫీజుల వేవర్ అని అన్నారు. పోయిన సారి అంటే 2000 సంవత్సరంలో కూడా 10వ నెలలో జూన్ 4న ముఖ్యమంత్రిగారు ఇదే రకంగా నిర్ణయం తీసుకుని ఇంటర్మీడియెట్ వరకూ ఫీజు మాఫీ అన్నారు. దయచేసి చెప్పండి, చేశారా? మాఫీ చేశాం, చేశాం అని ప్రకటన ఇచ్చారే కానీ ఒక జి.వొ ఇవ్వలేదు. మాఫీ చెయ్యలేదు. ఇప్పుడు కూడా మాఫీ అంటున్నారే కానీ జి.వొ ఏదయినా ఇష్యూ చేశారా చెప్పండి. ప్రకటన మీకు పంపుతున్నాను చూడండి.

( ప్రకటన పత్రాన్ని అధ్యక్షుల వారికి పంపడం జరిగింది.)

దయచేసి చెప్పండి. అన్ని విద్యా సంఘాల వారు ఆవేదన చెందారు. ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తే, దానికి విశ్వసనీయత లేకుండా పోతోంది. ఈ సారి కూడా విద్యార్థులకు ఇంటర్మీడియెట్ వరకూ ఫీజు ఉండదు అంటున్నారు. దానికి జి.వొ ఇచ్చారా? పోయిన సంవత్సరం ఇవ్వలేదు. కలెక్ట్ చేసింది, రిటర్న్ చేస్తున్నారా? చెప్పాలి. మంత్రిగారు కూడా ఒక నోట్ ఇచ్చారు. అందులో మైగ్రేషన్ గురించి ప్రస్తావనే లేదు. ఆత్మహత్యల గురించి లేదు. విద్యార్థులు చాలా మంది డ్రాపవుట్ అయ్యారు. దాని గురించి ప్రస్తావన లేదు. అగ్రికల్చర్ పంప్‌సెట్స్‌కి విద్యుత్ సరఫరా గురించి కూడా మంత్రి సుబ్బారాయుడు గారు ఒక ప్రకటన ఇక్కడ పెట్టారు. అతను ఏ ఆలోచన చేశారో కానీ మేము అడిగింది, అగ్రికల్చర్ సర్వీసెస్‌కు మీరు మీ మాట ప్రకారం కరెంటు ఇస్తున్నారా అంటే ఇక్కడ సమాధానం లేదు. ఎన్ని గంటలు ఇస్తారో లేదు. బలవంతపు వసూళ్లు నిరాఘాటంగా కొనసాగుతున్నాయి. దానికి క్లారిఫికేషన్ లేదు. వేవర్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ అగ్రికల్చర్ సెక్టార్‌కి సంబంధించి వేవ్ చేస్తామని క్యాబినెట్‌లో మాట్లాడుకున్నారు. ఆ నిర్ణయం తీసుకున్న దాఖలాలు లేవు. పదే పదే దేనికయినా ప్రక్క రాష్ట్రాల గురించి మాట్లాడతారు. 3.9 న ఒక చీఫ్ సెక్రెటరీ గారి ప్రకటన వచ్చింది. కర్నాటకలో గల రైతులకు కె.పి.టి.సి.ఎల్ అవుట్‌స్టాండింగ్ డ్యూస్ 31.3.01 నాటికి ఇరిగేషన్ పంప్‌సెట్స్‌కు సంబంధించినవి పూర్తిగా వేవ్ చేస్తామని అన్నారు. రు. 331 కోట్లకు వేవ్ చేసినట్లు ఉంది. దుర్భిక్ష పరిస్థితులపై క్యాబినెట్‌లో జరిగిన చర్చలో మంత్రులు కూడా కోరారు. దాని గురించి ప్రస్తావన లేదు. 22 లక్షల 64 వేల పంప్‌సెట్స్ ఉన్నాయి. ఇన్ని పంప్‌సెట్స్ ఉంటే అంటారు, నీరు లేకుండా పని చెయ్యని పంప్‌సెట్స్ 54 వేలు మాత్రమే అంటారు. ఎవరిని మోసం చెయ్యడానికి మాట్లాడుతున్నారు? సగానికి సగం పంప్‌సెట్స్, I am going on record బావులు ఎండిపోతున్నాయి, బోర్స్ ఎండి పోతున్నాయి, నీరు లేదు, మోటార్లు, పంప్‌సెట్స్ ఇళ్లలో పెట్టుకున్నారు. దాని గురించి ఆలోచించకుండా 54 వేల మందికి మాత్రమే సర్వీసెస్ టెంపరరీగా డిస్‌కనెక్ట్ చేశాము, బిల్స్ స్టాప్ చేశాము అంటే ఎవరిని మోసం చెయ్యడానికి?

శ్రీ కె. సుబ్బారాయుడుః గౌరవ సభ్యులు మాట్లాడుతూ రొటీన్‌గా చెబుతూ, వేరే స్టేట్స్‌ను కంపేర్ చేశారు. కర్నాటకలో వేవ్ చేశారు అన్నారు. అగ్రికల్చర్ ప్రైసెస్, ట్యారిఫ్ అక్కడ ఏ విధంగా ఉంది, మన రాష్ట్రంలో ఏ విధంగా ఉందో చూడాలి. నేను క్లియర్‌గా చెబుతున్నాను. ముఖ్య మంత్రిగారు చెప్పారు. డ్రౌట్ ఉన్న సమయంలో రైతులు వాడుకోని వాటికి , వారికి ఆ టైములో ఎటువంటి ఛార్జి వెయ్యలేదు. 100 పర్సెంట్ రాయితీని ఇంప్లిమెంట్ చేస్తున్నాము. ఇందులో అనుమానం లేదు. మెంబర్ మాట్లాడేటప్పుడు మళ్లీ కన్‌ఫ్యూజన్ వచ్చే విధంగా కాకుండా, ఇచ్చిన రాయితీలను గురించి మాట్లాడాలి. ఇవి చేస్తున్నారు, ఇంకా ఇవి చేస్తే మంచిది అంటే బాగుంటుంది. ఏదయినా చెయ్యడానికి ఉంటుంది. చేసింది కూడా చెయ్యడం లేదని అనడం మంచిది కాదు. వేరే రాష్ట్రాలలో డబుల్, త్రిబుల్ అగ్రికల్చర్ ట్యారిఫ్ పెట్టారు. దాని వల్ల ఏదయినా వేవర్ ఇవ్వవచ్చు, కాదనను. అది కూడా వెరిఫై చెయ్యాలి. కర్నాటక కంటే మనం లోయెస్ట్ ప్రైస్‌కు ఇస్తున్నాము. పవర్ లేకపోయినా, 300, 500 మెగావాట్ల పవర్ బయట నుంచి కొని, పంటలు కాపాడుతున్న విషయం తెలుసుకోవాలి. వోల్టేజి విషయంలో 24 గంటలూ మానిటర్ చేస్తున్నాము. వీక్లీ ఒకసారి వీడియో కాన్ఫరెన్స్‌లు పెడుతున్నాము. పంటలు ఎండిపోయే పరిస్థితి లేకుండాల వరస్ట్ సిట్యుయేషన్‌లో కూడా, హైడల్ పవర్ జీరో అయినా,

డ్రౌట్ సిట్యుయేషన్‌లో కూడా, పరిస్థితి భయంకరంగా ఉన్నా, పంటలు కాపాడుతున్నాము అనే అప్రీషియేషన్ లేకుండా, పొలిటికల్ స్పీచ్ రొటీన్‌గా ఇవ్వడం మంచిది కాదని కోరుతున్నాను.
సా. 4.40

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఈ రోజు కూడా ఇంత ముఖ్యమైన డిస్కషన్ ఉంది. సాయంత్రం 6 గంటలకు ముగించాలి, ఊర్లకు పోవాలి అంటే ఎట్లా?

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ పి. అశోక్ గజపతి రాజుః కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఎంత మంది సభలో ఉన్నారు?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అవసరం ఉన్న వారు, మాట్లాడాలి అనుకున్న వారు మాట్లాడతారు. చర్చిస్తారు. మీరయితే ఎక్కడికీ పోరు కదా రాత్రికి? విజయనగరం పోవడం లేదు కదా? ముఖ్యమంత్రి గారు ఉంటారు కదా? క్లారిఫికేషన్స్ అని అనలేదు, చర్చిస్తామన్నాము. ఒక్కొక్క పార్టీకి ఒకరు మాట్లాడతారు. జవాబు చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః రఘువీరా రెడ్డిగారూ అరగంట తీసుకోండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఒక్క సబ్మిషన్. కాంగ్రెస్ పార్టీలో చాలా మంది వెళ్లిపోయారు. పది మందే ఉన్నారు. తెలుగు దేశం పార్టీ వారికి క్రమశిక్షణ ఉంది కనుక కూర్చున్నాము. పది మంది కూర్చుని రాత్రి 12 గంటల వరకూ కూర్చుంటాము, సమాధానం ఇవ్వమనడం కరెక్ట్ కాదు. తక్కువ సమయం తీసుకోమనండి. నేను స్టేట్‌మెంట్ ఇచ్చాను. సజెషన్స్ ఇవ్వమనండి. రాజశేఖర రెడ్డిగారు 5 నిమిషాలు ఇవ్వమంటే మీరు అరగంట అంటున్నారు. మరీ దారుణం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః అరగంటలో కంప్లీట్ కావాలి అంటున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు బహుశా మంత్రులను కలిపి చూసుకున్నట్లున్నారు. వారిని ప్రక్కకు పెట్టి సభ్యులను చూడమనండి. రేషియో సరిపోతుంది.

ఈ రోజున రాష్ట్రంలో కొన్ని చోట్ల పరిస్థితి భయంకరంగా ఉంది. అనంతపూర్ జిల్లాలో, కరీంనగర్ జిల్లాలో పంటల పరిస్థితి, మంచి నీటి పరిస్థితి తలక్రిందులయింది. కరవు కాదు, దుర్భిక్షం. కొన్ని చోట్ల కరవు కానీ కొన్ని చోట్ల దుర్భిక్షం ఉంది. చినుకు లేక రైతుకు కునుకు లేక వట్టిపోయింది మెట్ట. డెల్టా పల్టీకొట్టింది. రాయలసీమలో లక్షలాది ఎకరాలలో పంట వెయ్యలేదు. వేరుశెనక పూర్తిగా పోయింది. కృష్ణా డెల్టా క్రింద పరిస్థితి కూడా దానికి భిన్నంగా లేదు. తెలంగాణాలో సాగర్ క్రింద పరిస్థితి భయంకరంగా ఉంది. అల్టిమేట్‌గా కొన్ని ప్రాంతాలలో తినడానికి తిండి లేక, పశువులకు మేత లేకుండా, త్రాగడానికి నీరు లేక, రైతులు మూటా ముల్లె పట్టుకుని పట్టణాలకు వలస పోయే పరిస్థితి వచ్చింది. ఈ రోజు ముఖ్యమంత్రిగారు శాసన సభలో ఒక ప్రకటన చేశారు. ముఖ్యమంత్రిగారు చెప్పిన చాలా మాటలు దానిలో లేవు. మాకు సరఫరా చేసిన దానిలో కొద్ది సమాచారమే ఉంది. ముఖ్యమంత్రిగారు ఒకటే అన్నారు. అన్ని గవర్నమెంట్ విద్యా సంస్థలలో ఇంటర్మీడియెట్ వరకూ ట్యూషన్ ఫీజుల వేవర్ అని అన్నారు. పోయిన సారి అంటే 2000 సంవత్సరంలో కూడా 10వ నెలలో జూన్ 4న ముఖ్యమంత్రిగారు ఇదే రకంగా నిర్ణయం తీసుకుని ఇంటర్మీడియెట్ వరకూ ఫీజు మాఫీ అన్నారు. దయచేసి చెప్పండి, చేశారా? మాఫీ చేశాం, చేశాం అని ప్రకటన ఇచ్చారే కానీ ఒక

జి.వొ ఇవ్వలేదు. మాఫీ చెయ్యలేదు. ఇప్పుడు కూడా మాఫీ అంటున్నారే కానీ జి.వొ ఏదయినా ఇష్యూ చేశారా చెప్పండి. ప్రకటన మీకు పంపుతున్నాను చూడండి.

( ప్రకటన పత్రాన్ని అధ్యక్షుల వారికి పంపడం జరిగింది.)

దయచేసి చెప్పండి. అన్ని విద్యా సంఘాల వారు ఆవేదన చెందారు. ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తే, దానికి విశ్వసనీయత లేకుండా పోతోంది. ఈ సారి కూడా విద్యార్థులకు ఇంటర్మీడియెట్ వరకూ ఫీజు ఉండదు అంటున్నారు. దానికి జి.వొ ఇచ్చారా? పోయిన సంవత్సరం ఇవ్వలేదు. కలెక్ట్ చేసింది, రిటర్న్ చేస్తున్నారా? చెప్పాలి. మంత్రిగారు కూడా ఒక నోట్ ఇచ్చారు. అందులో మైగ్రేషన్ గురించి ప్రస్తావనే లేదు. ఆత్మహత్యల గురించి లేదు. విద్యార్థులు చాలా మంది డ్రాపవుట్ అయ్యారు. దాని గురించి ప్రస్తావన లేదు. అగ్రికల్చర్ పంప్‌సెట్స్‌కి విద్యుత్ సరఫరా గురించి కూడా మంత్రి సుబ్బారాయుడు గారు ఒక ప్రకటన ఇక్కడ పెట్టారు. అతను ఏ ఆలోచన చేశారో కానీ మేము అడిగింది, అగ్రికల్చర్ సర్వీసెస్‌కు మీరు మీ మాట ప్రకారం కరెంటు ఇస్తున్నారా అంటే ఇక్కడ సమాధానం లేదు. ఎన్ని గంటలు ఇస్తారో లేదు. బలవంతపు వసూళ్లు నిరాఘాటంగా కొనసాగుతున్నాయి. దానికి క్లారిఫికేషన్ లేదు. వేవర్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ అగ్రికల్చర్ సెక్టార్‌కి సంబంధించి వేవ్ చేస్తామని క్యాబినెట్‌లో మాట్లాడుకున్నారు. ఆ నిర్ణయం తీసుకున్న దాఖలాలు లేవు. పదే పదే దేనికయినా ప్రక్క రాష్ట్రాల గురించి మాట్లాడతారు. 3.9 న ఒక చీఫ్ సెక్రెటరీ గారి ప్రకటన వచ్చింది. కర్నాటకలో గల రైతులకు కె.పి.టి.సి.ఎల్ అవుట్‌స్టాండింగ్ డ్యూస్ 31.3.01 నాటికి ఇరిగేషన్ పంప్‌సెట్స్‌కు సంబంధించినవి పూర్తిగా వేవ్ చేస్తామని అన్నారు. రు. 331 కోట్లకు వేవ్ చేసినట్లు ఉంది. దుర్భిక్ష పరిస్థితులపై క్యాబినెట్‌లో జరిగిన చర్చలో మంత్రులు కూడా కోరారు. దాని గురించి ప్రస్తావన లేదు. 22 లక్షల 64 వేల పంప్‌సెట్స్ ఉన్నాయి. ఇన్ని పంప్‌సెట్స్ ఉంటే అంటారు, నీరు లేకుండా పని చెయ్యని పంప్‌సెట్స్ 54 వేలు మాత్రమే అంటారు. ఎవరిని మోసం చెయ్యడానికి మాట్లాడుతున్నారు? సగానికి సగం పంప్‌సెట్స్, ఐ ్రఝ జౌఙీఞజ ౹ు ట్ఛభౌటఫీ బావులు ఎండిపోతున్నాయి, బోర్స్ ఎండి పోతున్నాయి, నీరు లేదు, మోటార్లు, పంప్‌సెట్స్ ఇళ్లలో పెట్టుకున్నారు. దాని గురించి ఆలోచించకుండా 54 వేల మందికి మాత్రమే సర్వీసెస్ టెంపరరీగా డిస్‌కనెక్ట్ చేశాము, బిల్స్ స్టాప్ చేశాము అంటే ఎవరిని మోసం చెయ్యడానికి?

శ్రీ కె. సుబ్బారాయుడుః గౌరవ సభ్యులు మాట్లాడుతూ రొటీన్‌గా చెబుతూ, వేరే స్టేట్స్‌ను కంపేర్ చేశారు. కర్నాటకలో వేవ్ చేశారు అన్నారు. అగ్రికల్చర్ ప్రైసెస్, ట్యారిఫ్ అక్కడ ఏ విధంగా ఉంది, మన రాష్ట్రంలో ఏ విధంగా ఉందో చూడాలి. నేను క్లియర్‌గా చెబుతున్నాను. ముఖ్య మంత్రిగారు చెప్పారు. డ్రౌట్ ఉన్న సమయంలో రైతులు వాడుకోని వాటికి , వారికి ఆ టైములో ఎటువంటి ఛార్జి వెయ్యలేదు. 100 పర్సెంట్ రాయితీని ఇంప్లిమెంట్ చేస్తున్నాము. ఇందులో అనుమానం లేదు. మెంబర్ మాట్లాడేటప్పుడు మళ్లీ కన్‌ఫ్యూజన్ వచ్చే విధంగా కాకుండా, ఇచ్చిన రాయితీలను గురించి మాట్లాడాలి. ఇవి చేస్తున్నారు, ఇంకా ఇవి చేస్తే మంచిది అంటే బాగుంటుంది. ఏదయినా చెయ్యడానికి ఉంటుంది. చేసింది కూడా చెయ్యడం లేదని అనడం మంచిది కాదు. వేరే రాష్ట్రాలలో డబుల్, త్రిబుల్ అగ్రికల్చర్ ట్యారిఫ్ పెట్టారు. దాని వల్ల ఏదయినా వేవర్ ఇవ్వవచ్చు, కాదనను. అది కూడా వెరిఫై చెయ్యాలి. కర్నాటక కంటే మనం లోయెస్ట్ ప్రైస్‌కు ఇస్తున్నాము. పవర్ లేకపోయినా, 300, 500 మెగావాట్ల పవర్ బయట నుంచి కొని, పంటలు కాపాడుతున్న విషయం తెలుసుకోవాలి. వోల్టేజి విషయంలో 24 గంటలూ మానిటర్ చేస్తున్నాము. వీక్లీ ఒకసారి వీడియో కాన్ఫరెన్స్‌లు పెడుతున్నాము. పంటలు ఎండిపోయే పరిస్థితి లేకుండాల వరస్ట్ సిట్యుయేషన్‌లో కూడా, హైడల్ పవర్ జీరో అయినా, డ్రౌట్ సిట్యుయేషన్‌లో కూడా, పరిస్థితి భయంకరంగా ఉన్నా, పంటలు కాపాడుతున్నాము అనే అప్రిషియేషన్ లేకుండా, పొలిటికల్ స్పీచ్ రొటీన్‌గా ఇవ్వడం మంచిది కాదని కోరుతున్నాను.

సా.4.50

అధ్యక్షా నా రిక్వెస్ట్ ఏమంటే, మీరు నాకు అర్ధగంట సమయం ఇచ్చారు గాని పదిహేను నిముషాలలో ముగిస్తాను. ఇంటరప్షన్స్ అవసరం లేదు, ఏదైనా ఉంటే నోట్ చేసుకోమని చెప్పండి. మంత్రిగారే కదా సమాధానం చెప్పవలసింది, ఎందుకు అంత తొందర? ఈరోజు ముఖ్యమంత్రిగారు 305 మండలాలను కరువు మండలాలుగా ప్రకటిస్తున్నామన్నారు, సంతోషం . ఎందుకంటే he is very magnanimous. ఎప్పుడు కరువు మండలాలను ప్రకటించాలన్నా ఆయన వెనక ముందు ఆలోచన చేయరు. గతంలోనైతే ప్రభుత్వాలు కరువు మండలాలను ప్రకటించేటపుడు రెండు, మూడు సార్లు ఆలోచన చేసేవి, ఎందుకంటే ఒకసారి ప్రకటిస్తే పూర్తి మెజర్స్ తీసుకునే పరిస్థితి ఉండేది. కాని ఈరోజు కరువు మండలాలుగా ప్రకటిస్తే వాని చావు వాడు చస్తాడు . ఏదేమైనా ప్రకటించారు, బాగుంది. ఈరోజు ముఖ్యమంత్రిగారు రూ. 198.60 కోట్లు మెజర్స్‌కు సంబంధించి ప్రక టించారు. మన ప్రక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రం చాలా చిన్న రాష్ట్రం . ఈ నెల మూడవ తేదీన రూ. 880 కోట్ల రాయితీలు ఇచ్చారు అంత చిన్న రాష్ట్రంలో . కాని ఇక్కడ రూ. 198 కోట్లు ఏమేరకు సరిపోతాయో ముఖ్యమంత్రిగారు ఒకసారి రీకన్సిడర్ చేయవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఇక్కడున్న విద్యుచ్ఛక్తి మంత్రిగారు నిర్ణయం తీసుకోగలరో లేదో గాని ముఖ్యమంత్రిగారు సభలోనే ఉన్నారు, వారిని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇప్పటికైనా కనీసం ఏ బావుల్లో, బోర్లలో నీరు లేదో వాటికైనా సైప్ ఆఫ్ చేయండి. మిగతా వాటికి అడగడం లేదు. మీరేదైతే 9 గంటలు, 7 గంటల పాటు కరెంటు ఇస్తున్నామని చెబుతున్నారో, ఆ కరెంటు సరిగా ఇవ్వడం లేదు. ఈరోజు అనంతపురం జిల్లాలో చీనీ చెట్లు, కొబ్బరి చెట్లు, పోక చెట్లు, మామిడి చెట్లు కొన్ని లక్షల సంఖ్యలో ఎండిపోతున్నాయి. కడప బోర్డ ర్‌లో కూడా అదే విధంగా ఎండిపోత్నాయి . కరెంటు లేకపోవడం వల్లే ఈవిధంగా లక్షల సంఖ్యలో ఈ చెట్లు చనిపోతున్నాయి. 20, 30 సంవత్సరాల నుంచి ఉన్న పండ్ల తోటలు కూడా ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. వాటికి ఎవరు నష్టపరిహారం ఇవ్వాలి ? తుఫాను వస్తే ఈరోజు నష్టపరిహారం ఇస్తున్నారు, ఇవ్వకూడదని చెప్పడం లేదు, ఇవ్వాలి. అదే విధంగా ఇక్కడ కూడా ఇవ్వాలని కోరుతున్నాం . మీరు కరెంటు సరిగా ఇవ్వకపోవడం వల్ల 20, 30 సంవత్సరాల నుంచి ఉన్న పండ్ల తోటలు ఎండిపోతే దానికి నష్ట పరిహారం ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీదా లేదా? దయచేసి దాని గురించి చెప్పండి. కరువు అన్నది ఒక ప్రకృతి వైపరీత్యం కాదా? దానికి తోడు మీ నిర్లక్ష్యం వాస్తవం కాదా? కాబట్టి దీనికి కూడా నష్టపరిహారం ఇవ్వవలసిన అవసరం ఉంది. ఈరోజు దాదాపు పదకొండున్నర లక్షల హెక్టార్లలో ఇప్పటివరకు పంట పెట్టనటువంటి పరిస్థితి ఇక్కడ ఉంది.

ఈ తొమ్మిది నెలల్లోనే 200 ఆత్మహత్యలు జరిగాయి. గతంలో ముఖ్యమంత్రిగారిని అడిగితే, లక్ష రూపాయల ఎక్స్‌గ్రే షియా ఇస్తే రైతుల ఆత్మహత్యలు పెరుగుతాయన్నారు. సార్, మూడు నాలుగు సంవత్సరాల నుంచి మీరు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం లేదు, ఆత్మహత్యలు జరగడం లేదా సార్? ఆత్మహత్యలు జరుగుతున్నాయి. రికార్డెడ్‌గా, అఫీషియల్‌గా ఈ తొమ్మిది నెలల్లో 200 వరకు రైతుల ఆత్మహత్యలు జరిగాయి. మేము అడిగేదేమంటే, ఇన్ని ఆత్మహత్యలు జరుగుతున్నా కనీసం మీరు ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని వేసి ఎందుకు ఈవిధంగా జరుగుతున్నాయి, ప్రభుత్వపరంగా తీసుకోవలసిన చర్యలు ఏమిటని ఆలోచించిన పాపాన పోలేదు. మీరు అనేకమైన కమిటీలు వేస్తుంటారే, మరి ఈ విషయంపై ఎందుకు వేయలేదు? ఈరోజు కర్ణాటకలో అగ్రికల్చర్ యూనివర్శిటీకి చెందిన ఒక రిటైర్డ్ వైస్ ఛాన్సలర్ జి.కె. వీరేష్ అధ్యక్షులుగా మరియు ఐదు మంది సభ్యులతో కమిటీని వేసి రిపోర్టును తెప్పించుకుని, చనిపోయిన రైతు కుటుంబానికి మూడవ రోజున్నే ఆర్‌డిఓ లెవెల్‌లో ఎంక్వైరీ చేసి అది వాస్తవమని తేలితే ఒక లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నారు. దానికి సంబంధించిన ప్రతిని ముఖ్యమంత్రిగారికి పంపిస్తున్నాను. (తన దగ్గర ఉన్న ప్రతిని ముఖ్యమంత్రికి పంపించారు.) దయచేసి ఇప్పటికైనా అనవసరంగా ప్రతిష్టకు పోవద్దు. ఇప్పుడైనా ఆత్మహ త్యలు చేసుకుంటున్న రైతాంగం గురించి మీరు ఆలోచన చేయమని ఈ సందర్భంగా కోరుతున్నాను.

ఇంత భయంకరమైన కరువున్నా బ్యాంకులు మాత్రం ప్రభుత్వ ఆదేశాలను ఖాతరే చేయడం లేదు. కమర్షియల్ బ్యాంక్స్ అయితే అసలే పట్టించుకున్న పాపాన పోలేదు. మరి కోఆపరేటివ్ సొసైటీలైతే అన్నీ డిఫంక్ట్ అయ్యాయి. ఎక్కడైనా

కోస్తా జిల్లాలలో పని చేస్తున్నాయేమో గాని మాదగ్గరైతే మాజిల్లా అంతా కలిపి 20 సింగిల్ విండో సొసైటీలు కూడా పని చేయడం లేదు, అప్పులు ఇవ్వడం లేదు . రైతులు విధిలేని పరిస్థితుల్లో ప్రైవేటు వ్యక్తుల నుంచి రెండు, మూడు రూపాయల వడ్డీకి అప్పులు తెచ్చుకుంటున్నారు. ఇది అక్రమం, అన్యాయం, ఈవిధంగా ఎక్కువ వడ్డీలు వసూలు చేయడానికి వీలు లేదు. మన రాష్ట్ర ప్రభుత్వం దగ్గర కొన్ని చట్టాలున్నాయి. మీరు ఏమి నియంత్రణ చేస్తున్నారు? ఈరోజు కర్ణాటకలో ఆర్డినెన్స్ నెం . 6/2003 ను తీసుకొచ్చారు.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, మిమ్ములను ముందే అప్పీల్ చేశాను. పది నిముషాలలో ముగిస్తున్నాను. ఇంటరప్షన్స్ వద్దు. కావాలంటే దయచేసి తర్వాత మాట్లాడండి. కర్ణాటక వాళ్లు ఒక ఆర్డినెన్స్ ఇచ్చారు. ఇందులో................

శ్రీ పి. చంద్రశేఖర్ః అధ్యక్షా, రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ, కర్ణాటకలో రైతుల ఆత్మహత్యలకు సంబంధించి ఒక కమిటీని వేశారని, చనిపోయిన వారికి లక్ష రూపాయలు ఇస్తున్నారని చెప్పడం జరిగింది. ఈరోజు మన రాష్ట్రంలో ఒక పేపర్లో చాలా క్లియర్‌గా వచ్చింది. వారు చూశారో లేదో తెలియదు, మీ పర్మిషన్‌తో ఇక్కడ అందులో వచ్చిన ఒక స్టేట్‌మెంటును చదివి వినిపిస్తాను. ' శవాలను పూడ్చకుండా తగలబెట్టేస్తున్నారు– కర్ణాటకలో ఆత్మహత్యలపై హక్కుల కమీషన్‌కు రైతుల మొర, కర్ణాటకలో కరువు బారిన పడి ఆకలితో ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారి కేసులను ప్రభుత్వం తప్పుదారి పట్టిస్తోందని రైతుల జాతీయ మానవ హక్కుల కమీషన్‌కు ఫిర్యాదు చేశారు. మృత దేహాలను కుటుంబ ఆచారాల ప్రకారం కాకుండా తగలబెట్టేస్తున్నారని వారు కమిషన్‌కు సమర్పించిన పిటిషన్‌లో పేర్కొన్నారు. గొప్పాల్ జిల్లా, ముక్తి రాంపూర్ గ్రామంలో జూలై 31 న ఆరుగురు సభ్యుల కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిందని, దానిపై ప్రత్యక్ష పరిశీలనతో నివేదిక ఇవ్వవలసిందిగా కమీషన్ తన ప్రతినిధి కె.ఆర్. వేణుగోపాల్‌ను కోరింది. గత మూడేళ్లుగా కరువు రావడం వల్ల కర్ణాటకలో 150 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పారు. ' ఇంత క్లియర్‌గా ఇక్కడ వుంటే అక్కడ లక్ష రూపాయలు ఇస్తున్నారని చెబితే ఎలా? ఎందుకు హౌస్‌ను మిస్ లీడ్ చేస్తున్నారు? మన ప్రభుత్వం చేస్తున్న దానితోబాటు ఇంకా ఏమి చేస్తే బాగుంటుందో చెప్పండి. కర్ణాటకలో శవాలను వారి ఆచారం ప్రకారం కాకుండా కాల్చేస్తుంటే దాన్ని ఖండించకుండా వాళ్లను పొగడడం ఏవిధంగా సమంజసం? ఈ ఇంట్లో తిని ప్రక్క ఇంట్లో మెచ్చుకున్నంట్లుంది మీ వ్యవహారం . ఈ రాష్ట్రంలో ఉంటూ ఇక్కడ ఏమి చేయాలో మాట్లాడకుండా, కర్ణాటక మీద వీళ్లకు ఎందుకంత ప్రేమో అర్థం కావడం లేదు. దయచేసి సభను తప్పుదోవ పట్టించకండి. మన రాష్ట్రంలో ఏమి చేస్తే బాగుంటుందో చెప్పండి. ప్రభుత్వం చేస్తున్న దానికి ఏవైనా సూచనలు చేయండి. అనవసరంగా హౌస్‌ను ఎందుకు మిస్‌లీడ్ చేస్తారు?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః హౌస్‌ను మిస్‌లీడ్ చేయవలసిన అవసరం నాకు లేదు. నేను పంపిన కాపీ ముఖ్యమంత్రిగారి టేబుల్ మీద వుంది. వాళ్లు చేస్తున్నారు కాబట్టి మీరు కూడా చేయండని నేను చెప్పడం లేదు. ఈరాష్ట్రం దేశంలోనే కాదు మొత్తం ప్రపంచంలోనే ఆదర్శ రాష్ట్రమని మీరు చెప్పుకుంటుంటారు, అంత ఆదర్శంగా ఉన్న వాళ్లు ఈ విషయంలో ఎందుకు ఇతరులకు ఆదర్శంగా ఉండరు? గతంలో 98–99లో ఇచ్చారు, మరి ఈరోజు ఇవ్వడానికి ఎందుకు జంకుతున్నారు? ఇది సరైనది కాదు. రైతులు కష్టాలలో ఉన్నారు, ఇబ్బందులు పడుతున్నారు, ఆదుకోండని చెప్పాం . ఏదో ప్రెస్ క్లిప్పింగ్ తీసుకొచ్చి ఆవిధంగా మాట్లాడడం మంచి పద్ధతి కాదు. కాపీ అక్కడ పెట్టాం, వెరిఫై చేసుకోండి. ఈరోజు రాష్ట్రంలో వడ్డీ వ్యాపారుస్తులు రైతులను ముంచేస్తున్నారు. మీరక్కడ ఏమి నియంత్రణ పెడుతున్నారు? అని అడుగుతున్నాను. ఇష్టం వచ్చినట్లుగా, రెండు, మూడు రూపాయల వడ్డీని వసూలు చేస్తున్నారు రైతుల నుంచి. మీరేమి ఏమి నియంత్రణ చేస్తున్నారు? ప్రక్క రాష్ట్రంలో ఒక ఆర్డినెన్స్ తీసుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే నిర్ణయిస్తుందో అంతకంటె ఎక్కువ వడ్డీ వసూలు చేస్తే అక్కడ చర్యలు తీసు

కుంటున్నారు.  ఈరోజు కోఆపరేటివ్ సొసైటీలలో తొమ్మిది శాతమని చెబుతున్నారు.  అంతకు మించి ఎక్కువ వసూలు చేస్తే అతనికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ. 30వేల జరిమానా వేస్తున్నారు అక్కడ.  ఎక్కువ వడ్డీలు కట్టలేక, ఆ వేధింపుల భరించలేక ఎవరైనా రైతు ఆత్మహత్య చేసుకుంటే దానికి కారణమైన వాళ్లను జైళులో పెట్టే చర్యలు తీసుకుంటున్నారు .  అటు వంటిది మన రాష్ట్రంలో కూడా తీసుకరమ్మని చెప్పడానికే మేము ప్రయత్నం చేస్తున్నాం .  వాళ్లకు ఎవరు అధికారం ఇచ్చారు రెండు, మూడు రూపాయల వడ్డీ వసూలు చేయడానికి?  మీరు అప్పులు ఇవ్వరు, మిమ్ములను బ్యాంకులు ఖాతరు చేయవు . ప్రైవేటు వాడు ఆవిధంగా రైతును దోచుకుంటుంటే మీరు ప్రేక్షక పాత్ర వహించడం సరైనది కాదని చెప్పడానికి, దాన్ని మీదృష్టికి తీసుకరావడానికి ప్రయత్నం చేస్తున్నాం .

సా.5.00

ఈ రోజు ఈ వర్షాలు లేకపోవడానికి, ఈ దుర్భిక్షం రావడానికి మీరు కారకులని చెప్పలేను .  కాని ఉన్నటువంటి సైంటిఫిక్ మెథడ్స్‌ను ఉపయోగించుకుంటామని ఆలోచన వేరు.  కృత్రిమ వర్షాలు క్లౌడ్ సీడింగ్ గురించి ఆర్భాటంగా స్టేట్‌మెంట్స్ తప్ప, బెంగుళూరుకు వెళ్లి రిబ్బన్ కట్ చేయడం తప్ప ఏమి లేదు.  చైనా గురించి ముఖ్యమంత్రిగారికి పూర్తి అవగాహన ఉంది. రెయినీ సీజన్ కోసం 350 విమానాలను క్లౌడ్ సీడింగ్ కోసం ఉపయోగిస్తున్నారు.  ఒక్క అనంతపురం జిల్లాలోనే రు.520కోట్లు పెట్టుబడి పెట్టి రైతులు నష్ట పోతున్నారు.  గత ఐదు సంవత్సరాలలో రు.7 వేల కోట్లు రైతు పెట్టుబడి పోయింది ఒక్క అనంతపూర్ జిల్లాలో.  మనం ఎక్కడ ఉన్నాము?  ఎంత నవ్వులపాలయ్యాము.  పదిహేడవ తేదిన విమానం వస్తే ముఖ్యమంత్రిగారి కార్యాలయం నుండి ఒక స్టేట్‌మెంట్ పోతుంది.  పదిహేడవ తేదిన అనంతపూర్ జిల్లాలో వర్షాలు కురిశాయి.  దీనికి కారణం మేఘమదనం అని స్టేట్‌మెంట్ వస్తే ఏమనుకోవాలి?  ఇంకొక రోజు సి.ఎమ్. కార్యాలయం నుండి ఇంకొక స్టేట్‌మెంట్ వచ్చింది. బత్తల పల్లి వద్ద మేఘమదనం చేస్తే పులివెందులలో వర్షం కురిసిందని అంటారు.  మేఘమదనం నాలుగు గంటలకు చేశారంట. వర్షం రాత్రి మూడు గంటలకు కురిసిందంట.  మేఘమదనం ఒక గంటలో జరిగిపోతుందని అంటారు.  దీని గురించి సీరియస్‌గా ఆలోచన చేయకపోతే ఎలా?  కర్నాటకలో, బెంగుళూరులో ఒక రాడార్‌ను కేంద్రంగా ఏర్పాటు చేసుకొని జరుగుతుంది. అనంతపురంలో శాశ్వతంగా ఒక రాడార్‌ను ఏర్పాటు చేసుకొని చేస్తే బాగుంటుంది.  పుట్టపర్తిలో రెండు, మూడు హైర్‌కి తెచ్చి వందల కోట్ల రూపాయలు వేస్ట్ చేస్తున్నాము.  దుర్భిక్షం ఉన్న ప్రాంతాలలో శాశ్వతంగా కరువు పోయేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.  శాశ్వతమైన కరువు నివారణ జరగాలంటే ఉన్న నీళ్లను మనం సద్వినియోగం చేసుకోవాలి.  మన నీళ్లన్నీ సముద్రం పాలౌతున్నాయి.  కర్నాటకలో మూడున్నర సంవత్సరాలలో ఏడు లక్షల ముప్పై ఏడు వేల ఎకరాలకు కొత్తగా సాగుకు తెచ్చారు.  అంత చిన్న రాష్ట్రంలో రు.6869 కోట్లు ప్రాజెక్టుల మీద ఖర్చు పెట్టారు.  దాని గురించి ఏమి ఆలోచన చేస్తారు?  అనంతపురంలో చాలా భయంకరమైన పరిస్థితి ఉంది.  మీరే –53 శాతం వర్షపాతమని చెప్పారు.  ఈ నెలలో –89 శాతం రికార్డ్ అయిన పరిస్థితి ఉంది.  మొత్తం ఎండి పోయింది.  ఒక వేళ వర్షం వచ్చినా త్రాగునీటికి భూగర్భజలాలలో త్రాగడానికి పనికి వస్తుంది తప్ప ఈ రోజు 15 లక్షల ఎకరాలలో ఉన్న వేరుశెనగ పాడై పోయింది.  అంటే మీ ప్రభుత్వ పరిపాలన ఏ విధంగా ఉందో ఆలోచన చేయండి.  అనంతపూర్‌లో డిడిఆర్‌సి సమావేశం ఏర్పాటు చేసి పదిహేను నెలలైంది.  మీరు మాత్రం ఆ సమావేశం ప్రతి మూడు నెలలకొకసారి జరగాలన్నారు.  కాని ఎక్కడ జరుగుతుంది?  ఎందుకు ఇలా అవుతుంది?  మీ మంత్రులు ఏమి పని చేస్తున్నారు?  మీరు చూసుకోరా?  వారి బాధ్యత నిర్వర్తిస్తున్నారా, లేదా?  అనేది చూడరా?  మొన్న 18వ తేది డిడిఆర్‌సి మీటింగ్ పెట్టి దానిని క్యాన్సిల్ చేశారు.  కారణం అడిగితే కలెక్టరుగారు మంత్రిగారికి వీలు లేదని అంటారు. మంత్రిగారిని అడిగితే కలెక్టరుగారికి కుదరనందున పోస్ట్‌పోన్ చేసుకోమన్నారని అంటారు.  ఇది టిడిపి జిల్లా. ఈదక్షిణ భారతదేశంలో అత్యల్ప వర్షపాతం కురుస్తున్న జిల్లా. 19 నెలల క్రితం అసెంబ్లీలో అడగడంతో వారు డిమాండ్ చేస్తే 48 గంటలు కాంగ్రెస్ , వామ పక్షాలు రాస్తారోకో చేస్తే ప్రభుత్వం రు.383కోట్లతో ఒక స్పెషల్ ప్యాకేజిని ప్రకటించింది.  చాలా మంది పోయిన అసెంబ్లీలో అడిగారు.  అనంతపురం లాంటి ప్యాకేజి మాకు కూడా ఇవ్వమని అందరూ అడిగారు.  నాకు అర్థం కాలేదు.  రు.380 కోట్లలో ఒక్క రూపాయి కూడా దానికి కేటాయించ లేదు.  Neem and soapnut plantations - Rs.1 lakh, Guidelines

and funding pattern awaited from Government. 19 నెలల తరువాత మరి అంటారు Development of fodder, diary, sheep and poultry with Rs.5.2 crores. Action Plan approved. Orders are awaited.. మీరు దయచేసి ఆలోచన చేయండి. Soil analysis and micro nutrients, supplementation guidelines and release of funds for micro nutritients, supplementations awaited. ఈ విధంగా ఎవరిని మోసం చేయడానికి? ఆ రోజు కూడా ఉద్యమం ఉధృత స్థాయికి పోతే దాని మీద నీళ్లు చల్లడానికి ఒక స్పెషల్ ప్యాకేజిని చేశారు. ఈ విధంగా ఆ జిల్లాను మోసం చేయడం సరైంది కాదు. ఆ జిల్లాలో వర్షం వచ్చి 23 నెలలైంది. కేంద్రప్రభుత్వ ఫైనాన్స్ మినిస్టర్ ఒక ప్రకటన చేశారు. దానిని ఎందుకు పర్స్యూ చేయడం లేదు? కంటిన్యువస్‌గా నాలుగు సంవత్సరాలు ఏదైనా జిల్లాలో కరువు వస్తే రైతులు తీసుకున్న అప్పులు మొత్తం మాఫీ చేస్తామని అన్నారు. అటువంటివి 12 జిల్లాలున్నాయని కేంద్రలో ఉన్న ఫైనాన్స్ మినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు. అది ఇంప్లిమెంట్ చేశారా? అనంతపురం జిల్లా ఆ పరిధిలోకి రాదా? ఐదవ సంవత్సరం పంట ఫెయిల్ అవుతుంది. మీరు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి అక్కడ ఉన్న గైడ్‌లైన్స్ ప్రకారం ఇంప్లిమెంట్ చేసి ఈ రోజు రైతులకు బాసటగా ఎందుకు నిలబడలేకపోతున్నారు? ఈ రోజు హెచ్ఎల్‌సి క్రింద వీళ్లు ఐఎబిలో తీర్మానాలు చేస్తారు. వీళ్లు స్టేట్‌మెంట్స్ ఇచ్చారు. వీళ్ల నాయకులు స్టేట్‌మెంట్ ఇచ్చారు. 1లక్షా 74 వేల ఎకరాలకు నీరు ఇస్తామని అన్నారు. వాళ్లంతా నార్లు పోసుకున్నారు. మొత్తం ఎండిపోయింది. ఎల్ఎఫ్‌సిలో 90 శాతం సబ్సిడీ ఇస్తామన్నారు. We are very happy. ఇక్కడ మీ ప్రకటనల వల్ల ఐఎబిలో తీసుకున్న తీర్మానాల ఫలితంగా రైతులు నారు పోసుకొని వేలాది, లక్షలాది రూపాయలు నష్టపోయారు. వారికి కంపెన్సేట్ చేయాలన్న బాధ్యత మీకు లేదా? ఎల్ఎఫ్‌సి, హెచ్ఎఫ్‌సి అన్ని ప్రక్కప్రక్కనే అన్నదమ్ములు అంతా చేయవలసిందిగా మిమ్ములను ఈ విధంగా కోరుతున్నాను. ఇంకొకరికి ఎందుకు ఇవ్వరు?

సా.5.10

పశువుల పరిస్థితి చెప్పడానికి వీలులేకుండా వుంది. 16 లక్షల టన్నుల గ్రాసం కావాలని అధికారులు నివేదిక పంపించారు. అధికారులు పంపించిన నివేదిక ప్రకారం ఆత్మకూరు అనేగ్రామంలో పరిస్థితి దయనీయంగా వుంది. పశువులను కటిక వారికి తెగనమ్ముకోవడం ఒక పక్క జరుగుతూ వుండగా ఆత్మకూరులో కథ కొత్త మలుపు తిరుగుతోంది. పశువులను అమ్ముకోవడానికి హృదయం ఒప్పుకోక పశువులను లారీలలోకి ఎక్కించుకొని ఫారెస్ట్‌లో వదిలివచ్చిన పరిస్థితి వుంది. రైతుల పరిస్థితి యింత దయనీయంగా, భయంకరంగా వుంది. దీని గురించి ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం వుంది. డిసెంబర్ నుండి నీరు యిస్తారట. ఇప్పటి పరిస్థితి ఏమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: ఇప్పటికే పరిస్థితి ఇంత భయంకరంగా వుంది. మేము రిప్రజెంట్ చేసినప్పుడే ఇంతటి భయంకరమైన పరిస్థితి వుందన్నప్పుడు, ముఖ్యమంత్రిగారు కేంద్రబృందాన్ని ఎందుకు పిలిపించలేదు? కేంద్ర బృందాన్ని పిలిపిస్తే మా పరిస్థితి చూసి వారికైనా జాలి కలిగేది కదా. మీకు యింకా డబ్బు ఎక్కువ కేంద్రం నుండి వచ్చేది కదా. ఇంకా ఎక్కువ సహాయం చేయగలిగేవారు కదా. కరువు బృందాన్ని పిలిపించి మా ప్రాంతానికి పంపుతామని అననందుకు నాకు చాలా బాధగా వుంది. ఇప్పటికైనా పిలిపించవలసిందిగా అడుగుతున్నాను.

త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం మా ప్రాంతంలో రు. 5 కోట్లు యిచ్చినట్లుగా మంత్రిగారి స్టేట్‌మెంట్‌లో వుంది. మంత్రిగారు విషయాలు తెలుసుకున్నారా? ఇంతవరకు రక్షిత మంచినీటి సరఫరా కోసం మీరు చేయించిన పనులకు యిప్పటివరకు రు. 12 కోట్లు బాకీ వున్నారండీ. ఇప్పుడు రు.5 కోట్లు యిస్తామంటే ఎలా? అధ్యక్షా, జిల్లా యంత్రాంగం మిమ్మల్ని అడిగింది ఆయొక్క బకాయిలు రు. 12 కోట్లు యిస్తూ మరొక రు. 5 కోట్లు యివ్వండని. 700 గ్రామాల్లో త్రాగునీరు

లేదు. ఈ విషయంగా నేను జిల్లా కలెక్టర్ గారిని చాలాసార్లు కలిశాను. నా స్వంత ఊరిలో 20 రోజులపాటు త్రాగడానికి నీరు లేని దయనీయ పరిస్థితి వుంది. దయచేసి అర్ధంచేసుకోవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఈనాడు రైతు కూలీలు 5 లక్షలమంది వలసపోయారు. ఆవిషయం ముఖ్యమంత్రిగారు ప్రస్తావించలేదు. మంత్రిగారు కూడా ప్రస్తావించలేదు. పనులు లేవు. నెలరోజులైంది పనులు లేక. రైతు కూలీలకు పనులు కల్పించి వారిని వెనక్కు తీసుకురావలసిన అవసరం వుంది. ఇదే సభలో ముఖ్యమంత్రిగారు హామీ యిచ్చారు. పంచాయతీరాజ్ మంత్రిగారు, పరిశ్రమల మంత్రిగారు, హామీ యిచ్చారు. మేజర్ యిరిగేషన్ మంత్రిగారు కూడా హామీ యిచ్చారు. బిఎబిఆర్ నుండి ఆర్థిక సహాయం పొందడం ద్వారా హిందూపూర్, పెనుగొండ, గోరంట్ల ప్రాంతాలకు త్రాగునీరు తెస్తామని అన్నారు. నిన్న జిల్లా మంత్రి నిమ్మల కిష్టప్ప స్టేట్మెంట్ యిచ్చారు. రు. 100 కోట్లు ముఖ్యమంత్రి యిస్తారా? నీరు వస్తుందా? ఎక్కడ యిస్తారు? సాయిబాబా గారు చెప్పిన నీటి ప్రాజెక్టుకే ఈనాడు నీరు లేదు. 3 టియంసి నీరు యిస్తామని చెప్పారు. సాక్షాత్ భగవాన్ సత్యసాయిబాబా సమక్షంలో మాట యిచ్చి ఐదు సంవత్సరాలైనా, యింకా నీరు యివ్వలేదే? దానికే నీరు లేదు. ఎవరిని మోసం చేయడానికిబిఎబిఆర్ నుండి నీరు యిస్తామని మాటలు చెబుతున్నారో మాకు అర్ధం కావడం లేదు.

ఇన్సూరెన్స్ గురించి చెప్పారు. ఇన్సూరెన్స్ వల్ల చాలా నష్టపోతున్నాము. ఇదే శాసనసభలో ముఖ్యమంత్రి హామీ యిచ్చారు. ఇన్సూరెన్స్ విధానం లోని లోపం వల్ల నష్టం జరుగుతోంది. కేంద్రంతో మాట్లాడి లోపాలను సవరింపజేస్తామని ముఖ్యమంత్రి అన్నారు. ఏమి చేశారు? ఎన్నోసార్లు ఢిల్లీకి పోయారు. ప్రధానమంత్రితో, సంబంధిత మంత్రులతో మాట్లాడారా? లోపాలను ఎందుకు రెక్టిఫై చేయడం లేదు. అనంతపురం జిల్లాలో వేరుశనగ రైతులు పంట పెట్టే పరిస్థితి లేదు . ఇన్సూరెన్స్ రాదని తెలిపి కోట్ల రూపాయల ప్రీమియం మాత్రం కట్టించుకుంటున్నారు. ఆవిధంగా కూడా అన్యాయం జరుగుతోంది. ఇన్‌పుట్ సబ్సిడీ రు. 230 కోట్లు కేంద్రం నుండి వస్తే మాకు యివ్వండని అడిగితే , రాష్ట్రం అంతా కరువు వస్తే మీకే ఎలా యిస్తామని మీరంటున్నారు. మా జిల్లాను యితర జిల్లాలతో ఎలా కంపేర్ చేస్తారు? మేము ఎడారిలో వున్నాము. మిగతా వారితో కంపేర్ చేయడం సరికాదని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఇటీవల జిల్లాలో రైతులందరి సమస్యల పరిష్కారం కోసం మా జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ , వెంకటరామిరెడ్డి గారు నిరాహారదీక్షకు కూర్చున్నారు. జిల్లా రైతాంగం నిలదీసింది. అయినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదు.

(బెల్)

ఈ సందర్భంగా ఒక విషయం అడగదలచుకున్నాను. నాలుగు సంవత్సరాలుగా నిరంతరం కరువు వున్నందువల్ల రైతులు చేసిన రుణాలను మాఫీ చేయాలని కోరుతున్నాను. అంతే కాకుండా యిన్సూరెన్స్ నిబంధనలను సడలించాలి. ఇన్‌పుట్ సబ్సిడీ, నష్టపరిహారం యివ్వాలి. కేంద్ర బృందాన్ని రప్పించాలి. 700 గ్రామాల్లో వున్న త్రాగునీటి సమస్యను తీర్చడానికి బకాయిపడ్డ నిధులను వెంటనే యివ్వాలి. వలసపోయిన ఐదు లక్షలమంది వలస రైతు కూలీలను వెనక్కు పిలిపించి పనులు యివ్వాలి. వ్యవసాయం కోసం కరెంట్ యివ్వాలి. కరెంట్ దాడులను ఆపాలి. అదేవిధంగా హెచ్‌యల్‌సికి రావలసిన నీరు తీసుకురావడానికి శాశ్వతంగా ఏర్పాటు చేయాలి. స్పెషల్ ప్యాకేజ్ మోసపూరితమైన ప్యాకేజ్ కాకుండా, రు. 383 కోట్లు యిప్పటికైనా విడుదల చేయాలి. పశుగ్రాసం లేక పశువులు కబేళాలకు పోతున్నాయి. పశువులను వెంటనే కాపాడే ఏర్పాటు చేయాలి. పశువులకు గడ్డి ఏర్పాటు చేయాలి. ఇవన్నీ యిమీడియేట్‌గా తీసుకోవలసిన చర్యలు. బిఎబిఆర్‌కు 10 టియంసి నీరు యిస్తామనేది ఎన్నికల వాగ్దానం . 1994 ఎన్నికల సందర్భంగా, 1999 ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీ వాగ్దానం చేసింది. ఇప్పటికైనా హంద్రీ –

నీవా పనులను అన్న విధంగా స్పెషల్ ప్యాకేజ్ ద్వారా వేగవంతంగా పూర్తి చేయండి. 9 సంవత్సరాల్లో మూడుసార్లు ఫౌండేషన్ స్టోన్ వేసి రు. 2 కోట్లు ఖర్చు చేశారు. అది పూర్తి చేయడానికి కావలసింది రు. 3000 కోట్లు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఎంతసేపు మాట్లాడతారు? కంక్లూడ్ చేయండి.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: కంక్లూడ్ చేస్తాను. పోయినసారి మాదిరి ఈసారి మోసం చేయవద్దు. విద్యార్థులను మోసం, అన్యాయం చేయవద్దు. ఫీజులు మొట్టికాయలు వేసి మరీ వసూలు చేస్తున్నారు. ఇదే సభలో ప్రకటించారు. ఈసారయినా మాట నిలబెట్టుకోండి. వసూలు చేసిన ఫీజ్ తిరిగి యివ్వవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. కర్ణాటకకు మీకు సంబంధాలు బాగా పెరిగాయని చెబుతున్నారు. సమానాంతర కాల్వ ద్వారా బిఎబిఆర్‌కు నీరు యిస్తూ, మడకసిర, హిందూపూర్‌లకు త్రాగునీరు యిచ్చే ఏర్పాటు చేయాలి. కృత్రిమ వర్షాల కోసం రాడార్ స్టేషన్ ఏర్పాటు చేసి, శాశ్వత ప్రాతిపదికన చేయవలసిందిగా కోరుతున్నాను. జియస్‌బిసి క్రింద చిన్నరాయని కుంటకు రు. 5 కోట్లు యిస్తామని చెబుతున్నారు. తద్వారా ఈనాడు 16 వేల ఎకరాలు సాగులోకి వస్తుంది. ఇవన్నీ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ: అధ్యక్షా, రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా నెలకొని వున్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా కరువు విలయతాండవం చేస్తోంది. రైతులను, ప్రజలను ఆదుకునే దృష్ట్యా ఈనాడు ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. రైతులు, రైతుకూలీలు, వివిధ రకాల కర్షకులు, కార్మికులు, ప్రజలు అందరూ ఆందోళనగా వున్నారు. చెరువులు, కుంటలు ఎక్కడా నిండని పరిస్థితి వుంది. ఈ సంవత్సరం ఎలా బ్రతకాలి? ఎలా పని చేయాలి? ఈ ప్రాంతాలలో ఏ పనులు చేపడతారు? ఈ రకమైన ఆందోళనలతో ప్రజలు వున్నారు. ఈ ఆందోళనను అర్థం చేసుకున్న ప్రభుత్వం ఒక ప్రకటన చేసి, కొన్ని మండలాలలను తీవ్రంగా కరువు వున్న మండలాలుగా ప్రకటించడం హర్షించదగ్గ విషయం . కానీ ఈయొక్క మండలాలను యింకా సమగ్రంగా పరిశీలన చేయవలసిన అవసరం వుంది. మా మెదక్ జిల్లాలో 13 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. మిగతా మండలాల్లో కూడా చెరువులు, కుంటలు నిండి అలుగులుపారే పరిస్థితి లేదు. చెరువులు, కుంటలు నిండినా పదిహేను రోజుల్లోనే నీరు అడుగుకు పోతోంది. కారణం గ్రౌండ్ వాటర్ లేకపోవడం . చాలా కాలంగా వర్షాలు లేకపోవడం వల్ల, బోర్‌వెల్స్ ఎక్కువైనందువల్ల గ్రౌండ్ వాటర్ లేకుండా పోతోంది. అందువల్ల చెరువులు, కుంటల్లోని నీరు భూమిలోకి యింకిపోతోంది. మండల కేంద్రాలలో వర్షపాతాన్ని కొలిచే యంత్రాలు ఏర్పాటు చేస్తున్నారు. అలా కాకుండా మండలం లోని వివిధ ప్రాంతాలలో కూడా వర్షాన్ని కొలిచే యంత్రాలను ఏర్పాటుచేసి ఆయా గ్రామాలలో వున్న వర్షపాతాన్ని లెక్కించే ఏర్పాటు చేస్తే యదార్థ పరిస్థితులు తెలుస్తాయి. మండల హెడ్ క్వార్టర్స్‌లో ఎక్కువగా వర్షం కురుస్తే మండలం మొత్తం సస్యశ్యామలం అయినట్లుగా భావించడం సరియగు విధానం కాదు. ఈవిధానంలో మార్పు తెచ్చి మండలంలోని వివిధ గ్రామాలలో ఏవిధంగా వర్షం పడిందనేది లెక్కించి, పరిగణనలోనికి తీసుకొని కరువు మండలాలను ప్రకటించాలని కోరుతున్నాను. మన గౌరవ ప్రధానమంత్రి శ్రీ ఆటల్ బీహారీ వాజ్‌పాయి గత రెండు సంవత్సరాలుగా కరువు బియ్యం యిచ్చి మన రాష్ట్రాన్ని ఎంతగానో ఆదుకున్నారు. కరువు బియ్యం ద్వారా ప్రజలకు పనులు కల్పించడమే కాకుండా , రాష్ట్రంలో గత 50 సంవత్సరాలుగా పెండింగ్‌లో వున్న పనులను కూడా ఈ బియ్యం ద్వారా చేసుకునే వీలు కల్పించారు. ఈ రకంగా గ్రామ గ్రామాలలో కరువు తీవ్రత ఏమిటో తెలియని పరిస్థితుల్లో కరువు బియ్యాన్ని రాష్ట్రంలో వాడుకున్నాము. రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా ఈబియ్యం ద్వారా పేద ప్రజలకు ' పనికి ఆహార పథకం ' కల్పన ద్వారా అనేక శాశ్వత కార్యక్రమాలను కల్పిస్తూ ముందుకు పోవడం జరుగుతోంది. దీనిలో అక్క డక్కడ అపశృతులు, అవకతవకలు జరిగిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. వాటిని సరిచేసి, రాబోయే కాలంలో కూడా కేంద్ర సహకారం తీసుకొని , రాష్ట్ర ప్రజలకు యిబ్బంది కలుగకుండా కాపాడవలసిన అవసరం వుంది.
సా.5.20

ఈనాడు రైతులు విలవిల్లాడుతున్నారు. నేను మా పార్టీ కార్యక్రమాల కోసం ఈ రాష్ట్రమంతా పర్యటించాను. నేను నిజామాబాదు జిల్లాకు వెళ్లినప్పుడు నిజాంసాగర్ ప్రాజెక్ట్ క్రింద ఒక్క ఎకరం వరి కూడా వేయని పరిస్థితులను గమనించాను. నిజాంసాగర్‌లో నీరు లేదు. నిజామాబాద్ జిల్లా రైతులు చాలా బాధపడుతున్నారు. మహారాష్ట్రలో విస్తారంగా వర్షాలు పడి వరదలు వచ్చినప్పుడు లెండీ రైతులు పెసర, మినుములు మొదలైన చిన్నచిన్న పంటలు వేసుకోగా, వారికి పంట చేతికి రాని పరిస్థితి వుంది. వారిని కూడా ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. కరీంనగర్ జిల్లా కోస్తా ప్రాంతంలాగా ఎక్కడ చూసినా బాగా వడ్లు పండే జిల్లా అనే పేరు వుంది. అక్కడ కూడా వర్షపాతం తక్కువగా వున్నందున అక్కడి రైతాంగం ఆవేదన చెందుతున్నారు. ఈనాడు రాయలసీమలో కడప, అనంతపురం, కర్నూలు, మహబూబ్‌నగర్ ప్రాంతాలను కూడా నేను పర్యటించాను. అక్కడ వేరుశనగ పూర్తిగా ఎండిపోతున్నది. గాలికి ఆకులు కొట్టుకుపోతున్నాయి. ఈనాడు మక్క వేస్తే మక్కపుట్టలు రాకుండా , పుట్టే చెట్లు వున్నాయి. అనంతపురం జిల్లాలోని చీనీ చెట్లు – బత్తాయి తోటలు – ఎండుతున్నాయి. ( గ్రౌండ్ వాటర్ లేక మామిడి పండ్ల తోటలు పూర్తిగా ఎండుతున్నాయి. రాష్ట్రంలో యింతటి తీవ్ర కరువు పరిస్థితులు నెలకొని వున్నాయి. కరువు బారి నుండి రాష్ట్ర ప్రజలను కాపాడి, రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవలసిన అవసరం వుంది. దేశానికే అన్నపూర్ణగా పేరుగాంచిన కోస్తా జిల్లాలలో ఈనాడు నీటికోసం పోరాటాలు జరుగుతున్నాయి. ధర్నాలు, రాస్తా రోకోలు చేస్తున్నారు. ఎవరి రాజకీయం ఎలా వున్నా రైతుల పరిస్థితి యిబ్బందికరంగా వుంది. రైతులకు నీరు చాలా అవసరం . మన రాష్ట్రం కరువుతో విలవిల్లాడుతూ వుంటే, మన పొరుగు రాష్ట్రం వారు మన జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. వారి ప్రాజెక్టుల ఎత్తు పెంచుకుంటూ మనకు నీరు రాని పరిస్థితులను కల్పిస్తున్నారు. వీటన్నింటిని అధిగమించడం కోసం చర్యలు తీసుకోవలసి వున్నది. ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని 50 సంవత్సరాలు ఏలిన పాలకులు శాశ్వత కరువు నివారణ కోసం ఎందుకు చర్యలు తీసుకోలేదు? గతంలో పరిపాలించిన నిజాం పరిపాలకులు అనేక రకాలుగా నీటి వసతులు ఏర్పా టు చేసి, అనేక కట్టడాలు , చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిర్మించారు. మనది దక్కన్ పీఠభూమి. తెలంగాణా కరువుతో విలవిల్లాడుతోంది. ఒక్కొక్కసారి వరుసగా ఆరేడు సంవత్సరాలు వర్షాలు లేని పరిస్థితి ఈ ప్రాంతంలో వుంటూ వుంటుంది. నా చిన్న తనం నుండీ అనేక సార్లు ఈ ప్రాంతంలోని కరువు పరిస్థితులను నేను చూశాను. ఈయొక్క కరువు శాశ్వత నివారణ కోసం మనం ఆలోచించాలి. దేశంలోని అన్ని నదుల అనుసంధానం కోసం మనప్రియతమ ప్రధాని వాజ్‌పాయి గారు ఆలోచిస్తున్నారు. ఇందువల్ల దేశానికి, మన రాష్ట్రానికి కూడా ఎంతో లాభం చేకూరుతుంది. మన రాష్ట్రానికి బంగారు బాట వేసే ఈ కార్యక్రమం తప్పకుండా జరగాలని కోరుతున్నాను. గంగానది పొంగి గ్రామాలకు గ్రామాలు మునుగుతున్నాయి. గోదావరి పొంగి గోదావరి జలాలు సముద్రంపాలవుతున్నాయి. కృష్ణానదిలో నీరు లేదు. ట్విన్‌సిటీస్‌కు కృష్ణ నుండి త్రాగునీరు తెస్తామని అంటున్నారు. అక్కడ త్రాగునీరు, సాగునీరు లేదు. హైదరాబాదుకు నీరు రావలసి వుంది. సముద్రం పాలయ్యే నీరు , ఆరకంగా వృధా కాకుండా నివారించి నీరు లేక ఎండిపోతున్న ప్రాంతాలకు తరలించినట్లయితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. మన దగ్గరున్న మేధావులు ఈవిషయంలో మాట్లాడడం జరుగుతోంది. గడపలోపల వున్నప్పుడు ఒక మాట, గడప దాటిన తరువాత మరొక మాట అన్నట్లుగా పార్టీలో వున్నప్పుడుం ఒకమాట, పార్టీనుండి వెళ్లిపోయిన తరువాత మరొక మాట కాకుండా నిర్మాణాత్మకంగా రాజకీయపార్టీలు వ్యవహరించవలసి వుంటుంది. రాష్ట్రప్రజలు అయోమయంగా వున్నారు. భగవంతుడు సృష్టించిన ఈ కరువును అధిగమించడం కోసం అందరం కలిసి ప్రయత్నం చేద్దాము . ఆవైపు అందరం కలిసికట్టుగా అడుగులు వేయాలని తమ ద్వారా హౌస్‌లోని అన్ని రాజకీయ పార్టీలను అడుగుతున్నాను.

వ్యవసాయంలో మనకు ఎన్నో రకాల యిబ్బందులు వుంటే, దానికితోడు వర్షాభావ పరిస్థితులు మనలను మరింత కృంగదీస్తున్నాయి. ఇది వానా కాలం . ఇంకా వానాకాలం పూర్తిగా పోలేదు. వానాకాలంలోనే కొన్ని గ్రామాలలో త్రాగునీరు లేని పరిస్థితులు నెలకొని వున్నాయి. ఇక రాబోయే కాలంలో ఎలా నీరు యివ్వగలం? తినడానికి తిండిని ' పనికి ఆహార పథకం' ద్వారా సమకూర్చుకున్నా , మంచినీటికి చాలా యిబ్బందికరమైన పరిస్థితి వుంది. మంచినీటి కొరకు అనేక ప్రాజెక్టులను పూర్తి చేయవలసిన అవసరం వుంది. త్రాగునీటి కోసం తాత్కాలిక, దీర్ఘకాలిక, శాశ్వత కార్యక్రమాలను చేపట్టి , ఆయా ప్రాంతాల ప్రజలకు మంచినీటిని యివ్వాలని తమ ద్వారా కోరుతున్నాను.

(బెల్)

ఇక పశువుల విషయం ఆలోచించినప్పుడు పరిస్థితి మరీ దారుణంగా వుంది. పశుగ్రాసం ఎక్కడా దొరికే పరిస్థితి లేదు. నేను రాయలసీమ పర్యటన సందర్భంగా చూశాను. అక్కడ కొండాపూర్ అనే గ్రామం వుంది. అక్కడి రైతులు చాలా బాధలుపడుతున్నారు. '' మేము వలసలు పోయి, కూలి నాలి చేసి బ్రతుకుతాము. మా పశువులను ఎక్కడ తోలాలి? కటిక వాడు కూడా కొనే పరిస్థితి లేదు'' అని వారు వాపోతున్నారు. పరిస్థితి అంత దారుణంగా వుంది. ప్రభుత్వం పశుగ్రాసపు కొరత వున్న గ్రామాలను గుర్తించి , ఆ గ్రామాలకు పశువుల మేత, గడ్డి, జొన్న మొదలైన పశుగ్రాసం సప్లయ్ చేసే కార్యక్రమం తప్పకుండా చేపట్టాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మన రాష్ట్రంలోని కొన్ని మండలాలను ప్రభుత్వం కరువు మండలాలుగా డిక్లేర్ చేసింది. మిగతా మండలాలను కూడా కరువు మండలాలుగా డిక్లేర్ చేయవలసిందిగా కోరుతున్నాను. నేను చూసినంతవరకు ఏ మండలంలో కూడా పుష్కలంగా నీరు లేదు. కరువు లేదనే మాటే ఎక్కడా లేదు. చాలా మండలాల్లో చెరువులు నిండిన 15, 20 రోజుల్లోనే చెరువులు డ్రై అవుతున్నాయి. అన్ని మండలాలు అభివృద్ధి చెంది, ముందుకువెళ్లే విధంగా చేయాలని కోరుతున్నాను. మా జిల్లాలో వున్న సింగూరు జలాలు మెదక్, నిజమాబాద్ జిల్లాలకే దక్కాలని ఆప్రాంతా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆ డిమాండ్‌ను రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకొని ఆ ప్రాంతపు రైతులకే ఆ అవకాశం దక్కే విధంగా చూడాలని కోరుతున్నాను. మంజీరా, సింగూరు జలాల బ్యాక్ వాటర్‌లో అనేక ప్రాంతాలు మునుగుతున్నాయి. పంట నష్టం వాటిల్లుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఆయొక్క బ్యాక్ వాటర్స్‌ను రైతులు వాడుకునే అవకాశం యిస్తే తద్వారా సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్, ఆందోల్ ప్రాంత ప్రజలకు పెసులుబాటు కలిగించిన వారు అవుతారు. వారికి బ్యాక్ వాటర్స్ వాడుకునే అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను. మంజీరా బ్యారేజ్ క్రింద వున్న రైతులకు ఎత్తిపోతల పథకాల ద్వారా నీటిని వాడుకునే అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను.

సా.5.30

తద్వారా సంగారెడ్డిలోని అనేక మండలాలు అభివృద్ధిచెందే అవకాశం వుంది. నర్సాపూర్, రామాయంపేట్, గజ్వేల్ ప్రాంతాలు లాభపడతాయి. అందువల్ల ఎత్తిపోతల పథకాలపైన రాష్ట్రప్రభుత్వం దృష్టిని సారించాలి. రంగారెడ్డి జిల్లాలోని పసల్వాడి, ఇస్మాయిల్‌ఖాన్ పేట్ ప్రాంతాలలో కూడా ఎత్తిపోతల పథకాలకు అవకాశం కల్పించాలి. జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలో కౌలాస్నాలా వాగు వుంది. దానికి రెండు కిలోమీటర్ల పొడవున కాలువలు తవ్వితే సింగూరులోకి పుష్కలంగా నీరు వచ్చి మెదక్ జిల్లాలోని ఘనాపూర్ ఆయకట్ సస్యశ్యామలం అయ్యే అవకాశం వుంది. ఆవిధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. వరద కాల్వల కోసం, మెదక్, ఆందోల్ ప్రజలు అనేక సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నారు. ఈ ఆందోళనకు మంత్రిగారు స్పందించి చర్యలు చేపడుతున్నప్పటికీ , యింకా సంపూర్ణంగా చర్యలు చేపట్టవలసిన అవసరం వుంది. లోకల్‌గా ప్రజలు, రాజకీయ నాయకులు దాన్ని మరొక రకంగా వాడుకోవాలని చూస్తున్నారు. వరద కాల్వల నిర్మాణం ద్వారా ఆందోల్, మెదక్ నియోజకవర్గాలకు చెందిన ప్రజలను ఆదుకోవవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా హల్దీ వాగు పైన చెక్ డ్యామ్స్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి గారు హామీ యిచ్చారు. దాని విషయంలో ఆందోళన జరుగుతోంది. హల్దీ వాగుపై చెక్ డ్యామ్ నిర్మించవలసిందిగా కోరుతున్నాము. సంగారెడ్డి, ఆందోల్, కొండాపూర్, సదాశివపేట్ మండలాలకు సంబంధించి ఫ్లోరైడ్ ప్రాజెక్ట్ ఒకటి, సాగునీటి కోసం మరొక ప్రాజెక్టు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

రైతులను ఆదుకోవడం కోసం కేంద్రప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిన కిసాన్ క్రెడిట్ కార్డులను మన రాష్ట్రంలో కూడా అమలు చేస్తే రైతులను ఆదుకున్నవారవుతారు. దాన్ని సక్రమంగా అమలుచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, బ్యాంకర్స్‌ను సరియగు పద్ధతిలోఒప్పించి, కిసాన్ క్రెడిట్ కార్డ్ యొక్క బెనిఫిట్స్ రైతులకు పూర్తిగా వచ్చే విధంగా చూడవలసిందిగా

కోరుతున్నాను. జాతీయ పంటల భీమా పథకాన్ని సరియగు విధంగా ప్రవేశపెట్టి అమలుచేస్తే , రాష్ట్రంలో ఆకలి చావులు కానివ్వండి, కరువు వలసలు కానివ్వండి ఆపేందుకు అవకాశం వుంటుంది. ఆరకంగా చేయవలసిందిగా కోరుతున్నాను.

(బెల్)

కరువు మండలాలలోని రైతులకు లోన్స్ రిషెడ్యూల్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఈమధ్యకాలంలో పడ్డ కొద్దిపాటి వర్షానికి పంటలు పాడై రైతులు యిబ్బందుల్లో వున్నారు. వడగండ్ల వాన మూలంగా, అనేక విధాలుగా నష్టపడిన రైతులకు నష్టపరిహారం చెల్లించవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను. కరువును ఎదుర్కోనడం కోసం రాష్ట్రప్రభుత్వం కేటాయించిన డబ్బు సరిపోదు. రాష్ట్రప్రభుత్వం కరువు నిధులను పెంచాలి. నిధుల దుర్వినియోగం జరగకుండా ప్రతి రూపాయి సద్వినియోగం అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. నిజమైన పేద ప్రజలు, నిజమైన రైతులు, అర్హులైన వారికి సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాను. కరెంట్ విషయం చెప్పారు. జనరల్‌గా యిండస్ట్రీస్‌కు యిచ్చే కరెంట్‌కు సంబంధించి హెచ్‌పి సరఫరా ధరలు పెంచలేదు. రైతులకు హెచ్‌పి సరఫరాకు యిచ్చే ధర మాత్రం పెంచారు. గతంలో రు. 200 వుంటే రు. 500 చేసినట్లుగా వార్తలు వున్నాయి. అంతేకాకుండా కొత్తగా కనెక్షన్స్ యిచ్చే సందర్భంగా రు. 6000, రు. 10,000 ఈ రకంగా డబ్బు అడుగుతున్నందున రైతులకు యిబ్బందిగా వుందని, దాన్ని తగ్గించాలని రైతులందరు కోరుతున్నారు. నేను తమ ద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని ఆ రకంగా డబ్బు వసూలు చేయవద్దని కోరుతున్నాను. అంతే కాకుండా కరెంట్‌కు సంబంధించి రైతుల మీద అనేక అక్రమ కేసులను కూడా బనాయిస్తున్నారు. రైతులు అక్రమంగా కరెంట్ వాడుతున్నారని చెబుతున్నారు. రైతులు నిరక్షరాశ్యులైనందున వారికి కరెంట్ ముట్టుకొని అక్రమాలు చేసే అవకాశం లేదు. రైతులకు విద్యుత్ అధికారులే కనెక్షన్ యిస్తున్నారు. అధికారుల మీద తప్పకుండా చర్యలు తీసుకోండి. రైతులను కాకుండా అధికారులను బాధ్యులను చేసినప్పుడు కరెంట్ చౌర్యం ఆగుతుంది. తద్వారా ప్రజలకు మేలు జరుగుతుంది. రాష్ట్రప్రభుత్వ ఖజానా కూడా బాగుంటుంది. ఆ విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. రైతులకు చెప్పిన విధంగా అన్ని గంటలు ఖచ్చితంగా కరెంట్ యిచ్చే కార్యక్రమం చేపట్టండి. గతంలో చెప్పిన విధంగా రోజుకు 9 గంటలు కరెంట్ యిచ్చి రైతులను ఆదుకోండి. ప్రకృతి, భగవంతుడు కన్నెర్రజేసినందున, ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కరువు పరిస్థితులకు సంబంధించి రెండు పేజీల నోట్ యిచ్చినా చాలా సుదీర్ఘంగా అన్ని విషయాలు చెప్పారు. వారు సభలో వుంటే, గతంలో చేసిన వాగ్దానాలు అయినా, కాకపోయినా యిప్పుడు చేసిన వాగ్దానాలయినా నెరవేరుతాయనే ఆశ వుండె. సభ ద్వారా ప్రజలకు తెలియజేయవలసిన అవసరం వుంది. కరువు వరుసగా వస్తూ వుంది. అధ్యక్షా, తమకు బాగా తెలుసు, తమరు రైతు కుటుంబం నుండి వచ్చారు. గత సంవత్సరం తీవ్ర కరువు. అంతకు ముందు సంవత్సరం రాజకీయ కరువు. ఈ సంవత్సరం భూమి పచ్చగా వుండి పచ్చ కరువు. భూమిలో నీరు దొరకదు. రైతుకు యిప్పటివరకు అర్ధరూపాయి ఆదాయం రాలేదు. మూడు సంవత్సరాలుగా చితికిన రైతు, ప్రాజెక్టు గుండెల్లో నీరు రాక, భూమి పచ్చగా వుండీ యిబ్బందులకు గురియగుచుంటే, సహాయక చర్యలను గురించి నోట్‌లో ముఖ్యమంత్రి కనీసం చెప్పి వుంటే , ఈ రాష్ట్రానికి సంబంధించి సుదీర్ఘ పాలన చేసిన ముఖ్యమంత్రి ప్రజల సంక్షేమం కోసం చర్యలు చేపడుతున్నట్లు అర్థం అయ్యేది. అది లేకపోవడం బాధాకరం . ప్రత్యేకంగా కరువుకు సంబంధించి , ఆహార భద్రతకు సంబంధించి అభద్రత ఏర్పడింది. రెండు మాసాల క్రిందట మెమో నంబర్ 1096 జారీ చేశారు. ఆమెమోలో ఏమి వుందంటే తెల్ల రేషన్ కార్డులను స్థానికంగా ఎక్కడికక్కడ తగ్గించి అర్హులైన వారికి అక్కడే యివ్వాలని వుంది. ఇది భద్రత వున్నట్లా ? ఇప్పటికే కనీసం పేదలకు రేషన్ కార్డులు లేకుండా పోయాయి. వారు అనేక యిబ్బందులకు గురియగుచున్నారు. ఇప్పటికే కూపన్స్ యింట్రడ్యూస్ చేసిన తరువాత ఎనిమిదిన్నర లక్షలమంది కార్డులు లేక బియ్యం కోల్పోయారు. దీనికి తోడు మెమో యివ్వడం ఎలా వుందంటే , బోడుగుండాయన జుట్టుకు, మోకాలుకు

ముడిపెట్టినట్లుంది. అసలే బాధపడుతున్న పేదవానికి, వాడికి వున్న రేషన్ కార్డుకి ఈ పరిస్థితి వచ్చాక, ప్రభుత్వానికి కరువును ఎదుర్కునే చిత్తశుద్ధి వుందా? 98 లక్షల రేషన్ కార్డులు యిప్పటికి రాష్ట్రంలో వున్నాయి. ఇంకా వారికి 20 లక్షల రేషన్ కార్డుల అవసరం వుంది. వాటిని ఏమేరకు యిస్తారు? ఒకవైపు కరువు విలయతాండవం చేస్తోంది. రేషన్ కార్డు వున్న కుటుంబంలోని ఒక ముసలి వ్యక్తి చనిపోతే, ఆడపిల్లలు పెళ్లి చేసుకొని వెళ్లిపోతే వారి పేర్లు తొలగిస్తున్నారు. కుటుంబంలో పెద్దవారైన పిల్లల పేర్లు చేర్చడం లేదు. మగపిల్లవానికి పెళ్లయి, భార్య కాపురానికి వస్తే వారి పేర్లు చేర్చడం లేదు. ప్రభుత్వానికి బాధ్యత వుండాలి కదా. ఈ విషయంలో ఏరకంగాను పట్టించుకోని పరిస్థితి వుంది.

సా.5.40

పైకి మాత్రం మా చర్యలు ఉన్నాయి అని చెబుతున్నారు. ఇది ఎట్లా ఉందీ అంటే ''నోటితో మాట్లాడకుండా నొసలుతో వెక్కిరించినట్లుగా'' ఉంది ప్రభుత్వ పరిస్థితి. అంతే కాకుండా ఇంత సీరియస్‌గా ఉన్న పరిస్థితి కూడా మనం చూశాము. ప్రజా సమస్యలకు సంబంధించి ప్రభుత్వ చిత్తశుద్ధి అర్థం అవుతోంది. ప్రధానంగా రైతులకు సంబంధించి ఈ కరవులో మీరు ఇవ్వబోయేది ఏమిటి? ప్రత్యేకంగా ఇప్పటివరకు తత్కాల్ క్రింద ఇచ్చారు. తత్కాల్‌కు సంబంధించి పోయిన బడ్జెట్ సమావేశంలో కాకుండా అంతకు ముందు ఇంట్రడ్యూస్ చేసినప్పుడు చెప్పాము. మీరు తత్కాల్ స్కీమ్ ఇంట్రడ్యూస్ చేస్తున్నారు, రైతుల మీద పని భారం అవుతుంది అని చెప్పాము. మిర్యాలగూడలో ఎన్నడూ లేని విధంగా బావులకు ప్రొక్లెయినర్స్ పెట్టి లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. రైతులు దాని కోసం గతంలో రు.5,000 లు డిడి కట్టేవారు. తరువాత రు.5000 ల నుంచి రు.10,000 లు చేశారు. పోయిన ఏప్రిల్ నుంచి రు.10,000 లు కడితేనే తత్కాల్ క్రింద తీసుకుంటాము అంటున్నారు. రైతు ఒక వైపు నుంచి కాలువలకు ఉట్టిగా నీటి పన్ను కడుతూ బతికేవాడు. లక్షల రూపాయలు పెట్టుబడి పెడుతున్నాడు. తత్కాల్ క్రింద రు.5 నుంచి 10 వేలకు పెంచి రైతులను ఇబ్బందులకు గురి చేయడం అంటే ''మూలిగే నక్క మీద తాటిపండు పడినట్లుగా'' ఉన్నది తప్ప మరొకటి కాదు. ఈ విషయం కూడా ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

కరవుకు సంబంధించి మరొక అంశం. అంతకు ముందు ముఖ్యమంత్రి గారు ఎప్పుడు చెప్పినా కూడా ఏ రాష్ట్రంలో అయినా కూడా ఆత్మహత్యలు చేసుకుంటే వారికి ఎక్స్‌గ్రేషియా ఎందుకు ఇవ్వాలి మనం ఇవ్వడం వల్ల వారు ఆ రకంగా అలవాటు పడిపోతారు వారిని మనం నిరుత్సాహ పరచి ఆత్మహత్యకు ప్రోత్సహించిన వారం అవుతాము అన్నారు. వారి దృష్ట్యా చూసినప్పుడు అది కొంతవరకు మంచిదేనేమో, కాని ఈ రోజు వరకు ఆత్మహత్యలు ఆగలేదు. రైతులు అనేక రకాలుగా కల్తీ విత్తనాల వల్ల, కల్తీ పురుగు మందుల వల్ల గ్రౌండ్ వాటర్ పూర్తిగా పడిపోయి ఒక బోర్ తరువాత ఒక బోర్ వేసుకుని అప్పుల పాలయ్యి తన మాన ప్రాణాలు పోతుంటే ఆత్మహత్య చేసుకుంటుంటే ఎందుకు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి? పోనీ పక్కన కర్నాటక ఇచ్చిందీ అంటే మనం కర్నాటక అభిమానులం కాదు. ఆంధ్ర అసెంబ్లీలో ఉన్నాము. అందుకని మనం ఈ విషయం కూడా పరిశీలించవలసిన అవసరం ఉంది. రెండవ అంశం – ఇప్పుడున్న పరిస్థితులలో చిన్న రైతులు, సన్నకారు రైతులు కనీసం ఒక ఎకరం, అర ఎకరం సేద్యం చేస్తే చేసినట్లు కాదు. మంచి వర్షాలు ఉంటే వారు 4, 5 ఎకరాలు సేద్యం చేసుకునే వారు. కనీసం వారికి విద్యుచ్ఛక్తి ఛార్జీలు మినహాయించండి. ఫ్యాక్టరీలకు 14 సంవత్సరాలు డిఫర్మేషన్ పారిశ్రామిక విధానంలో ఇస్తున్నాము. రైతులను ఈ రకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాము. రైతులకు ఇవ్వడంలో అన్యాయం ఏముంది? ఈ విషయం ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. కనీసం చెప్పవలసిన అవసరం ఉంది. మరొక అంశం ఏమంటే – ఇప్పటికే రాఘవ రెడ్డి గారు చెప్పారు. పేద వాళ్లకు సంబంధించి హైస్కూల్ నుంచి విశ్వవిద్యాలయం వరకు ఎస్.సి, ఎస్‌టి, బి.సిలకు, ఇ.బి.సి లకు కరవుతో అల్లాడుతున్నారు కాబట్టి వారు విద్యను మధ్యలో ఆపేసుకుంటున్నారు. ఆ అపకీర్తి ప్రభుత్వం మీద ఉంటుంది. వారిని ఆదుకోవలసిన బాధ్యత సంక్షేమ రాజ్యమైన మీ పైన ఉంది. వారిని ఆదుకోవడానికి ఆ రకమైన ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. ఇకపోతే రైతుల దగ్గర నుంచి ఇంకా కూడా బలవంతంగా వసూలు చేస్తున్నారు. బ్యాంకర్స్ వారు వెళ్లినా, విద్యుత్ వారు వెళ్లినా ఇతరత్రా వసూలు చేస్తున్నారు. వారు మన ప్రభుత్వ సెక్టార్‌కు సంబంధించినవారు. ఆదాయం రాక అనేక రకాల

ఇబ్బందులకు గురవుతున్న రైతులను ఈ బలవంతపు వసూళ్ల వల్ల ఇంకా ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదు. మీరు ఇది అర్థం చేసుకోండి. మిర్యాలగూడ ప్రాంతానికి సంబంధించిన రైతాంగానికి విద్యుత్ అంటే తెలిసేది కాదు. ఆ కష్టాలు వారు చూడలేదు. మాకు తెలిసేది కరెంట్ అంటే. మాజీ శాసన సభ్యుడు రంగారెడ్డి గారు 10 రోజులు ఉపవాసదీక్ష చేస్తే వారి ఆరోగ్యం పూర్తిగా ఖరాబయింది. కుడి కాలువకు నీళ్లు పోతున్నాయి మాకు రావడం లేదు మాకు తాగడానికి నీళ్లు రావాలి అని చెప్పి ఆందోళన చేస్తే వారి ఆరోగ్యం నాశనమైన పరిస్థితి ఉంది. ఈ విషయాలు నాయకుల నుంచి వస్తున్న ఆందోళన, ప్రజాప్రతినిధుల నుంచి వస్తున్న ఆందోళన ప్రజల నుంచి వస్తున్న ఆందోళన మీరు పాజిటివ్ వే లో చూడవలసిన అవసరం ఉంది అని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రత్యేకంగా ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారిని దయచేసి ఆలోచించమని చెప్పేది ఒక్కటే. మనకున్నటువంటి పరిస్థితులలో వర్షాభావ పరిస్థితి ఉంది. అందరమూ ఒప్పుకోవలసిన సత్యం. 31 వేల పై చిలుకు మిలియన్ యూనిట్స్ జల విద్యుత్‌కు సంబంధించి తగ్గిపోయింది. ఇంకా అంతకంటే ఎక్కువ కావచ్చు. నా లెక్క కరక్టు కాకపోవచ్చు. నాకు ఉన్న సమాచారం ప్రకారం చెబుతున్నాను. వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులకు భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. రైతులు నీరు పైకి తీసుకోవడానికి అదనపు విద్యుత్ అవసరం అవుతుంది. విద్యుత్ మీద భారం పడుతుంది. మీరు ఇస్తున్న విద్యుత్ సక్రమంగా 9 గంటలు ఇవ్వాలని ఇటలీ నుంచి ఫోన్‌లో చెప్పారు. కానీ అమలు చేసే దగ్గర అమలు చేయడం లేదు. అమలు జరగడానికి తగిన పరిష్కార విధానాన్ని ఆలోచించండి. అంతేకాకుండా మీరు కీర్తిశేషులు రామారావు గారి పేరు వాడుకుంటున్నారు. రామారావు గారి దగ్గరకు ఆరోజు రాఘవరెడ్డి గారు ఇతర కమ్యూనిష్టు పార్టీలు రైతులు విద్యుత్ గురించి ఇబ్బందులకు గురవుతున్న విషయం తీసుకు వెళితే సాక్షాత్తు ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్.టి. రామారావు గారు నేను పరిశ్రమలకు విద్యుత్ ఆపేస్తాను, మరొక దానికి ఆపేస్తాను, రైతాంగానికి కరెంటు ఇచ్చి తీరుతాను అని చెప్పారు. ఆ రకంగా ఆలోచన చేయవలసిన బాధ్యత మీ మీద ఉంది. కానీ రెండు సంవత్సరాల నుంచి ఆ రకంగా జరగకుండా మీకు పేమెంట్స్ వచ్చే సెక్టార్ పరిశ్రమలు, హౌస్‌హోల్డ్ అని చెప్పి అనుకుంటున్నారు. పట్టణాలను నమ్ముకుంటున్నారు. రైతులను పట్టించుకోకపోతే మీకు ఏ రకంగా ఉపయోగం జరుగుతుందో గమనించవలసిన అవసరం ఉంది. కరవు రావడం వల్ల వాణిజ్యానికి ఇబ్బంది. కాబట్టి వ్యవసాయం పోతే వాణిజ్యంతో సహా అన్ని రకాలుగా రాష్ట్రం దివాళా తీస్తుంది. ఈ విషయం గమనించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇకపోతే మేఘమధనానికి సంబంధించి రఘువీరా రెడ్డి గారు చెప్పారు. నేను కూడా ఈ మధ్య మేఘమధనానికి సంబంధించి రెండు సార్లు కర్నాటక, బెంగుళూరు వెళ్లి చూశాను. వారు దాని వల్ల లబ్ధి పొందారు. మనం మాత్రం మేఘ మధనానికి సంబంధించి పేపర్లలో విరగబడి రాయించడం జరిగింది. కాని వర్షం మాత్రం లేదు. దీనిని బట్టి చూస్తే ఎలా ఉందంటే ''అక్క ఆర్భాటమే కాని బావ మాత్రం బతికేది లేదు'' అన్నట్లు ఉంది. కర్నాటక వారు మేఘ మధనం విషయానికి వచ్చినప్పుడు వారి పద్ధతులలో వారు చేస్తున్నారు. ఏ ప్రచారము లేకుండా మీరు కూడా ఆ మేరకు చేస్తే వీలు ఉంటుంది. ఆ ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది అని చెప్పి విజ్ఞప్తి చేస్తున్నాను.

చివరిగా నేను చెప్పదలచుకున్నది గోదావరికి సంబంధించిన నీరు సముద్రంలోకలుస్తున్నాయి. మాకు చిత్తశుద్ధి ఉంది, చర్చ ప్రతిపక్షాలు పెట్టమని చెప్పకపోయినా మేము పెట్టాము అంటున్నారు. ఈ కరవుకు కారణం పాలకులు. సరే వారు అట్లా చేశారు అంటే సుదీర్ఘకాలం ఉన్న ముఖ్యమంత్రి మీరు. మీకు అపకీర్తి రాకుండా ఉండాలంటే గోదావరి జలాలు వాడవలసిన బాధ్యత మీ పైన ఉంది. గోదావరి జలాలకు సంబంధించి ఇప్పటికే సుమారుగా 800 టి.ఎమ్.సి లు 80 లక్షల ఎకరాలకు సరిపోయే నీరు సుముద్రంలో కలిసిపోయింది. రాని నీటి కోసం మనం గొడవ చేస్తున్న దానిని ఆపివేసి వచ్చే నీరు సముద్రంలో కలుస్తున్న దానిని గురించి ఆలోచించమని కోరుతున్నాను.

ప్రత్యేకించి తోటలు ఎండి పోతున్నాయి. నిమ్మ, బత్తాయి మెట్ట ప్రాంతాలలో పూర్తిగా ఎండిపోయాయి. వారి నుంచి విద్యుత్ ఛార్జీలు, బ్యాంకర్స్ నుంచి నిర్బంధపు వసూళ్లు ఆపడం కోసం దయచేసి సానుభూతితో పరిశీలించండి. వడదెబ్బకు చనిపోయిన వారికి కావలసిన ఎక్స్‌గ్రేషియా గురించి ముఖ్యమంత్రి గారు ఇస్తామని చెప్పారు. వారికి వచ్చింది లేదు. వారు తిన్నది లేదు. ఎక్స్‌గ్రేషియా గురించి ఆలోచించండి. ఆ రకమైన ఇబ్బందులకు గురవుతున్న వారిని చూడండి. క్రాప్ ఇన్స్యూరెన్స్‌కు సంబంధించి మాదగ్గర బ్యాంకర్స్ డిడక్ట్ చేస్తున్నారు. వారు క్లెయిమ్ చేసిన తరువాత వారంత వారు సూమోటోగా ఇవ్వాలి. న్యాయమైన పద్ధతిలో అది మర్చిపోయి కనీసం బ్యాంకర్స్ ద్వారా ఇన్స్యూరెన్స్ క్లెయిమ్స్ వెళ్లడం లేదు. ఇది మనం రోజూ మానిటర్ చేసే వారుగా శాలివాహన నగర్ గౌరారం నుంచి కొంతమంది రిపోర్టర్లు ఫోన్ చేశారు. ఎమ్.ఎల్.ఏ గారు మీరు ఫ్లోర్‌లోనే ఉన్నారు కదా, మనకు రాలేదని అడగడం లేదా అన్నారు. దీనికి సంబంధించి రెండు, మూడు లెటర్స్ రాశాము. దానికి సమాధానం లేదు. ఇప్పటికైనా సరే నేను చెప్పిన సూచనలను పరిగణనలోకి తీసుకోండి. ప్రభుత్వానికి ఎన్ని బాధ్యతలు ఉన్నా సరే ప్రజలకు తగిన విధంగా ఆలోచించాలి. ఆ రకంగా ప్రభుత్వం సరైన పద్ధతిలో ఆలోచించడం లేదు. కరవు ఉందీ, కరవు ఉందీ అంటే ఇదేదో దైవం మాయ కాదు. ఎక్కడా వర్షం కురవకపోతే గోదావరికి పోయేది అంతా దైవ మాయ కాదు కదా? సముద్రంలో కలిసేది దైవ మాయ కాదు కదా? అందుకని ఈ విషయాలన్నీ గమనించాలని, దానికి తగిన విధంగా స్పందించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

సా.5.50

శ్రీ ఆర్. పాపారావు : అధ్యక్షా, రాష్ట్రం నలుమూలలా దాదాపు 16 జిల్లాలలో కనీవినీ ఎరుగనటువంటి కరువు పరిస్థితి నెలకొన్నటువంటి ఈ పరిస్థితులలో ఇటు రాష్ట్ర ప్రభుత్వం గాని, అటు కేంద్ర ప్రభుత్వం గాని ఈరోజు కరువు నివారణ చర్యలు చేపట్టే దిశలో ఇప్పటికీ ఏమీ చర్యలు చేపట్టినట్లుగా నాకు అనిపించడం లేదు. ఈరోజు చూపినటువంటి లెక్కలు గత సంవత్సరం ఏర్పడినటువంటి కరువు పరిస్థితికి వెచ్చించిన నిధులు తప్ప ఇప్పుడు చేసిందేమీ లేదు. ఇప్పుడు ఈ సంవత్సరం కరువు పరిస్థితి గమనించినట్లయితే, దాదాపు గత రెండు మాసాల నుండి వర్షాలు లేవు. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో వున్నటువంటి 7 జిల్లాలలో మొత్తం నార్మల్ రెయిన్ కంటె మైనస్ రెయిన్ పడినట్లుగా అక్కడ లెక్కలు చూపెడుతున్నారు. కాబట్టి ముఖ్యంగా ఈ రెయిన్ ఫాల్స్ తక్కువగా వున్న మండలాల లెక్కింపు కూడా సరిగా లేదు. మళ్లీ మీరు ఒకసారి వెరిఫై చేసుకోవాలని మీ ద్వారా రెవిన్యూ మంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలోని నా నియోజకవర్గంలో వున్నటువంటి చందుర్తి, వేములవాడ, బోయినపల్లి మూడు మండలాలలో వర్షాలు లేకపోవడం వలన బావులలో గడ్డి మొలుస్తుంది. అటువంటి వాటిని ఇక్కడ నార్మల్ రెయిన్ క్రింద చూపెట్టారు కాబట్టి దయచేసి మీరు జిల్లా అధికారులతో ఒకసారి వెరిఫై చేసుకోవలసిన అవసరం వుంది. ముఖ్యంగా అన్ని జిల్లాలలో కూడా రెవ్యూ చేయవలసిన అవసరం వుంది. ఈ లెక్కలన్నీ వెరిఫై చేసుకుంటే బాగుంటుందని నా సూచన. ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలో రాష్ట్రంలో అనంతపూర్ తరువాత మైనస్ 30 శాతం వర్షం కురిసినట్లుగా ఇక్కడి లెక్కలు చూపెడుతున్నారు. కరువు పరిస్థితులు నెలకొన్న కరీంనగర్ జిల్లాలో ముఖ్యంగా తెలంగాణాలో కూడా నిధులు కేంద్రం నుండి సరిగా రాబట్టకుండా కేంద్రం నుండి వచ్చినటువంటి టీమ్స్ కరువు అంతంత మాత్రంగా వుందని చెప్పి పోవడం జరుగుతుంది. ఆ విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించలేని పరిస్థితులలో సరైన చర్యలు తీసుకోకపోవడం జరిగింది. కనీసం ఇప్పుడైనా, ఈ సంవత్సరమైనా సెంట్రల్ టీంను త్వరగా రప్పించి, లెక్కలు చూపించి సరైన చర్యలు తీసుకుంటే తప్ప కరువు ప్రాంతాలకు ఊరట కలగదు. అసలీ సంవత్సరం కరువు వూహించుకుంటే చాలా భయంగా వుంది. ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్ల డివిజన్‌లోగాని, సిరిసిల్ల, నేరెళ్ల, ఇందుర్తిలో గాని వరుసగా నాలుగు సంవత్సరాలుగా కరువుతో అల్లాడుతున్నారు. అక్కడ మంచినీళ్లు కూడా లేవు. పశువులు త్రాగడానికి నీళ్లు లేవు. బట్టలు ఉతకడానికి దోభీలకు నీళ్లు లేని పరిస్థితులలో మురికి బట్టలు కట్టుకునే పరిస్థితులు వచ్చాయి. వీటన్నింటినీ నివారణ చేయడానికి ప్రతి గ్రామంలో కూడా పశువుల తొట్లు కట్టాలని కోరుతున్నాం. పోయిన సంవత్సరం కరువు మీద చర్చ జరిగినప్పుడు పశువులకు కంపల్సరీగా నీటి తొట్లు కట్టాలని చెప్పి అడగడం జరిగింది. ఆ విధంగా కట్టించినా వాటికి నీటి వసతి ఏర్పాటు చేయలేదు. వాటన్నిటికీ కూడా బోర్లు వేసి, మోటార్లు పెట్టి నీటి వసతి కల్పించే

చర్యలు చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రతి గ్రామానికి దోభీ ఘాట్‌ల నిర్మాణం తప్పకుండా చేపట్టాలి. ప్రజలకు మురికిబట్టలు కట్టుకొనే పరిస్థితి నేడు దాపురించింది. లిఫ్ట్ ఇర్రిగేషన్ స్కీం సిరిసిల్ల డివిజన్‌కు ఎస్.ఆర్.ఎస్.పి., వరద కాలువకు సంబంధించిన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం తీసుకుంటే తప్ప సిరిసిల్ల ప్రాంతానికి, మెట్ట ప్రాంతాలకు సాగునీరు, త్రాగునీరు అందే పరిస్థితి లేదు. కాబట్టి ప్రభుత్వం తప్పకుండా ఈ దిశలో ఆలోచన చేయాలని చెప్పి మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే లోయర్ మానేరు డ్యాం కాంప్రెహెన్సివ్ స్కీం ద్వారా టోటల్ సిరిసిల్ల డివిజన్‌కు సంబంధించినటువంటి అన్ని గ్రామాలలో ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలో వున్నటువంటి అన్ని ఎస్.ఆర్.ఎస్.పి., కెనాల్స్ వున్నటువంటి అన్ని ప్లేసెస్‌లలో, అప్‌ల్యాండ్ ఏరియాలలో కూడా సాగునీరు, త్రాగునీరు కొరకు కాంప్రెహెన్సివ్ స్కీమ్స్ తీసుకొని మంచినీరు అందించే చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. అలాగే స్వజలధారలో ప్రభుత్వం ఇంతకు ముందు ఏ.ఆర్.డబ్ల్యు.ఎస్‌లో కంట్రిబ్యూషన్ అయితే స్కీమ్స్ మంజూరు చేశారు. ఈ సంవత్సరం నుండి స్వజలధారకు 10 శాతం కంట్రిబ్యూషన్ తీసుకుంటారని చెప్పి తెలుస్తుంది. కాబట్టి కరువుతో అల్లాడుతున్నటువంటి అన్ని జిల్లాలకు కూడా స్వజలధారకు ప్రజల నుండి ఎలాంటి కంట్రిబ్యూషన్ లేకుండా వాటర్ సప్లయ్ స్కీమ్స్‌ను మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యంగా ఈ ట్రాన్స్‌పోర్టేషన్ పేమెంట్స్‌కు సంబంధించి చెప్పదలచుకున్నాను. గత సంవత్సరం జరిగినటువంటి వాటర్ ట్రాన్స్‌పోర్టేషన్‌లో నీరు ట్రాక్టర్ల ద్వారా ట్రాన్స్‌పోర్టు చేశారు. ఇప్పటికీ కూడా 75 శాతం పేమెంట్ వాళ్ళకు ఇవ్వలేదు. దీనిని బట్టి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుందో మాకు అర్థం అవుతుంది. గడ్డి గురించి అన్ని పేపర్లలలో చూశాము. మన ఆంధ్ర ప్రదేశ్‌లో వున్నటువంటి కరువు పరిస్థితులలో రైతులకు సప్లయ్ చేసే గడ్డి కరిచినట్లుగా, నిధులు దుర్వినియోగం జరిగినట్లుగా కూడా పత్రికలలో చదివాము. దయచేసి అటువంటివి జరుగకుండా మీరు చర్యలు తీసుకోవాలని చెప్పి మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వెయివర్ ఆఫ్ ఇంట్రెస్ట్ గురించి గౌరవసభ్యులు రఘువీరారెడ్డి గారు చెప్పినట్లుగా ఈ సంవత్సరం తీసుకున్న లోన్స్‌గాని, అంతకుముందు తీసుకున్న లోన్స్ గాని, ఎక్యుములేటెడ్ లోన్స్, వీటన్నిటినీ కూడా మాఫీ చేసే దిశలో రాష్ట్ర ప్రభుత్వం గాని, కేంద్ర ప్రభుత్వం గాని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ లోన్స్ అన్నీ మాఫీ చేస్తే కూడా ఒక వెయ్యి, రెండు వేల కోట్లు వుండవచ్చు. ఈ లెక్కన చూస్తే ఎన్నో వేల కోట్ల రూపాయలు ఈ రోజున దుర్వినియోగం జరుగుతున్నాయి. రైతుల యొక్క లోన్స్ కూడా మాఫీ చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రైతుల ఆత్మహత్యలకు సంబంధించిన సమస్య మీద ప్రభుత్వం తప్పకుండా ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా క్లౌడ్స్ సీడింగ్ విషయం గురించి గౌరవసభ్యులు శ్రీ రఘువీరారెడ్డిగారు, శ్రీ నోముల నర్సింహయ్యగారు చెప్పారు. ఇంతకు ముందు క్లౌడ్స్ సీడింగ్‌లో వుపయోగిస్తున్నటువంటి సిల్వర్ నైట్రేట్ చాలా కాస్ట్‌లీగా వున్నందున, యూరియా, ఉప్పు వాడడం వలన వర్షాలు కురిసే అవకాశం వుంది కాబట్టి ఆ దిశలో సత్వర చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. వర్షాకాలం ఎండింగ్ పీరియడ్‌లో మేఘమధనం గురించి ఆలోచన చేశారు. వాస్తవంగా మేఘమధనం చేయాలంటే మేఘాలు వుండి, మబ్బులు పట్టి వర్షాలు కురిసే పరిస్థితులలో మాత్రమే అది సక్సెస్ అవుతుంది కాబట్టి ఇప్పటికైనా మీరు దానిపై చర్య తీసుకోవాలని కోరుతున్నాను. అలాగే రెండో స్థానంలో వున్నటువంటి అనంతపూర్‌లో మేఘమధనంపై ఏ విధంగా అయితే చర్య తీసుకుంటున్నారో కరీంనగర్‌లో కూడా మేఘమధనం చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కరువుతో అల్లాడుతున్న తెలంగాణాలో కాని, ఇంకే ప్రాంతంలోకాని జూనియర్ కాలేజీలు కావాలంటే కార్పస్ ఫండ్ అడుగుతున్నారు. అక్కడ ఎవరూ కూడా కార్పస్ ఫండ్ కట్టే పరిస్థితులలో లేరు. గత నాలుగు సంవత్సరాల నుండి కూడా అక్కడి రైతులు, ప్రజలు తినడానికి తిండి లేక అల్లాడుతున్నారు కాబట్టి కార్పస్ ఫండ్ ఎగ్జంప్షన్ ఇవ్వాలని చెప్పి మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా కరువు మండలాలుగా డిక్లేర్ చేసే ముందు మీరు జిల్లాలో డిడిఆర్‌సి., మీటింగులో గాని, జిల్లా శాసనసభ్యుల మీటింగులు ఏర్పాటు చేసి గాని సమగ్రంగా చర్చించి, న్యాయంగా ఏవైతే కరువు మండలాలు వున్నాయో వాటిని డిక్లేర్ చేసే విధంగా చర్యలను తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను. గత సంవత్సరం కరీంనగర్ జిల్లాలో కరువు మండలాలను డిక్లేర్ చేసినప్పుడు చాలా అన్యాయం జరిగింది. ఈ కరువు మండలాలను డిక్లేర్ చేయడానికి రెయిన్‌ఫాల్ 30,40 శాతంగా మీరు చూపెడుతున్నారు. కనీసం 10,15 మండలాలలో కూడా రెయిన్‌ఫాల్ మైనస్‌లో లేదు కాబట్టి మీద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే కరువు మండలాలుగా త్వరగా డిక్లేర్ చేసి కరువు నివారణ చర్యలు వెంటనే చేపట్టాలని, కేంద్ర ప్రభుత్వం

నిధులుగాని, రాష్ట్ర ప్రభుత్వం నిధులు గాని ఎప్పుడో ఆరు మాసాలకు వస్తాయని చెప్పి ఆలోచించకుండా, వెంటనే బడ్జెట్ నుండి, నేషనల్ కలామిటీస్ ఫండ్ నుండి నిధులను సేకరించి, కరువు నివారణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (నల్లమడ): అధ్యక్షా, రాష్ట్ర చరిత్రలోనే అనంతపూర్ జిల్లాలో కనీవినీ ఎరుగని రీతిలో, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భయంకరమైన, ప్రత్యేకమైన కరువు పరిస్థితులు నాలుగు సంవత్సరాలుగా నెలకొన్నాయి. తినడానికి తిండిలేక, త్రాగడానికి నీరు లేక, పశువుల గ్రాసం లేక చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు వున్న మాట వాస్తవం. ఒక్క మాటలో చెప్పాలంటే మొత్తం భారతదేశంలోనే రాజస్థాన్‌లోని జైసల్మేర్ తరువాత అత్యల్ప వర్షపాతం గల ప్రాంతం మా అనంతపురం జిల్లా. ఈ సంవత్సరం నైరుతీ రుతుపవనాల వల్ల 330 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతం వుండవలసి రాగా దురదృష్టవశాత్తు ప్రకృతి వైపరీత్యాల వలన 136.3 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే వుంది. అంటే దాదాపు –53 శాతంగా వర్షపాతం వుండడం నిజంగా అనంతపురంవాసుల దురదృష్టకరంగా భావిస్తున్నాను. సాధారణంగా 9.19 లక్షల హెక్టార్లలో వేరుశెనగ పంట వేయవలసి వుండగా ఈ సంవత్సరం మూడు కాలాలలో వర్షపాతం చాలా అత్యల్పంగా వుండగా 6.68 లక్షల హెక్టార్లలో వేరుశెనగ వేశారు. ఆగష్టు 15 తరువాత వేరుశెనగ పంట వేసినా ఉపయోగం లేదని శాస్త్రవేత్తలు చెప్పినా రైతుల ఆశ చావక 20 శాతం ఎక్స్ట్రాగా వేరుసెనగ పంట వేసారని సభాముఖంగా మీకు మనవి చేస్తున్నాను. ఈ తీవ్రమైన, దుర్భిక్షమైన పరిస్థితులలో అనంతపురం జిల్లా మీద ప్రత్యేకమైన అభిమానంతో మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు గత సంవత్సరంలో రు. 383 కోట్లతో ప్రత్యేకమైన ప్యాకేజీని ప్రారంభించారని చెప్పి మీకు సభాముఖంగా ప్రకటిస్తున్నాను.

సా.6.00

ఇంతకు ముందు గౌరవ సభ్యులు ఆరోపణ చేశారు. ఈ 383 కోట్ల రూ.ల్లో దాదాపు 240 కోట్ల రూ.లకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్స్ ఉన్నాయి. 140 కోట్ల రూ.లు రిలీజ్ చేశారు. ఈసారి జరిగే డిడిఆర్‌సి మీటింగ్‌లో కాని, ఇంకా ఎప్పుడైనా కాని ఆ సమాచారం తీసుకోవలసిందిగా గౌ.సభ్యులకు సూచిస్తున్నాను. ప్రపంచంలో అన్నిటి కంటే సులభమైనది విమర్శ చేయడమేనని సభాముఖంగా చెపుతున్నాను. ఈ 383 కోట్ల రూ.లు ప్యాకేజిని అనంతపురం జిల్లాకు ప్రకటించినందుకు అనంతపురం జిల్లా వాసులు ఎన్ని జన్మలెత్తితే ముఖ్యమంత్రిగారి రుణం తీరుతుందో ఆలోచించవలసిందిగా సభా ముఖంగా తెలియచేసుకొంటున్నాను. అన్నిటి కంటే ఈ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాత్రమే పేద ప్రజల మీద హఠాత్తుగా ప్రేమ పుట్టుకొస్తుంది. కల్లబొల్లి కబుర్లు చెపుతారు, కపట ప్రేమ నటిస్తారు. వీరు 1989 సంవత్సరంలో అధికారంలోకి రాకముందు రాయలసీమ పోరాట సమితి అని ఒక దానిని ఏర్పాటు చేసి, ప్రచార యాత్రలు, పాదయాత్రలు చేస్తూ, రాయలసీమకు సాగునీరు, తాగునీరు తెస్తాం, రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం, కరవు బారిన పడకుండా చూస్తామని చెప్పి నాయకులు ఆ రోజున వాగ్దానాలు చేశారు. అయితే, వీళ్లు అధికారంలోకి వచ్చిన తరువాత వాళ్ల స్వార్థం చూసుకున్నారు తప్ప, ఒక్క చుక్క మంచినీరు కాని, తాగునీరు కాని, సాగునీరు కాని తెచ్చిన పాపాన పోలేదు అని చెప్పి ఈ సభా ముఖంగా తెలియచేసుకొంటున్నాను.

అంతే కాకుండా చేసిన పనులను కూడ గుర్తుంచుకోవాలి. అనంతపురం జిల్లాకు ఈ గౌరవ ముఖ్యమంత్రిగారు చేసినంతగా గతంలో ఏ ముఖ్యమంత్రులు కాని, రాష్ట్ర ప్రభుత్వాలు కాని చేయలేదని సభా ముఖంగా మనవి చేసుకొంటున్నాను. గతంలో ఎన్నో కరవులు వచ్చాయి. గంజి కరవు వచ్చింది, పెద్ద కరవు వచ్చింది, డొక్కల కరవు వచ్చింది, మనిషిని మనిషిని చంపుకునే కరవు వచ్చినప్పటికీ, గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు ఒక్క పైస గాని, ఒక్క బొట్టు నీరు కాని, కనీసం తూటుబొట్టు పంట నష్టపరిహారం అయినా ఇచ్చిన పాపాన పోలేదు. కాని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కొనసాగుతున్న ఈ ప్రభుత్వం ఒక సంవత్సరం 42 కోట్ల రూ.ల పంట నష్టపరిహారం, మరో సంవత్సరంలో 52 కోట్ల రూ.లు, ఆ తరువాత 63.5 కోట్ల రూ.లు దాదాపు 160 కోట్ల రూ.లను పేద

రైతుల మీద అభిమానంతో, ఆప్యాయతతో పంట నష్టపరిహారం ఇచ్చిన ఘనత యావత్ భారతదేశంలో ఈ ప్రభుత్వానికే దక్కిందని ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను.

రెండవది, వేరుశనగ కాయల విత్తనాల పంపిణీ. గతంలో ఏ ప్రభుత్వం కూడ పది వేల క్వింటాళ్లకు మించి వేరుశనగ విత్తనాలు సరఫరా చేయలేదు. అనంతపురం జిల్లాకు ఒక పర్యాయం ఒక లక్షా, పదిహేను వేల క్వింటాళ్లు, రెండవ పర్యాయం ఒక లక్షా, 75 వేల క్వింటాళ్లు, మూడవ పర్యాయం రెండు లక్షల 50 వేల క్వింటాళ్లు, గత సంవత్సరం, ఈ సంవత్సరం కలిపి 2 లక్షల 90 వేల క్వింటాళ్లు అంటే దాదాపు 8 లక్షల 30 వేల క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను సరఫరా చేసిన కీర్తి, ఘనత, ప్రతిష్ట ఒక్క తెలుగుదేశం పార్టీకే దక్కిందని , పేద రైతులను ఆదుకున్న చరిత్ర ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉందని తమరి ద్వారా గౌరవ సభకు మనవి చేస్తున్నాను. అంతేకాకుండా గత సంవత్సరం 30 కోట్ల రూ.ల సబ్సిడీని ఈ ప్రభుత్వం భరించింది. ఒకటి, ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది, అంకితభావంతో ఉంది. అనంతపురం జిల్లాను ఆదుకోవాలనే ఆలోచన, తపన, ఉద్దేశ్యం ఈ ప్రభుత్వానికి ఉందని ఈ సభా ముఖంగా తెలియచేసుకొంటున్నాను. (హిందీ ) అనే సూత్రాన్ని ముమ్మూర్తులా పాటిస్తున్నాం . అనంతపురం జిల్లాలో దాదాపు 740 వాటర్‌షెడ్లను ఈ ప్రభుత్వం ఇచ్చి ఆదుకొన్నది. వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్‌ను నిర్మిస్తున్నది. అదే విధంగా నీరు మీరు కార్యక్రమం కింద దాదాపు 750 ట్యాంకులకు మరమ్మతులు చేయడమే కాకుండా, 450 సప్లయ్ ఛానల్స్ ఇవ్వడమే కాకుండా, 2. 9 టిఎంసిల నీటిని తీసుకొని రావడం జరిగింది. వర్షాలు పడలేదు కాని, వచ్చి ఉంటే అనంతపురం జిల్లా కళకళలాడేదని చెప్పి ఈ సందర్భంగా సభకు మనవి చేసుకొంటున్నాను. ఈ ప్రభుత్వం పేద కూలీలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో అనంతపురం జిల్లాలో ఏడు లక్షల మంది వ్యవసాయ కూలీలకు పనులు కల్పిస్తూ, వారు వలస పోకుండా నివారించాలనే ఉద్దేశ్యంతో 6346 పనులు చేపట్టి, 35,449 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఇవ్వడమే కాకుండా, రూ. 14.57 కోట్లు వెచ్చించి, అనేకమంది వలస పోకుండా నివారించిన ఘనత ఈ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికే దక్కిందని మీకు గుర్తు చేస్తున్నాను.

దురదృష్టం ఏమిటంటే, అనంతపురం జిల్లాలో భూగర్భ జలాలు అడుగు భాగంలో ఉన్నాయి. ఫ్లోరైడ్ కంటెట్ చాల ఎక్కువగా ఉంది. ఫ్లోరోసిస్‌తో బాధ పడుతున్నందున అనేక తాగునీటి ప్రాజెక్టులను ఎంఎన్‌పి, డిడిపి, నాబార్డుల కింద చేపట్టడం జరిగింది. దాదాపు 100 కోట్ల రూ.లు పైగా ఈ ప్రభుత్వం విడుదల చేయడమే కాకుండా, ఒక్క కరవు నిధుల కిందే దాదాపు 18 కోట్ల రూ.లు విడుదల చేస్తే, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ప్రజలు తాగునీటికి చాల ఇబ్బంది పడుతున్నారని చెప్పడం చాల హాస్యాస్పదంగా ఉంది. ఆ గౌరవ సభ్యులకు తెలుసో లేదో కాని, ముఖ్యమంత్రిగారు రెండు, మూడు రోజుల కిందట ఒక ప్రాజెక్టును అనౌన్స్ చేశారు. ఆ ప్రాజెక్టు వల్ల మడకశిర, హిందూపూర్, గోరంట్ల, పెనుగొండ నియోజకవర్గాలకు లాభం చేకూరుతుంది. దీని కొరకు 221 కోట్ల రూ.లతో ప్రతిపాదనలు పంపించడం జరిగింది. దీని గురించి గౌరవ సభ్యులు అడగకపోయినా, ఈ ప్రభుత్వం ఇస్తున్న సంగతి ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను. అదే విధంగా పశుగ్రాసం కొరత గురించి మాట్లాడుతున్నారు. పశుగ్రాసం కొరకు అనంతపురం జిల్లా చరిత్రలో ఎప్పుడూ 6 కోట్ల రూ.లు కంటే ఎక్కువగా కేటాయించబడలేదు. కాని ఈనాడు ఆరు కోట్ల రూపాయల కంటే ఎక్కువగా కేటాయించడం జరిగింది. రికార్డులున్నాయి. ఒక లక్ష పశువులకు దాదాపు ఏడు కేంద్రాల్లో ఉచిత గడ్డి సరఫరా చేయడానికి ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నం చేస్తున్నది. ఇక ముందు కూడ పశుగ్రాసం కొరత లేకుండా చేస్తుంది.

అంతేకాకుండా ప్రభుత్వానికి ఒక చిన్న సజేషన్‌ను కూడ ఈ సందర్భంగా మనవి చేసుకొంటున్నాను. రైతులు ఎక్కడికక్కడే గడ్డి పెంచుకొనే ఏర్పాటు చేసుకొని, వారి దగ్గరే కొనుగోలు చేస్తే, అది ఉపయోగకరంగా ఉంటుంది. దానిని గుర్తుంచుకోవాలని ఈ సభాముఖంగా మనవి చేసుకొంటున్నాను.

అనంతపురం జిల్లాలో చాల మంది కూలీలు వలస పోతున్నారు. కాబట్టి వారికి కరవు పనులు కల్పించి, వలసలు నివారించాలని కోరుతున్నాను.

కరవు బారిన పడిన అనంతపురం జిల్లాలో విద్యార్థులు చాల ఇబ్బందిపడుతున్నారు. కరవు వల్ల చదువుల్ని అర్థాంతరంగా నిలిపివేసుకొంటున్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులు చాల ఇబ్బంది పడుతున్నారు. ఫీజులు కట్టలేని పరిస్థితిలో విద్యార్థులున్నారు. కాబట్టి ఫీజులను రద్దు చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుకుంటున్నాను.

90 శాతం వరకు సీడ్ సబ్సిడీని ఇచ్చి, సీడ్స్ సప్లయ్ చేస్తే ఈ రబీ పంటకు ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డ్రిప్ ఇరిగేషన్ కింద ఆంధ్ర రాష్ట్రంలో ఏ జిల్లాలో ఇవ్వని విధంగా అనంతపురం జిల్లాలో 66 శాతం సబ్సిడీ ఇచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ అనంతపురం జిల్లా మీద అభిమానంతో దానిని 90 శాతం వరకు చేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని మనవి చేసుకొంటున్నాను.

కరవు వల్ల రైతులు చాల ఇబ్బంది పడుతున్నారు. బ్యాంకుల అప్పులు కట్టలేకపోతున్నారు. కాబట్టి రీ-షెడ్యూల్ విషయంలో కాని, విరివిగా అప్పులు ఇచ్చే విషయంలో కాని అనంతపురం జిల్లా రైతులకు ఇతోధిక సహాయం చేయవలసిన అవసరం ఉందని ఈ సభాముఖంగా మనవి చేసుకొంటున్నాను.

అధ్యక్షా, ఇందాక గౌరవ సభ్యులు కరెంట్ గురించి మాట్లాడారు. తమరి ద్వారా మనవి చేసేదేమిటంటే, మా కదిరి దగ్గర కదిరి ఈస్ట్ అండ్ వెస్ట్ రెస్కో ఉంది. దీనిని ట్రాన్స్‌కోలో కలపాలని ప్రయత్నం చేస్తున్నారు. దయచేసి ముఖ్యమంత్రిగారు వెంటనే ఈ విషయంలో చొరవ తీసుకొని ట్రాన్స్‌కోలో విలీనం చేసి, ఎక్కువ ట్రాన్స్‌ఫార్మర్లు ఇస్తే, కరవు పీడిత ప్రాంతమైన అనంతపురం జిల్లాను ఆదుకొన్నట్లవుతుంది. అదే విధంగా అందులోని ఎంప్లాయిస్‌ను కూడ ట్రాన్స్‌కోలో తీసుకొంటే బాగుంటుదని మనవి చేస్తున్నాను.

అదే విధంగా *త్రావతి బ్యాలన్సింగ్ రిజర్వాయర్ విషయానికి వస్తే, భగవాన్ సత్యసాయిబాబాగారు 260 కోట్ల రూ.లతో దాదాపు 750 గ్రామాలకు తాగునీటిని ఇచ్చారు. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడ కదిరి, నల్లమడ నియోజకవర్గాల మీద ప్రేమతో నాబార్డు కింద, డిడిపి కింద 60 కోట్ల రూ.లతో తాగునీటి ప్రాజెక్టులు చేపట్టారు. వీటన్నింటికి మూలం త్రావతి బ్యాలన్సింగ్ రిజర్వాయర్. దీని నుండి దాదాపు 1100 గ్రామలకు తాగునీరు లభిస్తుంది. కాబట్టి ఎం .పి.ఆర్ . డ్యామ్‌లో కాని , పిఎబిఆర్‌లో కాని తాగునీటిని కేటాయించి,* ఈ గ్రామాలకు తాగునీటిని సరఫరా చేయవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, ఆర్టిఫిషియల్ రేయిన్స్ గురించి మాట్లాడుతున్నారు. దీని గురించి ప్రప్రథమంగా ఎప్పుడూ లేని విధంగా ఏడు కోట్ల రూపాయాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. వెదర్ మాడిఫికేషన్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీతో, అగ్ని ఏవియేషన్ కంపెనీ ద్వారా ఈ సెప్టెంబరు 14వ తేది నుండి మూడు సంవత్సరాల పాటు క్లౌడ్ సీడింగ్ చేయడానికి ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇందాక గౌ.సభ్యులు రాడార్ ఏర్పాటు గురించి చెప్పారు. కర్ణాటక ప్రభుత్వం స్వంతంగా రాడార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోలేదు. ఆ కంపెనీ వాళ్లే ఏర్పాటు చేసుకొన్నారు. పుట్టపర్తిలో రాత్రి సమయాల్లో విమానాలు దిగడం కష్టం కాబట్టి, రాడార్ వ్యవస్థకు ఇబ్బందికరంగా ఉంటుంది కాబట్టి, బెంగళూరు నుండే విమానాలు రావలసి వస్తుంది. ఈ ప్రభుత్వం ఆర్టిఫిషియల్ రేయిన్స్ విషయంలో చిత్తశుద్ధితో *ఉంది. దీని ప్యారామీటర్స్ గురిం* చి కూడా మీకు చెప్పాలి. 1000 మీటర్ల మేఘాలు ఉండాలి.

అంటే మూడు వేల అడుగుల మేఘాలు ఉండాలి. నాకు అనిపిస్తున్నది, ఈ కాంగ్రెస్ పార్టీ వాళ్ల నిరాహార దీక్ష చేయడం వల్లనే ఆ మేఘాలు కూడ దూరంగా పారిపోతున్నాయనే డౌట్ కల్గుతున్నది.. వారు కనుక ఆ పని చేయకపోతే, ఈపేళ డెఫినిట్‌గా వర్షాలు వచ్చి ఉండేవి.

కాంగ్రెస్ పార్టీ వారు ఇక్కడ ఒక డిఫెరెంట్ స్టాండ్ తీసుకొంటున్నారు. జిల్లాలో ఒకటి తీసుకొంటున్నారు. అనంతపురం జిల్లా డిసిసి ప్రెసిడెంట్ ఏమో క్రింది వరకు వాటర్ పోవాలంటారు . ఇంకొక ఆయానేమో ఎట్లాగూ మీరు ఇవ్వలేరు, ఎం.పి.ఆర్. డ్యామ్‌లో తాగునీటిని పెట్టండి, రబీకి ఉపయోగపడుతుందని వారు మరో డిఫెరెంట్ స్టాండ్ తీసుకొంటున్నారు. (కం ) సా.6.10

అన్నిటికంటే విచారించవలసిన విషయం ఏమిటంటే, ధర్నాలు చేయడం అనేది మా అనంతపురం కాంగ్రెసు నాయకులకు అలవాటైంది. గతంలో వీరికి ఆ అలవాటు లేదు. మిత్ర పక్షాల వారు కొందరు కలిసేక వాళ్ల సహకారంతో చేస్తున్నారివి. లేనిపోని వాటికి ధర్నాలు చేస్తున్నారని గుర్తుంచుకోవాలి. కాంగ్రెసు పార్టీ వారి ఈ ద్వంద్వ వైఖరిని నేను ఖండిస్తున్నాను. భయంకరమైన కరువును రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం చాలా దురదృష్టకరం. విచారంకరం. ఒకవైపు పాదయాత్రలు చేస్తూ ప్రజలను రెచ్చగొడతారు, అయ్యా, మీరు ఇబ్బంది పడుతున్నారు, ప్రభుత్వం మీకు ఏం సహాయం చేస్తోందని ఒక పక్క రెచ్చగొడతారు. రెండవ వైపు కేంద్ర ప్రభుత్వంలో మినిస్టర్లను కలిసి, లేఖలు రాసి ఏ విధంగా మీరు ఆంధ్రప్రదేశ్‌కు ఇస్తారు అని అంటారు. బియ్యం ఇస్తే తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను చేస్తే, ఎక్కడ తాము గల్లంతు అవుతామోనని, బియ్యం రాకుండా చేస్తున్నారు. ఈ ద్వంద్వ వైఖరిని ఖండిస్తున్నాము. ఇది కరెక్టు పద్ధతి కాదు. 48 లక్షల 72 వేల మెట్రిక్ టన్నుల బియ్యం ఈ రాష్ట్రానికి తెచ్చి, పేద ప్రజల జీవితాలలో వెలుగును నింపినందుకు గౌ.ముఖ్యమంత్రి గారిని అభినందించకపోగా వీళ్లు విమర్శిస్తున్నారు. అసెంబ్లీ లాబీల్లో చూస్తాము. మా కొలీగ్ కాంగ్రెస్ సభ్యులు చెబుతూ ఉంటారు. మీ ముఖ్యమంత్రి లాగా కష్టపడినట్లు, రాత్రింబగళ్లు కరువు వచ్చిన ఈ 14 రాష్ట్రాలలో ఎవరూ కష్టపడలేరని, కరువును ఈ విధంగా ఎదుర్కోలేదని అంటూ, ప్రతిపక్షాలుగా విమర్శించక తప్పడం లేదని, టీ తాగుతూ చెబుతారు. వాళ్లకు చిత్తశుద్ధి ఉంటే వాళ్లను గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పమనండి. ఏ రాష్ట్ర ప్రభుత్వమూ కూడా ఇంత సమర్థవంతంగా కరువును ఎదుర్కొన్న సంఘటన ఈ శతాబ్దంలోనూ, చరిత్రలోనూ లేదు.

అనంతపురం జిల్లాలో 61 మండలాలను కరువు మండలాలుగా గుర్తించారు. మరో 2 మండలాలను కరువు మండలాలుగా గుర్తించాలని కోరుతున్నాను. ఇం దుకు ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు. చరిత్రలో ఎన్నడైనా విన్నారా, కనీసం ఊహించారా? ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ఎక్కడో కరువు వచ్చిన చోటుకి, ప్రకృతి వైపరీత్యం వచ్చిన చోటుకి కొన్ని గంటల్లో వెళ్లి, అక్కడి వారికి ధైర్యాన్ని, స్థైర్యాన్ని ఇచ్చిన ఘనత ఎక్కడైనా చూశారా అని ఈ సభాముఖంగా మనవి చేస్తున్నాను.

ఇంతకు ముందు ఆత్మహత్యల గురించి చెప్పారు. ప్రపం చంలో అత్యంత సులభమైనది విమర్శించడం, ఉచిత సలహాలివ్వడం. అది కాంగ్రెసు పార్టీ వారికి బాగా తెలుసు. డెక్కన్ హెరాల్డ్ తేది 4-9-2003లో వచ్చింది చదువుతాను. "Rs.856 crores package fails to reassure Karnataka farmers. 75 suicides in August. Mandya hit hardest." దీనిలో ఉంది. కర్ణాటకలో కాంగ్రెసు పార్టీకి చెందిన ముఖ్యమంత్రి గారి నియోజకవర్గంలో మాండ్యా తాలూకాలో 15 రోజులలో 12 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆగస్టులో 75 జరిగాయి. 2 సంవత్సరాలలో 250 ఆత్మహత్యలు జరిగాయి. ఆ పేపరు నా వద్ద ఉంది. వీళ్లు ఆత్మహత్యల గురించి మాట్లాడుతున్నారు. ఎక్కడా జరగనట్లు, ఇక్కడే జరిగినట్లు మాట్లాడుతున్నారు. వాళ్లు బాగా చేసినట్లు మాట్లాడతారు. ఎవరూ దీనిని సమర్థించరు. ఇది ప్రకృతి వైపరీత్యం. దీనికి బాధపడాలి.

అలాగే చాలా సార్లు నేను శాసనసభలో చెప్పాను '' ఆత్మహత్య '' అనే పదాన్ని నిషేధించాలని , గౌరవ సభ్యులు ఆ పదాన్ని వాడకూడదని చెప్పాను. వారిలో ధైర్యాన్ని, స్థైర్యాన్ని నింపాలి గాని, పిరికితనాన్ని పురిగొల్పే విధంగా ఉండకూడదని, దయచేసి ఆ పదాన్ని తీసివేయాలని తమర్ని కోరుతున్నాను.

కర్ణాటకలో వాళ్ల ప్రభుత్వం ఉంది. చిత్రావతి మీద, సోమావతి మీద, పాపాఘ్ని మీద, వందమానేరు మీద, జైమంగళ, కృష్ణా, పెన్నాల మీద 14 అక్రమ కట్టడాలు కట్టేరు. వీళ్లకు కర్ణాటకలో ఒక స్టాండు, ఇక్కడొక స్టాండు. నిజంగా వీళ్లకు అంకితభావం ఉంటే, చిత్తశుద్ధి ఉంటే ఇక్కడ కాదు ధర్నాలు చేయాల్సింది, ఆ ప్రాజెక్టుల వద్ద చేయాలి, లేకపోతే కర్ణాటక సెక్రటేరియట్ వద్ద చేయాలి. అక్కడ పరిపాలిస్తున్నది వీరు. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న విషయం గమనించాలి. వాళ్లకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా అంకితభావం ఉన్నా పేద ప్రజల పట్ల ప్రేమ ఉంటే ఆ అక్రమ కట్టడాలు ఆపడానికి ఈ ప్రభుత్వానికి సహకరించాలి.

ఇక పేర్లల్ కెనాల్. అనంతపురం జిల్లాలో ఒక ఆనవాయితీ ఉంది. కాంగ్రెసు వారికి 3 పదాలు బాగా వచ్చును. పిఎబిఆర్ ఏమైంది? హంద్రీ నీవా ఏమైంది? పేర్లల్ కెనాలేమైంది? ముఖ్యమంత్రి పేర్లల్ కెనాల్‌కు సిద్ధంగా ఉన్నారు. ఆ రోజున మేము అధికారంలో ఉన్నప్పటికీ సోనియా గాంధీ గారు వచ్చినపుడు కలిశాము. ''తల్లీ, కర్ణాటకకు పర్మిషను ఇవ్వండి, పల్నాడుకు ఉపయోగపడుతుంది, అనంతపురం జిల్లాకు ఉపయోగపడుతుంది '' అని కోరితే ''I will look into the matter" అన్నారు. దాదాపు ఒకటిన్నర సంవత్సరాలైంది. ఏం చేస్తోందో మరి. మొసలి కన్నీరు కార్చి వెళ్లారు అనంతపురం మీద. ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎన్ని వేల కోట్లు అయినా సరే పేర్లల్ కెనాల్ మీద ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉంది. ఇక్కడ కాంగ్రెసు పార్టీ ఉంది. మీరు మొసలి కన్నీరు కార్చవద్దు. మీరు కర్ణాటక ప్రభుత్వాన్ని ఒప్పించండి. అంతే తప్ప ప్రజలను తప్పుదారి పట్టించకండి. వక్రమార్గం పట్టించకండి.

డీడీఆర్సీ మీటింగు జరపలేదని అన్నారు. ఆ రోజున హెచ్ఎల్‌సి పెట్రోలింగ్ ఉంది. దానికంటే వాటర్ సరఫరా ముఖ్యం కాబట్టి డీడీఆర్సీ వాయిదా వేశామే తప్ప, ఈ తెలుగుదేశం ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు యావద్భారత దేశంలో ఎవరూ చేయలేదు. ఎక్కడైనా, ఏ మీటింగులోనైనా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉంది.

అదే విధంగా అనంతపురం జిల్లాకు ప్రత్యేకమైన ప్యాకేజీని ప్రకటించినందుకు ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. ఎన్ని జన్మలెత్తినా అనంతపురం జిల్లా ప్రజలు మీ రుణం తీర్చుకోలేరనీ, ఈ ప్యాకేజీని సత్వరం అమలు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పి. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, కరువుపై డిస్కషనులో సమయాన్ని కేటాయించి నందుకు ధన్యవాదాలు. రెండు నిమిషాలు మాత్రమే నా నియోజకవర్గం గురించి చెప్పదలచుకున్నాను. అధ్యక్షా, ఈ సంవత్సరం ఆదిలాబాదు జిల్లాలో నార్మల్ రెయిన్ ఫాల్ కన్నా తక్కువ వర్షపాతం పడిన 6 మండలాల్లో 2 మండలాలు మావే ఉన్నాయి. అవి ఒకటి సిర్పూరు, రెండవది దాహగావున్. ఈ రెండు మండలాల్లో వర్షపాతం తక్కువగా నమోదు అయింది. దీనికి విచారం వ్యక్తం చేయడమే తప్ప నిజానికి మనం ఏమీ చేయలేము. మరి గత సంవత్సరం పరిస్థితితో చూస్తే ఈ సంవత్సరం మా నియోజకవర్గంలో 5 మండలాలలో రైతుల భూములన్నీ బీళ్లు పోయి, ఎటువంటి విత్తనాలూ కూడా వేయలేని పరిస్థితులు ఉన్నాయి. ఈ సంవత్సరం రెండు మండలాలలో రెయిన్ ఫాల్ తక్కువగా ఉండి, సాగునీటి పథకాలు లేక వర్షం మీద ఆధారపడిన రైతులు ఉపాధి కూడా లేకపోతే పక్క ప్రాంతాలకు వలసలు పోయి జీవించాల్సిన పరిస్థితి. మామూలు రోజులలోనే మా ప్రాంతంలో కూలీలు గాని, రైతులు గాని వలసలు పోయే పరిస్థితులు ఉన్నాయి. కరువు వస్తే మొత్తం గ్రామాలు గ్రామాలే వలసలు పోయే విధంగా, మొత్తం ప్రజలంతా

దాదాపు 6 నెలల కాలం బయట గడపటం జరుగుతోంది. కరువు సహాయక చర్యలలో భాగంగా గతంలో ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా కరువు భూములలో అక్కడున్న ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా వారికి పనులు కల్పించి ఆదుకున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇప్పుడు కూడా ఆ రెండు మండలాల్లో భవిష్యత్తులో త్రాగునీరుకు గాని, పశుగ్రాసానికి గాని ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపడుతున్నప్పటికీ ప్రకృతి ద్వారా వచ్చిన ఈ సమస్యలను అధిగమించడానికి అన్నిచర్యలూ తీసుకోవడం జరుగుతున్నది. మా రెండు మండలాల్లో అవసరమైన కరువు శాశ్వత నివారణ పథకాలను గాని, సాగునీటి పథకాలను గాని చేపట్టే ప్రతిపాదనలు ఉన్నాయి. వాటిని కూడా చేపడితే అక్కడున్న పేద ప్రజలను, రైతులను కొంతవరకూ అయినా కరువు నుంచి కాపాడిన వాళ్లమవుతాము.

సా 6 . 20

పెద్ద జగన్నాథపూర్ ప్రాజెక్టు ప్రతిపాదనలో ఉంది . గతంలో ఎర్రవాగుపై పాల్వాయి పురుషోత్తమ రావుగారి ప్రాజెక్టు మా మండలంలో ఇవ్వడం జరిగింది . అది పూర్తయి ప్రారంభదశలో ఉంది . దానికి ముఖ్యమంత్రిగారు టైం ఇచ్చి ప్రారరభించితే ఆ నీటిద్వారా అక్కడ వున్న రైతులు కొంతవరకు పంటలు వేసుకోడానికి అవకాశం ఉంటుందని గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను . రైతులకు ఇస్తున్న బీమాకు సంబంధించి గత సంవత్సరం మా వద్ద 30 మంది రైతులు రు . 4 వేల చొప్పున కడితే, డిసిసిబి అధికారుల నిర్లక్ష్యం వలన ఆ డబ్బు సరైన టైంలో ఇన్స్యూరెన్స్ కంపెనీలకు పంపక ఆ డబ్బులు రాలేదు . దీనిపై ముఖ్యమంత్రిగారికి విన్నపం పంపితే వారు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు . అందుకు ముఖ్యమంత్రిగారికి మా రైతుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారు కోల్పోయిన డబ్బు అందించేలా చ ూడాలని సభద్వారా కోరుతున్నాను . గతంలో చేపట్టిన విధంగా కరవు పనులు ప్రారంభించి అక్కడి కూలీలను ఆదుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ తమ్మినేని సీతారాం : అధ్యక్షా, అప్పుడు నేను లంచ్‌కి వెళ్లాను . అక్కడే వారితో డేట్ ఫిక్స్ చేయడం కోసం మాట్లాడాను . 8 వ తేదీ పెడితే, ఢిల్లీ ప్రోగ్రాం ఉందని పోస్ట్‌పోన్ చేయాలంటే, సభ్యులతో మాట్లాడి 18వ తేది ఫిక్స్ చేశాను . బెంగుళూరు వెళ్లి అక్కడ నుండి అనంతపూర్ వెళ్లాలని టికెట్ కూడా రిజర్వ్ చేసుకున్నాను . ఆ టైంలో కలక్టరు గారి దగ్గర నుండి మాట్లాడి , తుంగభద్ర గురించి మాట్లాడడానికి హైదరాబాద్ నుండి సెక్రటరీ, ప్రాజెక్ట్స్ వస్తున్నారు కాబట్టి ఇది కూడా ముఖ్యమైనదీ, ప్రాముఖ్యం ఇవ్వాలి అన్నప్పుడు, మీరు లేకుండా డిడిఆర్‌సి కండక్ట్ చేయడం సక్రమంగా ఉండదని కలక్టరు గారు అంటే దానిపై పోస్ట్‌పోన్ చేశాము . దానిని కూడా ఒక సమస్యగా పెట్టి మాట్లాడడం సరైనది కాదు . అసెంబ్లీ అయిన తరువాత దసరా ఫెస్టివల్ ఉంది . అది ఐపోయిన వెంటనే చేస్తాము . సమస్య ఉన్నపుడు ప్రభుత్వం ఖచ్చితంగా డీల్ చేస్తుంది . సమస్యలకు భయపడి వెనక్కుపోయే ప్రభుత్వం కాదు . మీరు ఈ జన్మకు మారరు . నాకు వారం పదిరోజుల నుండి మీ వైఖరి చూసుంటే ఒక కథ గుర్తుకు వస్తుంది . ఎన్‌టిఆర్ ప్రజా భవన్‌లో మా క్యాడర్‌ను ట్రి మ్ చేసుకోవడం కోసం రిఫాంస్ మీద హెచ్ ఆర్‌డి క్లాస్ కండక్ట్ చేసుకున్నప్పుడు ఆ రోజు పాత్రికేయ మిత్రులు కొంతమందితో బయటకు వచ్చినపుడు ఒక ప్రెస్‌మ్యాన్ వచ్చి బాగానే చేస్తున్నారు . సబ్జక్టు గానీ, మీడియా గానీ అన్ని పార్టీలు చేస్తే అన్ని రకాలుగా మంచి రౌజింగ్ వస్తుంది అంటే మాకు అభ్యంతరం లేదు అని చిన్న కథ చెప్పాను . వెనుకటికి గౌతముడు వేటకు వెళ్లి ఒక చెట్టు క్రింద విశ్రమించి దాహంతో వెళ్లి చూస్తే ఒక సరస్సు కనిపిస్తుంది . చాలా స్వచ్ఛంగా ఉన్న ఆ సరస్సు ముట్టుకుంటే కూడా డిస్టర్బ్ అయ్యే విధంగా ఉంటే ఆయన ఒక వారగా వెళ్లి దోసిళ్లతో నీరు తీసుకుని వచ్చి చెట్టు క్రింద విశ్రమించారు . అప్పుడు ప్రకృతి మాత సిద్ధార్థుడిని పిలిచి నీకు అన్నీ తెలుసు . నీవు బుద్ధుడవు, జ్ఞానం ఉన్నవాడివి, నీరు ఎందుకు డిస్టర్బ్ చేశావు అంటే, నేను వారగా నీళ్లు తీసుకుని త్రాగాను, నా వలన తప్పయితే క్షమించమని చెప్ప చెట్టు క్రింద విశ్రమించాడు . ఇంతలో ఒక బోయవాడు వొళ్లంతా చమటలు కక్కుతూ వచ్చి స్నానం కోసం సరస్సులో ధభేలున దూకాడు . సరస్సు డిస్టర్బ్ అయింది . అది చూచి సిద్ధార్థుడు

అనుకుంటున్నాడు నేను వారగా పోయి నీళ్ల త్రాగితే మాత అడిగింది . ఆయన ఎంత డిస్ట్రబ్ చేసినా ఉలకదు పలకదు అనుకుంటున్నాడు . బోయవాడు స్నానం చేసి కట్టెల బండి తీసుకుని వెళ్లిన తరువాత ప్రకృతి మాతను అడిగాడు . అప్పుడు ఆమె అందికదా, నీకు చెబితే అర్థం చేసుకుంటావు, వాడికి ఎంత చెప్పినా ఏ జన్మకూ అర్థం కాదు అందుకే వదిలి వేస్తున్నాను అందిట . అట్లాగే మేము ఎవరయినా చెబితే అర్థం చేసుకోగలుగుతాము . ఏ జన్మకు వాళ్ల అర్థం చేసుకోలేరు, వారు మారరు . ఇదే వైఖరితో మీరు వుంటే నేను అన్నానని మీరు బాధపడవద్దు, మీరు అక్కడే వుంటారు . ప్రజలు ఏమనుకుంటున్నారో గమనించండి . ఈసారి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలలో మీరు ప్యాకప్ చేసుకోండి . మీరు నిజంగా ఇప్పటికైనా మారి ప్రజల ముందుకు పశ్చాత్తాపంతో, వాస్తవాలు విశదీకరించే పరిస్థితిలో, పనిచేసే తత్వంతో వస్తే క్షమిస్తారేమో గానీ ఈ విధంగా ఉంటే ఎవరూ క్షమించరు . దయచేసి మీరు కొద్దిగా మారండి, ప్రభుత్వం చేసే మంచి పనులకు కలసి రావాలని తమద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారి మోనో యాక్షన్ సూపర్‌గా ఉంది . అందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నాను . కరువులో, త్రాగడానికి నీరు లేక గ్రామాలలో ఇబ్బంది పడుతుంటే, తన శాఖ నుండి పోయే సారా, బ్రాందీ బ్రహ్మాండంగా దొరుతుందనే కాన్ఫిడెన్స్, బెల్ట్‌షాపులు మూసివేసినా మూడు పూవులు ఆరు కాయలుగా చక్కగా జరుగుతున్నాయి . ఆయన శాఖను చాలా సమర్థవంతంగా చేస్తున్నారు . మంత్రిగారు అన్నారు . నేను 8వ తేదీ మీటింగ్ పెడతానని నాతో చెప్పిన మాట వాస్తవం . ఢిల్లీలో మీటింగ్ ఉంది 11వ తేదీ పెట్టమని చెప్పిన మాట వాస్తవం . 18వ తేదీ పెట్టిన మాట కూడా వాస్తవం . ఇందులో కాంట్రడిక్షన్ ఎక్కడ ఉందంటే ఆ రోజు మంత్రిగారికి వేరే పనులు ఉండడం వలన రాలేకపోయారని టిడిపి ఎంఎల్ఏలు, ఎంపిలు స్టేట్‌మెంట్ ఇచ్చారు . ఆయన కలక్టరు మీద చెబుతున్నారు . కలక్టరు ఈయన మీద చెబుతున్నారు . 15 నెలలుగా మీరు మీటింగ్ ఎందుకు పెట్టలేదు ? చేతకానితనం కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేయకండి . మీరు పరిగెత్తుతున్నారు, మీరు పిరికితనంతో వున్నారు . సమస్యలు ఫేస్ చేయరు . ముఖ్యమంత్రిగారూ, దయచేసి మానీటర్ చేయండి . 15 నెలలుగా అనంతపూర్ లో డిడిఆర్‌సి మీటింగ్ పెట్టకపోతే ఎట్లా ? ఇది చాలా పక్ష పాత ధోరణి కాదా ? మేము ప్రతిపక్షంలో ఉన్నాము . 365 రోజులు శాపనార్థాలు, 24 గంటలు ఎన్నికల పిచ్చి, ఇంతకంటే గొడవ లేదా ? ప్రజలు లేరు, కరువు లేదు, నీళ్ల లేవు, ఏమీ లేదు .

**సా.6.30**

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, గత సంవత్సరం కరువు చాలా తీవ్రంగా రావడం జరిగింది. నేను ఇంతకు మునుపే లెక్కలు చెప్పాను. 32 శాతం వర్షపాతం తక్కువ పడింది. 40 సంవత్సరాలలో ఎప్పుడూ కూడా ఇంత కరువు రాలేదు. టోటల్ ప్రొడక్షన్‌లో 29 శాతం తగ్గిపోయింది. అది కూడా గత 40 సంవత్సరాలలో ఎప్పుడూ జరగలేదు. ఆ విధంగా జరిగినపుడు మనం ఒకసారి ఆలోచిస్తే, 2 సంవత్సరాలలో 48.70 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని తీసుకొచ్చి పనులు చేయించాము కాబట్టి ఈ కరువును తట్టుకోగలిగారు. ఇంత కంటే పెద్ద ఫుడ్ సెక్యూరిటీ ఏమీ లేదని మీకు తెలియజేసుకుంటున్నాను.

కాస్తో, కూస్తో ప్రతి ఇంట్లోనూ బియ్యం వున్నాయి. ఒక బస్తా కాని, రెండు బస్తాలు కాని వారు చేసుకున్న పనినిబట్టి ఆ ఇంట్లో బియ్యం వున్నాయి కాబట్టి ఇంత పెద్ద ఎత్తున కరువును తట్టుకున్నారంటే మనం కేంద్ర ప్రభుత్వాన్ని కూడా మనస్ఫూర్తిగా అభినందించవలసిన అవసరం వుంది. అపోజిషన్‌గా మీరు కూడా చూసారు. దానిని కూడా మీరు ఎన్నో విధాలుగా దెబ్బ తియ్యాలనే ప్రయత్నం చేసారు కాని 48.70 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం తెచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది. ఎక్కడైనా అపోజిషన్ సహకరిస్తే జయప్రదం చేయడం సరే, ఒక విధంగా ఆలోచిస్తే అపోజిషన్ వ్యతిరేకించినా కూడా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయగలిగామని మీకు తెలియజేసుకుంటున్నాను.

అనంతపురం జిల్లాలో చూసినట్లయితే ఒకసారి 1,09,523 మెట్రిక్ టన్నులు, మరొకసారి 1,99,690 మెట్రిక్ టన్నులు మొత్తం 3.05 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని తెచ్చుకుని, అనంతపురం చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా పనులను చేసుకోగలిగాము. దానివల్లనే అంత పెద్ద కరువు వచ్చినా, గత సంవత్సరం తట్టుకోగలిగాము. క్రాప్ ఇన్సూరెన్స్ మీద రు.221 కోట్లను పే చేసాము. ఆ విధంగా కూడా అకౌంట్స్ అన్నీ సెటిల్ చేసాము. ఇంకా సెటిల్ చేయవలసినవి వున్నా, కొంత కోఆర్డినేట్ చేసుకుని ఇవన్నీ సెటిల్ చేసుకున్నాము కాబట్టి రైతాంగానికి కొంత డబ్బులు వచ్చాయి. ఈ సంవత్సరం వ్యవసాయం మీద ఇంకా ఎక్కువ శ్రద్ధ పెట్టాలి, రైతులు దెబ్బ తిన్నారు, ఆ రైతాంగాన్ని ఆదుకోవాలని రు.600 కోట్లతో ఒక ప్యాకేజ్‌ను అనౌన్స్ చేసాము. దాంట్లో ఇప్పటికే 40 లక్షల మంది రైతులకు రు.497 కోట్లు ఆ ప్యాకేజ్‌లో భాగంగా అందింది. ఆ రకంగా ఈ కార్యక్రమం మనం చేసుకున్నాము. ఆ రకంగా ఇంకా కొంతమంది వడ్డీని అక్కడక్కడ ఎడ్జస్ట్ చేసుకోవలసిన అవసరం వుంది. కాబట్టి పెద్ద ఎత్తున ఆ ప్యాకేజ్‌ను మనం ఇంప్లిమెంట్ చేసుకుంటూ ముందుకు పోగలిగాము.

అదే విధంగా ఈ రోజు సుమారు 5,297 మందిని అడిషనల్‌గా ఎం.పి.ఇ.ఒ. లను రాష్ట్రంలో రిక్రూట్ చేసాము. దీనికి అదనంగా రు.22 కోట్లు అవుతోంది. రైతు మిత్ర గ్రూప్స్‌ను 2 లక్షలు ఏర్పాటు చేసాము. ఇప్పటికే వారికి రు.2500 చొప్పున రు.20 కోట్లు ఇచ్చాము. అట్లాగే కొన్ని క్రెడిట్ సమస్యలున్నాయి. వాటిని పరిష్కరించడానికి ట్రైనింగ్ ఇచ్చి, అవసరమైతే పొదుపును ప్రోత్సహించి, ఆ విధంగా మైక్రో క్రెడిట్‌ను కూడా ప్రోత్సహించి ముందుకు పోవాలని పెద్దఎత్తున ఈ కార్యక్రమం చేసాము.

రాష్ట్రంలో విత్తనాల సమస్య వుంది. చరిత్రలో ఎప్పుడూ చేయని విధంగా అనంతపురంలో 2.5 లక్షల క్వింటాళ్ల వేరుసెనగ విత్తనాలను మనం ఇచ్చాము. ఆ విధంగా మనం పెద్దఎత్తున సప్లయ్ చేసాము. అందుకు గాను రు.55 కోట్లను మనం ఖర్చు చేయడం జరిగింది. జింక్ సల్ఫేట్ కాని, జిప్సమ్ కాని, 50 శాతం సబ్సిడీతో ఇద్దామనుకుంటే, కొన్ని చోట్ల రైతులు ఇవ్వలేకపోతున్నారంటే, అటువంటి చోట్ల 95 శాతం సబ్సిడీ ఇవ్వాలని అక్కడ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది.

నేను ఆలోచించింది, వర్షాలు పడినపుడు ఎవరైనా రైతులు విత్తనాలు వేసుకోలేకపోతే, అవసరమైతే లిబరల్‌గా సీడ్ ఇచ్చి, జిప్సమ్ ఇచ్చి, ఉత్పాదకత పెంచి, ఉత్పత్తి పెంచి రైతులను ఆదుకోవాలని అనుకున్నాము. అయితే మళ్లీ 305 మండలాలలో, ముఖ్యంగా అనంతపురంలో కాని, కరీంనగర్‌లో కాని, ఎక్కువ డెఫిషియన్సీ వచ్చింది. మిగతా అన్ని జిల్లాలలో అక్కడక్కడ కొన్ని మండలాలలో వచ్చింది. ఆ విధంగా మళ్లీ ఇబ్బందుల పాలయ్యాము. ఆ విధంగా మూడవ సంవత్సరం కంటిన్యువస్‌గా ఇబ్బందుల పాలయ్యాము. ఇందాక మిత్రులు చెప్పారు. ఇప్పుడు ఖరీఫ్‌లో వున్నాము. దీనిని ఎనలైజ్ చేసుకుంటూనే త్వరగా ఆలోచించి మళ్లీ సమాయత్తం అవుతున్నాము. ఇప్పుడు మనం బెగినింగ్‌లో వున్నాము. ఈ నెల 15, 20 రోజులలో కాని, అక్టోబరు, నవంబరు నెలల్లో కాని సైక్లోన్స్ వస్తే వర్షం వస్తుంది. అటు తరువాత నవంబరు, డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి వరకు చూసుకుంటే నెక్స్ట్ జూన్ లోపల ఈ కార్యక్రమాలను జయప్రదం చేయవలసిన అవసరం వుంది.

అదే మాదిరిగా కరువు నివారణ పథకాలను చేపట్టవలసిన అవసరం వుంది. ఆ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం రు.220 కోట్లను ఇవ్వడం జరిగింది. ఇది ప్రారంభం మాత్రమేనని తెలియజేసుకుంటున్నాను. ఆ విధంగా వర్కవుట్ చేసుకుని, వర్షాలనుబట్టి, ఉండే పరిస్థితులను బట్టి, ఎప్పటికప్పుడు పనులు కల్పించడం కాని, నీరు ఇవ్వడం కాని, పశువులకు గడ్డి ఇవ్వడం కాని చేసి ప్రజలను, రైతాంగాన్ని ఆదుకోవలసిన అవసరం వుంది. ప్రతిపక్షాలు ఇక్కడ పదే పదే మాట్లాడుతున్నాయి, ఇక్కడ ఆత్మహత్యలు జరుగుతున్నాయని. ఈ రోజు దేశంలోనే అలార్మింగ్‌గా ఆత్మహత్యలు కర్నాటకలో జరుగుతున్నాయి. వాటిని మీరు సమర్థిస్తున్నారు. ఎవరైనా వేరే వారు చేస్తే, వారికి కొంతవరకూ తెలియకుండా చేసారని అనుకుంటాను కాని రఘువీరారెడ్డిగారు

ప్రతిరోజూ బెంగుళూరులో వుండి, అక్కడ జరిగే పరిస్థితులను చూసి, జరిగే ఆత్మహత్యలను గురించి వక్రీకరించి మాట్లాడడం మంచిది కాదని నేను తెలియజేసుకుంటున్నాను.

నేను ఏదో విమర్శిస్తున్నానని కాదు, వాస్తవాలను వాస్తవాలుగా దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుంది. ఈ రోజు ఏ పేపర్‌లో చూసినా కర్నాటక ఆత్మహత్యల గురించే వుంది. నేషనల్ మ్యాగజైన్స్ – హిందూలో కాని, ఫ్రంట్ లైన్‌లో కాని, ది వీక్ లో కాని – ఏది చూసినా అవే ఆర్టికల్స్ వున్నాయి. నేను చెప్పింది ఎవరు చెప్పిన దాని గురించో కాదు. మీరు అవన్నీ అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. మేము అపోజిషన్‌లో వున్నాము కాబట్టి ప్రతి ఒక్క దానినీ రాజకీయం కోసమే చేయాలనేది మంచిది కాదని మీకు తెలియజేసుకుంటున్నాను.

మీరు కావాలని వత్తిడి తేవడం మంచిది కాదు. ప్రతిపక్ష పార్టీలు ఆ కుటుంబాలను ఎట్లా ఆదుకోవాలనేది చూడాలి. ఈ రోజు మీరే చెప్పారు, డ్రివెన్ టు డిస్పైర్షన్ అని హిందూలో ఆర్టికల్ చూస్తే, టోటల్‌గా 228 మంది చనిపోయారని జిల్లాల వారీగా, వరుసగా మొత్తం పేర్లు కూడా వ్రాసారు. నిన్న సోనియా గాంధీగారు వచ్చి వెళ్లారు. '' కర్నాటకలో సోనియా ఆకస్మిక తనిఖీ '' అని పేపర్లలో వచ్చింది. నేను దాని గురించి మాట్లాడడం లేదు. ఒక్కొక్కసారి ప్రకృతి కన్నెర్ర చేసినపుడు, మనల్ని చల్లగా చూడనపుడు కొన్ని ఇబ్బందులు వస్తాయి. అటువంటివి వచ్చినపుడు మనం సమిష్టిగా ఆలోచించుకుని, ఎవరైతే బాధలలో వున్నారో, వారిని ఏ విధంగా ఆదుకోవాలనేది ఆలోచించాలి కాని దీనిని కావాలని రాజకీయం చేయడం కరెక్ట్ కాదని మీకు నేను తెలియజేసుకుంటున్నాను.

అనంతపురం జిల్లాను చూస్తే ఒక్కొక్కసారి చాలా బాధేస్తుంది. ఈ రోజు రఘువీరారెడ్డి గారు, రఘునాధ రెడ్డిగారూ చెప్పారు. జిల్లాలో సమస్యలు ఎక్కువైనపుడు కావాలని రాజకీయంగా కూడా ఉపయోగించుకుంటారు. అదే అనంతపురంలో జరుగుతోంది. అనంతపురంలో కొంతమందిని తీసుకురావడం ధర్నాలు చేయడం జరుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడైనా ఎక్కువగా ధర్నాలు జరుగుతున్నాయంటే అవి అనంతపురంలోనే జరుగుతున్నాయిని మీకు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి ః అక్కడ సమస్యలు అట్లా వున్నాయి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః సమస్యలు కాదు, కావాలని మీరు అక్కడి బలహీన తలను ఉపయోగించుకోవడం జరుగుతోంది. నేను ఒక్కటే చెబుతున్నాను. ఈ గవర్నమెంట్ వచ్చిన తరువాత కరువు వచ్చినపుడు కాని, సీడ్ ఇచ్చినపుడు కాని, వారికి ఇన్‌పుట్ సబ్సిడీలు ఇచ్చినపుడు కాని, పెద్దఎత్తున రాష్ట్రంలో ఏ జిల్లాకైనా ఇచ్చామంటే, మొట్టమొదట అనంతపురం జిల్లాయేనని నేను తెలియజేసుకుంటున్నాను.
సా.6.40

నేను అది ఆలోచిస్తున్నాను. ఆ జిల్లాలో సమస్యలు ఉన్నాయి. హెలికాప్టర్‌లో వెళుతూ ఆ జిల్లాను చూస్తే, ఒక చెట్టు కూడా కనబడదు. జనమూ కనబడరు. వర్షం పడినా ఒక్క చుక్క నీరు ఇచ్చే పరిస్థితి లేదు. ఒకప్పుడు మనం మాట్లాడేవారము. అనంతపురం, మహబూబ్‌నగర్ రెండు జిల్లాల గురించి ప్రత్యేకంగా చెప్పేవారము. ఈ రెండు జిల్లాల్లోనూ ప్రత్యేకంగా ఇబ్బందులున్నాయని అనుకున్నాము. కానీ ఈనాడు మహబూబ్‌నగర్ చూస్తే, చెట్లు, నీరు, వ్యవసాయం అంతా కూడా చాలా వరకూ మెరుగయింది. ఈనాడు అనంతపురం చూసినట్లయితే, బాగా దెబ్బతింది. మనందరం ఆ విషయం ఆలోచించుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది. నేను ఈ మధ్యనే ఇస్రాయిల్ వెళ్లినప్పుడు అక్కడ అడిగాను. అక్కడ ఒక యూనివర్సిటిలో డెజర్టిఫికేషన్ ఏ విధంగా ప్రివెంట్ చేయాలో అనేది రీసర్చ్ చేస్తున్నారంటే నేను ఆ లిట్రేచర్ కూడా

తెప్పించుకున్నాను. అదే విధంగా డ్రిప్ ఇరిగేషన్ కోసం అనంతపురంలో ఒక జైంట్ డ్రిప్ ఇరిగేషన్ వస్తే, అక్కడ ట్రైనింగ్ ఇన్స్టిట్యూటే కాకుండా అక్కడ ఎక్కువ కాన్సన్ట్రేట్ చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నాము. ఒక విధంగా ఆలోచిస్తే, ఈ సంవత్సరం వర్షపాతం అనంతపురంలో చాలా తక్కువగా ఉంది. అందులో కూడా 53 శాతం డెఫిసిట్ వచ్చిందంటే ఇది ఎంత భయంకర పరిస్థితో ఒక్కసారి ఆలోచించాలి. ఇది ఆలోచించుకునే వారు చెప్పారు.

ఆర్టిఫిషియల్ రెయిన్స్కి, సీడ్ క్లౌడింగ్ మీద కాన్సన్ట్రేట్ చేశాము. నాకు సమాచారం వస్తూనే, ఒక్క నిమిషం కూడా ఆలస్యం చేయలేదు. ఆ రోజు ఒక్కటే చెప్పాను. ఈ సీజన్ అయిపోడానికి నాకు ఇష్టం లేదు. అవసరమయితే కర్ణాటకలో ఎక్స్పరిమెంట్ చేసిన పార్టీని ఇక్కడ పెడదాము, ఎంత రేట్ పెట్టారో వారితో మాట్లాడదాము. ఈ సంవత్సరం నేరుగా అమలుచేద్దామని, ఆ పార్టీని ఫైనలైజ్ చేశాము. సమయాభావం అవుతుందని నేను టెండర్ కూడా పిలువలేదు. రు.7 కోట్లు అవుతుందంటే, ఎంతయినా ఫరవాలేదు, ఆ విధంగానే ఇద్దామని, కనీసం దానివల్ల అయినా ఫలితాలు వస్తే రాబోయే రోజులలో ఇంకా బాగా జరుగుతుందని అక్కడే రాడార్ స్టేషన్ ఉంటే, కర్ణాటకలోఎస్టాబ్లిష్ చేసిన రాడార్ స్టేషన్ని ఉపయోగించుకొని ఈ రోజు ఆర్టిఫిషియల్ సీడ్ క్లౌడింగ్ కోసం ముందుకు పోయాము. ప్రభుత్వం ఒక్కటే గుర్తు పెట్టుకోవాలి. ఎక్కడయినా మంచి జరుగుతుందంటే, 100 శాతం దానిని ఇంప్లిమెంట్ చేసి, ఆ విధంగా అయినా అక్కడుండే ప్రజలను ఆదుకోవాలనే దృఢ సంకల్పంతో ముందుకు పోతున్నామని తెలియచేస్తున్నాను. మనం ఒక ప్యాకేజ్ని అనౌన్స్ చేశాము. కొన్ని పనులు అయ్యాయి. హార్టీ కల్చర్ చూసినట్లయితే, వర్షాలు లేనందువల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయి. చెట్లు పెట్టాలంటే నీరు లేని పరిస్థితి వస్తోంది. అవన్నీ కూడా ఎనలైజ్ చేసుకుంటున్నాము. ఎప్పటికప్పుడు రెవ్యూ చేసుకుంటున్నాము. నేను ఒక్కటే హామీ ఇస్తున్నాను. ఈనాడు మనం రాష్ట్రంలోఅనంతపురం జిల్లాపైన ఎక్కువ కాన్సన్ట్రేట్ చేయవలసిన అవసరం ఉంది. ఆ పరిస్థితి చూస్తే, రాను రానూ ఇంక డ్రిప్అనేది అయిపోతే చాలా సమస్యలు వస్తాయి.

తమ ద్వారా అందరిని కోరేదేమంటే, ఇక్కడ రాజకీయాలకు తావు లేకుండా పని చేయాలి. రాజకీయాలకు అతీతంగా ఆలోచించి కాపాడుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉందని తెలియచేసుకుంటున్నాను. ఈనాడు ఫీజులన్నీ ఇంటర్మీడియట్ వరకూ చేశాము. పవర్ గురించి చెప్పారు. వేరే రాష్ట్రాలకన్నా మెరుగైన కరెంటు ఇవ్వగలుగుతున్నాము. అయితే ఈనాడు అనంతపురంలో ఇంకా ఎక్కువ ట్రాన్స్ఫార్మర్స్, పవర్ కావాలని అంటున్నారు. ఇప్పుడే చాలా తక్కువ వర్షపాతం పడుతుంటే భూగర్భ జలాలు మొత్తం ఇంకిపోయే పరిస్థితి వస్తోంటే, ఇంకా ఎక్కడయినా నీరు ఉంటే, అది కూడా తీసివేస్తుంటే, రేపు ఆ జిల్లా ఏమవుతుందో ఆలోచించుకోవాలి.

రెండవ విషయం ఆలోచిస్తే, మొన్న నీరు వచ్చిందని కొత్తగా వారు అక్కడ వరి పంట వేశారు. అది కూడా మిగల కుండా ఈ రోజు అక్కడ అలా చేశారు. అక్కడంతా త్రాగునీరు ఇస్తున్నాము. వారిలోనే ఒక ఐక్యమత్యం వచ్చి వారిని మెప్పించి అవసరమయితే మెట్ట పైర్లకి వెళ్లే అలవాటు నేర్చుకోవలసిన అవసరం ఉంది. అనంతపురం జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ ప్యాడీ మొదలగు పంటలకు పోయే అవకాశం లేదు. ఒకవేళ పోతే మాత్రం మనం ఏమీ చేయలేము. పోతే మాత్రం ఆత్మహత్య అవుతుందితప్ప మరొకటి కాదు. నేను ఇది వరకే స్పష్టంగా చెప్పాను. రాష్ట్రంలో ఈ కరువు కాలంలో ఎక్కడా పంటలు ఎండిపోకుండా నూటికి నూరు శాతం కాపాడమని, ఆ విధంగా కొన్ని కొన్ని ప్రాంతాల్లో ఒకటి, రెండు గంటలు ఎక్కువయినా సరే అక్కడ కరెంటు ఇవ్వమని ఆ విధంగా పూర్తిగా కాపాడుతున్నాము. నేను ఒకటే హామీ ఇస్తున్నాను. ఎక్కడా కూడా పంటలు ఎండి పోకుండా కరెంటు ఇచ్చి పూర్తిగా పంటలు కాపాడి తీరుతాం, చేసి తీరుతాం. కరెంటు 9 గంటలు ఇవ్వండి, 12 గంటలు ఇవ్వండిఅని స్లోగన్స్ వారు చెప్పవచ్చు. కానీ ప్రక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో ఎన్ని గంటలు ఇస్తున్నారో వారిని కనుక్కొని రమ్మనమనండి, అప్పుడు వారికి అర్థమవుతుంది.

అదే విధంగా పండ్ల తోటల గురించి చెప్పారు. అది కూడా ఆలోచిస్తున్నాము. ఎక్కడయితే పండ్ల తోటలు ఎండిపోతున్నాయో వాటిని కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. దీనిని ఆలోచించుకొని ఏ విధంగా చేయాలో చేస్తామని తెలియచేస్తున్నాను. సెంట్రల్ టీమ్ గురించి మాట్లాడారు. సెంట్రల్ టీమ్ తప్పకుండా వస్తుంది. ఆ విధంగా ఈ రోజే లెటర్ పంపిస్తాము. కాబట్టి ఈసెంట్రల్ టీమ్ రావడం, మిగిలిన యాక్షన్స్ ఫాల్లో అవుతున్నామని తమ ద్వారా తెలియచేస్తున్నాను. ఇదే కాకుండా, ఈ రోజు గోదావరి నీటి గురించి మాట్లాడుతున్నారు. ఈనాడు రాష్ట్రంలో మనం అంతా ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. దీని మీద చర్చించుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజు కృష్ణా నదిలో నీరు తక్కువగా ఉంది. అదే గోదావరి నదిలో నీరు ఎక్కువగా ఉంది. అయితే సముద్రంలో పోతున్నాయి. ప్రతి సంవత్సరం ఇలాగే జరుగుతోంది. 10 సంవత్సరాల యావరేజ్ తీసుకున్నట్లయితే, 3,000 టి.యం.సి. నీరు సముద్రంలో పోతోంది. వచ్చే సంవత్సరంలో మరో 1500 టి.యం.సి. సముద్రంలో పోయే పరిస్థితి వస్తోంది. దురదృష్టం ఏమిటంటే, కృష్ణా ప్రాంతంలో నీరు ఉంది. పై ప్రాంతంలో మెట్ట ప్రాంతాలు ఉన్నాయి. వెనకబడిన ప్రాంతాలన్నీ పైన ఉన్నాయి.

ఈ రోజు ఇచ్చంపల్లి దాని క్రింద దుమ్ముగూడెం, దాని క్రిందకు పోతే పోలవరం చూసినట్లయితే, పోలవరంలో ఎక్కువ నీటి ద్వారా జనరేట్ చేసే పరిస్థితి ఉంది. దానిని కూడా సీరియస్‌గా ఆలోచిస్తున్నాము. దీనిని ఆలోచించుకొని ఇక్కడ ఇచ్చంపల్లి, అక్కడ పోలవరం, దుమ్ముగూడెం ఇవన్నీ ఏ విధంగా ఉపయోగించుకోవాలో మెట్ట ప్రాంతాలకు, వెనకబడిన ప్రాంతాలలో ఏ విధంగా నీరు తేగలుగుతామని ఆలోచించే దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ని ప్రారంభిస్తున్నాము. దీనితో లింక్ పెట్టడం లేదు. టెండర్స్ పిలిచాము. వెంటనే పూర్తి చేయాలని ముందుకు పోతున్నాము.

ఇదేకాకుండా, ఇంకా గోదావరి నీటిని ఏ విధంగా ఉపయోగించుకోవాలని ఎప్పటికప్పుడు వాటర్ మేనేజ్‌మెంట్ మీద ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నాము. నేను ఎన్నో సార్లు చెప్పాను. 40 సంవత్సరాల్లో 20 సంవత్సరాలు కరువు వస్తుంది. 20 సంవత్సరాల్లో 12 సంవత్సరాలు వచ్చింది. ఈ 5 సంవత్సరాల్లో ఇది నాలుగో సంవత్సరంలోకి వచ్చాము. కొన్ని ప్రాంతాల్లో కరువు తీవ్రంగా వస్తోంది. దీనిని మనం అధిగమించగలిగితే వ్యవసాయంలో మనం ముందుకు పోగలిగితే ఎకానమి చాలా ముందుకు పోయే పరిస్థితి వస్తుంది. దీనిని సీరియస్‌గా తీసుకోవడం కోసం వాటర్ మేనేజ్‌మెంట్ మీద తుంపర్ల సేధ్యం మీద, బిందుసేధ్యం మీద మొట్టమొదటిసారిగా భారతదేశంలో రు.1,200 కోట్లతో 6,25,000 ఎకరాల్లో బిందు సేధ్యం ఫేజ్ 1లో పెట్టాలని ముందుకు పోతున్నాము. హోమ్ మంత్రిగారి ఆధ్వర్యంలో ఒక కమిటి వేశాము.

ఎప్పటికప్పుడు కమిటివారు దానిని పరిశీలిస్తున్నారు. దానిని కూడా ఆలోచిస్తే, భారతదేశంలో ఇంత పెద్ద ఎత్తున ఎప్పుడూ పోలేదు. మూడు, నాలుగు కంపెనీలు మాత్రమే ఉన్నాయి. ఇంకా పోటీ రావలసిన అవసరం ఉంది. ఈనాడు డ్రిప్ ఇరిగేషన్‌కానీ, స్ప్రింక్లర్ ఇరిగేషన్‌కానీ చూసినట్లయితే అదంతా 10 సంవత్సరాల్లో ఇంప్రూవ్ అయింది. ఇంకా పెద్ద ఎత్తున కంపెనీలు రావాలి. వరల్డ్ బెస్ట్ కంపెనీస్ మన దగ్గర వస్తే ఈజీ అవుతుంది.మన దగ్గర నదిలో ఉండే నీరు ఉపయోగించుకోవడం, అదే విధంగా మనందరం పంటల మార్పిడికి పోవడం, వాటర్ మేనేజ్‌మెంట్‌కి పోవడం, లేటెస్ట్ టెక్నిక్స్ ఉపయోగించుకోవడం మొదలైనవన్నీ అవసరమని తమద్వారా అందరికి తెలియచేసుకుంటున్నాను. అనంతపురంలో త్రాగునీటి నిమిత్తం పెద్ద ఎత్తున ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. దానిని కూడా సీరియస్‌గా ఆలోచిస్తున్నాము. ఈ రోజు సత్యసాయిబాబాగారి ప్రాజెక్ట్‌కి కొన్ని ఇబ్బందులు వచ్చే పరిస్థితి వస్తోంది. అది కూడా ఆలోచిస్తున్నాము. నేను తమ ద్వారా ఒక్కటే కోరుతున్నాను. ఈ కరువుకు సంబంధించి రాబోయే రోజులలో బాగా వర్షాలు రావాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను. ఒక పెద్ద వర్షం పడితే మన సమస్యలన్నీ పరిష్కారం అయ్యే పరిస్థితి వస్తుంది.

ఇటీవల కాలంలో మనం చూసినట్లయితే, ఒరిస్సా ప్రాంతంలో పెద్ద తుఫాను వెళ్లి అక్కడంతా ఫ్లడ్స్ రావడం జరుగుతోంది. ఈ మధ్య కాలంలోనే అంటే మూడు, నాలుగు సంవత్సరాల్లో మనకు తుఫాను రాకుండా ఉన్న పరిస్థితులను మనం గమనించాము. మనకు వర్షాలు రావాలని ఆశిస్తున్నాము. కరువును ఏ విధంగా నివారించాలో, ఏ విధంగా ఎదుర్కోవాలోఅనడానికిగాను ప్రభుత్వం కూడా సమాయత్తం అవుతోంది. అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నాము. పోయిన సంవత్సరం కూడా పెద్ద ఎత్తున సమాయత్తమై కొంతవరకూ ప్రజల బాధలను తగ్గించగలిగాము. కరువు వచ్చినప్పుడు ఒక్కసారి ఆలోచిస్తే ప్రభుత్వం ఎంత చేసినా, ఎంత సమాయత్తమయినా ప్రజల బాధలను పూర్తిగా తొలగించలేము. ఇదొక పెద్ద సమస్య. ఉపాధి లేకపోవడం, ఆర్థిక వ్యవస్థలో ఇబ్బందులు, పశువులకు మేత లేకపోవడం, త్రాగునీటి సమస్య మొదలైన జటిల సమస్యలను అక్కడివారంతా ఎదుర్కొంటున్నారు. వాటన్నింటిని ఏ విధంగా ఎదుర్కోవాలో ఎదుర్కొంటాము. అందుకుగాను అందరూ సహకరించాలని కోరుతూ, అందరూ కలిసి ఈ సమస్యను ఏ విధంగా ఎదుర్కోవాలో ఎదుర్కొందామని తెలియచేస్తూ, దయచేసి పూర్తిగా అందరూ సహకరించవలసిందిగా మరొక్కసారి కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

( గౌ.వ సభాపతి అధ్యక్షస్థానం వహించారు )

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః ముఖ్యమంత్రిగారు జవాబులో పండ్ల తోటలు ఎండిపోతున్నాయి. ఈవిషయం గమనిస్తున్నాము, వాటి గురించి ఏమి చేయాలో అది చేస్తామన్నారు. అసలు ఏమి చేయాలో చెప్పాలి కదా? ఏమి చేయాలో చెప్పమనండి.

( అంతరాయం )

పండ్ల తోటలు ఎండిపోతే నరికి బొగ్గును కాలుస్తారా? లేక కట్టెలను అడితిలకి అమ్ముకుంటారా, ఏమి చేస్తారు? రైతాంగం అంతా చిన్న పిల్లల మాదిరి కష్టపడి ఐదారు సంవత్సరాలు సాకు కున్న పండ్ల తోటలు అవి. కరువు కూడా న్యాచురల్ కెలామిటి కదా. న్యాచురల్ కెలామిటిగా తుఫానో, ఉప్పెనో వచ్చినప్పుడు కొబ్బరి తోటలకు ఏ విధంగా కాంపెన్సేషన్ ఇచ్చారో, ఆ మేరకు కాంపెన్సేషన్ ఈ పండ్ల తోటలకు ఇవ్వగలుగుతారా, లేదాఅని స్ట్రెయిట్ క్వశ్చన్‌ని తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారు విన్నారా, మళ్లీ తమ ద్వారా చెప్పమంటారా?

మేడం స్పీకర్ః క్లారిఫికేషన్స్ అడగండి.

సా.6.50

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి:- ఆయన (ముఖ్యమంత్రి) వినకపోతే మళ్లీ అడుగుతాను.

(అంతరాయం)

కోస్తాలో ఉప్పెన వచ్చినప్పుడు, కొబ్బరిచెట్లు పడిపోతే నేచురల్ కలామటిగా పరిగణించి నష్టపరిహారం ఇచ్చినట్లుగా, ఈ జిల్లాల్లో పండ్లతోటలకు గాను కాంపెన్సేషన్ ఇస్తారా? ఇది కూడా నేచురల్ కలామెటీనే కదా. డ్రిప్ ఇరిగేషన్‌కి రూ.1200 ల కోట్లు ఇస్తామన్నారు. ఆ ఇచ్చే సొమ్ము కంపెనీలకు కాకుండా, రైతులకు ఫ్రీడం ఇస్తూ, మార్కెట్‌లో ఎక్కడ రేటు తక్కువగా ఉంటే అక్కడ కొనుగోలు చేసుకోడానికి అవకాశం ఇవ్వాలి . ఎకరానికి ఏదైతే సబ్సిడీ ఇస్తారో, అది రైతే కొనుక్కొంటే, ఆ సబ్సిడీ రైతులకే ఇవ్వాలని కోరుతున్నాను. అలా ఇవ్వడంలో ఉన్న ఇబ్బంది ఏమిటని అడుగుతున్నాను. సీడ్ సబ్సిడీ కె.సి. కెనాల్ ఏరియాల్లో, పైర్లు వేసుకోకపోతే, మొదటి పంట రెండవ పైరుకి 90శాతం సబ్సిడీ ఇచ్చారు. అక్కడ సబ్సిడీ ఇచ్చినప్పుడు, ఆ మిగిలిన ఆయకట్టు ప్రాంతాల్లో కూడా అటువంటి సబ్సిడీని ఇవ్వాలి కదా. ఆయకట్టు కాకుండా, మెట్ట ప్రాంతాలలో మొదటి పైరు పూర్తిగా ఫెయిల్

అయింది. రెండవ పైరుకి సీడ్ సబ్సిడీ 90శాతం ఇవ్వడం లేదు. 50శాతం మాత్రమే ఇస్తామంటున్నారు. పోయిన సంవత్సర సిడ్ యొక్క మార్కెట్ ధర రూ.370 లో ఎంతో ఉంటే, దానిపైన అధీకృత ధర రూ.470గా ఉంది. ఈ రూ. 370లు 50 శాతం సబ్సిడీగా గత సంవత్సరం ఇచ్చారు. ఆ సీడ్ ధర నేడు రూ. 370ల నుండి రూ. 540 లుగా చేసి, 50 శాతం సబ్సిడీ క్రింద అనిచెప్పి, రూ. 270లు గా ఛార్జ్ చేస్తున్నారు. ఇక్కడ కె.సి. కెనాల్ ఆయకట్టులో 90శాతం సబ్సిడీ ఇస్తే, కేవలం రు.54 లకే ఇస్తున్నారు. చాలా తేడా కనిపిస్తోంది. ఆయకట్టు రైతుల కంటే మెట్ట ప్రాంత రైతుల ఇబ్బందుల్లో ఉంటారు. కాబట్టి వీరికి ఇస్తున్న మేర సబ్సిడీ వారికి ఇస్తారా? కర్నాటకలో సూయిసైడ్స్ తక్కువ జరుగుతున్నాయి. అక్కడ లక్ష రూపాయలు ఎక్స్ గ్రేషియాగా ఇస్తున్నారు. ఇక్కడ సూయిసైడ్ చేసుకొన్న రైతలకు లక్ష రూపాయల చొప్పున ఇస్తారా? ఎస్.బి.ఐ. వారు **'లోక్ అదాలత్'** ని ఒక సబ్ జడ్జీ నేతృత్వంలో ఏర్పాటు చేసి వరుసగా నాలుగు సంవత్సరాలు కరవు బారిన పడిన రైతాంగాన్ని విచారించి, రూ.40 వేల అప్పు ఉన్న రైతుల పరిస్థితి చూసి, విచారించి రూ.5 వేలు, పది వేలనో చెల్లించమని సెటిల్ చేశారు. ఈ లోక్అదాలత్ ప్రకారంగా సెటిల్ చేస్తే రైతులకి వెసలుబాటు కలిగింది. అదే విధంగా గ్రామీణ బ్యాంకు, కో-ఆపరేటీవ్ బ్యాంకులు సెటిల్ చేసే విధంగా, రైతాంగానికి వెసలుబాటు మీరు కల్పించే ప్రయత్నం చేస్తారా? రాష్ట్రంలో మళ్లీ కరవు వచ్చేసింది. ఈ సందర్భంగా పనికి ఆహారం క్రింద బియ్యం ని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగే కార్యక్రమాన్ని చేస్తారా? దీని నిమిత్తం ఒక రిజొల్యూషన్ మూవ్ చేస్తే మేము సహకరిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎమ్.ఎస్. పార్థసారథి :- ముఖ్యమంత్రి గారు అనంతపూర్ జిల్లా గురించి ప్రత్యేకంగా తెలియజేశారు. ఈ సంవత్సరమైన, ఉన్న చెరువులను ఊట చెరువులుగా చేయకపోతే భవిష్యత్తులో మంచినీరు దొరికే పరిస్థితి లేదు. డిడిఆర్సి మీటింగ్‌లో దీని విషయమై అన్ని పార్టీల దృష్టికి తీసుకువచ్చి , అన్ని పార్టీల ఆక్సెప్టెన్స్‌తో కఠినమైన నిర్ణయం తీసుకొనే ప్రపోజల్‌కి అవకాశం ఇస్తారా? కఠినమైన నిర్ణయమంటే, వరి పంట వేయవద్దనే పరిస్థితి తప్పక రావాలి. అట్లా వరి పంట వేసే ప్రతి రైతుకి కనీసం 5 సంవత్సరాల పాటు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తే తప్ప ఫలితం రాదు. ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చే ప్రపోజల్ ప్రభుత్వం వద్ద ఏమైనా ఉందా? ఆరుతడి ఎకరానికి నాలుగు వేల నుండి 5 వేల రూపాయల ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి, వాటర్ టేబుల్ లెవల్స్ పెంచే అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని పరిశీలిస్తారా?

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి కొన్ని విషయాలపై క్లారిఫికేషన్ ఇవ్వలేదు. చిన్న సన్నకారు రైతాంగానికి, విద్యుత్ బిల్స్ విషయమై వెసలుబాటు కల్పించడానికి వీలు ఉందా, అని అడిగితే దానికి సమాధానం రాలేదు. క్రాప్ ఇన్‌స్యూరెన్స్‌కి సంబంధించి నష్ట పోయిన రైతాంగానికి ఏ రకమైన ప్రతిపాదన ఉందని అడిగితే, దానికి సమాధానం రాలేదు. తత్కాల్‌కి సంబంధించి ఇంతకు ముందు 5వేలు ఉండగా నేడు పది వేలుగా మార్చారు. అది పూర్తిగా ఎత్తివేసి రైతులను రక్షించడానికి చర్యలు తీసుకొంటారా? లేదా? ఉన్నత విద్యని అభ్యసించే ఎస్.సి. ఎస్.టి. బి.సి. మరియు ఇ.బి.సి. పిల్లలకు ఫీజ్ మాఫీ చేసే ప్రయత్నం చేస్తారా? ఎండిపోయిన పండ్ల తోటల గురించి రైతాంగానికి విద్యుత్ బిల్స్, బ్యాంకు ఇతర ఋణాలను ఎత్తివేసి నష్ట పరిహారం ఇస్తారా? లేదా?

శ్రీ ఇ. పెద్దిరెడ్డి :-అధ్యక్షా, గడచిన మూడు సంవత్సరాల నుండి కనీ వినీ ఎరుగని రీతిలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. కరవు రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి నీటి కరువు, రెండు తిండి కరువు. ఈ రెండు రకాల కరువులు రాష్ట్రానికి వచ్చాయి. మానవ ప్రయత్నంతో ఒక కరువుని శాశ్వతంగా మనం సాధించుకోవచ్చు. అటువంటి ప్రయత్నమే మన ముఖ్యమంత్రి గారు చేసి, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, ఈ రాష్ట్రానికి కావాల్సిన విధంగా 'పనికి ఆహార బియ్యం' పథకం తెచ్చి ఆకలి కరువు తీర్చడం జరిగింది. ఈ రోజు ఆందోళన చెందుతున్న విషయం నీటి కరువు. గత నాలుగు రోజుల నుండి దీనిపై చర్చ జరుగుతోంది. అనంతపూర్ జిల్లాలో 53శాతం అవరేజీ డెఫిసిట్ నమోదైతే, కరీంనగర్ జిల్లాలో మైనస్ 30 శాతం డెఫిసిట్ నమోదైనది. నేరెళ్ల నియోజకవర్గంలోని ముస్తాబాద్ లోని ఇర్లింతకుంటలో 70, 80 శాతం డెఫిసిట్ ఉంది. కరీంనగర్ జిల్లాలో సుమారు 40

మండలాల్లో కరవు వచ్చి, గత రెండు సంవత్సరాల నుండి ట్రాన్స్‌పోర్టు ద్వారా మంచినీటి సరఫరా చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు పెద్దమొత్తంలో పనికి ఆహారం బియ్యాన్ని ఇచ్చి గత సంవత్సరం ఆదుకొన్నారు. ట్రాన్స్‌పోర్టేషన్ ద్వారా మంచినీటి సరఫరా చేశారు. దీనిని ఇప్పుడు కూడా కొనసాగించాలని కోరుతున్నాను. గతంలో ట్రాన్స్‌పోర్టు చేసిన వారికి మూడు, నాలుగు నెలల నుంచి పేమెంట్ చేయనందువల్ల, ఆ డబ్బుని వెంటనే ఇప్పించాలని కోరుతున్నాను. గతంలో 260 ఓపెన్ వెల్స్‌ని త్రవ్వడం జరిగింది. ఇప్పుడు వర్షాలు పడ లేదు. కాబట్టి అవి కూలిపోలేదు. ఈ సోర్సు ద్వారా, అన్ని గ్రామాలకు మంచి నీరు సప్లయి చేయించుకొనే అవకాశం ఉందని తెలియజేస్తున్నాను.

రా.7.00

ప్రభుత్వానికి ఒక సూచన చేస్తున్నాను. ఈ రోజు ఈ మెట్ట ప్రాంతాలలో బిందు సేద్యంలో భాగంగా , తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం ఇచ్చే కానుగ చెట్లను పెంచుకున్నట్లయితే బయో డీజిల్ తయారు చేసుకునే టెక్నాలజీని మనం ఉపయోగించుకోవచ్చని తెలియజేస్తున్నాను. ఆ కానుగ డీజిల్ రూ. 10 తో ఒక లీటర్ తయారయ్యే అవకాశం ఉంది. ఎకరానికి సుమారు రూ. 20 వేల నుంచి రూ. 40 వేల దాకా దీని వల్ల ఆదాయం వస్తుంది. మా మండలంలో ఎక్స్‌పెరిమెంటల్‌గా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అది సక్సెస్‌ఫుల్‌గా ముందుకు పోయే అవకాశం ఉంది. కనుక మెట్ట ప్రాంతాలలో ఈ కార్యక్రమం చేపట్టడానికి ప్రయత్నం చేస్తే భవిష్యత్తులో బయో డీజిల్ సక్సెస్‌ఫుల్‌గా పని చేస్తుందని తెలియజేస్తున్నాను. ఇది డీజిల్‌కు సప్లిమెంటేషన్ కావడం వల్ల దీనితో ట్రాక్టర్స్, కార్లు, జీపులు కూడా నడిపించడం జరుగుతోందని, కాబట్టి దీనిని భవిష్యత్తులో మనం రెండు రకాలుగా ఉపయోగించుకోవచ్చునని తెలియజేస్తున్నాను. కాబట్టి దీనిని ఒక సూచనగా తీసుకోవలసిందిగా కోరుతున్నాను. మొత్తం జిల్లాలలో 40 మండలాలలోనూ చెప్పాను.

( అంతరాయం )

నేను ఉదాహరణగా చెప్పాను. మేము దేనికీ అతీతం కాదు. మైనస్ 30 శాతం కాదు, 70 లేక 80 శాతం డెఫిసిట్ మండలాలు మా కరీంనగర్ జిల్లాలో ఉన్నాయి. 40 మండలాలకు సంబంధించిన డ్రౌట్ ప్రోన్ ఏరియాలలో ఈ వాటర్ సప్లైకి సంబంధించిన అంశాన్ని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. ఫ్లడ్ ఫ్లో కెనాల్‌ను కూడా ఫుడ్ ఫర్ వర్క్‌ద్వారా పని చేయడానికి మా వద్ద పేద రైతులందరూ సిద్ధంగా ఉన్నారు. కాబట్టి భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఈ పనులు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి కె. ఉమాదేవి (మెదక్): అధ్యక్షా, మా మెదక్ నియోజక వర్గంలో ఫతేనగర్ కెనాల్, మహబూబ్‌నగర్ కెనాల్ ఉన్నాయి. వాటికి సిమెంట్ లైన్ వేయవలసిందిగా మెదక్ వచ్చినపుడు నేను ముఖ్యమంత్రి గారికి ఒక రెప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. అది ఎంతవరకు వచ్చిందో తెలియజేయవలసిందిగా మీ ద్వారా వారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇప్పుడు గౌరవ సభ్యులు అడిగిన బిందు సేద్యం గురించి నేను గత అసెంబ్లీలో కూడా చెప్పడం జరిగింది. చాలా చోట్ల రైతులకు డబ్బులు ఇచ్చిన తర్వాత మళ్లీ దానిని ఉపయోగించుకో వలసిన అవసరం ఉంది. మెయింటెనెన్స్ చాలా ముఖ్యం . నేషనల్ లెవెల్‌లో టాస్క్‌ఫోర్స్ ఛైర్మన్‌గా ఉండి ఇజ్రాయిల్‌లో కూడా నేను దీనిని గురించి స్టడీ చేశాను. అదే విధంగా మహారాష్ట్ర కూడా వెళ్లి చూడడం జరిగింది. అంతేగాకుండా దేశంలోని అందరు ఎక్స్‌పర్ట్స్‌తో ఎప్పటికప్పుడు ఈ విషయం డిస్కస్ చేస్తున్నాము.

దీనిని గురించి చెబితే కూడా రాజశేఖర రెడ్డి గారికి నవ్వుగా ఉంది. మనం ఏమీ చేయలేము. ఒక్కొక్కసారి కొంతమందికి ఏమి చెప్పినా ఈజీగా తీసుకోవడం, లేకపోతే అక్కసుగా తీసుకోవడం అలవాటు అయిపోయింది. దానికి ఎవరూ ఏమీ చేయలేరు. అది వారి నేచర్. కాబట్టి నేను ఏమీ మాట్లాడను.

డ్రిప్ ఇరిగేషన్, బిందు సేద్యం, తుంపర్ల సేద్యం పెట్టడమే కాదు దానిని మెయింటెనెన్స్ చేయాలి ఆ విధంగా ఇక్కడ పెట్టిన దానిని మెయింటెనెన్స్‌కు 5 సంవత్సరాల కంట్రాక్ట్‌కు ఇస్తున్నాము. ఆ విధంగా ఇచ్చినపుడు సర్వీస్ స్టేషన్ పెట్టుకోవాలి. ఆ విధంగా పెట్టుకోవాలంటే లాజిస్టిక్స్ అన్నీ క్లష్టర్‌లో వస్తే తప్ప చేయలేరు. అందువల్ల ఆప్షన్ పెడుతున్నాము. ప్రతి మండలంలో గానీ, లేక ఒక నియోజక వర్గంలో 3, 4 మండలాలలో గానీ కలిపి రెండు మూడు కంపెనీలు పెడుతున్నాము. ఆ రెండు మూడు కంపెనీల రేటు కూడా నెగోషియేట్ కాదు. ఎందుకంటే అందులో సమస్య వస్తున్నది కట్ త్రోట్ కాంపిటీషన్‌కు పోయి సీడ్ సబ్ స్టాండెర్డ్ మెటీరియల్ ఇచ్చి తరువాత, 2, 3 ఏళ్ల తర్వాత వెళ్లిపోతే సమస్య వస్తుంది. కాబట్టి ఎంత కాస్ట్ ఉంటుందో అంతవరకు ఎస్టాబ్లిష్ చేసి దానిపై 5 ఏళ్లు కంపల్సరీగా గ్యారంటీ ఇచ్చే వాళ్లు మెయింటెనెన్స్ చేయాలి. దీనికి ఇన్సెంటివ్‌గా వెళ్లి చేయాలి. అగ్రానమీ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఎక్కువగా చేసి మార్కెట్ టైయప్ చేయమని చెబుతున్నాము. దీని వల్ల పోటీ పెరుగుతుంది ఆ విధంగా ఉపయోగ పడుతుందని చేస్తున్నాము. ఆ విధంగా ఒక కంపెనీ కాకుండా 2, 3 కంపెనీలు పెట్టి ఆప్షన్‌గా వారిని పెట్టుకోమన్నాము. ఆ విధంగా వారు పెట్టుకుంటే ఏ కంపెనీ వారు బాగా సర్వీసు ఇస్తారో , ఎవరయితే బెటర్‌గా మేనేజ్ చేస్తారో వారికి ఇచ్చే అవకాశం ఉంది. ఇండియాలో 3 లేక 4 కంపెనీల కంటే ఎక్కువ కంపెనీలు లేవు. పెద్ద కంపెనీలు 4 ఉన్నాయి. ఇంకా ఇంటర్నేషనల్‌గా 5 లేక 6 కంపెనీలు రావలసిన అవసరం ఉంది . ప్రపంచం అంతా చూస్తే, నేను ఇజ్రాయిల్ చూసినప్పుడు 2, 3 కంపెనీలు వచ్చాయి. ఇండియాలో జైన్ కంపెనీ ఉంది ఇంకా ఆస్ట్రేలియాలో ఇంకో కంపెనీ ఉంది. వాటన్నింటిని పిలిపిస్తాము. మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఇండియాలో పెట్టాలని, ఆ విధంగా పెడితే తప్ప రైతులకు మేలు జరిగే పరిస్థితి రాదు. అది కూడా ఆలోచన చేస్తున్నాము. అవసరమైతే మీ అందరూ సూచనలు ఇవ్వండి. ఇది ఏ విధంగా పని చేస్తోందో టైమ్ టు టైమ్ మనం చేసుకోవచ్చు . ప్రభుత్వానికి ఒక వ్యక్తి కంటే దీనిని మెయింటెయిన్ చేయడమే ముఖ్యమని తెలియజేస్తున్నాను.

అదే విధంగా హార్టీకల్చర్ విషయం చెప్పారు. అందులో కోకోనట్‌కి ఇచ్చారన్నారు. కోకోనట్‌కు బోర్డు ఇచ్చింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కోకోనట్ బోర్డ్ ఇచ్చింది అదీ వన్ టైం కాబట్టి అక్కడ వాళ్లు అంతా డబ్బులు ఇవ్వడం జరిగింది. ఆ విధంగా కొంతవరకు ఉపయోగ పడటం జరిగింది. ఇక్కడ హార్టీకల్చర్ ఏదయితే బాగా దెబ్బతిన్నారో దానిని ఏ విధంగా రివైవ్ చేయాలో మళ్లీ వారు ఏ విధంగా ముందుకు పోవాలో దానిని ఆలోచించడం జరుగుతుంది. దాని కోసం ఒక నిర్ణయం తీసుకోవాలని మీకు తెలియజేసుకుంటున్నాను.

అదే విధంగా లోక్ అదాలత్ విషయం చెప్పారు. రాష్ట్రంలో లోక్ అదాలత్ కోర్టులో ఇనియేషన్ తీసుకున్నారు. ఆ విధంగా కొన్ని బ్యాంకులు అంతా కలసి ఎప్పటికప్పుడు సెటిల్ చేసే పరిస్థితి వచ్చింది. కోపరేటివ్‌లో మనం చాలావరకు ఇంట్రెస్ట్ గాని పీనల్ ఇంట్రెస్ట్ గానీ అదే విధంగా మనకు వచ్చే ఇంట్రెస్ట్ సబ్సిడీ గానీ చాలా వరకు ఇచ్చాము. అవన్నీ కూడా ఎగ్జామిన్ చేయడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను.

అదే విధంగా అనంతపురంలో ట్యాంక్స్ గురించి అడిగారు. అక్కడ ఎన్ని చెరువులయితే ఉన్నాయో వాటిని పెర్క్యులేషన్ ట్యాంక్స్‌గా కన్వర్ట్ చేస్తే బాగుంటుందని వారు అన్నారు. మీ అందరు ముందుకు వస్తే మినిష్టర్ ఇనిషియేషన్ తీసుకుని ముందుకు పోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

ఈ రోజు పులివెందులలో అయితే సాఫ్ట్ లోన్ ఒకటి ఇచ్చారు. సుమారు రూ. కోటీ ముప్పై లక్షలు అక్కడ ఇచ్చినా ఏ విధంగా హార్టికల్చర్ క్రాప్స్ ఎండిపోతున్నాయంటే ఆ డబ్బులతో నీళ్లు , ట్రాన్స్‌పోర్టేషన్ గానీ, దానిని రివైవ్ చేసుకోవడం కోసం కొంత డబ్బులు కూడా ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఇంతకు ముందు వారు డైవర్సిఫికేషన్ కావాలన్నారు. రు. 5,000 లు ఇన్‌పుట్ సబ్సిడీ కావాలి అంటున్నారు. ఆ విధంగా ఏ ప్రభుత్వమూ చేయలేదు. ఈ రోజు మనం అందరం దీనికి సంబంధించి అన్నీ విషయాలను ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. మ్యాగ్జిమం ఏ విధంగా రైతును ఆదుకోవాలో ఆ విధంగా ముందుకు పోవాలి తప్ప ఇంత పెద్ద ఎత్తున సబ్సిడీలు ఎక్కడా ఇవ్వలేము. ఆ విధంగా ఇవ్వడానికి గవర్నమెంటుకు శక్తి ఉండదని నేను మీకు తెలియజేస్తున్నాను.

సభ్యులు పార్థసారధి గారు అడిగినట్లుగా ఒక జిల్లాలోనే కాదు, సీడ్ సబ్సిడీ అందరికీ ఇచ్చి ఎంకరేజ్ చేస్తాము. వారికి రూ. 30 వేలు ఇవ్వమని అడుగుతున్నారు. అది సాధ్యం కాదు. ఆ విధంగా అంటే ప్రతి ఒక్కరూ అదే విధంగా అడిగే పరిస్థితి వస్తుంది. మేము ఆ విషయమ్మై పరిశీలిస్తాము. అదే విధంగా క్రాప్ ఇన్సూరెన్స్‌కు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇనీసియేషన్ తీసుకోవలసిన అవసరం ఉంది. మొత్తంలో కొంత డబ్బులు మనం కట్టినా, రైతు కట్టినా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చినా సరే. నేను ఈ పాలసీపై పర్స్యూ చేస్తున్నాను. ఇంకా అది రాలేదు. దానిపైన మనం నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది నేను ఎప్పుడో రాశాను. విలేజ్‌ని యూనిట్‌గా తీసుకోమని చెప్పడం జరిగింది. అదే విధంగా ఇందుకు ఇప్పుడు అనంతపురం ఒక ఉదాహరణ. మూడు సంవత్సరాలుగా అనంతపురంలో కరువు ఉంది. ఈ మూడు సంవత్సరాల ఏవరేజ్ తీసుకుని దాని ప్రకారం ఇన్సూరెన్స్ ఇస్తాము అంటే వచ్చేది ఏమీ ఉండదు. అది చాలా ప్రమాదకరం . దీనిని చాలా సీరియస్‌గా తీసుకోవాలి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాగానీ, ఇన్సూరెన్స్ కంపెనీలను కూడా మనం కన్విన్స్ చేయవలసిన అవసరం ఉంది. వాళ్లు బెస్ట్ ఇయర్ తీసుకుని ఇన్సూరెన్స్ కట్టుకుంటే ఫర్వాలేదు. కానీ వరస్ట్ ఇయర్ తీసుకుని దాని ఏవెరేజ్‌పై డబ్బులు కడతాము అంటే ఆ వచ్చేది ఏమీ ఉండదు. అలాంటి సమస్యలు ఉన్నాయి. దీనిని కూడా టేకప్ చేయాల్సిన అవసరం ఉందని తెలియజేసుకుంటున్నాను.

కరీంనగర్‌లో డ్రింకింగ్ వాటర్, కానుగ డీజిల్ సబ్‌స్టిట్యూట్ కింద చెప్పారు. ఈ సంవత్సరం మీరు చూస్తే కరీంనగర్‌లో కూడా 30 శాతం కంటే తక్కువ వర్షపాతం పడింది. కొంతవరకు ఎస్ఆర్ఎస్‌పి ఉపయోగపడింది గానీ లేకపోతే ఆ జిల్లా కూడా చాలా ప్రమాదంలో ఉండేది. కొంతమంది మిత్రులు వచ్చి సీడ్ క్లోనింగ్ ఇక్కడ కూడా చేస్తే బాగుంటుందంటున్నారు. అనంతపురంలో ఈ సంవత్సరం మనం చేయడానికి కారణం బెంగుళూరులో అక్కడ దీనికి కావలసిన అరేంజ్‌మెంట్స్ ఉండటమే. అక్కడ రాడార్ సెంటర్ ఉంది. కాబట్టి అక్కడ వెంటనే మొదలు పెట్టడం జరిగింది . ఇది సక్సెస్ అయితే రాష్ట్రంలో ఎక్కడైనా ఇబ్బంది వస్తే దానిని మనం రిప్లికేట్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా భవిష్యత్తులో ఆలోచించే అవకాశాలు ఉంటాయని తెలియ జేసుకుంటున్నాను.

అదే విధంగా ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు డబ్బులు పెట్టమని చెప్పారు. ఈ సంవత్సరం ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు ఎక్కువ డబ్బులు పెడుతున్నాము. ఆ విధంగా పెడితే మనకు అక్కడ ఫ్లడ్స్ వచ్చినపుడు ఆ వాటర్ అంతా ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. దీని మీద ఎక్కువ కాన్సెంట్రేట్ చేయవలసి ఉంది. ఆ విధంగా చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

డ్రింకింగ్ వాటర్‌కు డబ్బులు ఇస్తున్నాము. ఎట్టిపరిస్థితిలో సమస్య రాకుండా ఎక్కడికక్కడ, ఎప్పటికప్పుడు ఆదుకోవడం కోసం ఈ 2 జిల్లాలనే కాకుండా, అవసరమయితే రాష్ట్రం అంతటా కూడా ఆదుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. డ్రింకింగ్ వాటర్ గానీ, మిగిలిన పనులు గానీ ఏ విధంగా చేయాలో అవన్నీ చేయడం జరుగుతుందని నేను తెలియజేసుకుంటున్నాను.

శ్రీ నారా చంద్రబాబునాయుడు:అధ్యక్షా, ఇది ప్రిలిమినరీగా అడుగుతున్నాము. ఇది అయిన తరువాత పరిస్థితిని బట్టి మళ్లీ రిక్వెస్టు చేసే అవకాశం వుంటుంది.

## అధికార తీర్మానము(Adopted)

## కరువు పరిస్థితులపై కేంద్రం నుండి ఆర్థిక సహాయము కోరుట గురించి

"This House unanimously resolves to request the Government of India to provide Central assistance of Rs. 996.12 crores as cash component from NCCF for the sectors mentioned hereunder and 15 lakh metric tonnes of rice under SGRY special component for taking-up employment generation works for providing employment to the affected agricultural labour in 305 mandals of Andhra Pradesh:

Agriculture 146.14 crores, animal husbandry 40 crores, rural water supply 212.60 crores, urban water supply 75.13 crores, special nutrition 21.88 crores, wage employment 274.64 crore, A.P. transco 170 crore, fisheries 71.3 crore, 6 lakh drought pension rice for 9 months from October to June, 2004 48.60 crore - total Rs. 996.12 crores.

Additionally we are requesting the Government of India to grant rice under SGSY special component 15 lakh metric tonnes".

ఈ హౌస్ యునానిమస్‌గా ఈ తీర్మానాన్ని పాస్ చేయాలని కోరుకుంటున్నాను. ఆ విధంగా అందరి యాక్సెప్టెన్సీ కోరుకుంటున్నాను.

శ్రీ ఆర్ .పాపారావు: అధ్యక్షా, ముక్కిపోయిన బియ్యం ఇస్తున్నారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈ సంవత్సరం ఆ ప్రాబ్లమ్ రాకపోవచ్చు. I will take necessary measures. ఆ ప్రికాషన్సు తీసుకుంటాము.

MADAM SPEAKER: The question is:

"This House unanimously resolves to request the Government of India to provide Central assistance of Rs. 996.12 crores as cash component from NCCF for the sectors mentioned hereunder and 15 lakh metric tonnes of rice under SGRY special component for taking-up employment generation works for providing employment to the affected agricultural labour in 305 mandals of Andhra Pradesh:

Agriculture 146.14 crores, animal husbandry 40 crores, rural water supply 212.60 crores, urban water supply 75.13 crores, special nutrition 21.88 crores, wage employment 274.64 crore, A.P. transco 170 crore, fisheries 71.3 crore, 6 lakh drought pension rice for 9 months from October to June, 2004 48.60 crore - total Rs. 996.12 crores.

Additionally we are requesting the Government of India to grant rice under SGSY special component 15 lakh metric tonnes".

(PAUSE)

The motion was carried and the Resolution was unanimously adopted.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఎండిపోయిన పండ్ల తోటలకు నష్టపరిహారం ఇచ్చేటందుకు సిద్దంగా లేకపోవడానికి నిరసనగా, ఎండిపోయిన పైర్లకు రైతులకు నష్టపరిహారం ఇవ్వకపోవడానికి నిరసనగా, డెల్టా ప్రాంతంలో సీడ్సు సబ్సిడి 90 శాతం ఇచ్చిన విధంగా మిగిలిన మెట్ట ప్రాంతాలకు ఇవ్వమంటే ఇవ్వకపోవడానికి నిరసనగా, ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వమంటే కనీసం ఇవ్వకపోవడానికి నిరసనగా, డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి 1200 కోట్ల రూపాయలు మాఇష్టం వచ్చిన విధంగానే కొనాల్సిందే రైతులకుమటకు ఫ్రీడం ఉండదు అనే పద్ధతికి నిరసనగా, కావల్సినంత విద్యుత్ సరఫరా రైతాంగానికి చేయకపోవడానికి నిరసనగా, ఇంత ఇబ్బందుల్లో ఉన్నా ఇంకా బలవంతంగా వసూలు ఏ మాత్రం ఆపకపోవడానికి నిరసనగా కాంగ్రేస్ శాసన సభా పక్షం వాకౌట్ చేస్తుంది.

( కాంగ్రేస్ శాసన సభ్యులు అందరు శాసన సభ నుంచి బయటకు వెళ్లిపోయారు)

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రి అన్నీ విషయాలు చెప్పినప్పటికి జరిగినటువంటి నష్టపరిహారం ప్రత్యేకంగా రైతులకు జరిగింది. తాత్కాలికంగా వాటిని ఆలోచించమని చెప్పాము. చిన్న, సన్నకారు రైతులకు సంబంధించిన విద్యుత్ బిల్లులు విషయం ఆలోచించమని చెప్పాము వాటి గురించి మాట లేదు. ఎస్.సి., ఎస్.టి., ఇ.బి.సి. విద్యార్దులకు సంబంధించి ఉన్నతపాఠశాల నుంచి విశ్వవిద్యాలయం వరకు ఫీజుల గురించి మాటలేదు. ప్రత్యేకంగా చెరువులు ఎండిపోయినా మత్స్యకారుల నుంచి ఇంకా డబ్బులు వసూలు చేస్తున్నారు. తాటి చెట్లు ఎండిపోయినా గీతకార్మికుల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. వీటి అన్నిటికి ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు. ఏమైనా స్తోత్రాలు చదువుతుంది, మాటలతో మాయచేస్తోంది. అందుకని సి.పి.ఎం . పార్టీ పక్షాన మేము వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఎం శాసన సభ్యులు శాసన సభ నుంచి బయటకు వెళ్లిపోయారు)

MADAM SPEAKER: Now statistics of the XI Assembly XI Session

**STATISTICS FOR THE XI ASSEMBLY XI SESSION FROM 22-09-2003 TO 30-09-2003**

| | | |
|---|---|---|
| No. of days for which the Assembly sat | - | 08 days |
| No.of hours for which the Assembly worked | - | 50.05 hrs. |
| No. of starred questions answered orally | - | 56 |
| No. of answers to unstarred questions included in the list and circulated printed lists to the Members | - | 40 |
| No. of short notice questions answered | - | 12 |
| No. of supplementaries answered | - | 152 |
| No.of answers to un-starred questions placed on the Table of the House on 30-09-2003 | - | 28 |
| No.of answers to starred questions placed on the Table of the House on 30-09-2003 | - | 123 |
| No.of speeches made by the Members | - | 60 |
| No.of statements made by the Ministers | - | 11 |
| No.of bills introduced | - | 08 |
| No.of bills passed | - | 05 |
| No.of short discussions discussed | - | 02 |
| No.of report presented by the Committees | - | 05 |

**PARTIES POSITION IN THE ASSEMBLY AS ON 30-09-2003**

| | | |
|---|---|---|
| Telugu Desham Party | - | 179 |

| | | |
|---|---|---|
| Indian National Congress | - | 91 |
| Bharatiya Janata Party | - | 12 |
| A.I.M.I.M. | - | 04 |
| CPI (M) | - | 01 |
| T.R.S. | - | 01 |
| Independents | - | 05 |
| Nominated | - | 01 |
| | | --------- |
| | | 295 |
| | | --------- |

Now with the consent of the House, I adjourn the House sine die.

(The House then adjourned at 7.17 p.m.)